శిలాజ ఇంధనాలకు స్వస్తి.. గ్లోబల్ వార్మింగ్‌కు విముక్తి

పోటీపరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

పీక్ ఆయిల్, పునరుత్పాదక ఇంధనం వైపు ప్రయాణం

- పీక్ ఆయిల్ అనేది చమురు ఉత్పత్తిలో అత్యధిక స్థాయిని సూచిస్తుంది. ఈ స్థాయి తర్వాత ఉత్పత్తి క్షీణించడం అనివార్యంగా మారుతుంది.
- 1956లో తెలిసిన నిల్వల ఆధారంగా 2000 నాటికి ప్రపంచ ముడిచమురు ఉత్పత్తి గరిష్ఠ స్థాయికి చేరుకుంటుందని షెల్‌జియో సైంటిస్ట్ ఎం.కింగ్ హార్బర్ట్ అంచనా వేశారు. అయితే ఈ అంచనాలు పూర్తిగా కార్యరూపం దాల్చ లేదు. సాంకేతిక ఆవిష్కరణలు.. చమురు ఉత్పత్తికి 21వ శతాబ్దంలో హైడ్రాలిక్ ఫ్రాక్చరింగ్ వంటి సాంకేతిక ఆవిష్కరణలు, చమురు ఉత్పత్తిని పెంచడంలో కీలక పాత్ర పోషించాయి. ఫ్రాకింగ్ ద్వారా చమురును విడుదల చేయడానికి రాళ్లలోకి నీరు, రసాయనాలను ఇంజెక్ట్ చేయడం జరుగుతుంది. ఈ పద్ధతి 2000 సంవత్సరంలో యూఎస్‌లో విస్తృతంగా వ్యాపించడంలో ప్రపంచంలోనే ప్రముఖ చమురు ఉత్పత్తిదారుగా యూఎస్ అవతరించింది. దీంతో పరిమిత సరఫరా గురించి చింతించకుండా ''పీక్ ఎక్స్‌ట్రాక్షన్''పై దృష్టి పెట్టారు.
- ఫ్రాకింగ్‌లో పురోగతి సాధించిన తర్వాత చమురు కొరత గురించి ఆందోళనల నుంచి పీక్ డిమాండ్ సాధించే దిశగా అడుగులు వేసింది. కానీ నేడు సౌరశక్తి వంటి పునరుత్పాదక శక్తి రంగాల్లో పురోగతి జరుగుతున్న నేపథ్యంలో ఈ పీక్ డిమాండ్‌ను సాధించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
- సౌర, వాయు, ఇతర హరిత సాంకేతికతలతో సహా పునరుత్పాదక శక్తి వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ విద్యుత్ ఉత్పత్తిలో 30 శాతాన్ని కలిగి ఉంది. పునరుత్పాదక వస్తువుల్లో పెట్టుబడులు పెరగడం, ఈ సాంకేతిక తల ధరలు తగ్గడంలో ఎల్‌క్ట్రిక్ వాహనాల అమ్మకాలు క్రమంగా పెరుగుతున్నాయి.
- ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ ప్రకారం 2023లో శిలాజ ఇంధన పెట్టుబడులను క్లీన్ టెక్నాలజీలో పెట్టుబడులు అధిగమించాయి. 2030 నాటికి ప్రపంచ కార్ల అమ్మకాల్లో 50 నుంచి 66 శాతం కలిగి ఉండవచ్చని, చమురు డిమాండ్ మరింత తగ్గవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.
- వాతావరణ మార్పుల వంటి సమస్యలను పరిష్కరించడానికి శిలాజ ఇంధనాల వినియోగాన్ని నిలిపివేయాలని నిపుణులు అభిప్రాయ పడ్డారు. 2015లో నేచర్‌లో ప్రకటించిన అధ్యయనం ప్రకారం గ్లోబల్ వార్మింగ్‌ను 2 డిగ్రీల సెంటీగ్రేడ్‌కి పరిమితం చేయడానికి ప్రపంచంలోనే చమురు, గ్యాస్, బొగ్గు నిల్వల్లో గణనీయమైన భాగాన్ని ఉపయోగించకుండా ఉండాలి.
- 2024లో IEA నివేదిక ప్రకారం కనీస వాతావరణ చర్యలను తీసుకున్నప్పటికీ 2030 నాటికి శిలాజ ఇంధనాల ప్రపంచ డిమాండ్ గరిష్ఠ స్థాయికి చేరుకుంటుంది. 2030 తర్వాత క్లీన్ ఎనర్జీలో పురోగతి, తగ్గుతున్న ఖర్చులు, ఆమ్ల్యరణల కారణంగా నూతన శిలాజ ఇంధనాల ప్రాజెక్టులపై దృష్టి తగ్గనుంది.
- క్లీన్ ఎనర్జీ వృద్ధి చెందుతున్నప్పటికీ శిలాజ ఇంధనాల ఉత్పత్తిపై చమురు కంపెనీల పెట్టుబడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇన్వ్లుయెన్స్ మ్యాప్ నివేదిక ప్రకారం భవిష్యత్తు ప్రాజెక్టులు ఆర్థికంగా లాభదాయకంగా లేనప్పటికీ చాలా వరకు చమురు కంపెనీలు ఉత్పత్తిని పెంచుతూనే ఉన్నాయి. పునరుత్పాదక వస్తువులు చౌకగా మారడంతో ఒకప్పుడు లాభదాయకంగా ఉన్న చమురు శిలాజ ఇంధన పెట్టుబడులు ఇప్పుడు లాభదాయకంగా ఉండకపోవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఫండ్‌లు ఈ పెట్టుబడుల్లో కీలకంగా ఉండటం వల్ల ఆందోళనలు పెరుగుతున్నాయి.
- శిలాజ ఇంధనాల నుంచి దూరంగా ఉండటం వల్ల చమురు ఆధారిత దేశాలకు గణనీయమైన ఆర్థిక పరిణామాలు కలుగుతాయి. కార్బన్ ట్రాకర్ ప్రకారం చమురు ధరలు కలుగుతాయి. కార్బన్ ట్రాకర్ ప్రకారం చమురు ధరలు తగ్గడం, స్వచ్ఛమైన శక్తి పరివర్తన జరుగుతున్న నేపథ్యంలో కొన్ని దేశాల్లో 40 శాతం వరకు ఆర్థిక బడ్జెట్ ప్రమాదంలో పడవచ్చు. అంతే కాకుండా చమురు, గ్యాస్‌లో పెట్టుబడి పెట్టిన పెన్షన్ ఫండ్స్‌పై ఆధారపడే వ్యక్తులకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి.
- IEA ప్రకారం పునరుత్పాదక శక్తి మరింత సమర్థవంతంగా, విస్తృతంగా మారితే శిలాజ ఇంధనంపై ఆధారపడటం క్రమంగా తగ్గుతుంది.
- వాతావరణ సంక్షోభాన్ని తగ్గించడం, ఆర్థికాభివృద్ధిని సాధించడం క్లీన్ ఎనర్జీ రంగాల్లో ఉద్యోగ కల్పన వంటివి పునరుత్పాదక శక్తి రంగంలో కొన్ని అవకాశాలుగా ఉన్నాయి.

ఆర్థిక వ్యవస్థ

- శిలాజ ఇంధనాలు, వాతావరణ మార్పులకు ప్రధాన కారకాలు అయినప్పటికీ ఇవి ప్రపంచ వ్యాప్తంగా రాయితీలను పొందుతూనే ఉన్నాయి. అనేక దేశాలు తమ వాతావరణ కట్టుబాట్లలో భాగంగా ఈ సబ్సిడీలను తగ్గిస్తామని వాగ్దానం చేసినప్పటికీ ఈ లక్ష్యాన్ని సాధించడం సవాలుగానే ఉంది.
- ఈ రాయితీల ఫలితంగా శిలాజ ఇంధనాలు అందుబాటు ధరల్లో ఉండటమే కాకుండా వాటి నిరంతర వినియోగానికి ఆజ్యం పోస్తూ, గ్రీన్ హౌస్, గ్యాస్ ఉద్గారాలను పెంచుతున్నాయి.
- పరిశ్రమలు లేదా సంస్థలకు ప్రభుత్వాలు అందించే ఆర్థిక ప్రయోజనాలను సబ్సిడీలు అంటారు. పంట బీమా లేదా పరిశోధన గ్రాంట్ల వంటి కొన్ని రాయితీలు స్పష్టంగా ఉన్నప్పటికీ మరికొన్ని సుంకాలు లేదా కొన్ని పరిశ్రమల వల్ల కలిగే పర్యావరణ నష్టం వంటివి పరోక్షంగా ఉన్నాయి.
- రాజకీయ లేదా అపరణాత్మక ప్రయోజనాలకు ఈ ఆర్థిక సాయం ఉపయోగపడుతుంది. ఉదాహరణకు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలను ప్రోత్సహించడం, పరిణతి చెందిన రంగాలను స్థిరీకరించడం, రాజకీయ పరపతి పొందడం వంటివి.
- ఏదేమైనప్పటికీ, ఆర్థిక మాంద్యం నాటి పెట్రోలియం సబ్సిడీలతో చూసినట్లుగా ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడంలో వాటి పాత్ర కీలకమైంది.
- ప్రపంచవ్యాప్తంగా శిలాజ ఇంధనాలు సబ్సిడీలు వివిధ రకాలు ఉంటాయి. ఉదాహరణకు, సౌదీ అరేబియా, ఇంధన ధరలను పరిమితం చేసే చమురు ఎగుమతుల ద్వారా దేశీయ వినియోగ ఖర్చులు భర్తీ చేస్తారు. అదేవిధంగా ఇండోనేషియా, ప్రభుత్వ యాజమాన్య ఇంధన సంస్థలకు ధరల పరిమితులకు పరిహారం అందిస్తుంటే యూఎస్ డ్రిల్లింగ్ ఖర్చులకు పన్ను మినహాయింపులను అందిస్తుంది.
- శిలాజ ఇంధనాలను వెలికి తీయడం లేదా ఉత్పత్తిదారుల నుంచి సడలించిన పన్ను వసూలు కోసం తక్కువ ధరల అనుమతులు వంటివి పరోక్ష రాయితీల్లో ఉంటాయి.
- 2022 నాటికి 1.5 ట్రిలియన్ డాలర్లను OECD నివేదిస్తే పరావ్యరణ నష్టాలను జోడించడం ద్వారా 7 ట్రిలియన్ డాలర్లకు పైగా ఉంటుందని IMF అంచనా వేసింది.
- వాతావరణ లక్ష్యాలపై శిలజ ఇంధన సబ్సిడీల హానికరమైన ప్రభావాన్ని గుర్తించి ప్రపంచ నాయకులు ఈ సబ్సిడీలను దశలవారీగా తొలగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. 2009లో G20, APEC అసమర్థ సబ్సిడీలను తొలగించేందుకు ప్రతిజ్ఞ చేశాయి.
- 2010 నాటికి విధాన మార్పుల కోసం పోరాడటానికి ''ఫ్రెండ్స్ ఆఫ్ ఫాజిల్ ఫ్యూయల్ సబ్సిడీ రిఫార్మ్''ను కొన్ని దేశాలు ఏర్పాటు చేశాయి. అయితే ఈ కట్టుబాట్లు చాలావరకు విఫలమయ్యాయి.
- 2003, 2015 మధ్య కొంత పురోగతిని సాధించినప్పటికీ ఉక్రెయిన్ పై రష్యా దాడి వంటి సంఘటన తర్వాత 2021, 2022లో ఈ రాయితీలు సుమారు రెట్టింపవడంతో పురోగతిని అడ్డుకుంది.
- శిలాజ ఇంధన సబ్సిడీల సంస్కరణల్లో అనేక ఆర్థిక చిక్కులు ఉన్నాయి. సబ్సిడీలను తగ్గించడం వల్ల ఉత్పత్తి ఖర్చులు పెరిగి వినియోగదారుల ధరలను పెంచి ద్రవ్యోల్బణ పరిస్థితి ఏర్పడుతుంది. ఇవి ముఖ్యంగా తక్కువ ఆదాయ కుటుంబాలను ప్రభావితం చేయడం వల్ల తరుచుగా జనాదరణను పొందవు.
- 2021-22లో యూకేలో ఇంధన ధరల పెరుగుదల సమయంలో వాతావరణ లక్ష్యాల కంటే సరసమైన శక్తికి ప్రాధాన్యతనిచ్చారు. ఈ సూళ్లు స్వల్పకాలిక ఆర్థిక ఉపశమనాన్ని కలిగించి దీర్ఘ కాలిక పర్యావరణ లక్ష్యాలను నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది.
- ఇటువంటి ఇబ్బందులున్నప్పటికీ అధిక శిలాజ ఇంధన ధరలు, డిమాండ్, ఉద్గారాలను తగ్గించి పర్యావరణం, ప్రజారోగ్యానికి ప్రయోజనాన్ని చేకూరుస్తాయని ఆర్థికవేత్తలు వాదించారు.
- సంక్షోభ సమయంలో ధరల పెరుగుదల స్థాయిలను మించకుండా సబ్సిడీలను సంస్కరించవచ్చునని నిపుణులు పేర్కొన్నారు.
- సంక్షోభ సమయాల్లో కార్బన్ ఉద్గారాలను లాక్ చేయడం ద్వారా శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడంతో అర్థవంతమైన పురోగతిని సాధించవచ్చని IMF సూచించింది.

మహారాష్ట్రలో చక్కెర కర్మాగారాల యాంత్రీకరణ

- కార్మికుల కొరత తీవ్రమవుతున్న నేపథ్యంలో మహారాష్ట్రలోని చక్కెర కర్మాగారాలు మెకానికల్ హార్వెస్టర్ల వైపు మొగ్గు చూపుతున్నాయి.
- దేశంలో చెరుకు పంటను పూర్తిగా యాంత్రీకరించిన మొదటి కర్మాగారం లాతూర్‌లోని మంజర రైతుల సహకార చక్కెర కర్మాగారం. వీరిలో అనేక మంది నిర్మాణ, తయారీ ఇతర రంగాల్లో ఉపాధి కోరుకుంటున్న కారణంగా వ్యవసాయ రంగంలో కార్మికుల కొరత ఏర్పడుతుంది.
- ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో రైతులు చెరుకు కోత ప్రక్రియను నిర్వహించే విధంగా కాకుండా, మహారాష్ట్రలో చక్కెర మిల్లులు ఈ ప్రక్రియను నిర్వహిస్తాయి. ఈ మిల్లులు మధ్యవర్తులు లేదా ముకద్దమ్‌ల ద్వారా కార్మిక ముఠాలను నియమిస్తాయి. వీరికి టన్నుల లెక్కన చెల్లింపులు జరుగుతాయి.
- ఈ వ్యవస్థలో కార్మికులు రాకపోవడం, వృద్ధాప్య, శ్రామికశక్తి వంటి సమస్యలు ఉన్నాయి.
- చాలా మంది కార్మికులు ఇతర పరిశ్రమల్లో మెరుగైన జీవితం, తక్కువ శారీరక శ్రమతో కూడిన ఉద్యోగాలను ఎంచుకుంటున్న నేపథ్యంలో కార్మికుల కొరత ముఖ్యంగా పీక్ సీజన్లో క్రషింగ్ కార్యకలాపాలను అలస్యం చేస్తున్నాయి.
- ఈ సవాళ్లను ఎదుర్కొనడానికి మంజర సహకార సంస్థ 2020-21 నుంచి మెకానికల్ హార్వెస్టర్లను ఉపయోగించడం ప్రారంభించింది. మొదట 10 మెషీన్లతో ప్రారంభించి 2023-24నాటికి ఫ్యాక్టరీలో సుమారు 93 శాతం చెరుకు యాంత్రికంగా కోయబడుతూ ఈ సీజన్లో 100 శాతం యాంత్రీకరణను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.
- ఈ యంత్రాల ద్వారా మరింత సమర్థవంతమైన కోత, తక్కువ కూలీ ఖర్చులు, అధిక చక్కెర రికవరీ వంటి ప్రయోజనాలు ఉన్నాయి. చక్కెరలో కొంత భాగాన్ని వదిలే రైతు కూలీల వలె కాకుండా యంత్రాలు మొత్తం చెరుకును కత్తిరించి అధిక దిగుబడిని అందిస్తాయి.
- మెకానికల్ హార్వెస్టింగ్‌కు మారడం వల్ల మిల్లులు, రైతులు ఇరువురికి లాభదాయకంగా ఉంది. మంజర కో-ఆపరేటివ్ కార్మికుల కంటే మెషిన్ ఆపరేటర్లకు అధిక రెట్లు చెల్లించడం వల్ల హార్వెస్టర్లలో పెట్టుబడి పెట్టడానికి వ్యవస్థాపకులను ప్రోత్సహిస్తుంది.
- లాతూర్ జిల్లాలో యంత్రాల కోసం సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ నుంచి రుణాలు పొందిన వారిలో చాలావరకు ప్రైవేట్ వ్యవస్థాపకులు ఉన్నారు. ఈ యంత్రాలు, కార్మికులపై ఆధారపడటాన్ని తగ్గించి మరింత సమర్థవంతమైన పంట కోత ప్రక్రియను నిర్వహిస్తాయి.
- యాంత్రీకరణలో ప్రయోజనాలు ఉన్నప్పటికీ యంత్రాలు చెరుకును మాత్రమే కాకుండా సంప్రదాయంగా పశువులకు మేతగా ఉపయోగించే ఆకుపచ్చ బయళ్లను కూడా కత్తిరిస్తాయనే ఆందోళనలు కూడా ఉన్నాయి.
- ఉత్తరప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాలతో పోల్చితే, మహారాష్ట్రలో ఈ సమస్య తక్కువ ప్రాముఖ్యతను కలిగి ఉంది. మహారాష్ట్రలో చెరుకు పై భాగాలు శీతాకాలం, వసంతకాలంలో మేతకు వాడుతున్నారు.
- ఈ పై భాగాలను వదిలేయడం వల్ల సేంద్రియ పదార్థాన్ని పెంచడమే కాకుండా, ఒక రక్షక కవచంగా ఉంటూ నేల ఆరోగ్యాన్ని మెరుగపరుస్తుందని కొంత మంది రైతులు వాదించారు.
- మహారాష్ట్రలో మెకానికల్ హార్వెస్టింగ్ పరిధి పెరుగుతున్నప్పటికీ ఇది క్రమంగా జరిగే ప్రక్రియ, ధారాశివ్‌లోని నేచురల్ షుగర్ అండ్ అల్లైడ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రాబోయే ఐదేళ్లలో యాంత్రిక సాగును 20 నుంచి 50 శాతానికి పెంచాలని యోచిస్తుంది.
- రాష్ట్ర వ్యాప్తంగా యాంత్రీకరణ ప్రక్రియ సంప్రదాయ పద్ధతులను పూర్తిగా భర్తీ చేయలేనప్పటికీ ఇప్పుడు కొనసాగుతున్న కార్మికుల కొరత కారణంగా యాంత్రీకరణ అనివార్యంగా మారింది.

- అమిగోస్ సౌజన్యంతో ...

విద్య, ఉద్యోగ సమాచారం

ఎన్ఆర్‌డీఆర్ఎంలో...

గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ పరిధిలోని నేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ రీక్రియేషన్ మిషన్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 6881
- **పోస్టులు:** జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్, అకౌంట్ ఆఫీసర్, టెక్నికల్ అసిస్టెంట్, డేటా మేనేజర్, ఎంఐఎస్ మేనేజర్, ఎంఐఎస్ అసిస్టెంట్, ఎంటీ అఫీషియల్, ఫీల్డ్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్ తదితరాలు
- **అర్హతలు:** పోస్టును బట్టి పదోతరగతి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయస్సు:** 23- 43 ఏండ్ల మధ్య ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 24
- **వెబ్‌సైట్:** https://nrdrm.com

రైట్స్ లిమిటెడ్‌లో...

ప్రభుత్వ రంగ సంస్థ రైట్స్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 18
- **పోస్టులు:** అసిస్టెంట్ మేనేజర్
- **అర్హతలు:** సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణత
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 24
- **వెబ్‌సైట్:** https://www.rites.com

సీడాక్‌లో

చెన్నైలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 101
- **పోస్టులు:** ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ టెక్నీషియన్, సీనియర్ ప్రాజెక్ట్ ఇంజినీర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 20
- **వెబ్‌సైట్:** https://www.cdac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : జనరల్ స్టడీస్, ఉద్యమచరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

గ్రూప్స్ ప్రత్యేకం
జాగ్రఫీ

దేశంలో ఉద్భిజ్జ సంపద ఏ రకానికి చెందినది?

1. **భారతదేశ భౌగోళిక అంశాలతో సరికానిది గుర్తించండి?**
   1. భారత్ ఖండ భూభాగ దృష్ట్యా గోండ్వానా పలకకు చెందినది
   2. అంక్షాంశాల పరంగా 8 0 4' మధ్య ఉత్తరార్ధ గోళంలో ఉంది
   3. దేశానికి ఇండియా అనే పేరు సింధూ నది పేరు మీదుగా వచ్చింది
   4. గ్రీకులు 'ఇండోయి' అనే పదాన్ని ఆధారంగా చేసుకొని ఇండియాగా పిలిచారు
2. **కింది వాటిలో సరికానిది గుర్తించండి.**
   1. భారత ఉపఖండపు దేశాల మొత్తం సంఖ్య-7
   2. ఉపఖండ దేశాన్ని కలిపి ప్రస్తుతం ఒక ప్రాంతీయ, ఆర్థిక సహకార కూటమిగా (సార్క్)గా ఏర్పడి ఉన్నాయి
   ఎ. 1 బి. 2
   సి. 1, 2 డి. 1, 2 సరికావు
3. **కింది అంశాల్లో సరైనది గుర్తించండి.**
   1. 23 1/2 0 ఉత్తర అక్షాంశం అయిన కర్కటక రేఖ దేశంలో 8 రాష్ట్రాల గుండా ప్రయాణిస్తుంది
   2. భారత ప్రామాణిక రేఖాంశం 82 1/2 0 తూర్పు రేఖాంశం
   3. భారత ప్రామాణిక రేఖాంశం ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లాలో గల కాకినాడ పట్టణం గుండా ప్రయాణిస్తుంది.
   1. 1 2. 1, 2 3. 1, 3 4. 2, 3
4. **కింది వాటిని పరిశీలించండి?**
   ప్రతిపాదన (ఎ) : హిందూ మహాసముద్రంలో భారతదేశపు ప్రాదేశిక జలాలు 12 నాటికల్ మైళ్ల దూరం వరకు విస్తరించి ఉన్నాయి
   కారణం (ఆర్) : భారతదేశపు ప్రాదేశిక జిల్లాలోకి ఇతర దేశ నౌకలు ముందస్తు అనుమతి లేకుండా ప్రవేశించవచ్చు
   ఎ. ఎ, ఆర్ నిజం, ఎ కి ఆర్ సరైన వివరణ
   బి. ఎ, ఆర్ నిజం, కానీ ఎ కి ఆర్ సరైన వివరణ కాదు
   సి. ఎ నిజం, ఆర్ సరికాదు
   డి. ఎ సరికాదు, ఆర్ నిజమైనది
5. **కిందివాటిలో సరికాని ప్రతిపాదన?**
   ఎ. వాండూర్ బయోస్పియర్ లక్షదీవుల్లో విస్తరించి ఉంది
   బి. పశ్చిమతీరంలో విశాలమైన తీర మైదానం- మలబార్
   సి. సుప్రసిద్ధ ''అంజునాబీచ్'' గోవా తీరంలో కలదు
   డి. ప్రపంచంలో అతిపెద్ద నదీ ఆధారిత దీవి- మజూలి దీవి
6. **కింది వాటిని జతపరచండి?**

1. అండమాన్ సముదాయపు దీవులు	ఎ. ప్రవాళ దీవులు
2. రామేశ్వరం	బి. అగ్నిపర్వత దీవులు
3. డయ్యూ, డామన్	సి. ఖండ సంబంధ దీవి
4. మజూరి దీవి	డి. నది ఆధారిత దీవి
1. 1-బి, 2-ఎ, 3-సి, 4-డి	2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి	4. 1-డి, 2-బి, 3-సి, 4-ఎ

7. **కింది వాటిలో సరికాని జత?**
   1. డ్యూరాండ్ రేఖ :- పాక్-అఫ్గానిస్థాన్
   2. కోకో ఛానెల్ : భారత్- మయన్మార్
   3. పాక్ జలసంధి : భారత్ -శ్రీలంక
   4. మెక్‌మోహన్ రేఖ : భారత్-బంగ్లాదేశ్
8. **ప్రపంచంలో అతిపెద్ద ఆర్చిపెలాగో అని దేన్ని పిలుస్తారు?**
   1. థాయ్‌లాండ్ 2. మలేషియా
   3. ఇండోనేషియా 4. మాల్దీవులు
9. **కింది వాటిని జతపరచండి?**

1. అరుణాచల్ ప్రదేశ్	ఎ. పాట్‌కాయ్ బామ్ కొండలు
2. నాగాలాండ్	బి. నాగా కొండలు
3. మిజోరం	సి. లుషాయి కొండలు
4. అసోం	డి. మికిర్ కొండలు
5. మేఘాలయ	ఇ. గారో, ఖాసీ, జయంతీయ కొండలు
1. 1-బి, 2-ఎ, 3-సి, 4-డి, 5-ఇ	2. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
3. 1-ఎ, 2-బి, 3-ఇ, 4-సి, 5-డి	4. 1-సి, 2-బి, 3-డి, 4-ఇ, 5-ఎ

10. **కింది వాటిలో సరైన వాటిని గుర్తించండి?**
    1. బియాస్-రావి మధ్యగల అంతర్వేది- బారి
    2. రావి- చీనాబ్ నదుల మధ్యగల అంతర్వేది - రేచనా
    3. బియాస్ -సట్లెజ్ నదుల మధ్యగల అంతర్వేది- బిస్త్
    4. పైవన్నీ సరైనవి
11. **ఏ పర్వత స్వరూపాలు రూపాంతర ప్రాస్తి శిలలతో ఉన్న భూభాగంలో కలవు?**
    1. వింధ్యా పర్వతాలు
    2. సాత్పూర పర్వతాలు
    3. ఆరావళి పర్వతాలు
    4. అజంతా పర్వతాలు
12. **రాజీవ్‌ప్ల కొండలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?**
    1. మధ్యప్రదేశ్ 2. మహారాష్ట్ర 3. జార్ఖండ్
    4. ఛత్తీస్‌గఢ్
13. **''వైతరణి'' నది ఏ మైదానం గుండా ప్రవహిస్తుంది?**
    1. వంగా మైదానం
    2. కోరమండల్ మైదానం
    3. కొంకణ్ మైదానం
    4. కేసర మైదానం
14. **కింది వాటిలో సరికాని జత ఏది?**
    1. మహారాష్ట్ర - లోనార్ సరస్సు 2. ఒడిశా - సాల్ట్‌లేక్ సరస్సు
    3. చండీఘర్ - సుఖన సరస్సు 4. మణిపూర్ - లోక్‌తక్ సరస్సు
15. **నందాదేవి శిఖరం వేటిలో ఒక భాగం?**
    1. అసోం హిమాలయాలు 2. కుమయూన్ హిమాలయాలు
    3. నేపాల్ హిమాలయాలు 4. పంజాబ్ హిమాలయాలు
16. **హిమాలయాలు, పర్వతాలు ప్రధానంగా ఏ శిలలతో ఏర్పడ్డాయి?**
    1. అగ్ని శిలలు 2. ఫ్లూటోనిక్ 3. రూపాంతర 4. అవక్షేప శిలలు
17. **''సతతహరిత'' శృంగాకార ''అడవుల్లో** 4. సాంబార్ సరస్సు థార్

ఎడారిలో కలదు
1. 1, 2 ,4 2. 2, 3, 4
3. 1, 3 4. పైవన్నీ
22. **'షిల్లాంగ్' పీఠభూమి ఏ కొండలో విస్తరించి ఉంది?**
    1. ఖాశీ కొండలు 2. గారో కొండలు
    3. నాగా కొండలు
    4. జయంతియ కొండలు
23. **'' హరిశ్చంద్ర కొండలు'' ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?**
    1. మహారాష్ట్ర 2. కర్ణాటక
    3. పశ్చిమబెంగాల్ 4. కేరళ
24. **కింది వాటిలో భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలు?**
    ఎ. దేశ భూభాగ ఉనికి, అక్షాంశాల విస్తరణ
    బి. సముద్ర సామీప్యత
    సి. హిమాలయ వ్యవస్థ
    డి. రుతుపవన వ్యవస్థ
    ఇ. అరేబియా సముద్రంలో ఏర్పడే చక్రవాతాలు
    1. ఎ, డి 2. ఎ, బి, సి, డి
    3. ఎ, బి, డి, ఇ 4. ఎ, ఇ
25. **''శరత్ రుతువు'' కింది ఏ మాసాల మధ్య కాలపరిమితి ఉంటుంది?**
    1. చైత్రం- వైశాఖం
    2. శ్రావణం- భాద్రపదం
    3. ఆశ్వయుజం- కార్తీకం
    4. పుష్యం- మాఘం
26. **కింది వాటిలో సరికాని అంశం ?**
    1. పశ్చిమబెంగాల్- కాల బైశాఖిలు
    2. ఆంధ్రప్రదేశ్- ఏరువాక జల్లులు
    3. తెలంగాణ - తొలకరి జల్లులు
    4. జార్ఖండ్- నార్వెస్టర్స్
27. **1. దేశంలో దక్షిణం నుంచి ఉత్తరానికి పోయే కొలది వర్షపాత పరిమాణం తగ్గుతుంది.**
    2. గంగా మైదాన ప్రాంతంలో తూర్పు నుంచి పడమరకు పోయే కొలది వర్షపాత పరిమాణం తగ్గుతుంది
    ఎ. 1 సరైనది 2. 1, 2 సరైనవి
    3. 1, 2 సరికావు 4. 2 సరైనది
28. **దేశంలో అత్యధిక వర్షపాతం సంభవించే ప్రాంతాలు ఏవి ?**
    1. పశ్చిమ కనుమలు
    2. ఈశాన్య రాష్ట్రాలు
    3. హిమాలయ పర్వతాల మధ్యపాదాలు
    4. పైవన్నీ
29. **ఈశాన్య రుతుపవనాల ద్వారా గరిష్ఠ వర్షపాతం పొందే రాష్ట్రం?**
    1. ఆంధ్రప్రదేశ్ 2. తమిళనాడు
    3. మహారాష్ట్ర 4. కేరళ
30. **'' లానినో, ఎల్‌నినో'' అనే ద్విగ్విషయాలు దీనిలో ఉద్భవిస్తాయి?**
    1. పసిఫిక్ మహాసముద్రం
    2. బంగాళాఖాతం
    3. హిందూమహాసముద్రం
    4. అట్లాంటిక్ మహాసముద్రం
31. **హేలీ సిద్ధాంతం ప్రకారం నైరుతి రుతుపవనాలు ఏ స్థానిక పవనాల కోవకు చెందుతాయి?**
    1. భూ పవనాలు
    2. సముద్ర పవనాలు
    3. పర్వత పవనాలు
    4. లోయ పవనాలు
32. **''షోల్యాస్'' అడవులు దేశంలో ఎక్కడ విస్తరించి ఉన్నాయి?**
    1. హిమాలయాల్లో 1800 మీ -3,300 మీ.ల ఎత్తులో
    2. మధ్యప్రదేశ్‌లోని షెహ్యోషంగాబాద్ జిల్లాలో
    3. పంజాబ్ హిమాలయాలు
    4. నీలగిరి పర్వతాలు, అన్నామలై కొండల్లో 1200 మీ. కంటే ఎక్కువ ఎత్తులో
33. **దేశంలో సాల్ అరణ్యాలు అధికంగా ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?**
    1. మధ్యప్రదేశ్ 2. తమిళనాడు
    3. కర్ణాటక 4. బీహార్
34. **కింది వాటిలో తప్పుగా సూచించినది?**
    1. జిమ్‌కార్బెట్ జాతీయపార్క్- ఉత్తరాఖండ్
    2. బండీపూర్ జాతీయ పార్క్- కర్ణాటక
    3. జల్దపార సంరక్షణ కేంద్రం- ఖడ్గ మృగాలకు ప్రసిద్ధి
    4. ఘన పక్షి సంరక్షణ కేంద్రం- గుజరాత్
35. **పశ్చిమ హిమాలయ ప్రాంతాల్లో పెరిగే ముఖ్యమైన వృక్షజాతి?**
    1. జూనిఫర్ 2. సాల్
    3. చెస్ట్‌నట్ 4. తెస్సార్
36. **దేశంలో ఉద్భిజ్జ సంపద ఏ రకానికి చెందినది?**
    1. సవన్నాలు 2. ప్రయరీలు
    3. మెత్తటి కలపనిచ్చే అడవి
    4. గట్టి కలపనిచ్చే అడవి

సమాధానాలు			
1.4	2.3	3.2	4.3
5.1	6.1	7.4	8.3
9.1	10.4	11.3	12.2
13.3	14.2	15.2	16.4
17.3	18.2	19.2	20.1
21.4	22.1	23.1	24.2
25.3	26.4	27.2	28.4
29.2	30.1	31.2	32.4
33.1	34.4	35.1	36.4

ఆంజనేయులు
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్, విహారాబాద్

అశోకుడికి బౌద్ధమత దీక్ష ఇచ్చిన గురువు ఎవరు?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ

మౌర్య యుగం

1. భారతదేశంలో అత్యధిక ప్రాంతాన్ని ఒకే పాలన కిందికి తీసుకొచ్చిన మొదటి పాలకులు ఎవరు?
ఎ) మౌర్యులు బి) నంద
సి) హర్యాంక డి) గుప్త
2. మౌర్య వంశ స్థాపకుడైన చంద్రగుప్త మౌర్యుడి కులాన్ని గురించి ప్రస్తావించిన గ్రంథం ఏది?
ఎ) పరిశిష్ట పర్వన్
బి) బృహత్కథా మంజరి
సి) ముద్రా రాక్షసం డి) కథాసరిత్సాగర
3. కౌటిల్యుడు 1000 కార్షాపణాలకు చంద్రగుప్త మౌర్యుడిని కొని, తక్షశిలలో విద్యాభ్యాసం చేయించినట్లు తెలుపుతున్న సాహిత్యం ఏది?
ఎ) జైన సాహిత్యం బి) బౌద్ధ సాహిత్యం
సి) వైదిక సాహిత్యం డి) పైవేవీ కావు
4. కిందివాటిలో సరైంది ఏది?
ఎ) చంద్రగుప్తుడు చివరి నందరాజు ధనానందుడిని ఓడించి, మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించాడు
బి) చంద్రగుప్తుడికి పర్వతకుడు అనే రాజు సహాయం చేసినట్లు పరిశిష్ట పర్వన్ అనే జైనగ్రంథం తెలుపుతోంది
సి) వాయవ్య భారత ఆధిపత్యం కోసం చంద్రగుప్తుడికి, మాసిడోనియా రాజు సెల్యూకస్ నికేటర్‌కు మధ్య యుద్ధం జరిగింది
డి) పైవన్నీ
5. చంద్రగుప్త మౌర్యుడి ఆస్థానానికి సెల్యూకస్ నికేటర్ రాయబారిగా పంపిన మెగస్తనీస్ రచించిన గ్రంథం?
ఎ) ఇండికా బి) నేచురల్ హిస్టరీ
సి) పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ
డి) ది అనబేసిస్ ఆఫ్ అలెగ్జాండర్
6. పశ్చిమ ప్రాంతంలో సౌరాష్ట్ర వరకు చంద్రగుప్త మౌర్యుడి రాజ్యం విస్తరించినట్లు తెలుపుతున్న శాసనం ఏది?
ఎ) హాతిగుంఫా బి) జునాగఢ్
సి) అలహాబాద్ డి) విలస
7. జునాగఢ్ శాసనం ప్రకారం ఏ సౌరాష్ట్ర గవర్నర్ 'సుదర్శన తటాకం'ను నిర్మించారు?
ఎ) పుష్య గుప్తుడు బి) బుధ గుప్తుడు
సి) తిష్య డి) ఇంద్ర కరణుడు
8. చంద్రగుప్త మౌర్యుడు సల్లేఖన వ్రతాన్ని ఏ ప్రాంతంలో ఆచరించాడు?
ఎ) సువర్ణగిరి బి) శ్రావణ బెళగొళ
సి) పాటలీపుత్రం డి) వైశాలి
9. గ్రీకులు బిందుసారుడిని 'అమిత్ర ఖేట్స్' అని పేర్కొన్నారు. అంటే?
ఎ) అమిత ప్రేమ ఉన్నవాడు
బి) ఎన్నో విజయాలు సాధించినవాడు
సి) శత్రువులను భయంకరంగా నాశనం చేసినవాడు
డి) శత్రువులను క్షమించినవాడు
10. తక్షశిలలో తిరుగుబాటును అణచివేయడానికి అశోకుడిని బిందుసారుడు పంపినట్లు తెలుపుతున్న ఆధారాలు ఏవి?
ఎ) దివ్య వదన గ్రంథం
బి) షిర్‌కాఫ్ శాసనం సి) ఎ, బి
డి) పైవేవీ కావు
11. ప్రఖ్యాత అజీవక పండితుడు పింగళి వత్స ఏ మౌర్యపాలకుడి ఆస్థానంలో ఉండేవాడు?
ఎ) బిందుసారుడు బి) అశోకుడు
సి) కునాల డి) సంప్రతి
12. బిందుసారుడి వారసుల మధ్య వారసత్వ యుద్ధం జరిగిన కాలం?
ఎ) క్రీ.పూ. 270 – 260
బి) క్రీ.పూ. 273 – 269
సి) క్రీ.పూ. 267 – 265
డి) క్రీ.పూ. 265 – 260
13. అశోకుడి శాసనాలను జేమ్స్ ప్రిన్సెప్ చదివిన సంవత్సరం ఏది?
ఎ) 1837 బి) 1860 సి) 1875 డి) 1825
14. 'అశోక' పేరుతో కనుగొన్న మొదటి శాసనం ఏది?
ఎ) జౌళి శాసనం బి) దౌగడ
సి) మస్కి డి) ఉడెగొళం
15. మౌర్యుల కాలంలో గూఢచారులుగా ఎవరిని నియమించేవారు?
ఎ) వేశ్యలు బి) వితంతువులు
సి) అనాథ బాలలు డి) పైవారందరినీ
16. పురాణాలు అశోకుడిని ఏమని పేర్కొన్నాయి?
ఎ) ప్రియదర్శి బి) దేవానాంప్రియ
సి) అశోకవర్ధన డి) పైవేవీ కావు
17. అశోకుడు రాజు కాక ముందు ఏ ప్రాంతానికి రాజ ప్రతినిధిగా పనిచేశాడు?
ఎ) ఉజ్జయినీ బి) తక్షశిల
సి) గాంధార డి) కళింగ
18. అశోకుడు తన సోదరుల్లో తిష్యను తప్ప మిగిలిన 99 మందిని హతమార్చి రాజ్యాన్ని ఆక్రమించినట్లు తెలుపుతున్న గ్రంథం?
ఎ) దీప వంశ బి) మహా వంశ
సి) చుళు వంశ డి) టిబెట్ చరిత్ర
19. శాసనాల్లో (అలహాబాద్ స్తంభ శాసనం) అశోకుడి భార్యగా ఎవరిని పేర్కొన్నారు?
ఎ) కారువాకి బి) అసంధి మిత్ర
సి) తిష్యరక్షిత డి) విదిశ మహాదేవి
20. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) అశోకుని జీవితం మలుపుతిప్పిన సంఘటన కళింగయుద్ధం (క్రీ.పూ. 262 – 261)
బి) అశోకుడు రాజ్యానికి వచ్చిన 8 ఏళ్ల తర్వాత కళింగయుద్ధం చేసినట్లు 13వ శిలా శాసనం తెలుపుతోంది
సి) కళింగయుద్ధ పరిణామాలకు చలించి అశోకుడు బౌద్ధ మతం స్వీకరించినట్లు బభ్రూ శాసనం తెలుపుతోంది
డి) పైవన్నీ
21. అశోకుడికి బౌద్ధమత దీక్ష ఇచ్చిన గురువు?
ఎ) ఉప గుప్తుడు
బి) సింహళ గ్రంథాల ప్రకారం నిగ్రధ
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
22. ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రాంతంలో అశోకుడి పెద్ద శిలాశాసనం లభించింది?
ఎ) ఎర్రగుడి బి) రేణిగుంట
సి) బేతంచర్ల డి) మందపల్లి
23. అశోకుడు ప్రజల్ని తన కన్నబిడ్డలుగా భావించినట్లు తెలుపుతున్న శాసనం?
ఎ) ధౌళి బి) జౌగడ
సి) ఎ, బి డి) పైవేవీకావు
24. ద్వి భాషల్లో ఉన్న అశోకుడి శాసనం ఏది?
ఎ) కాందహార్ బి) బైరట్
సి) కల్సి డి) అలహాబాద్
25. అశోకుడు బుద్ధుడి జన్మస్థలం సందర్శించి ఆ గ్రామ ప్రజలకు పన్ను మినహాయింపు ఇచ్చినట్లు తెలుపుతున్న శాసనం ఏది?
ఎ) రాంపూర్వ బి) రుమ్మిందై
సి) కౌశాంబి డి) మస్కిషేరా
26. అశోకుడి శాసనాలను తరలించిన వ్యక్తులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
గ్రూప్ – ఎ
1. అలహాబాద్ శాసనం
2. తోప్రా, మీరట్ శాసనాలు
3. బైరట్ శాసనం
గ్రూప్ – బి
a. అక్బర్
b. ఫిరోజ్ షా తుగ్లక్
c. కన్నింగ్ హామ్
ఎ) 1-a, 2-b, 3-c
బి) 1-c, 2-b, 3-a
సి) 1-b, 2-a, 3-c
డి) 1-a, 2-c, 3-b
27. అశోకుడి శాసనాలు ఎక్కువగా బ్రాహ్మీలిపిలో ఉన్నాయి. అయితే ఖరోష్ఠి లిపిలో ఉన్న శాసనం ఏది?
ఎ) మన్‌షేరా బి) షాబాజ్ గిరి
సి) ఎ, బి డి) ఏదీకాదు
28. అశోకుడు 250 రాత్రులు బౌద్ధ సంఘంలో గడిపినట్లు తెలుపుతున్న శాసనం?
ఎ) ఎర్రగుడి బి) మస్కి
సి) ఎ, బి డి) ఏదీకాదు
29. జతపరచండి.
గ్రూప్ – ఎ
1. యజ్ఞాలు, జంతుబలుల నిషేధం
2. ధర్మ మహామాత్యల నియామకం
3. బోధివృక్షం సందర్శన
4. పరమత సహనం
5. కళింగయుద్ధం, సమకాలీన రాజులు
గ్రూప్ – బి
a. మొదటి శిలాశాసనం
b. అయిదో శిలాశాసనం
c. ఎనిమిదో శిలా శాసనం
d. 7, 12వ శిలాశాసనాలు
e. 13వ శిలాశాసనం
ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
సి) 1-c, 2-e, 3-b, 4-a, 5-d
డి) 1-b, 2-e, 3-a, 4-d, 5-c
30. కింది వాటిలో అశోకుడు నిర్వహించిన బౌద్ధ సంగీతి ఏది?
ఎ) మొదటి సంగీతి బి) రెండో సంగీతి
సి) మూడో సంగీతి డి) నాలుగో సంగీతి
31. అశోకుడు వివిధ ప్రాంతాలకు పంపిన ప్రచారకులు, ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
గ్రూప్ – ఎ
1. శ్రీలంక
2. హిమాలయప్రాంతం
3. సువర్ణభూమి (బర్మా)
4. కశ్మీర్, గాంధార
5. మహిష మండలం
గ్రూప్ – బి
a. మహేంద్ర, సంఘమిత్ర
b. మజ్జిహిమ
c. సోనా, ఉత్తర
d. మజ్ హంతిక
e. మహాదేవుడు
ఎ) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
బి) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
సి) 1-c, 2-e, 3-b, 4-d, 5-a
డి) 1-b, 2-e, 3-a, 4-d, 5-c
32. అశోకుడి తర్వాతి పాలకులు ఎవరు?
ఎ) తూర్పు ప్రాంతం – దశరథుడు
బి) పశ్చిమ ప్రాంతం– కునాల
సి) ఎ, బి డి) పైవేవీ కావు
33. కింది వారిలో కశ్మీరీ చరిత్రలో ప్రముఖ స్థానం కలిగిన అశోకుడి కుమారుడు ఎవరు?
ఎ) కునాల బి) సంప్రతి
సి) మహేంద్ర డి) జలుక
34. మౌర్య వంశ చివరి పాలకుడు ఎవరు?
ఎ) బృహద్రథుడు బి) దశరథుడు
సి) సంప్రతి డి) కునాల
35. మౌర్యుల పాలనను అంతం చేసి శుంగ వంశాన్ని స్థాపించింది ఎవరు?
ఎ) అగ్నిమిత్ర శుంగ
బి) పుష్యమిత్ర శుంగ
సి) దేవభూతి డి) వసుమిత్ర
36. మౌర్యవంశ పతనం గురించి తెలుపుతున్న లిఖిత ఆధారాలు ఏవి?
ఎ) హర్ష చరిత్ర బి) విష్ణు పురాణం
సి) ఎ, బి డి) పైవేవీ కావు
37. మౌర్యుల పాలన ఎన్నేళ్లు కొనసాగింది?
ఎ) 150 బి) 137 సి) 100 డి) 400
38. మౌర్యుల పాలనను తెలుపుతున్న ముఖ్య ఆధారం?
ఎ) కౌటిల్యుడు – అర్థశాస్త్రం
బి) మెగస్తనీస్ – ఇండికా
సి) ఎ, బి డి) పైవేవీ కావు
39. కింది వాటిలో కౌటిల్యుడు పేర్కొన్న సప్తాంగాలకు చెందినవి?
ఎ) రాజు, రాజ్యం బి) మంత్రి, దుర్గం
సి) దండం, మిత్రరాజ్యం, కోశం
డి) పైవన్నీ
40. కింది వాటిలో అశోకుడి ఏ శాసనం మంత్రి పరిషత్ గురించి వివరిస్తోంది?
ఎ) మూడో శిలాశాసనం
బి) ఆరో శిలాశాసనం
సి) ఎ, బి డి) పైవన్నీ
41. మౌర్యుల కాలంలో ముఖ్య విభాగాలు, అధిపతులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
గ్రూప్ – ఎ
1. సీతాధ్యక్షుడు
2. అకరాధ్యక్షుడు
3. లక్షణాధ్యక్షుడు
4. పోతువాధ్యక్షుడు
5. గణికాధ్యక్షుడు
గ్రూప్ – బి
a. రాజు భూముల నిర్వహణ
b. గనులు
c. టంకశాల
d. తూనికలు, కొలతలు
e. వేశ్యలు
ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
సి) 1-b, 2-e, 3-d, 4-c, 5-a
డి) 1-c, 2-a, 3-d, 4-e, 5-b
42. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) సమాహర్త – పన్నులు వసూలు చేసే అధికారి
బి) సన్నిధాత – ప్రభుత్వ ఆదాయాన్ని భద్రపరచే అధికారి
సి) తీర్థులు – మంత్రి పరిషత్ ఉపాధ్యక్షుడు
డి) పైవన్నీ
43. మౌర్యుల కాలంలో ఇతీజ్ఞ మహామాత్రులు ఏ శాఖను పర్యవేక్షించేవారు?
ఎ) రహదారుల పర్యవేక్షణ
బి) స్త్రీల సంక్షేమం
సి) వృద్ధుల సంక్షేమం
డి) దమ్మ ప్రచారం
44. మౌర్యుల నగరపాలనను విపులంగా వివరించి గ్రంథం?
ఎ) ఇండికా బి) అర్థశాస్త్రం
సి) కథావత్తు డి) విష్ణుపురాణం
45. మౌర్యుల సామ్రాజ్యంలో ప్రధాన భాగాలు, రాజధానులను జతపరచండి.
గ్రూప్ – ఎ
1. మౌర్య సామ్రాజ్యం
2. ఉత్తరాపథం
3. పశ్చిమ పథం (అవంతి)
4. ప్రాచ్య పథం (కళింగ)
5. దక్షిణా పథం
గ్రూప్ – బి
a. పాటలీపుత్రం
b. తక్షశిల
c. ఉజ్జయినీ
d. తోసలి
e. సువర్ణగిరి
ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
సి) 1-c, 2-e, 3-b, 4-a, 5-d
డి) 1-b, 2-e, 3-d, 4-c, 5-a
46. పాటలీపుత్రం ఏ నదుల సంగమ ప్రాంతంలో ఉంది?
ఎ) సోన్, గండక్ బి) గంగా, సోన్
సి) ఘాగ్రా, గండక్
డి) గంగా, ఘాగ్రా
47. మౌర్యుల పాలనా విభాగాలు, అధికారులకు సంబంధించి కింది వాటిలో సరైంది?
ఎ) జనపథం– యువరాజు
బి) ఆహారం – ప్రాదేశికుడు, రజ్జుక
సి) విషయం– స్థానిక, గోప
డి) పైవన్నీ

సమాధానాలు

1) ఎ; 2) సి; 3) బి; 4) డి; 5) ఎ; 6) బి; 7) ఎ; 8) బి; 9) సి; 10) సి; 11) ఎ; 12) బి; 13) ఎ; 14) సి; 15) డి; 16) సి; 17) ఎ; 18) బి; 19) ఎ; 20) డి; 21) సి; 22) ఎ; 23) సి; 24) ఎ; 25) బి; 26) ఎ; 27) సి; 28) సి; 29) ఎ; 30) సి; 31) బి; 32) సి; 33) డి; 34) ఎ; 35) బి; 36) సి; 37) బి; 38) సి; 39) డి; 40) సి; 41) ఎ; 42) డి; 43) బి; 44) ఎ; 45) ఎ; 46) బి; 47) డి.

సాధారణ గుండె లయను నియంత్రించే విటమిన్?

మానవ శరీరానికి 13 విటమిన్లు అవసరం. వీటిని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించారు. అవి నీటిలో కరిగేవి, కొవ్వుల్లో కరిగేవి. ఎ, డి, ఇ, కె విటమిన్లు కొవ్వుల్లో కరుగుతాయి. ఇవి కొవ్వు కణాల్లో నిల్వ ఉంటాయి. విటమిన్ బి, సిలు నీటిలో కరుగుతాయి. వీటిని శరీరం ఎక్కువ మొత్తంలో నిల్వ ఉంచుకోలేదు. కాబట్టి ఇవి లభించే ఆహారం ఎక్కువగా తీసుకోవాలి.

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం
బయాలజీ

విటమిన్లు

- మనిషి ఆహారంలో స్వల్ప మోతాదులో మాత్రమే అవసరమయ్యే కర్బన పోషకాలు విటమిన్లు.
- విటమిన్లు శక్తి వనరులు కాదు.
- ఒక విటమిన్ లేదా విటమిన్‌లోని ఒక భాగం లేదా విటమిన్ నుంచి ఏర్పడిన ఉత్పాదకం సహ ఎంజైమ్‌గా వ్యవహరిస్తూ రసాయనిక చర్యలో పాల్గొనే ఎంజైమ్‌లకు సహాయపడతాయి.
- విటమిన్ అనే పదాన్ని కాసిమర్ ఫంక్ ప్రతిపాదించాడు. విటమిన్లను ఆంగ్ల అక్షరాల క్రమంలో నామకరణం చేసే పద్ధతిని ప్రతిపాదించింది జె.సి. డ్రుమాన్డ్.
- విటమిన్లు ప్రధానంగా 2 రకాలు
  - **కొవ్వులో కరిగేవి:** ఎ, డి, ఇ, కె.
  - **నీటిలో కరిగేవి:** బి–కాంప్లెక్స్, సి

విటమిన్ - ఎ

విటమిన్–ఎ రసాయన నామం రెటినాల్. సాధారణ నామం జీరాఫ్తాల్మియా నిరోధక విటమిన్. ఆరోగ్యకరమైన దృష్టికి, సాధారణ ఆరోగ్యానికి ఇది అవసరం. ఈ విటమిన్ లోపిస్తే కంటిలోని కార్నియా దెబ్బతిని జీరాఫ్తాల్మియా సంభవిస్తుంది.

లభ్యత: క్యారెట్, పసుపు రంగులోని ఫలాలు, నారింజ, సొరచేప కాలేయం నూనె, ఆకుకూరలు, జంతువుల కాలేయంలో ఎక్కువగా లభిస్తుంది. శాకాహారంలో ఇది బీటా కెరోటిన్ రూపంలో లభిస్తుంది. పేగులోని సూక్ష్మజీవులు దీన్ని రెటినాల్‌గా మారుస్తాయి.

విటమిన్ - డి

దీని రసాయన నామం కాల్సిఫెరాల్. దీన్నే రికెట్స్ నిరోధక విటమిన్, సన్‌షైన్ విటమిన్ అని కూడా పిలుస్తారు. బలమైన ఎముకలు, దంతాలకు ఇది అవసరం. శరీరంలోని కాల్షియం, ఫాస్ఫరస్, జీవక్రియలను నియంత్రిస్తుంది. ఈ విటమిన్ లోపిస్తే చిన్నారుల్లో రికెట్స్ వ్యాధి సంభవిస్తుంది. ఎముకలు బలహీనపడి, వంకరలు తిరిగడం ఈ వ్యాధి లక్షణం. పెద్దల్లో ఈ విటమిన్ లోపం వల్ల ఎముకలు బలహీనపడి ఆస్టియోమలేసియా వ్యాధి సంభవిస్తుంది.

లభ్యత: శాకాహారంలో ఇది లభించదు. పాలు, గుడ్లు, కాడ్ చేప కాలేయం నూనె, జంతువుల కాలేయం, పుట్టగొడుగుల్లో సమృద్ధిగా లభిస్తుంది.

విటమిన్ - ఇ

దీని రసాయన నామం టోకోఫెరాల్. దీన్ని బ్యూటీ విటమిన్ లేదా వ్యంధ్యత్వ నిరోధక విటమిన్ అంటారు. స్త్రీ, పురుషుల్లో ప్రత్యుత్పత్తి వ్యవస్థకు ఇది అవసరం. కాంతివంతమైన చర్మాన్ని ఇస్తుంది. దీని లోపం అరుదుగా సంభవిస్తుంది. ఇది లోపిస్తే పురుషుల్లో వ్యంధ్యత్వం వస్తుంది, మహిళల్లో గర్భస్రావం జరుగుతుంది.

లభ్యత: ఫలాలు,కూరగాయలు, విత్తనాలు (బాదం, పిస్తా), చేపలు, మాంసం, చేప నూనె, కాలేయంలో లభిస్తుంది.

విటమిన్ - కె

దీని రసాయన నామం ఫిలోక్వినోన్ లేదా మెనాక్వినోన్. దీన్ని రక్తస్రావ నిరోధక విటమిన్ అని కూడా అంటారు. రక్త స్కంధన ప్రక్రియలో అనుబంధ రక్తస్కంధన కారకంగా ఇది వ్యవహరిస్తుంది. ఈ విటమిన్ లోపిస్తే గాయాలైనప్పుడు రక్తం ఆలస్యంగా గడ్డ కడుతుంది.

లభ్యత: పేగులోని సూక్ష్మజీవులు దీన్ని తయారుచేస్తాయి. కాలిఫ్లవర్, క్యాబేజి, ఆకుకూరలు, కాలేయం, మూత్రపిండాల్లో లభిస్తుంది.

విటమిన్ - సి (ఆస్కార్బిక్ ఆమ్లం)

ఇది స్కర్వి నిరోధక విటమిన్. బలమైన చిగుళ్లకు, నోటి ఆరోగ్యానికి ఇది అవసరం. ఇది లోపిస్తే స్కర్వి వ్యాధి సంభవిస్తుంది.

లక్షణాలు: చిగుళ్ల నుంచి రక్తం కారడం, దంతాలు ఊడిపోవడం, నాలుకపై పుండ్లు ఏర్పడటం ఈ వ్యాధి లక్షణాలు.

లభ్యత: నారింజ, బత్తాయి, నిమ్మ లాంటి సిట్రస్ ఫలాలు, ఉసిరి, మాంసం, కాలేయంలో లభిస్తుంది.

విటమిన్ - బి1

దీని రసాయన నామం థయమిన్. బెరిబెరి నిరోధక విటమిన్ అని అంటారు. శక్తి విడుదల, నాడీవ్యవస్థ, రక్తప్రసరణ అభివృద్ధి వ్యవస్థకు అవసరం. దీనిలోపం ద్వారా బెరిబెరి వ్యాధి వస్తుంది. చిన్నారుల్లో తడి బెరి బెరి (ఛాతీలో నీరు నిండటం), పెద్దల్లో పొడి బెరిబెరి(చర్మం పొడిబారటం) సంభవిస్తుంది. పాలీన్యూరిటిస్ అనే నాడీ క్షీణత వ్యాధి సంభవిస్తుంది.

లభ్యత: పొట్టు తీయని అన్ని రకాల ధాన్యాలు, మాంసంలో లభిస్తుంది.

విటమిన్ - బి2

దీన్నే విటమిన్–జి లేదా ఎల్లో ఎంజైమ్ అని కూడా అంటారు. కొవ్వులు, పిండి పదార్థాల జీవక్రియలో పాల్గొంటుంది. ఈ విటమిన్ లోపిస్తే అరిబోఫ్లెవినోసిస్ అనే వ్యాధి వస్తుంది. నోటి అంచున పగుళ్లు ఏర్పడటం(ఖీలోసిస్/ యాంగ్యులర్ స్టొమాటిస్), నాలుక వాపు (గ్లోసైటిస్) ఈ వ్యాధి లక్షణాలు.

లభ్యత: పాలు, పాల ఉత్పత్తుల్లో ఎక్కువగా ఉంటుంది. కాబట్టి దీన్ని లాక్టోఫ్లెవిన్ అని, గుడ్ల పచ్చసొనలోనూ అధికంగా లభించడం వల్ల ఓవోఫ్లెవిన్ అని అంటారు. కాలేయంలోనూ ఉంటుంది కాబట్టి హెపటోఫ్లెవిన్ అని కూడా అంటారు. ఎండు ఫలాలు, కూరగాయలు, మాంసంలో లభిస్తుంది.

విటమిన్ - బి3

దీని రసాయన నామం నియాసిన్. నికోటినిక్ యాసిడ్ లేదా నికోటినమైడ్‌గానూ పిలుస్తారు. ఇది పెల్లగ్రా నిరోధక విటమిన్. ఆరోగ్యకరమైన నాడీవ్యవస్థ, చర్మం, జీర్ణక్రియకు ఇది అవసరం. ఈ విటమిన్ లోపిస్తే పెల్లగ్రా వ్యాధి సంభవిస్తుంది. చర్మం ఎర్రగా కందడం(డెర్మటైటిస్), నీళ్ల విరేచనాలు (డయేరియా), మతిమరుపు (డెమెన్షియా) ఈ వ్యాధి లక్షణాలు. తీవ్రలోపం తలెత్తితే మరణించే ప్రమాదం ఉంది. అందుకే దీన్ని 4డి/3డి సిండ్రోమ్ అంటారు.

లభ్యత: మాంసం, కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాల్లో ఎక్కువగా లభిస్తుంది.

విటమిన్ - బి5

దీన్నే పాంటోథెనిక్ యాసిడ్ అని పిలుస్తారు. కో ఎంజైమ్–ఎ గానూ వ్యవహరిస్తారు. కొలెస్ట్రాల్, న్యూరోట్రాన్స్‌మీటర్ల ఉత్పాదన, శక్తి విడుదలకు విటమిన్–బి5 అవసరం. దీనిలోపం వల్ల అరికాళ్లలో మంటలు కలిగే బర్నింగ్ ఫీట్ సిండ్రోమ్ వస్తుంది.

లభ్యత: మాంసం, గుడ్లు, బ్రెడ్‌లో లభిస్తుంది.

విటమిన్ - బి6

దీన్నే పైరిడాక్సిన్ లేదా పైర్డాక్సల్ ఫాస్ఫేట్ అంటారు. ప్రొటీన్ల జీవక్రియకు ఇది అవసరం. ఈ విటమిన్ లోపిస్తే చర్మం పొడిబారుతుంది. విపరీతమైన బలహీనత వస్తుంది. మార్నింగ్ డిసీజ్ అనే వ్యాధి సంభవిస్తుంది.

లభ్యత: మాంసం, గోధుమ, మొక్కజొన్న, సోయాబీన్, వేరుశనగ, బాదంలో ఎక్కువ మోతాదులో లభిస్తుంది.

విటమిన్ - బి7

దీన్నే విటమిన్ –హెచ్, బయోటిన్ అని కూడా పిలుస్తారు. శక్తి విడుదల, అమైనో ఆమ్లాలు, గ్లైకోజన్ ఉత్పత్తికి అవసరం. పేగులోని సూక్ష్మజీవులు దీన్ని అందిస్తాయి. ఈ విటమిన్ చాలా అరుదుగా లోపిస్తుంది. ఉడికించని గుడ్డు తెల్ల సొనలో ఎవిడిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది బయోటిన్ వినియోగాన్ని అడ్డుకుంటుంది.

విటమిన్ - బి9

దీన్నే ఫోలిక్ యాసిడ్ అంటారు. ఎర్రరక్తకణాల పరిపక్వత, హీమోగ్లోబిన్ తయారీకి ఇది అవసరం. పిండం అభివృద్ధి, మానసిక వికాసానికి తోడ్పడుతుంది. ఈ విటమిన్ లోపిస్తే మెగాలోబ్లాస్టిక్ లేదా మ్యాక్రోసైటిక్ అనీమియా వ్యాధి వస్తుంది. గర్భిణుల్లో ఇది తీవ్రంగా లోపిస్తే పుట్టబోయే పిల్లల్లో స్పైనా బిఫిడా అనే మానసిక వైకల్యం సంభవిస్తుంది

లభ్యత: స్ట్రాబెర్రీ, టమాట, కాలిఫ్లవర్, అరటి, క్యాబేజి, పాలకూర, నారింజల్లో లభిస్తుంది.

విటమిన్ - బి12

దీన్నే సైనోకోబాలమిన్ అంటారు. ఎర్ర రక్తకణాల పరిపక్వత, హీమోగ్లోబిన్ తయారీకి అవసరం. ఈ విటమిన్ లోపిస్తే పెర్నిసియస్ అనీమియా సంభవిస్తుంది.

లభ్యత: మాంసాహారం, గుడ్లు, పాల లాంటి జంతు ఉత్పత్తుల్లో మాత్రమే లభిస్తుంది. మొక్కల్లో లభించదు.

విటమిన్ - బి17

దీన్నే యాంటి కేన్సర్ విటమిన్ అని అంటారు. వాస్తవానికి ఇది విటమిన్ కాదు. మొక్కల్లో కేన్సర్ నిరోధక లక్షణాలున్న రసాయనాలన్నింటినీ కలిపి బి17 అంటారు.

మాదిరి ప్రశ్నలు

1. కిందివాటిలో B_{15} అని పిలిచే విటమిన్?
ఎ) పాంటోథెనిక్ ఆమ్లం
బి) పంగామిక్ ఆమ్లం
సి) నియాసిన్ డి) ఫోలిక్ ఆమ్లం
2. ఒక గ్రాము కొవ్వు నుంచి ఎన్ని కేలరీల శక్తి విడుదలవుతుంది?
ఎ) 4.1 బి) 4.3 సి) 9.3 డి) 8.0
3. కింది వాటిలో ఆవశ్యక అమైనోఆమ్లం?
ఎ) అలనిన్ బి) ప్రోలిన్
సి) సిస్టీన్ డి) ఆర్జినిన్
4. చర్మం, రోమాలు, గోళ్లు తదితరాల్లో ఉండే ప్రత్యేకమైన ప్రొటీన్?
ఎ) కెరోటిన్ బి) కెరాటిన్
సి) అల్బుమిన్ డి) కాండ్రిన్
5. తల్లిపాలలో ఉండే ప్రొటీన్ల శాతం?
ఎ) 2.4 బి) 3.1 సి) 6.2 డి) 0.3
6. మేక పాలలో ఉండే లాక్టోజ్ శాతం?
ఎ) 3.6 బి) 4.6 సి) 4.2 డి) 0.7
7. అధిక నీటి శాతం ఉన్న పాలు?
ఎ) ఆవు పాలు బి) గేదె పాలు
సి) మేక పాలు డి) గాడిద పాలు
8. విటమిన్ B_{12} లోపం ద్వారా వచ్చే రక్తహీనత ను ఏమంటారు?
ఎ) పెర్నిసియస్ రక్తహీనత
బి) న్యూట్రిషినల్ రక్తహీనత
సి) మెగలోబ్లాస్టిక్ రక్తహీనత
డి) మ్యాక్రోస్టిక్ రక్తహీనత
9. మానవుడి సాధారణ జీవక్రియ రేటు(బీఎంఆర్)కు ఎన్ని కేలరీ శక్తి అవసరం?
ఎ) 1200–1500 బి) 1500–1700
సి) 500–700 డి) 2000–3000
10. విటమిన్–ఎ లోపం ద్వారా కంటి కార్నియా పొడిబారడాన్ని ఏమంటారు?
ఎ) నిక్టలోపియా బి) జీరాఫ్తాల్మియా
సి) కెరటోమలేసియా డి) ఏదీకాదు
11. పెద్దల్లో విటమిన్ డి లోపం ద్వారా ఎముకలు క్షీణించి బలహీన పడటాన్ని ఏమంటారు?
ఎ) ఆస్టియో పోరోసిస్
బి) ఆస్టియో మలేషియా
సి) ఆస్టియో ఆర్థ్రెటిస్ డి) ఆస్టీటిస్ ఫైబ్రోజా
12. సాధారణ గుండె లయను నియంత్రించే విటమిన్?
ఎ) ఆస్కార్బిక్ ఆమ్లం బి) థయమిన్
సి) నియాసిన్ డి) పెరిడాక్సిన్
13. ఎల్లో ఎంజైమ్ అని ఏ విటమిన్‌ను పిలుస్తారు?
ఎ) బి2 బి) బి5 సి) బి6 డి) బి7
14. కండరాల్లో అధిక మోతాదులో ఉండే ప్రొటీన్?
ఎ) గ్లుటెన్ బి) కొల్లాజెన్
సి) కెసిన్ డి) మయోసిన్
15. కిందివాటిలో ఏ విటమిన్ లోపం వల్ల ఖీలోసిస్ సంభవిస్తుంది?
ఎ) పాంటోథెనిక్ ఆమ్లం బి) నియాసిన్
సి) పెరిడాక్సిన్ డి) రిబోఫేవిన్
16. పాల చక్కెర(లాక్టోజ్)లో ఉండే మోనోశాకరైడ్లు?
ఎ) గ్లూకోజ్, ఫ్రక్టోజ్ బి) గ్లూకోజ్, గాలక్టోజ్
సి) గ్లూకోజ్, గ్లూకోజ్ డి) ఏవీ కాదు
17. సగటున మనిషికి రోజుకు ఎంత మోతాదులో విటమిన్ సి అవసరం?
ఎ) 2 మి.గ్రా. బి) 50 మి.గ్రా.
సి) 75 మి.గ్రా. డి) 30 మి.గ్రా.
18. కింద ఇచ్చిన ఏ అమైనో ఆమ్లంలో సల్ఫర్ ఉంటుంది?
ఎ) మిథియోనిన్ బి) హిస్టిడీన్
సి) గ్లైసిన్ డి) ప్రోలిన్

సమాధానాలు

1) బి 2) సి 3) డి 4) బి
5) ఎ 6) సి 7) ఎ 8) ఎ
9) బి 10) బి 11) బి 12) ఎ
13) ఎ 14) డి 15) డి 16) బి
17) బి 18) ఎ

గోల్కొండ ఏ పరిశ్రమకు ప్రసిద్ధిగాంచింది?

మాదిరి ప్రశ్నలు

1. అద్దంకి గంగాధర కవి ఎవరి కొలువులో ఉండేవాడు?
1) సింగ భూపాలుడు
2) ఇబ్రహీం కుతుబ్‌షా
3) అబుల్ హసన్ తానీషా
4) కాకతి ప్రతాపరుద్రుడు

2. తెలుగుభాషకు తొలి వ్యాకరణం?
1) ఆంధ్రశబ్ద చింతామణి
2) ఆంధ్రభాషా భూషణం
3) కావ్యాలంకార సంగ్రహం
4) కవిజనాశ్రయం

3. 'శ్రీ పర్వత స్వామి' ఏ రాజు వంశీయుల కులదైవం?
1) శాలంకాయనులు
2) ఆనందగోత్రీకులు
3) ఇక్ష్వాకులు 4) విష్ణుకుండినులు

4. బుద్ధుణ్ని దేవుడిగా ఆరాధించడం ప్రారంభించిన ప్రాథమిక శాఖ ఏది?
1) దిగంబరులు 2) హీనాయానం
3) మహాయానం 4) శ్వేతాంబరులు

5. తెలంగాణలో సామాజిక సాంస్కృతిక చైతన్యం తీసుకొచ్చింది ఎవరు?
1) అఘోరనాథ ఛటోపాధ్యాయ
2) దస్తూల్ హోషాంగ్
3) ముల్లా అబ్దులఖీయా
4) పైవారంతా

6. తల్లి పేరుతో శాసనాలు వేయించిన ఇక్ష్వాక రాజు?
1) రెండో ఏహబల శాంతమూలుడు
2) రెండో వీరపురుషదత్తుడు
3) మొదటి వీరపురుషదత్తుడు
4) మొదటి శాంతమూలుడు

7. పేష్కస్ అంటే?
1) ప్రభుత్వానికి రైతు చెల్లించాల్సిన శిస్తు
2) జమీందారుకు రైతు చెల్లించాల్సిన శిస్తు
3) ప్రభుత్వానికి జమీందారు చెల్లించాల్సిన శిస్తు
4) గ్రామాధికారికి రైతు చెల్లించాల్సిన శిస్తు

8. నిజాం ఉల్‌ముల్క్ మరాఠాలతో కుదుర్చుకున్న సంధి?
1) మునిషిప్ గాంప్ 2) వార్నా సంధి
3) దురారీ సరాయి 4) పైవన్నీ

9. ఏ నిజాం పరిపాలనా కాలంలో వహాబీ ఉద్యమం ప్రారంభమైంది?
1) అష్జల్ ఉద్దౌలా
2) మహబూబ్ అలీఖాన్
3) నాసిరుద్దౌలా 4) సలాబత్ సింగ్

10. మీరట్‌లో తిరుగుబాటు ఏ రోజున ప్రారంభమైంది?
1) 1857 మే 10
2) 1858 నవంబర్ 1
3) 1856 డిసెంబర్ 10
4) 1858 జనవరి 1

11. 'నిజాం రాజ్యం కల్తీలేని మధ్యయుగపు రాచరికం' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) రావి నారాయణ రెడ్డి
2) బద్దం ఎల్లారెడ్డి
3) పుచ్చలపల్లి సుందరయ్య
4) చంద్ర రాజేశ్వరరావు

12. ఇక్ష్వాకు అంటే అర్థం?
1) చెరకు 2) పక్షి
3) పర్వతం 4) నది

13. గౌతమీ బాలశ్రీ వేయించిన శాసనం?
1) నాసిక్ శాసనం
2) చినగంజాం శాసనం
3) మ్యాకదోని శాసనం
4) నానాఘాట్ శాసనం

14. శర్మవర్మ, గుణాఢ్యుడు ఎవరి ఆస్థాన కవులు?
1) యజ్ఞశ్రీ శాతకర్ణి 2) పులోమావి
3) గౌతమీపుత్ర శాతకర్ణి 4) హాలుడు

15. మొగల్ రాజపురం గుహలను ఎవరు నిర్మించారు?
1) ఇక్ష్వాకులు 2) ఆనంద గోత్రీకులు
3) శాలంకాయనులు 4) విష్ణుకుండినులు

16. 1915లో సంఘ సంస్కార నాటక మండలి స్థాపించి, హరిజనులతో నాటకాలు వేయించింది ఎవరు?
1) నరాలశెట్టి దేవేంద్రుడు
2) శేషాద్రి
3) కృష్ణస్వామి 4) భాగ్యరెడ్డి వర్మ

17. కాకతీయుల కాలంలో మంత్రులు, సేనాధిపతులు, రాజోద్యోగులందరూ ఏ వర్ణానికి చెందినవారు?
1) బ్రాహ్మణ 2) క్షత్రియ
3) వైశ్యులు 4) శూద్రులు

18. శాతవాహన కాలంనాటి వర్తకులు?
1) సార్థవాహులు 2) తిలపిష్టకులు
3) సుగధికులు 4) సేధి

19. ఇక్ష్వాకుల కాలంలో తలవర అంటే?
1) ఒక వృత్తి
2) రాజు సమకూర్చుకున్న సైన్యం
3) సేనాధిపతి, సామంతరాజు
4) నాణెం

20. 'విజ్ఞాన చంద్రికా మండలి' స్థాపన?
1) 1906 2) 1907
3) 1908 4) 1908

21. జస్టిస్ పార్టీ మౌలికంగా?
1) హరిజనుల పార్టీ
2) బ్రాహ్మణ పక్షపాత పార్టీ
3) బ్రాహ్మణ వ్యతిరేక పార్టీ
4) ఉన్నత వర్గాల పార్టీ

22. హిందూ ధర్మ పరిషత్తు పేరిట 1925 ఏప్రిల్ 1న మత విషయక కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సదస్సుకు అధ్యక్షత వహించింది ఎవరు?
1) కర్తుకోటి శంకరాచార్యులు
2) రాజా ప్రతాపగిర్జీ
3) పండిట్ శేషాద్రి 4) భాగ్యరెడ్డి వర్మ

23. 'సూత్తనిపాతం' ఏ మతగ్రంథం?
1) జైన 2) హిందూ
3) బౌద్ధ 4) ఏదీకాదు

24. భట్టిప్రోలులో నివసించే ఏ జాతి బౌద్ధమతాన్ని స్వీకరించింది?
1) నాగులు 2) పుళిందులు
3) యక్షులు 4) ద్రావిడులు

25. భట్టిప్రోలు ప్రాచీన నామం ఏది?
1) ప్రతిపాలపురం 2) బేతవోలు
3) ఘంటశాల 4) శ్రీ పర్వతం

26. హేతువాది ప్రాధాన్యత ఇచ్చే వాదం?
1) ప్రతీత్య సముత్పవాదం
2) గతి తార్కిక భౌతికవాదం
3) కార్యకరణ వాదం 4) కర్మసిద్ధాంతం

27. శుద్ధి ఉద్యమాన్ని చేపట్టింది?
1) బ్రహ్మసమాజం 2) ఆర్యసమాజం
3) దివ్యజ్ఞాన సమాజం
4) పైవన్నీ

28. 1975లో విధించిన ఎమర్జెన్సీ వల్ల ఏ పార్టీ ఆవిర్భవించింది?
1) భారతీయ లోక్‌దళ్
2) జనతాపార్టీ
3) భారతీయ జనతాపార్టీ 4) ఏదీకాదు

29. శాతవాహన కాలం నాటి నిగమాలంటే ?
1) గ్రామాలు 2) నగరాలు
3) పట్టణాలు 4) రెవెన్యూ మండలాలు

30. బైబిల్‌ను తెలుగులోకి అనువదించిన తొలి విదేశీయుడు?
1) బ్రేక్ 2) జెవెక్ బాక్
3) కెప్టెన్ ఓర్ 4) ఎడిసన్

31. చౌరీ- చౌరా సంఘటనతో ఆగిపోయిన ఉద్యమం?
1) సహాయనిరాకరణ
2) శాసనోల్లంఘన
3) వందేమాతర ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం

32. ఈ కింద పేర్కొన్న ఏ గ్రంథాల్లో వరంగల్ నగరాన్ని వర్ణించారు?
1) రాజశేఖర చరిత్ర
2) కళాపూర్ణోదయం
3) క్రీడాభిరామం 4) నీలాంబరి

33. శాతవాహనానంతర యుగంలో భూములను పగ్గాలతో కొలిచి ఆయకట్టును నిర్ణయించే వారిని ఏమనేవారు?
1) హస్తికోశ 2) సెట్టి
3) అక్షపటలాధికృతుడు
4) రజ్జుకుడు

34. 'గుడిసెలు కాలిపోతున్నాయి' రచన ద్వారా జాతీయ పురస్కారం పొందినవారు?
1) బోయి భీమన్న
2) సి. నారాయణ రెడ్డి
3) కంభంపాటి రామశాస్త్రి
4) గుడిపాటి వెంకటాచలం

35. హరిజన్ సేవక్ సంఘ్ ద్వారా రాజకీయ చైతన్యం తీసుకొచ్చినవారు?
1) భాగ్యరెడ్డి వర్మ
2) కోదాటి నారాయణరావు
3) జమలాపురం కేశవరావు
4) మందముల నరసింగరావు

36. శాతవాహనుల కాలంనాటి పన్నెండు బృంద నాట్య శిల్పాలు ఎక్కడ లభించాయి?
1) అమరావతి 2) జగ్గయ్యపేట
3) గుడిమల్లం 4) కార్లే గుహలు

37. నిజాం ఉల్‌ముల్క్ అసలు పేరు?
1) ముబారిజ్ ఖాన్
2) చిన్‌ఖిలిచ్ ఖాన్
3) మీర్ ఖమీరుద్దీన్ ఖాన్
4) బహదూర్ షా

38. పర్ణిక శ్రేణి, పూసిన శ్రేణులు ఎవరి కాలం నాటివి?
1) శాతవాహనులు 2) విష్ణుకుండినులు
3) ఇక్ష్వాకులు 4) తూర్పు చాళుక్యులు

39. బౌద్ధ శిల్పకళలో అంగాలెన్ని?
1) 2 2) 3 3) 4 4) 5

40. కుతుబ్‌షాహీలు ఏ సాంఘిక దురాచారం రూపుమాపటానికి ప్రయత్నించారు?
1) వేశ్యాలోలత 2) సతీసహగమనం
3) బాల్యవివాహాలు
4) అంటరానితనం

41. బౌద్ధుల ప్రార్థన మందిరం?
1) స్తూపం 2) ఛత్రం
3) చైత్యం 4) విహారం

42. రాజనీతిని గురించి వివరించిన గ్రంథం?
1) రాయవాచకం
2) ఆముక్తమాల్యద
3) సుమతీ శతకం 4) రామాభ్యుదయం

43. ఎవరికాలంలో నాగార్జున కొండ సుప్రసిద్ధ విద్యాకేంద్రంగా వర్ధిల్లింది?
1) శాలంకాయనులు
2) ఆనంద గోత్రీకులు
3) ఇక్ష్వాకులు 4) విష్ణుకుండినులు

44. శాతవాహనుల కాలంలో ఇత్తడి పనిచేసే వారి శ్రేణి?
1) కమర 2) వధికి
3) సెలవధికి 4) కాసకార

45. చాందా రైల్వే ఆందోళన ఎవరి పరిపాలనా కాలంలో జరిగింది?
1) ఉస్మాన్ అలీఖాన్
2) మహబూబ్ అలీఖాన్
3) నాసిరుద్దౌలా 4) సికిందర్ జా

46. భారతదేశాన్ని తన రెండో మాతృభూమిగా పేర్కొన్న మహిళ?
1) మేడం బ్లావట్ స్కీ 2) అనిబీసెంట్
3) మదర్ థెరిస్సా 4) ఎవరూ కాదు

47. గోల్కొండ ఏ పరిశ్రమకు ప్రసిద్ధిగాంచింది?
1) కలంకారి 2) నూలు వస్త్రాలు
3) వజ్రాలు 4) ముత్యాలు

48. మహాపరినిర్వాణం అంటే ?
1) బుద్ధుడి ధర్మప్రచారం
2) బుద్ధుడి జననం
3) బుద్ధుడి తపస్సు 4) బుద్ధుడి మరణం

49. మొదటి కర్ణాటక యుద్ధం నాటి ఆర్కాటు నవాబు?
1) ముజఫర్ జంగ్ 2) సలాబత్ జంగ్
3) అన్వరుద్దీన్ 4) మహ్మద్ అలీ

50. బయ్యారం శాసనం ఎవరి చరిత్రను గురించి తెలుపుతుంది?
1) కొండవీటి రెడ్లు
2) బాదామి చాళుక్యులు
3) శాతవాహనులు
4) కాకతీయులు

సమాధానాలు

1) 2;	2) 4;	3) 3;	4) 3;	5) 4;
6) 4;	7) 3;	8) 4;	9) 1;	10) 1;
11) 1;	12) 1;	13) 1;	14) 4;	15) 4;
16) 4;	17) 2;	18) 1;	19) 3;	20) 1;
21) 3;	22) 2;	23) 3;	24) 1;	25) 1;
26) 3;	27) 2;	28) 2;	29) 3;	30) 2;
31) 1;	32) 3;	33) 4;	34) 1;	35) 2;
36) 4;	37) 3;	38) 3;	39) 3;	40) 2;
41) 3;	42) 2;	43) 3;	44) 4;	45) 2;
46) 2;	47) 3;	48) 4;	49) 3;	50) 4.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
తెలంగాణ చరిత్ర

They act just like human beings!

Directions (Q. No. 1-10): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. Mark (5) as your answer, if there is 'No error'.

1. When we moved (1)/ we have to put (2)/ our furniture in storage (3)/ for a while. (4) No error (5)

2. She knows that (1)/ child (2)/ had been telling (3)/ stories again. (4) No error (5)

3. The only stipulation is (1)/ that the topic you choose (2)/ must be related (3)/ to yours studies. (4) No error (5)

4. We are learning to (1)/ step back from ourselves (2)/ and identity (3)/ our strengths and weaknesses. (4) No error (5)

5. Books provides (1)/ with ideas (2)/ and a stimulus (3)/ for play. (4) No error (5)

6. Children from (1)/ certain backgrounds tend for (2)/ stereotyped by (3)/ their teachers. (4) No error (5)

7. The team coach (1)/ forced to step into stop (2)/ the two athletes from (3)/ coming to blows. (4) No error (5)

8. She stationed (1)/ at the window (2)/ to await for (3)/ his return. (4) No error (5)

9. The procession (1)/ made it's stately progress (2)/ through the streets (3)/ of the city. (4) No error (5)

10. The remains (1)/ of the building (2)/ stand as a stark remainders (3)/ of the fire. (4) No error (5)

Directions (Q. No. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. These _____ are intended to smooth the ___ to a peace treaty.
1) negotiations; path
2) talks; pavement
3) arbitration; road
4) dialogues; process
5) confrontations; dispute

12. We tried to contact all ___ students, but one or two ____ the net.
1) former; missed
2) passed; forgotten
3) failed; overlooked
4) previous; forgot
5) former; skip

13. The findings of the report _____ slanted in favour of the manufacturers.
1) are been 2) were been
3) had been 4) has been
5) is been

14. The rise in _____ is a clear _____ that the government's policies are not working.
1) popularity; signature
2) population; progress
3) prices; signal
4) people; symptom
5) places; pause

15. Chest pains can be a _____ of heart problems.
1) recurring tension
2) warning signal
3) mounting pressure
4) indicator 5) pulsation

Directions (Q. No. 16-20): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A. As with people some monkeys are lazy, like those who sleep all day in the zoo, and some are industrious, like the little fellows who collect pennies for the organ-grinder.

B. If you invite them to dinner, they can sit quite comfortably in real chairs and use a knife and fork exactly as you.

C. As a matter of fact, Monkeys are like people, when certain kinds of monkeys are domesticated, they act just like human beings.

D. They smoke cigars, drink beer and look almost human when dressed.

E. Sometimes he even leads them in singing, first howling some weird notes, then signaling his companions to join in the chorus.

F. In speaking of monkeys which act like human beings, mention should be made of the Brazilian monkey which often balances himself on the top of a tree and makes a speech to the monkeys below him.

16. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) D

17. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) D 4) F 5) E

18. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) C 3) D 4) E 5) F

19. What is the FIRST sentence after rearrangement?
1) B 2) A 3) C 4) D 5) E

20. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

BANK EXAMS
GENERAL ENGLISH

Directions (Q. No. 21 - 25): Which of the phrases (1), (2), (3) and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error, mark (5) No correction required as your answer.

21. When I arrived, I <u>have</u> the sensation that she had been expecting me.
1) has 2) will have
3) will be having 4) had
5) No correction required

22. We are <u>concrete</u> seeking new ways of expanding our membership.
1) evidently 2) firstly
3) vastly 4) currently
5) No correction required

23. You will perhaps discover, that practice does help, that success <u>does come</u> with effort and determination and a positive mind-set.
1) has come
2) will come
3) would come
4) will be coming
5) No correction required

24. The brightest persons in a class are not always the <u>good</u> students.
1) comparable 2) winner
3) best 4) active
5) No correction required

25. I hired a cleaning lady who comes in twice a month and is now <u>in disposable</u>.
1) indisposable 2) indisputable
3) indispensable 4) incorrigible
5) No correction required

Directions (Q. No. 26-30): Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Delivering mail to small villages in India was once a difficult, **perilous** and exciting job. The postman traveled on foot, often wading through swamps or crawling through jungles in order to reach the many villages on his route.

The Indian mailman might sometimes encounter a fierce tiger or panther along the way, yet the only weapon he carried was a sharp spear. He never went to work without his bells, which he would shake in order to **ward off** evil spirits. Wild animals or evil spirits, nothing ever interrupted his work.

The Indian letter carrier was an honoured and respected person; he was treated with great courtesy. So wise he thought to be that he was frequently called upon to solve the village disputes.

It is certainly evident that only a very brave man would take a job that **compelled** him to fight off wild animals in order to get his work done. You can understand why everyone in India looked upon the man who delivered mail as a true national hero.

26. Which statement is true?
a. Mailmen in India were considered heroes.
b. Some people in India used to believe in evil spirits.
1) Only a 2) Only b
3) Both a and b
4) Neither a nor b
5) Either a or b

27. Which statement is false?
a. The letter carrier was often asked to settle disputes in the villages that he visited.
b. An Indian mailman used to carry modern weapons as protection against wild animals.
1) Only a 2) Only b
3) Both a and b
4) Neither a nor b
5) Either a or b

28. The synonym of **ward off** is
1) Encourage 2) Protest
3) Keep 4) Deflect
5) Depend

29. The antonym of **perilous**
1) Hazardous 2) Bounty
3) Terrifying 4) Harmless
5) Detrimental

30. The antonym of **compelled**
1) Obliged 2) Constrained
3) Bound 4) Chained
5) Liberated

Directions (Q. No. 31-40): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

A professor at an eastern college _____ (31) that the special sense the visually challenged people _____ (32) on is connected in some way with ___ (33) hearing. The professor _____ (34) described 1500 tests in which blind people and people with normal sight, but blindfolded, _____ (35) to avoid walking into walls. The visually challenged passed the tests with greater ____ (36) than those who could see. The blind would _____ (37) forward confidently, sensing the wall when they were as much as fifteen feet _____ (38) it. They claimed that their ears sent them a warning _____ (39) that the wall was near. This seems quite possible, for when their ears were covered so that they could not hear; they often ran right _____ (40) the wall. You can imagine how valuable this strange power must be to the blind. Do you think that it is nature's way of making up to them for their lost sight?

31. 1) believes 2) deem
3) judge 4) accept 5) doubt

32. 1) grasp 2) depend
3) relay 4) reel
5) realize

33. 1) there 2) they
3) their 4) them 5) that

34. 1) lately 2) newly 3) just
4) recently 5) freshly

35. 1) attempt 2) attempting
3) attempts 4) will attempt
5) attempted

36. 1) ease 2) difficulty
3) effort 4) relieve
5) alleviate

37. 1) stepping 2) stride
3) tramp 4) tumble
5) amble

38. 1) through 2) thorough
3) from 4) away 5) apart

39. 1) memo 2) letter
3) meaning 4) message 5) point

40. 1) inside 2) outside
3) inwards 4) in 5) into

Directions (Q. No. 41-42): choose the wrongly spelt word from the five options given.

41. 1) Cemetery 2) Scenary
3) Scenario 4) Composure
5) Predicament

42. 1) Stationery 2) Stationary
3) Impeccabal 4) Juggernaut
5) Delicious

Directions (Q. No. 43-45): In each of the following four sets of words a set is either synonymous or antonymous, identify that set and mark your answer.

43. 1) Luscious; Sacrilege
2) Prophecy; Luxurious
3) Somersault; Impediment
4) Obnoxious; Abhorrent
5) None of these

44. 1) Atrocious; Oblige
2) Entourage; Tourist
3) Ensemble; Entangle
4) Pilfer; Embezzle
5) None of these

45. 1) Ensconce; Shelve
2) Acrimonious; Corrigible
3) Sanctimonious; Succulent
4) Corrigendum; Adjudicate
5) None of these

Answers

1) 2;	2) 1;	3) 4;	4) 3;	5) 1;
6) 2;	7) 2;	8) 3;	9) 2;	10) 3;
11) 4;	12) 1;	13) 3;	14) 3;	15) 2;
16) 4;	17) 2;	18) 5;	19) 3;	20) 1;
21) 4;	22) 4;	23) 5;	24) 3;	25) 3;
26) 3;	27) 2;	28) 4;	29) 4;	30) 5;
31) 1;	32) 2;	33) 3;	34) 4;	35) 5;
36) 1;	37) 2;	38) 3;	39) 4;	40) 5;
41) 2;	42) 3;	43) 4;	44) 4;	45) 1.

కాలేజీ మూసివేశారు.. మార్కుల లిస్టులు ఎలా?

2012–2015లో బీఎస్సీ చదివాను. మొదటి, రెండో ఏడాదుల్లో కొన్ని సబ్జెక్టులు మిగిలాయి. సర్టిఫికెట్లు తీసుకోవడం ఆలస్యమైంది. ఈలోగా కాలేజీ ఎత్తివేశారు. యూనివర్సిటీకి వెళ్లి పరీక్ష ఫీజు కట్టబోతే.. పాత మార్కుల లిస్టులు అడుగుతున్నారు. ఓపెన్ వర్సిటీ ద్వారా మిగిలిన సబ్జెక్టులు రాసుకునే వీలుందా?
- సయ్యద్ సుభానీ

■ డిగ్రీలో మీకెన్ని బ్యాక్‌లాగ్స్ ఉన్నాయో చెప్పలేదు. డిగ్రీ కళాశాల మూసివేసినప్పటికీ విద్యార్థుల అడ్మిషన్, స్కాలర్‌షిప్ వివరాలు, మార్కుల సర్టిఫికెట్లు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ పుస్తకాలు ఎక్కడైనా జాగ్రత్తగా భద్రపరచి ఉంటారు. ఆ బాధ్యత కళాశాల నిర్వాహకులపై ఉంటుంది. మీరు మరొక్క సారి వారిని కలిసి మీ సమస్యను తెలపండి. ఒకవేళ వారి దగ్గర ఎలాంటి సర్టిఫికెట్లు లేవని చెబితే, అదే విషయాన్ని మీ దరఖాస్తుపై రాతపూర్వకంగా తెలపమని అడగండి. ఆ తరువాత మీ కళాశాల అనుబంధ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారిని సంప్రదించండి. మీ మార్కుల మెమోల కాపీలు యూనివర్సిటీలో కచ్చితంగా ఉంటాయి. అవి పొందడానికి ప్రతి యూనివర్సిటీకీ కొన్ని నిబంధనలుంటాయి. వాటిని అనుసరించి దరఖాస్తు చేసి, నిర్ధారిత రుసుము చెల్లించి, అవసరమైన పత్రాలను కూడా సమర్పిస్తే మీ మెమోల కాపీలను పొందవచ్చు. ఓపెన్ యూనివర్సిటీలో లేటరల్ ప్రవేశం ద్వారా డిగ్రీలో చేరాలన్నా, వారు కూడా మార్కుల మెమోలు అడుగుతారు.

మార్కుల మెమోలు పొందాక, అవకాశం ఉంటే అదే యూనివర్సిటీ నుంచి డిగ్రీని పూర్తి చేయండి. కుదరని పక్షంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారుల్ని సంప్రదించి, డిగ్రీలో అడ్మిషన్ పొంది, మిగిలిన సబ్జెక్టులు రాసే వీలుంటుందేమో కనుక్కోండి. సాధారణంగా డిగ్రీ మధ్యలో ఒక విద్యార్థి ఒక విద్యాసంస్థ నుంచి మరో విద్యాసంస్థకు మారినప్పుడు రెండు యూనివర్సిటీల సిలబస్‌లూ, కోర్సు నిర్మాణం, క్రెడిట్ల సంఖ్య లాంటివి పరిగణనలోకి తీసుకుంటారు. యూజీసీ నిబంధనల ప్రకారం మూడు సంవత్సరాల వ్యవధి గల డిగ్రీని గరిష్ఠంగా ఐదేళ్లలో పూర్తి చేయాలి. కానీ మీరు డిగ్రీలో చేరి ఇప్పటికి దాదాపు 13 ఏళ్లు అయింది. కొన్ని యూనివర్సిటీలు మానవతా దృక్పథంతో అప్పుడప్పుడూ పూర్వ విద్యార్థులకు డిగ్రీ పూర్తి చేసుకోవడానికి ఒక్క అవకాశం ఇస్తూ ఉంటాయి. మీరు డిగ్రీ పరీక్షలు రాసిన యూనివర్సిటీ ఆ ఒక్క అవకాశం ఎప్పుడు ఇస్తుందో కనుక్కొని, డిగ్రీ పూర్తి చేయండి. పాత డిగ్రీని పూర్తి చేయడానికి ఏ ప్రయత్నమూ సఫలం కాకపోతే, మళ్లీ డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరండి. మంచి మార్కులతో డిగ్రీ పూర్తి చేయండి.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 'ఫ్యూచర్ ఆఫ్ జాబ్ రిపోర్ట్' ప్రకారం.. ఈ నూతన సంవత్సరంలో, ఆపైన రాబోయే కాలంలో ఏయే ఉద్యోగాలు పెరగబోతున్నాయి అనే అంశంపై కొన్ని వివరాలు గత కథనంలో చూశాం. ఆ జాబితాలో మరిన్ని విషయాల గురించి పరిశీలిస్తే..

కొత్త నైపుణ్యాలతో... నిలకడగా!

పాత అంశాలే అయినా కొత్తగా నేర్చుకోవడం, ఎప్పటికప్పుడు నైపుణ్యాలకు పదునుపెట్టడం ద్వారా మారబోయే కాలంలో కెరియర్ నిలకడగా ఉండేలా కాపాడుకోవడమే కాకుండా స్థిరంగా ఎదిగే వీలుంటుంది. అప్‌స్కిలింగ్, రీస్కిలింగ్ అనేవి ఇందుకు తారకమంత్రాలుగా నిపుణులు చెబుతున్నారు.

ఈ జాబితాలో మరిన్ని పెరిగే ఉద్యోగాల సంగతి పరిశీలిస్తే..
- డేటా వేర్‌హౌసింగ్ స్పెషలిస్ట్
- యూఐ అండ్ యూఎక్స్ డిజైనర్స్
- అటానమస్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్ స్పెషలిస్ట్
- డెవోప్స్ ఇంజినీర్స్
- ఐవోటీ స్పెషలిస్ట్

1 డేటా వేర్‌హౌసింగ్ స్పెషలిస్ట్

ఈ కెరియర్‌లో ప్రాథమిక ఉద్యోగాలు పరిశీలిస్తే డేటా వేర్‌హౌసింగ్ అనలిస్ట్, ఈటీఎల్ డెవలపర్ వంటి వాటితో మొదలై... డేటా వేర్‌హౌసింగ్ ఇంజినీర్, ఆర్కిటెక్ట్ వంటి పోస్టులతో కొనసాగి.. వేర్‌హౌసింగ్ కన్సల్టెంట్ వంటి నాయకత్వ స్థాయుల్లోకి చేరుకోవచ్చు. ఎస్‌క్యూఎల్, డేటా మోడలింగ్, ఈటీఎల్ ప్రక్రియలు తదితర నైపుణ్యాలపై అవగాహన ఉండాలి. కనీస డిగ్రీ అర్హతతోపాటు మైక్రోసాఫ్ట్ ఎస్‌క్యూఎల్ సర్వర్, ఏడబ్ల్యూఎస్ సర్టిఫికేషన్, ఒరాకిల్ డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్ వంటి కోర్సులు చేయవచ్చు. ఏడబ్ల్యూఎస్ రెడ్‌షిఫ్ట్, అజూర్ సినాప్స్ అనలిటిక్స్, గూగుల్ బిగ్‌క్వెరీ వంటి క్లౌడ్ టెక్నాలజీలపై అవగాహన ఉపకరిస్తుంది.

2 యూఐ అండ్ యూఎక్స్ డిజైనర్స్

వీరు ఉత్పత్తులు, సర్వీసులకు.. వినియోగదారులను ఆకట్టుకునే ఇంటర్‌ఫేస్ తయారుచేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తారు. వీటిని సృజనాత్మకంగా, ఆకర్షణీయంగా తయారుచేయగలిగే సామర్థ్యం ఉన్న నిపుణులు ఈ రంగంలో విశేషంగా రాణించగలరు. స్టార్టప్‌లు, ఈ-కామర్స్ కంపెనీలు, ఐటీ కంపెనీల్లో వీరి అవసరం ఉంటుంది. ఈ డిజైనర్లు ప్రధానంగా ఫిగ్మా, అడోబ్ ఎక్స్‌డీ వంటి టూల్స్ వినియోగించాలి. కనీస డిగ్రీ అర్హత తర్వాత యూఎక్స్, యూఐ డిజైన్ ప్రోగ్రామ్‌లో చేరడం ద్వారా ఇందులో తగిన నైపుణ్యం సాధించవచ్చు. వినియోగదారులు వాడేందుకు సులభంగా ఉండేలా, చక్కని అనుభూతిని అందించేలా చేయడం వీరి ప్రధాన విధి. ఇందుకోసం హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్, జావా, డిజైన్ ప్రిన్సిపల్స్ వంటి అంశాలపై అవగాహన ఉండాలి.

అలాగే ఈ జాబితాలో తగ్గిపోతున్న ఉద్యోగాలను పరిశీలిస్తే..
- సర్వీస్ క్లర్క్స్
- బ్యాంక్ టెల్లర్స్ - క్లర్క్స్
- డేటా ఎంట్రీ ఉద్యోగాలు
- క్యాషియర్లు - టికెట్ క్లర్క్స్
- అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్లు - ఎగ్జిక్యూటివ్ సెక్రటరీలు

తరచిచూస్తే ఆటోమేషన్‌కు అవకాశం ఉన్న ఉద్యోగాలు తగ్గిపోతున్నట్లుగా తెలుస్తోంది. అందుకనే ఈ రంగాల్లో ఉన్న ఉద్యోగులు ఇతర నైపుణ్యాలు సాధించడంపై దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు.

4 డెవోప్స్ ఇంజినీర్స్

సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఆపరేషన్స్ మధ్య సమన్వయం డెవోప్స్ (డెవలప్‌మెంట్, ఆపరేషన్స్) నిపుణులతో సాధ్యమవుతుంది. వీరు వివిధ టూల్స్, విధానాలు ఉపయోగిస్తూ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌ను ఆటోమేషన్ చేస్తారు. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, నిర్వహణలో వీరికి బలమైన పునాది ఉండాలి. కోడింగ్, సిస్టమ్ అడ్మినిస్ట్రేషన్, కాన్ఫిగరేషన్ మేనేజ్‌మెంట్ వంటి వివిధ అంశాలపై అవగాహన ఉండాలి. గిట్, జెన్‌కిన్స్, డాకర్, క్యూబర్‌నెటిస్, చెఫ్, పప్పెట్, టెర్రాఫామ్ వంటి వివిధ డెవోప్స్ టూల్స్ వినియోగం తెలిసి ఉండటం ఉపకరిస్తుంది.

3 అటానమస్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్ స్పెషలిస్ట్

ఈ ఇంజినీర్లు ఏఐ - సెన్సర్ సిస్టమ్స్‌ను అభివృద్ధి చేస్తారు. వీరికి సిస్టమ్స్ ఎలా పనిచేస్తాయనే అవగాహన, వివిధ డొమైన్లలో ఇంజినీరింగ్ నైపుణ్యాలు, ఎలక్ట్రిక్ పవర్‌ట్రైన్ కంట్రోల్స్, వెహికల్ మెకానిక్స్, ఆర్కిటెక్చర్, మోటార్ డిజైన్, బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, సిస్టమ్ ఇంటిగ్రేషన్, హార్డ్‌వేర్ డిజైన్ అండ్ టెస్టింగ్.. వంటి వాటి పరిచయం అవసరం. ఎలక్ట్రిక్, కెమికల్, ఇండస్ట్రియల్, ఎలక్ట్రానిక్స్, మెటీరియల్స్, సాఫ్ట్‌వేర్.. ఇలా ఏ ఇంజినీరింగ్ చదివే వారికైనా ఇందులో కెరియర్ అభివృద్ధి చేసుకునే వీలుంది. ఇది భారత్‌లో మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగం.

5 ఐవోటీ స్పెషలిస్ట్

ఫిజికల్ డివైజ్‌లను ఇంటర్నెట్‌తో అనుసంధానం చేసే పనిలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) నిపుణులు సిద్ధహస్తులు. ఐఓటీ వివిధ పరిశ్రమల్లో ఆటోమేషన్, అప్లికేషన్ వినియోగాన్ని మరింత సులభతరం చేస్తుంది. భారీ పరిశ్రమలు, వ్యవసాయ, వ్యాపార, ఆరోగ్య రంగంలోనూ ఈ ఐవోటీ నిపుణులు అవసరం అవుతారు. హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, నెట్‌వర్కింగ్, డేటా అనాలిసిస్, సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటివన్నీ ఐవోటీ ఎకోసిస్టమ్‌లో కావాలి. ఈ నిపుణులకు ప్రోగ్రామింగ్, నెట్‌వర్కింగ్ ప్రోటోకాల్స్, క్లౌడ్ కంప్యూటింగ్ ప్లాట్‌ఫామ్స్, సైబర్ సెక్యూరిటీ అంశాల మీద కనీస అవగాహన ఉండాలి. ఈ నిపుణులు ఐవోటీ ఇంజినీర్, ఆర్కిటెక్ట్, డేటా సైంటిస్ట్ ఎంబెడెడ్ సిస్టమ్ డెవలపర్, సెక్యూరిటీ అనలిస్ట్.. ఇలా అనేక రకాలైన పాత్రల్లో ఒదిగిపోవచ్చు.

వీటిలో ఏ రంగంలో రాణించాలన్నా.. సమస్యా పరిష్కార నైపుణ్యాలు, వివిధ అంశాలను లోతుగా విశ్లేషించే శక్తి, బృందంలో పనిచేసే నేర్పు, కమ్యూనికేషన్ - ప్రజెంటేషన్ స్కిల్స్, అడాప్టబిలిటీ, నిరంతరం నేర్చుకునే ఓపిక ఉండాలి.

ఇంటర్న్‌షిప్స్

వర్క్ ఫ్రమ్ హోమ్

కేన్వా గ్రాఫిక్ డిజైన్

సంస్థ: క్రియేటివ్ ట్యాలెంట్ హౌస్
నైపుణ్యాలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, కేన్వా, ఫిగ్మా స్టైపెండ్: రూ.3,000-5,000
internshala.com/i/de697e

సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: మల్‌రియో ఇండియా ప్రై.లి.
నైపుణ్యాలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, కాపీరైటింగ్, డిజైన్ థింకింగ్, డిజిటల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్
స్టైపెండ్: రూ.10,000-12,000
internshala.com/i/081037

కంటెంట్ రైటర్

సంస్థ: వన్ ఎక్సెల్ ఇన్‌ఫో
నైపుణ్యం: కంటెంట్ రైటింగ్
స్టైపెండ్: రూ.5,000
internshala.com/i/8e5996

మొబైల్ యాప్ టెస్టింగ్

సంస్థ: రిక్వెస్ట్ ఐటీ సపోర్ట్
నైపుణ్యం: మొబైల్ యాప్ టెస్టింగ్
స్టైపెండ్: రూ.15,000
internshala.com/i/00be4e

గ్రాఫిక్ డిజైనర్ అండ్ వీడియో ఎడిటర్

సంస్థ: ఎస్3 క్రియేటివ్స్
నైపుణ్యాలు: గ్రాఫిక్ డిజైనింగ్ అండ్ వీడియో ఎడిటింగ్ స్టైపెండ్: రూ.15,000
internshala.com/i/7158a1
వీటన్నిటికీ దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 28

హైదరాబాద్‌లో

హ్యూమన్ రిసోర్సెస్

సంస్థ: హంసీ మార్కెటింగ్ ప్రై.లి.
నైపుణ్యాలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్ స్టైపెండ్: రూ.2,000-4,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 20
internshala.com/i/b29416

ట్యాలెంట్ అక్విజిషన్

సంస్థ: క్యురినమ్ సొల్యూషన్స్
నైపుణ్యాలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, హ్యూమన్ రిసోర్సెస్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (హెచ్ఆర్ఐఎస్), ఎంఎస్-ఎక్సెల్, రిక్రూట్‌మెంట్ స్టైపెండ్: రూ.2,000-4,000
internshala.com/i/d3446e

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: క్లింక్
నైపుణ్యాలు: ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం స్టైపెండ్: రూ.12,000
internshala.com/i/6312a7

వీడియో అండ్ గ్రాఫిక్ డిజైనర్

సంస్థ: వెజిలర్
నైపుణ్యాలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, కేన్వా, డిజైన్ థింకింగ్, టైమ్ మేనేజ్‌మెంట్, వీడియో ఎడిటింగ్
స్టైపెండ్: రూ.5,000
internshala.com/i/b2e828

హ్యూమన్ రిసోర్సెస్

సంస్థ: ఎన్‌వెన్‌టెక్ ఇన్నోవేషన్స్ ప్రై.లి.
నైపుణ్యాలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్ స్టైపెండ్: రూ.8,000-12,000
internshala.com/i/4d0357
వీటన్నిటికీ దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 27

ఫీల్డ్ స్టోరీటెల్లర్

సంస్థ: కరోస్టార్టప్
నైపుణ్యాలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఇంటర్‌పర్సనల్ స్కిల్స్ స్టైపెండ్: రూ.10,000
internshala.com/i/7655a4

ట్యాలీ అకౌంటెంట్

సంస్థ: కేజీఆర్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్
నైపుణ్యాలు: అకౌంటింగ్, ఎంఎస్-ఎక్సెల్, ట్యాలీ స్టైపెండ్: రూ.10,000-12,000
internshala.com/i/873dc1
ఈ రెండిటికీ దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 23

నోటీస్ బోర్డు

ఉద్యోగాలు

నైపర్‌లో ఫ్యాకల్టీ ఖాళీలు

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్).. రెగ్యులర్ ప్రాతిపదికన 14 ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులను కోరుతోంది.
● ప్రొఫెసర్: 04 ● అసోసియేట్ ప్రొఫెసర్: 05
● అసిస్టెంట్ ప్రొఫెసర్: 05
విభాగాలు: ఫార్మాస్యూటిక్స్, నేచురల్ ప్రొడక్ట్స్, మెడికల్ డివైజెస్ తదితరాలు.
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీహెచ్‌డీతో పాటు పని అనుభవం. **వయసు:** 40-50 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ ఎస్టీ ఐదేళ్లు, ఓబీసీ మూడేళ్లు, పీడబ్ల్యూబీడీలకు పదేళ్ల సడలింపు ఉంటుంది.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను ' ది రిజిస్ట్రార్, ఎన్‌ఐపీఈఆర్ హైదరాబాద్, బాలానగర్, హైదరాబాద్' చిరునామాకు పంపించాలి.
ఎంపిక: రాత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన, ఇంటర్వ్యూల ఆధారంగా.
దరఖాస్తుకు చివరి తేదీ: 23-02-2025.
వెబ్‌సైట్: http://www.niperhyd.ac.in/

రైట్స్ లిమిటెడ్‌లో ఇంజినీరింగ్ ప్రొఫెషనల్స్

గుడ్‌గావ్‌లోని రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని నవరత్న సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్- రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకనామిక్ సర్వీస్.. ఒప్పంద ప్రాతిపదికన కింది విభాగాల్లో 300 ఇంజినీరింగ్ ప్రొఫెషనల్స్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
● సివిల్ ఇంజినీరింగ్: 75 ● జియో టెక్నికల్: 05
● స్ట్రక్చరల్ ఇంజినీరింగ్: 20 ● అర్బన్ ఇంజినీరింగ్ (ఎన్విరాన్మెంట్): 05
● ట్రాఫిక్ టీ అండ్ టీ: 05 ● ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్: 05
● జియాలజీ: 05 ● ఆర్కిటెక్చర్: 10 ● జియోఫిజిక్స్: 05
● షి ఎక్స్‌పర్ట్: 10 ● సోషల్ సైన్స్: 05 ● ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్: 35
● సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్: 15
● మెకానికల్ ఇంజినీరింగ్: 90 ● కెమికల్ ఇంజినీరింగ్: 10
పోస్టులు: ఇంజినీర్, అసిస్టెంట్ మేనేజర్, మేనేజర్, సీనియర్ మేనేజర్
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, బీఆర్క్/బీప్లానింగ్, బీఏ/ బీఎస్సీ, ఎంబీఏ, పీజీతో పాటు ఉద్యోగానుభవం.
బేసిక్ వేతనం: నెలకు ఇంజినీర్ పోస్టులకు రూ.22,660; అసిస్టెంట్ మేనేజర్‌కు రూ.23,340; మేనేజర్‌కు రూ.25,504; సీనియర్ మేనేజర్‌కు రూ.27,869.
వయసు: ఇంజినీర్‌కు 31 ఏళ్లు, అసిస్టెంట్ మేనేజర్‌కు 32 ఏళ్లు; మేనేజర్‌కు 35 ఏళ్లు, సీనియర్ మేనేజర్‌కు 38 ఏళ్లు మించకూడదు.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్ అండ్ ప్రొఫిషియన్సీ, కమ్యూనికేషన్ టెస్ట్, ఇంటర్వ్యూ, షార్ట్‌లిస్ట్, ధ్రువపత్రాల పరిశీలనల ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: జనరల్/ ఓబీసీలకు రూ.600; ఈడబ్ల్యూఎస్/ ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.300.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 20-02-2025.
వెబ్‌సైట్: https://www.rites.com/

ఎన్ఐఐఎస్‌టీలో టెక్నికల్ పోస్టులు

కేరళలోని సీఎస్ఐఆర్- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్ డిసిప్లినరీ సైన్స్ అండ్ టెక్నాలజీ (సీఎస్ఐఆర్-ఎన్ఐఐఎస్‌టీ) 20 టెక్నీషియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
● టెక్నికల్ అసిస్టెంట్: 05 ● టెక్నీషియన్: 03
● జూనియర్ స్టెనోగ్రాఫర్: 01
● జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ (జనరల్): 04
● జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ (ఎఫ్ & ఏ): 04
● జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ (ఎస్ అండ్ పీ): 02
● జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్: 01
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పదోతరగతి, ఐటీఐ, ఇంటర్, డిప్లొమా (ఎలక్ట్రానిక్స్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్)తో పాటు పని అనుభవం.
వయసు: జూనియర్ స్టెనోగ్రాఫర్‌కు 27 ఏళ్లు, జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్‌కు 30 ఏళ్లు, మిగతా పోస్టులకు 28 ఏళ్లు.
వేతన శ్రేణి: నెలకు టెక్నికల్ అసిస్టెంట్, జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్‌లకు రూ.35,400- రూ.1,12,400, జూనియర్ స్టెనోగ్రాఫర్‌కు రూ.25,500- రూ.81,100, మిగతా పోస్టులకు రూ.19,900 - రూ.63,200.
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 03-03-2025.
వెబ్‌సైట్: www.niist.res.in/recruitment-various-administrative-and-technical-positions-vide-advt-no-012025-0

ఎన్ఐఈపీఎండీలో కన్సల్టెంట్లు

చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ మల్టిపుల్ డిజేబిలిటీస్ (దివ్యాంగజన్).. ఒప్పంద ప్రాతిపదికన 18 పోస్టుల భర్తీకి దరఖాస్తులను కోరుతోంది.
● అసిస్టెంట్ ప్రొఫెసర్: 04 ● లెక్చరర్: 05 ● క్లినికల్ అసిస్టెంట్: 02
● ప్రోస్థెటిస్ట్ & ఆర్థోటిస్ట్: 06 ● స్పెషల్ ఎడ్యుకేటర్: 01
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, బీఈఈడీ/బీఎస్సీ, ఎంబీబీఎస్, పీహెచ్‌డీతో పాటు పని అనుభవం.
వేతనం: నెలకు అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు రూ.75,000; లెక్చరర్‌కు రూ.60,000; స్పెషల్ ఎడ్యుకేటర్‌కు రూ.45,000; మిగతా పోస్టులకు రూ.50,000.
వయసు: 56 ఏళ్ల మించకూడదు. **దరఖాస్తు ఫీజు:** రూ.590; ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ మహిళలకు ఫీజు ఉండదు. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 20-02-2025. **వెబ్‌సైట్:** https://www.niepmd.tn.nic.in/

ఏపీ గిరిజన సంక్షేమ గురుకులాల్లో..

ఏడు గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థ(ఎస్‌వోఈ/ సీవీఈ)ల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఎనిమిదో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల నోటిఫికేషన్‌ను ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (గురుకులం) విడుదల చేసింది.
◆ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ (పీజీటీ), మల్లి ◆ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, విశాఖపట్నం
◆ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, పార్వతీపురం (జోగింపేట)
◆ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్, విస్సన్నపేట
◆ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, శ్రీకాళహస్తి
◆ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, శ్రీశైలం డ్యామ్
◆ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్, తనకల్లు
సీట్ల సంఖ్య: ఇంటర్ ఎంపీసీ- 300; ఇంటర్ బైపీసీ- 300; 8వ తరగతి- 180.
అర్హత: ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరం ఏడో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎనిమిదో తరగతి ప్రవేశ పరీక్షకు అర్హులు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరం పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్ ప్రవేశ పరీక్షకు అర్హులు. విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్షకు మించకూడదు.
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: 02-03-2025.
హాల్ టిక్కెట్ డౌన్‌లోడ్ ప్రారంభం: 04-03-2025.
ప్రవేశ పరీక్ష తేదీ: 09-03-2025.
మెరిట్ జాబితా వెల్లడి: 25-03-2025.
మొదటి దశ కౌన్సెలింగ్: 11-04-2025. **రెండో దశ కౌన్సెలింగ్:** 21-04-2025. **వెబ్‌సైట్:** https://twreiscet.apcfss.in/

ప్రవేశాలు

జీపీటీ-బీ 2025

పోస్టు గ్రాడ్యుయేట్ బయోటెక్నాలజీ విభాగాల్లో ప్రవేశాలకు నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ - బయోటెక్నాలజీ (జీఏటీ-బీ) 2025 పరీక్ష ప్రకటన వెలువడింది. **అర్హత:** కనీసం 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో బీఎస్సీ, ఎంబీబీఎస్, బీడీఎస్. **దరఖాస్తు రుసుము:** రూ.1300; ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.650.
ఆన్‌లైన్ దరఖాస్తు, పరీక్ష రుసుము చెల్లింపు చివరి తేదీ: 03-03-2025.
దరఖాస్తు సవరణ తేదీలు: 05-03-2025 నుంచి 06-03-2025 వరకు.
పరీక్ష తేదీ: 20-04-2025.
వెబ్‌సైట్: https://exams.nta.ac.in/DBT/

ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాల్లో...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పరిధిలోని 28 ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశాల ప్రవేశ ప్రకటన వెలువడింది. **సీట్లు:** ప్రతి ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయంలో ఆరో తరతగతిలో 60 సీట్ల చొప్పున మొత్తం 1,680 (840 బాలురు, 840 బాలికలు) సీట్లు.
అర్హతలు: 2024-25 విద్యాసంవత్సరంలో 5వ తరగతిని ఏదైనా ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదివి ఉండాలి. విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్ష మించకూడదు. **వయసు:** మార్చి 31, 2025 నాటికి ఆరో తరగతికి 10-13 ఏళ్ల లోపు ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా. **దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ:** 19-02-2025.
అడ్మిట్ కార్డుల విడుదల: 22.02.2025.
ప్రవేశ పరీక్ష: 25.02.2025.
మొదటి మెరిట్ జాబితా: 15-03-2025.
ఎంపికైన విద్యార్థుల జాబితా: 25-03-2025.
వెబ్‌సైట్: https://twreiscet.apcfss.in/

జ్ఞాపకశక్తి ఈ పెంచుకుందాం

జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుకునేందుకూ, మెదడును ధారణ శక్తి వైపునకు మలిచేందుకూ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్న పుస్తకం– మెమరీ: హౌ టూ డెవలప్, ట్రెయిన్ అండ్ యూజ్ ఇట్. రచయిత విలియం వాకర్ అట్కిన్సన్. 20వ శతాబ్దం మొదట్లో రాసినదైనప్పటికీ నేటికీ దీనిలోని సూత్రాలు ఆచరణీయమే.

క్రమపద్ధతిలో సాధన చేస్తే.. నేర్చుకునే అంశాలను అర్థం చేసుకుని, ధారణను పెంచుకోగలమని రచయిత పుస్తకంలో రుజువులతో నిరూపిస్తారు. జిమ్‌కు వెళ్ళి, వ్యాయామం చేస్తే కండరాలు బలపడినట్టే మెదడుకు కూడా కావాల్సిన కసరత్తును అందిస్తే, జ్ఞాపకశక్తి దృఢంగా తయారవుతుంది. 'నాకు ఏదీ జ్ఞాపకం ఉండటం లేదు' అని డీలా పడిపోయేవారు దీనిలోని మానసిక వ్యాయామాలను సాధన చేస్తే మెరుగైన జ్ఞాపకశక్తిని పొందవచ్చు.

◆ ప్రభావవంతమైన జ్ఞాపకశక్తికి మొదటి మెట్టు- శ్రద్ధ. విద్యార్థులు తమ సబ్జెక్టులపై చురుకైన ఆసక్తిని పెంపొందించుకోవాలి. చదువుతున్నప్పుడు పరధ్యానాలను తగ్గించుకోవాలి. నేర్చుకున్న విషయాన్ని సొంతమాటల్లో పునశ్చరణ చేసుకుంటూ ఎదుటివారికి అర్థమయ్యేలా చెప్పటమో, రాసుకోవటమో చేస్తే సబ్జెక్ట జ్ఞాపకముంటుంది.

◆ మనకు తెలిసిన అంశాలతో కొత్తగా నేర్చుకుంటున్నవాటిని కలిపి నేర్చుకోవటం కీలకమైన జ

ఈనాడు ప్రతిభ
బుధవారం, ఫిబ్రవరి 5, 2025
19 pratibha.eenadu.net/eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

ఇంటర్మీడియట్-2025
మోడల్ పేపర్లు
నిపుణుల సమాధానాలతో..

Prove that..

Inverse Trigonometric Functions — **4 Marks**

1) Prove that $\sin^{-1}\frac{4}{5} + \sin^{-1}\frac{7}{25} = \sin^{-1}\frac{117}{125}$.

A: Let $\sin^{-1}\frac{4}{5} = A$ $\quad \sin^{-1}\frac{7}{25} = B$

$\sin A = \frac{4}{5}$ $\quad \sin B = \frac{7}{25}$

$\cos A = \sqrt{1-\sin^2 A}$ $\quad \cos B = \sqrt{1-\frac{49}{625}}$

$= \sqrt{1-\frac{16}{25}} = \sqrt{\frac{9}{25}}$ $\quad = \sqrt{\frac{576}{625}}$

$\cos A = \frac{3}{5}$ $\quad \cos B = \frac{24}{25}$

$\sin(A+B) = \sin A\cos B + \cos A\sin B$

$= \frac{4}{5}\times\frac{24}{25} + \frac{3}{5}\times\frac{7}{25} = \frac{96+21}{125}$

$\sin(A+B) = \frac{117}{125}$

$A + B = \sin^{-1}\left(\frac{117}{125}\right)$

$\sin^{-1}\frac{4}{5} + \sin^{-1}\frac{7}{25} = \sin^{-1}\frac{117}{125}$

2) If $x \in (-1, 1)$ prove that $2\tan^{-1}x = \tan^{-1}\frac{2x}{1-x^2}$.

A: Let $x = \tan x \Rightarrow a = \tan^{-1}x$

RHS $= \tan^{-1}\frac{2x}{1-x^2}$

$= \tan^{-1}\left(\frac{2\tan\alpha}{1-\tan^2\alpha}\right) = \tan^{-1}(\tan 2\alpha)$

$= 2\alpha = 2\tan^{-1}x = $ LHS

Some more Imp questions (4 Marks) — for answers

1) Prove that $\sin^{-1}\frac{4}{5} + \sin^{-1}\frac{5}{13} + \sin^{-1}\left(\frac{16}{65}\right) = \frac{\pi}{2}$.

2) Prove that $\sin^{-1}\frac{4}{5} + 2\tan\frac{1}{3} = \frac{\pi}{2}$.

3) Prove that $\sin^{-1}\frac{3}{5} + \sin^{-1}\frac{8}{17} = \cos^{-1}\frac{36}{85}$.

- U. Prasanna Kumar

SUBSCRIBE CHANNEL

ఉత్పత్తి పెరిగి.. ఉపాధి లభించి!!

దేశంలో డెబ్భై ల తర్వాత రెండు దశాబ్దాలపాటు అమలు చేసిన పారిశ్రామిక విధానాలు ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాన్ని చూపాయి. పారిశ్రామికీకరణను వేగవంతం చేశాయి. ఉపాధి అవకాశాలు ఎక్కువయ్యాయి. దేశీయ ఉత్పత్తిని అధికం చేశాయి. వృద్ధిరేటు, సాంకేతిక పరిజ్ఞానం పెరిగాయి. ప్రభుత్వాలు మారడంతో విధానాలపై ప్రభావం పడింది. మొత్తం దేశ ఆర్థికవ్యవస్థ స్థితిగతులనే మార్చేసిన ఈ పారిశ్రామిక తీర్మానాలపై పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. వాటిలోని ముఖ్యాంశాలు, ప్రాధాన్యం ఇచ్చిన రంగాలు, అంతిమ పరిణామాలతో పాటు నూతన పారిశ్రామిక విధానాల లాభనష్టాలపై అవగాహన ఏర్పరచుకోవాలి.

భారత పారిశ్రామిక తీర్మానాలు - విధానాలు

(1973, 1977, 1980, 1985, 1990)

జార్జ్ ఫెర్నాండెజ్

జనరల్ స్టడీస్ ఇండియన్ ఎకానమీ

భారతదేశంలో 1956 పారిశ్రామిక తీర్మానం తర్వాత సామ్యవాద రీతి సమాజ స్థాపన ధ్యేయంగా ప్రభుత్వరంగాన్ని విస్తృత పరిచారు. దేశంలో ఆర్థికశక్తి కేంద్రీకరణ ధోరణులను అరికట్టడానికి ప్రైవేట్‌రంగంపై అనేక ఆంక్షలు, నిబంధనలు, చట్టాలు చేశారు. ఆ తర్వాత ఆర్థికవ్యవస్థలో నూతన ఆలోచనల ద్వారా పారిశ్రామిక రంగంలో మార్పులు, చిన్నతరహా గ్రామీణ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇస్తూ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిపరచడం, ఆస్తుల పరిమితులపై ఉన్న ఆంక్షలను సడలించడం, లైసెన్సింగ్‌లో విస్తృత ఏకీకరణలు, పాక్షిక సరళీకరణ విధానాల ద్వారా పారిశ్రామిక రంగాన్ని ముందుకు నడిపించడానికి మరికొన్ని పారిశ్రామిక తీర్మానాలు రూపొందించారు.

■ పారిశ్రామిక తీర్మాన విధానం-1973:
ఎస్. దత్ కమిటీ సిఫార్సుల మేరకు జాయింట్ సెక్టార్ అనే పదాన్ని మొదటిసారిగా ఉపయోగించారు. అంటే ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఉమ్మడి భాగస్వామ్య పద్ధతిలో కంపెనీలను స్థాపిస్తాయి. ప్రస్తుతం దీనినే పబ్లిక్, ప్రైవేటు పార్టనర్‌షిప్ (పీపీపీ)గా పిలుస్తున్నారు.

■ పారిశ్రామిక తీర్మాన విధానం-1977:
ఈ తీర్మానాన్ని 1977, డిసెంబరు 23న జనతా ప్రభుత్వం తరపున నాటి పరిశ్రమల మంత్రి జార్జ్ ఫెర్నాండెజ్ ప్రవేశపెట్టారు. దీనినే కాంగ్రెసేతర తీర్మానం అని పిలుస్తారు. ఇందులో 'స్మాల్ ఈజ్ బ్యూటిఫుల్' నినాదంతో సూక్ష్మ, చిన్నతరహా గ్రామీణ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇచ్చారు.

ముఖ్యాంశాలు:
1) కుటీర, గృహ పరిశ్రమల రంగం: ఈ పరిశ్రమలు విస్తృతంగా స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తాయి.
2) సూక్ష్మ పరిశ్రమలు: రూ.లక్షకు మించని పెట్టుబడితో స్థాపించే పరిశ్రమలు.
3) చిన్నపరిశ్రమలు: రూ.10 లక్షలకు మించని పెట్టుబడి ఉన్న పరిశ్రమలు.
4) అనుషంగిక పరిశ్రమలు: రూ.15 లక్షలకు మించని పెట్టుబడి పరిశ్రమలు.
ఈ తీర్మానంలో చిన్న పరిశ్రమల అభివృద్ధికి పలు చర్యలు చేపట్టారు.
ఎ) చిన్న పరిశ్రమల రంగానికి రిజర్వ్ చేసిన వస్తువుల సంఖ్యను 180 నుంచి 807కు పెంచారు.
బి) పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లాలను గుర్తించి, వాటి అభివృద్ధికి జిల్లా పారిశ్రామిక కేంద్రాల (డీఐసీ) ఏర్పాటు. ఇవి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సలహాలు, సూచనలు, శిక్షణ, అనుమతులు అందిస్తాయి. జిల్లా పారిశ్రామికాభివృద్ధికి నోడల్ ఏజెన్సీగా డీఐసీ ఉంటుంది.
సి) ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్‌ల పునర్వ్యవస్థీకరణ. డి) పారిశ్రామిక సమస్యల నివారణ చర్యలు. ఇ) విద్యుత్తు ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం.

■ పారిశ్రామిక తీర్మాన విధానం-1980:
1956 పారిశ్రామిక తీర్మాన విధానానికి అనుగుణంగా దీనిని 1980, జులై 3న ప్రకటించారు.

ముఖ్యాంశాలు:
1) ప్రభుత్వరంగ సమర్థతను పునరుద్ధరించడం: ప్రభుత్వ రంగంపై ఉన్న విశ్వాసాన్ని ఈ విధానం పునరుద్ధరించింది.
2) ఆర్థిక సమాఖ్యవాదం: పరిశ్రమల రంగం సమగ్ర అభివృద్ధిని సాధించటానికి ఆర్థిక సమాఖ్యవాదం (ఆర్థిక ఫెడరలిజం) అనే విధానాన్ని ప్రవేశపెట్టారు.
3) నూక్లియస్ సంస్థలు: చిన్న పరిశ్రమలను ప్రోత్సహించే ఉద్దేశంలో ప్రభుత్వం నూక్లియస్ సంస్థలు అనే కొత్త భావనను ప్రవేశపెట్టింది.
4) చిన్న పరిశ్రమల పెట్టుబడి: ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని చిన్నపరిశ్రమల పెట్టుబడి పరిమితులను పెంచడానికి నిర్ణయించారు.
సూక్ష్మ(టైనీ) సంస్థలు: రూ.లక్ష - రూ.2 లక్షల వరకు
చిన్న పరిశ్రమలు: రూ.10 లక్షలు - రూ.20 లక్షల వరకు
అనుషంగిక పరిశ్రమలు: రూ.15 లక్షలు - రూ.25 లక్షలకు పెంచారు.

■ పారిశ్రామిక తీర్మాన విధానం-1985:
ఈ తీర్మానం ద్వారా భారతదేశంలో మొదటిసారిగా పాక్షిక ఆర్థిక సరళీకరణ విధానాలు రూపొందించారు (రాజీవ్ సమానా ఆధారంగా).

ముఖ్యాంశాలు:
1) సన్‌రైజ్ ఇండస్ట్రీలకు అధిక ప్రాధాన్యం.
ఉదా: హార్డ్‌వేర్, టెలీకమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్

2) 28 రకాల పరిశ్రమలకు ఎల్‌పీక్యూ రద్దు (లైసెన్స్ పద్ధతి నుంచి మినహాయింపు)
3) ఫెరా, ఎంఆర్‌టీపీ చట్ట పరిధిలోని సంస్థల విషయంలో అనేక నిబంధనలు సడలించారు.
ఉదా: ఎంఆర్‌టీపీ చట్టం కిందకు వచ్చే సంస్థల ఆస్తుల పరిధి రూ.20 కోట్ల నుంచి రూ.100 కోట్లకు పెంచడం.
4) 1984లో లైసెన్సుల విస్తృత ఏకీకరణ - (బ్రాడ్ బాండింగ్) అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టడం.
5) దేశంలో అత్యంత వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి వృద్ధి కేంద్రాల ఏర్పాటు. అయితే ఈ సంస్కరణలు అమలులో విఫలమయ్యాయి.

■ పారిశ్రామిక తీర్మాన విధానం-1990:
★ సూక్ష్మ పరిశ్రమల పెట్టుబడి - రూ.5 లక్షలకు పెంపు.
★ చిన్నతరహా పరిశ్రమల పెట్టుబడి - రూ.60 లక్షలకు పెంపు.
★ 1990లో దేశంలో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి శిఖరాగ్ర బ్యాంక్‌గా సిడ్బీ (SIDBI) స్థాపన.

రచయిత: వి.రమణయ్య

మాదిరి ప్రశ్నలు

■ 2024, డిసెంబరు 4 నుంచి 6 వరకు వరల్డ్ మారిటైమ్ కాన్ఫరెన్స్‌ను ఎక్కడ నిర్వహించారు? (వరల్డ్ మారిటైమ్ టెక్నాలజీ కాంగ్రెస్ (డబ్ల్యూఎంటీసీ) ఆధ్వర్యంలో ఈ సదస్సును ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు.) జ: చెన్నై

■ మొక్కల ఆరోగ్య నిర్వహణను ప్రోత్సహించడం ద్వారా ఉద్యానవన ఉత్పాదకతను పెంచడానికి భారతదేశం ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) నుంచి ఇటీవల ఎంత రుణం పొందింది?
జ: 98 మిలియన్ డాలర్లు

■ ఏ రాష్ట్రానికి చెందిన ప్రముఖ హస్తకళ 'ఘుర్చేలా'కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం 'భౌగోళిక గుర్తింపు (జీఐ)' ట్యాగ్‌ను మంజూరు చేసింది?
జ: గుజరాత్

■ 'హరిమౌ శక్తి' పేరిట ఇటీవల ఏ రెండు దేశాల సంయుక్త సైనికదళ విన్యాసాల నాలుగో దశ ఎడిషన్‌ను నిర్వహించారు?
జ: భారత్-మలేసియా (2024, డిసెంబరు 2 నుంచి 15 వరకు మలేసియాలోని పహాంగ్ జిల్లాలోని బెంటాంగ్ క్యాంప్‌లో ఈ సైనికవిన్యాసాలను నిర్వహించారు.)

■ యునెస్కో ఇటీవల ఏ రాష్ట్రాన్ని అగ్ర వారసత్వ పర్యాటక గమ్యస్థానంగా ప్రకటించింది? (మతపరమైన టూరిజం, వారసత్వ పరమైన టూరిజం, టీ టూరిజం అభివృద్ధిలో ఈ రాష్ట్రం చూపిన గణనీయమైన ప్రగతికి గుర్తుగా యునెస్కో ఈ రాష్ట్రాన్ని ఎంపిక చేసింది.)
జ: పశ్చిమ బెంగాల్

కరెంట్ అఫైర్స్

మరింత సమాచారం

ప్రిపరేషన్ టెక్నిక్

ఎలాగైనా పూర్తి చేసేయాలంటూ రోజంతా ఒకే నవల్లెక్కు చదివి విసిగిపోవద్దు. నిర్ణీత విరామాలతో పాఠ్యాంశాలను మార్చుకుంటూ చదివితే ఇబ్బంది అనిపించదు. ఆసక్తి పెరుగుతుంది. చదువుపై ఏకాగ్రత కుదురుతుంది.

అదే ఏకైక వాయురూప హార్మోన్!

మానవ - అంతఃస్రావిక వ్యవస్థ - రసాయన సమన్వయం

శరీర జీవక్రియల నియంత్రణ, సమన్వయాల్లో ప్రధాన పాత్ర పోషించే రసాయన వాహకాలు హార్మోన్లు. వివిధ గ్రంథులు, నిర్ణీత అవయవాల నుంచి సూక్ష్మ మోతాదులో ఉత్పత్తి అవుతూ శరీర సమతా స్థితిని కాపాడుతుంటాయి. పుట్టుక, పెరుగుదల, జీర్ణక్రియ, పునరుత్పత్తి, మానసిక స్థితి, ఒత్తిడి, వృద్ధాప్యం తదితర అన్నిరకాల జీవక్రియలను ప్రభావితం చేసే ఆ హార్మోన్లు, వాటిపై పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తలు, వెల్లడించిన అంశాల గురించి పోటీ పరీక్షార్థులకు ప్రాథమిక పరిజ్ఞానం ఉండాలి. పలు గ్రంథులు స్రవించే హార్మోన్‌లు, అవి లక్ష్యంగా ఎంచుకొనే అవయవాలు, చూపే ప్రభావాలు, ఉత్పత్తి హెచ్చుతగ్గులతో తలెత్తే సమస్యలు, నివారణ మార్గాలతో పాటు మొక్కలు, ఇతర జీవుల్లో ఉండే హార్మోన్లు, వాటి ఉపయోగాల గురించి తెలుసుకోవాలి.

1. హార్మోన్లకు పేరు పెట్టిన వ్యక్తి?
1) స్టార్లింగ్ 2) యూజెన్ స్టైనచ్
3) థామస్ ఎడిసన్ 4) 1, 3

2. కిందివాటిలో రసాయనికంగా భిన్నమైంది ఏది?
1) కార్టిసాల్ 2) ఆల్డోస్టిరాన్
3) ఆక్సిటోసిన్ 4) ప్రోజెస్టిరాన్

3. కిందివాటిని జతపరచండి.
ఎ) అమైన్ హార్మోన్ 1) కార్టిసాల్
బి) పెప్టైడ్ హార్మోన్ 2) థైరాక్సిన్
సి) ప్రోటీన్ హార్మోన్ 3) వాసోప్రెస్సిన్
డి) స్టిరాయిడ్ హార్మోన్ 4) థయోసిన్
1) ఎ-2, బి-3, సి-4, డి-1
2) ఎ-2, బి-3, సి-1, డి-4
3) ఎ-2, బి-4, సి-1, డి-3
4) ఎ-2, బి-1, సి-3, డి-4

4. అంతఃస్రావిక వ్యవస్థ పితామహుడు ఎవరు?
1) స్టార్లింగ్ 2) యూజెన్ స్టైనస్
3) థామస్ ఎడిసన్ 4) స్ట్రాస్లీ

5. కిందివాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
1) పీయూష గ్రంథి 2) క్లోమం
3) థైమస్ 4) అధివృక్క గ్రంథి

6. కిందివాటిలో ఏ గ్రంథిని 'హైపోఫైసిస్' అంటారు?
1) పీయూష గ్రంథి 2) క్లోమం
3) థైమస్ 4) కాలేయం

7. కిందివాటిలో నాడీస్రావకాలుగా పనిచేసేవి?
1) వాసోప్రెస్సిన్ 2) ఆక్సిటోసిన్
3) పార్శ్వ ఇంటర్మీడియా 4) 1, 2

8. రక్తంలో కాల్షియం, ఫాస్ఫేట్ స్థాయిలను నియంత్రించేది?
1) కాల్సిటోనిన్ 2) ఆక్సిటోసిన్
3) థైరాక్సిన్ 4) వాసోప్రెస్సిన్

9. పారా థైరాయిడ్ గ్రంథుల సంఖ్య?
1) 1 2) 3 3) 4 4) 2

10. కిందివాటిలో మానవుడిలో వార్ధక్యానికి కారణం?
1) ఎడ్రినల్ గ్రంథి 2) థైమస్ గ్రంథి
3) పారాథైరాయిడ్ 4) 2, 3

11. కిందివాటిని జతపరచండి.
ఎ) ప్రధాన గ్రంథి 1) అవటు గ్రంథి
బి) బాల గ్రంథి 2) పీయూష గ్రంథి
సి) అతిపెద్ద అంతఃస్రావ గ్రంథి 3) పీనియల్ గ్రంథి
డి) 3వ కన్ను గ్రంథి 4) థైమస్ గ్రంథి
1) ఎ-2, బి-4, సి-1, డి-3
2) ఎ-2, బి-4, సి-3, డి-1
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-2, బి-1, సి-3, డి-4

12. కిందివాటిలో అసత్య వాక్యాన్ని ఎంచుకోండి.
1) నాడీ, అంతఃస్రావ వ్యవస్థలను అనుసంధానం చేసేది - హైపోథలామస్.
2) జీవక్రియ సంబంధ హార్మోన్ - థైరాక్సిన్.
3) H ఆకారం, సీతాకోకచిలుక ఆకారంలో ఉండే గ్రంథి - థైరాయిడ్ గ్రంథి.
4) పీయూష గ్రంథి ఆధీనంలో లేని గ్రంథి - పారాథైరాయిడ్ గ్రంథి.

13. క్లోమ అంతఃస్రావక భాగంలోని లాంగర్‌హాన్స్ పుటికల సంఖ్య?
1) 50 వేలు 2) 2 మిలియన్లు
3) 3 మిలియన్లు 4) 75 వేలు

14. కిందివాటిలో ఏ హార్మోన్లు ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్ల జీవన చర్యల్లో పాల్గొంటాయి?
1) టెస్టోస్టిరాన్ 2) థైరాక్సిన్
3) పెరుగుదల హార్మోన్ 4) ఇన్సులిన్

15. కిందివాటిని జతపరచండి.
ఎ) గ్లూకగాన్ 1) హైపర్ కాల్సిమిక్ హార్మోన్
బి) ఇన్సులిన్ 2) హైపర్ గ్లైసిమిక్ హార్మోన్
సి) పారాథార్మోన్ 3) పోరాట/పలాయన హార్మోన్
డి) ఎపినెఫ్రిన్ 4) హైపోగ్లైసిమిక్ హార్మోన్
1) ఎ-2, బి-1, సి-3, డి-4
2) ఎ-2, బి-4, సి-3, డి-1
3) ఎ-2, బి-4, సి-1, డి-3
4) ఎ-4, బి-2, సి-1, డి-3

16. కుషింగ్స్ సిండ్రోమ్ ఏ హార్మోన్ లోపం వల్ల సంభవిస్తుంది?
1) కార్టిసాల్ 2) గ్లూకోకార్టికాయిడ్
3) వాసోప్రెస్సిన్ 4) 1, 2

17. కిందివాటిలో సత్య వాక్యాన్ని గుర్తించండి.
1) మెలనిన్ అధ్యయనాన్ని 'మెలకాలజీ' అంటారు.
2) యూరోపియన్ల చర్మం నలుపు రంగులో ఉంటుంది.
3) ఆస్ట్రేలియన్లను ఆల్బినోలు అంటారు.
4) మెలనిన్ అనేది సూర్యకాంతిపై ఆధారపడదు.

18. శిశువు జన్మించిన తర్వాత క్షీరగ్రంథుల్లో పాల ఉత్పత్తిని ప్రేరేపించే హార్మోన్ ఏది?
1) కార్టికోట్రోపిన్ 2) ల్యూటియోట్రోపిన్
3) ఈస్ట్రోజన్ 4) ప్రొజెస్టిరాన్

19. కిందివాటిలో భిన్నమైన హార్మోన్ వ్యాధి?
1) క్రెటినిజం 2) గల్ఫ్ వ్యాధి
3) గ్రేవ్స్ వ్యాధి 4) మరుగుజ్జులు

20. అధిక మోతాదులో మూత్రం విసర్జించడాన్ని ఏమంటారు?
1) హైపర్ మెట్రోపియా
2) గ్లైకోసూరియా
3) హైపర్ గ్లైసీమియా 4) 1, 2

21. ఇన్సులిన్ షాక్ అంటే ఏమిటి?
1) ఇన్సులిన్ అధికంగా ఉత్పత్తి అవడం
2) ఇన్సులిన్‌ను అధికంగా ఎక్కించుకోవడం
3) ఇన్సులిన్ లోపం 4) 1, 2

22. స్త్రీలలో కంఠధ్వని మార్పునకు కారణమైన హార్మోన్ ఏది?
1) ప్రొజెస్టిరాన్ 2) ఈస్ట్రోజెన్
3) టెస్టోస్టిరాన్ 4) 1, 2

23. ప్రొజెస్టిరాన్ ప్రేరేపణ వల్ల క్షీరగ్రంథులు ఏర్పరచిన క్షీరం నిల్వ ఉండే ప్రాంతం?
1) ఆల్వియోలై 2) క్షీరగ్రంథి విల్లే
3) క్షీర కణజాలం 4) 1, 2

24. థైమస్ గ్రంథి బరువు?
1) 40 గ్రా. 2) 20 గ్రా.
3) 1 గ్రా. 4) 5 గ్రా.

25. శరీరంలో వ్యాధి నిరోధకతను పెంచే హార్మోన్ ఏది?
1) థైరాక్సిన్ 2) వాసోప్రెస్సిన్
3) థైమోసిన్ 4) ఆక్సిటోసిన్

26. కిందివాటిని జతపరచండి.
ఎ) మాతృత్వ హార్మోన్ 1) రిలాక్సిన్
బి) బర్త్ హార్మోన్ 2) ఎడ్రినలిన్
సి) ఎమర్జెన్సీ హార్మోన్ 3) ఆక్సిటోసిన్
డి) ప్రసూతి సహాయక హార్మోన్ 4) ప్రొలాక్టిన్
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-4, బి-3, సి-1, డి-2
3) ఎ-4, బి-2, సి-1, డి-3
4) ఎ-4, బి-2, సి-3, డి-1

27. కిందివాటిలో సత్య వాక్యాన్ని ఎంచుకోండి.
ఎ) 1905లో హార్మోన్లకు పేరుపెట్టిన వ్యక్తి - స్టార్లింగ్.
బి) హార్మోన్లు శరీరంలో జరిగే జీవక్రియల మీద అనేక రకాలుగా ప్రభావాన్ని చూపుతాయి.
సి) లాటిన్ భాషలో 'ఇన్సులా' అంటే దీవి అని అర్థం.
డి) చనిపోయిన జంతు క్లోమం నుంచి ఇన్సులిన్ వేరుచేసిన ఘనత - టొరంటో, బాంటింగ్, బెస్ట్, మెక్‌లాడ్
1) ఎ, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, బి, సి, డి 4) బి, డి


థామస్ ఎడిసన్


స్టార్లింగ్

28. కిందివాటిలో కంటిపాప వ్యాసాన్ని పెంచే హార్మోన్?
1) థైరాక్సిన్ 2) అడ్రినలిన్
3) ఈస్ట్రోజన్ 4) థైమోసిన్

29. పత్రరంధ్రాలు మూసుకోవడానికి ప్రేరేపించే హార్మోన్ ఏది?
1) ఆక్సిన్లు 2) అబ్సైసిక్ ఆమ్లం
3) సైటోకైనిన్ 4) జిబ్బరెల్లిన్

30. కిందివాటిలో మొక్కల వృద్ధి ప్రోత్సాహకాలు కానివి?
1) ఆక్సిన్లు 2) జిబ్బరెల్లిన్స్
3) సైటోకైనిన్స్ 4) ఇథలీన్

31. మొక్కల్లో పెరుగుదల హార్మోన్లను కనుక్కున్నది ఎవరు?
1) వెంట్ 2) చార్లెస్ డార్విన్
3) జె.సి.బోస్ 4) 1, 3

32. మొక్కల పెరుగుదల రేటును కనుక్కునే పరికరం?
1) అమినో మీటర్ 2) ఎనిమో మీటర్
3) ఆక్సనో మీటర్ 4) 2, 3

33. కిందివాటిలో జిబ్బరెల్లిన్స్ విధి కానిది?
1) పెరుగుదల 2) విత్తన అంకురణ
3) అనిషేక జననం 4) విత్తన సుప్తావస్థ

34. మొక్కలకు సంబంధించి ఒత్తిడి హార్మోన్ ఏది?
1) సైటోకైనిన్స్ 2) అబ్సైసిక్ ఆమ్లం
3) ఆక్సిన్ 4) జిబ్బరెల్లిన్

35. కృత్రిమంగా ఫలాల పక్వాన్ని ప్రోత్సహించే హార్మోన్ ఏది?
1) ఇథలీన్ 2) ఆక్సిన్ 3) సైటోకైనిన్స్ 4) 1, 2

36. కిందివాటిలో సత్యవాక్యాన్ని గుర్తించండి.
ఎ) ఇథలీన్ అనేది ఏకైక వాయురూప హార్మోన్.
బి) జియాటిన్ అనే మొక్క నుంచి సైటోకైనిన్‌ను కనుక్కున్నారు.
సి) జిబ్బరెల్లిన్స్‌ను మొదటిసారిగా జిబ్బరెల్లా ఫ్యుజికొరై అనే శిలీంధ్రంలో కనుక్కున్నారు.
డి) కాంతి అనుచలనం అంటే కాండం కాంతి వైపు పెరగడం.
1) ఎ, బి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) పైవన్నీ

37. వాదన-ఎ: మొక్కల్లో మొదటగా కనుక్కున్న సహజ హార్మోన్ ఆక్సిన్.
కారణం-బి: దీన్ని వెంట్ కనుక్కున్నారు.
1) ఎ సరైంది, బి సరికాదు.
2) ఎ సరికాదు, బి సరైంది.
3) ఎ, బి సరైనవి; కానీ ఎ కు బి సరైన వివరణ కాదు.
4) ఎ, బి సరైనవి; ఎ కు బి సరైన వివరణ.

38. మొక్కల్లో ఉండే సహజ ఆక్సిన్ ఏది?
1) 2, 4 - డి 2) ఐఏఏ
3) ఐబీఏ 4) 2, 4, 5 - టీ

39. మొక్కల్లో ఆక్సిన్ విధి ఏమిటి?
1) పెరుగుదల 2) అగ్రాధిక్యత
3) కాంతి అనువర్తనం 4) పైవన్నీ

40. కిందివాటిలో కణవిభజను ప్రేరేపించే హార్మోన్?
1) సైటోకైనిన్
2) జిబ్బరెల్లిన్
3) ఇథలీన్
4) 1, 3

రచయిత: వట్టిగౌనళ్ల పద్మనాభం

సమాధానాలు

1-1, 2-3, 3-1, 4-3, 5-2, 6-1, 7-4, 8-1, 9-3, 10-2, 11-1, 12-2, 13-2, 14-1, 15-3, 16-4, 17-3, 18-2, 19-4, 20-2, 21-4, 22-2, 23-1, 24-1, 25-3, 26-1, 27-3, 28-2, 29-2, 30-4, 31-2, 32-3, 33-4, 34-2, 35-1, 36-4, 37-4, 38-2, 39-4, 40-1.

(c) eenadu

ఈనాడు ప్రతిభ
e-mail: pratibhadesk@eenadu.net
20
బుధవారం ఫిబ్రవరి 5, 2025

మిస్సింగ్ నంబర్స్

పోటీపరీక్షల్లో రీజనింగ్ విభాగం నుంచి మిస్సింగ్ నంబర్స్, లెటర్స్ అంశంపై ప్రశ్నలు ఇస్తారు. ఇందులో జ్యామితీయ చిత్రాలను సంఖ్యలు, అక్షరాలతో అనుసంధానం చేస్తారు. వాటిలో ఒక స్థానంలో ప్రశ్న గుర్తు ఇచ్చి అక్కడ వచ్చే విలువను కనుక్కోమంటారు. వీటన్నింటి మధ్య ఒక రకమైన సంబంధం ఉంటుంది. దాన్ని కనిపెట్టి ప్రశ్నార్థకం స్థానంలో వచ్చే సరైన సంఖ్య/అక్షరాన్ని కనుక్కోవాలి.

సంబంధం కనిపెడితే.. సమాధానం దొరుకుతుంది!

సూచన (ప్ర. 1 – 15): కింద ఇచ్చిన ప్రశ్నల్లో ప్రశ్నార్థకం స్థానంలో వచ్చే విలువలను గుర్తించండి.

1.

	8	
6	54	7
	4	

12		
8	51	4
	7	

14		
9	?	5
	9	

1) 68 2) 76 3) 53 4) 71

సాధన: $(6 \times 7) + (8 + 4) = 42 + 12 = 54$

$(8 \times 4) + (12 + 7) = 32 + 19 = 51$

$(9 \times 5) + (14 + 9) = 45 + 23 = 68$

సమాధానం: 1

2.

3	2
4	24

2	–1
–2	4

6	5
0	?

1) 30 2) 1 3) 11 4) 0

సాధన: $4 \times 3 \times 2 = 24$; $-2 \times 2 \times -1 = 4$

$0 \times 5 \times 6 = 0$

సమాధానం: 4

3.



1) 535 2) 451 3) 702 4) 154

సాధన: $6 + 4 + 3 + 1 + 5 + 0 = 19 \Rightarrow 19 \times 7 = 133$

$2 + 5 + 3 + 4 + 6 + 8 = 28 \Rightarrow 28 \times 7 = 196$

$1 + 5 + 7 + 3 + 4 + 2 = 22 \Rightarrow 22 \times 7 = 154$

సమాధానం: 4

4.

1) 4 2) 1 3) 10 4) 11

సాధన: $(4 \times 2) + (7 \times 1) + 3$

$= 8 + 7 + 3 = 18 \Rightarrow 1 + 8 = 9$

$(3 \times 3) + (5 \times 2) + 4$

$= 9 + 10 + 4 = 23 \Rightarrow 2 + 3 = 5$

$(6 \times 9) + (2 \times 3) + 4$

$= 54 + 6 + 4 = 64 \Rightarrow 6 + 4 = 10$

సమాధానం: 3

5.

5	6	12
4	3	4
2	3	?
18	27	96

1) –5 2) 3 3) 4 4) 6

సాధన: $5 + 4 = 9 \times 2 = 18$

$6 + 3 = 9$ $3 = 27$

$12 + 4 = 16 \Rightarrow \frac{96}{16} = 6$

సమాధానం: 4

6. $19 \times 6 = 38$,

$32 \times 12 = 128$,

$17 \times 9 = 51$,

$9 \times 3 = ?$

1) 18 2) 27 3) 9 4) 35

సాధన: $19 \times 6 \Rightarrow \frac{19 \times 6}{3} = 38$

$32 \times 12 \Rightarrow \frac{32 \times 12}{3} = 128$

$17 \times 9 \Rightarrow \frac{17 \times 9}{3} = 51$

$9 \times 3 \Rightarrow \frac{9 \times 3}{3} = 9$

సమాధానం: 3

7. $52 + 26 + 38 = 46$, $24 + 36 + 52 = 36$ అయితే $79 + 55 + 28 = ?$

1) 200 2) 104 3) 198 4) 176

సాధన: $52 + 26 + 38 = 46$

$(5 \times 2) + (2 \times 6) + (3 \times 8) = 46$

$10 + 12 + 24 = 46$

$24 + 36 + 52 = 36$

$(2 \times 4) + (3 \times 6) + (5 \times 2) = 36$

$8 + 18 + 10 = 36$

ఇదేవిధంగా, $79 + 55 + 28 = ?$

$(7 \times 9) + (5 \times 5) + (2 \times 8) = ?$

$63 + 25 + 16 = 104$

సమాధానం: 2

8. $4 \times 2 \times 6 = 1626$, $3 \times 7 \times 4 = 974$ అయితే $5 \times 6 \times 8 = ?$

1) 5664 2) 2568 3) 6456 4) 3658

సాధన:



సమాధానం: 2

9.



1) 330 2) 336 3) 420 4) 428

సాధన: $6 \times \frac{4}{1} = 24$, $24 \times \frac{5}{2} = 60$

$60 \times \frac{6}{3} = 120$, $120 \times \frac{7}{4} = 210$

$210 \times \frac{8}{5} = 336$

సమాధానం: 2

10.



1) 37 2) 47 3) 45 4) 35

సాధన: $(6 \times 5) + (3 \times 3) = 39$

$(7 \times 5) + (4 \times 4) = 51$, $(5 \times 5) + (3 \times 4) = 37$

సమాధానం: 1

11.

5	8	13
6	9	15
4 / 60	12 / 432	? / 1560

1) 16 2) 32 3) 29 4) 120

సాధన: $(5 \times 6 \times 4) \div 2 = 60$

$(8 \times 9 \times 12) \div 2 = 432$

$(13 \times 15 \times x) \div 2 = 1560 \Rightarrow x = 16$

సమాధానం: 1

12.



1) 8 2) 7 3) 10 4) 12

సాధన: $6 \times 6 = 36 = 9 \times 4$

$9 \times 8 = 72 = 24 \times 3$

$15 \times 6 = 90 = 9 \times 10$

సమాధానం: 3

13.



1) 15 2) 13 3) 36 4) 10

సాధన: $(6 \times 5) - (3 \times 8) = 6$

$(10 \times 4) - (2 \times 7) = 26$

$(9 \times 7) - (6 \times 8) = 15$

సమాధానం 1

14.



1) 3564 2) 5364 3) 5634 4) 6543

సాధన:

$(4 + 8) \div 2 = 6$	$(1 + 5) \div 2 = 3$	$(7 + 3) \div 2 = 5$
$(3 + 7) \div 2 = 5$	$(2 + 6) \div 2 = 4$	$(5 + 1) \div 2 = 3$
$(6 + 2) \div 2 = 4$	$(3 + 7) \div 2 = 5$	$(4 + 8) \div 2 = 6$
$(5 + 1) \div 2 = 3$	$(4 + 8) \div 2 = 6$	$(2 + 6) \div 2 = 4$
6543	3456	5364

సమాధానం 2

15. $22 + 61 + 31 = 13$, $67 + 11 + 67 = 85$ అయితే $26 + 32 + 41 = ?$

1) 21 2) 22 3) 18 4) 1176

సాధన: $22 + 61 + 31 = 13 \Rightarrow 4 + 6 + 3 = 13$

$67 + 11 + 67 = 85 \Rightarrow 42 + 1 + 42 = 85$

$26 + 32 + 41 = ?$

$\Rightarrow 12 + 6 + 4 = 22$

సమాధానం 2

రచయిత
బూసర గణేష్,
విషయ నిపుణులు

551 Word of the Day

Flounder

Telugu meaning: తడబడు, గిజగిజలాడు

English meaning: The word flounder (ఫ్లౌండర్) is a verb that describes struggling to move or act clumsily in a difficult situation.

Synonyms: Stumble, Falter

Antonyms: Flourish, Proceed

Usage: **1.** The swimmer began to flounder in the deep water before the lifeguard rescued him.

2. Without proper preparation, he floundered through the interview, unable to answer the questions confidently.

Latest Updates

HPCL - Rajasthan Refinery

HPCL - Rajasthan Refinery Limited (HRRL) is inviting applications for the vacant post of Engineer. The total number of posts is 121. The application fee is Rs.1180. Eligible candidates can apply online before 8 February 2025.

Officer Posts

Power Finance Corporation Limited (PFC) Delhi invites applications to fill the vacant posts of Officer. The total number of posts is 30. The application fee is Rs.500. The last date for online applications is 13 February 2025.

Scientist Posts

The CSIR - Central Drug Research Institute (CDRI), under the Council of Scientific & Industrial Research, invites the recruitment of 18 Scientist positions. Eligible candidates can apply online before 17 February 2025.

Did You Apply..?

Today (February 5) is the last date for the following Jobs/ Apprentice posts

☛ Junior Executive posts in BEML, Bengalure. ***Qualification:*** Post Graduate.

☛ 250 Local Bank Officer posts in UCO Bank, Kolkata. ***Qualification:*** Any Degree.

☛ 19 Manager Posts in NPS Trust. ***Qualification:*** PG.

☛ 379 Tech posts in the Indian Army. ***Qualification:*** Any degree.

☛ 200 Graduate Apprentice posts in MDL. ***Qualifications:*** Diploma, Degree, Engineering.

For more information and other notifications - scan QR code

భారత రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) దేశవ్యాప్తంగా అన్ని రైల్వే జోన్లలో 32,438 లెవల్-1 గ్రూప్ డి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులు 2025 జనవరి 23 నుంచి ఫిబ్రవరి 22లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

ప్రి-రికార్డెడ్ వీడియో పాఠాలు, ఈబుక్స్, ప్రాక్టీస్ టెస్ట్స్‌తోపాటు డైలీ కరెంట్ అఫైర్స్ ఈనాడు ఈప్రతిభ 'రైల్వే పరీక్షల ప్రత్యేకం' కోర్సులో అందుబాటులో ఉన్నాయి. పూర్తి వివరాల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

కరెంట్ అఫైర్స్

67వ గ్రామీ అవార్డుల వేడుకలో భారత సంతతికి చెందిన అమెరికన్ గాయకురాలు చంద్రికా టాండన్‌కు గ్రామీ అవార్డు దక్కింది. ఆమె రూపొందించిన 'త్రివేణి' ఆల్బమ్ బెస్ట్ న్యూ ఏజ్, యాంబియంట్ ఆర్ చాంట్' అల్బమ్ విభాగంలో గ్రామీ అవార్డు గెలుచుకుంది. గ్రామీ అవార్డును సంగీత ప్రపంచంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తారు. 2025, ఫిబ్రవరి 3న లాస్ ఏంజెలీస్ వేదికగా ఈ వేడుక జరిగింది. 2024, ఆగస్టు 30న ఆమె 'త్రివేణి' ఆల్బమ్‌ను విడుదల చేశారు.

మహా సముద్రాల వాతావరణ సమాచారాన్ని పది రోజుల ముందే గుర్తించే వ్యవస్థను హైదరాబాద్‌లోని ఇన్‌కాయిస్ (భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం) అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుతం ఇన్‌కాయిస్ అయిదు రోజుల ముందు సముద్ర వాతావరణ సమాచారాన్ని ప్రకటిస్తుండగా దాన్ని పది రోజుల ముందే ఇచ్చేలా రూపొందించిన ఇగోరా-1 (ఇన్‌కాయిస్ గ్లోబల్ ఓషన్ రీఎనాలసిస్) మొదటి దశ సేవలు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఆధ్వర్యంలో ఈ తరహా పరిశోధన సంస్థలుండగా వాటి సరసన భారత్ స్థానం దక్కించుకుంది. 2025, ఫిబ్రవరి 3న ఇన్‌కాయిస్ 26వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా డైరెక్టర్ బాలకృష్ణన్ నాయర్ దీన్ని ప్రారంభించారు.

కేంద్ర బడ్జెట్ 2025-26లో ఆంధ్రప్రదేశ్ రైల్వే ప్రాజెక్టులకు రూ. 9,417 కోట్లు; తెలంగాణ రైల్వే ప్రాజెక్టులకు రూ. 5,337 కోట్లు కేటాయించినట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ 2025, ఫిబ్రవరి 3న వెల్లడించారు.

మరిన్ని కరెంట్ అఫైర్స్ కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

Rearrangement of Phrases

Directions (1 - 8): *Rearrange the following phrases of a sentence in the correct order. Ignore punctuation errors, if any.*

1. 1. offering a wide range of products, and challenging traditional brick-and-mortar
2. the rise of e-commerce platforms has revolutionized the retail industry
3. providing consumers with convenient online shopping experiences,
4. stores to adapt through digital transformation
5. and better customer engagement strategies

A) 23145 B) 34125 C) 21345 D) 13425 E) 45132

2. 1. raising awareness about mental health is crucial in reducing
2. health services, ultimately fostering a healthier society
3. stigma, encouraging open conversations, providing
4. support systems, and ensuring access to mental
5. by addressing emotional and psychological well - being

A) 12345 B) 13425 C) 21345 D) 45132 E) 12543

3. 1. tracking and support systems for enhanced learning outcomes
2. space exploration has greatly expanded our knowledge of the universe,
3. experiences by adapting content to individual student needs,
4. automating administrative tasks, enhancing teacher-student interaction
5. through virtual assistants, and enabling better academic

A) 34215 B) 12435 C) 34125 D) 45132 E) 13452

4. 1. resources, and the need for sustainable urban
2. planning to mitigate environmental degradation
3. rapid urbanization has led to increased demand for housing, transportation, and infrastructure,
4. resulting in greater pollution, loss of green spaces, strain on natural
5. while accommodating growing populations

A) 23451 B) 23145 C) 34125 D) 14532 E) 12435

5. 1. by attracting foreign investments, ensuring a
2. favourable business environment, maintaining effective

Bank Exams

English

3. governance, and enabling long-term planning for infrastructure
4. political stability plays a crucial role in fostering economic growth
5. development, public services, and social welfare

A) 42135 B) 51324 C) 21345 D) 41235 E) 13425

6. 1. for traditional manual labour, creating new
2. workers to acquire new skills to stay relevant
3. job opportunities in tech - driven industries, and requiring
4. advancements in technology, such as automation and artificial intelligence,
5. are reshaping the job market by reducing the demand

A) 45231 B) 21345 C) 45132 D) 13425 E) 24351

7. 1. the global water crisis is exacerbated by climate change, population growth,
2. and inefficient water management practices, prompting
3. conservation, improved irrigation techniques, desalination,
4. the need for sustainable solutions such as water
5. and equitable access to clean water for all regions

A) 13425 B) 23145 C) 45132 D) 34125 E) 12435

8. 1. solar, wind, and geothermal power are seen
2. as crucial alternatives to fossil fuels, reducing carbon
3. emissions, and promoting environmental sustainability,
4. as countries strive to combat climate change, renewable energy sources like
5. which is essential for a greener future.

A) 41235 B) 21345 C) 34125 D) 45123 E) 14325

Scan the QR code for Key

Writer
P. Manoj Kumar, Subject Expert

(c) eenadu

హైదరాబాద్‌లో ఒడిశా టూరిజం రోడ్‌షో

హైదరాబాద్, వెలుగు: భారతదేశ పర్యాటక అభివృద్ధిలో ఒడిశా ముందంజలో ఉందని ఒడిశా పర్యాటక శాఖ మంత్రి ప్రపతి పరిడా తెలిపారు. ఒడిశా ప్రభుత్వ పర్యాటక శాఖ, భారత వాణిజ్య, పరిశ్రమల మండలి (ఫిక్కీ) సంయుక్తంగా హైదరాబాద్‌లో ఒడిశా టూరిజం రోడ్‌షో నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఒడిశాలో వ్యాపార అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని రూపొందించడం తమ లక్ష్యమని, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల మధ్య పెట్టుబడి అవకాశాలను అన్వేషించడానికి ఈ రోడ్‌షో సాయపడుతుందని అన్నారు.

త్వరలో జీఎస్‌టీ రేట్లు తగ్గిస్తాం: సీతారామన్

న్యూఢిల్లీ: గూడ్స్, సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్‌టీ) స్లాబ్ రేట్లను తగ్గించడంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని, రివ్యూ వర్క్ పూర్తయ్యిందని జీఎస్‌టీ కౌన్సిల్ చైర్‌పర్సన్, ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ప్రస్తుతం జీఎస్‌టీ కింద నాలుగు స్లాబ్ రేట్లు 5, 12,18, 28 శాతం ఉన్నాయి. లగ్జరీ గూడ్స్, పొగాకుపై 28 శాతం ట్యాక్స్ వేస్తుండగా, అత్యవసర ప్రొడక్ట్స్‌లపై 5 శాతం జీఎస్‌టీ పడుతోంది. జీఎస్‌టీ రేట్లను సవరించాలని, స్లాబ్‌లను తగ్గించాలని మినిస్టర్ల గ్రూప్ జీఎస్‌టీ కౌన్సిల్‌కు రికమండ్ చేసింది. జీఎస్‌టీ రేట్లను రేషనలైజ్ చేయడానికి మూడేళ్ల కిందటే పనులు మొదలయ్యాయని సీతారామన్ అన్నారు.

ఫ్లిక్స్‌బస్‌తో ఈటీఓ మోటార్స్ ఒప్పందం

హైదరాబాద్, వెలుగు: సిటీల మధ్య ఎలక్ట్రిక్ బస్సులను తిప్పడానికి ఫ్లిక్స్‌బస్‌తో హైదరాబాద్ కంపెనీ ఈటీఓ మోటార్స్ పార్టనర్‌షిప్ కుదుర్చుకుంది. ఇందులో భాగంగా నాలుగు లగ్జరీ బస్సులను వచ్చే నెలలో అందుబాటులోకి తీసుకురానుంది. ఫ్యూచర్‌లో మరిన్ని బస్సులు అందుబాటులోకి వస్తాయని ఈటీఓ మోటార్స్ పేర్కొంది.

13 లక్షల 70 వేల వరకు జీరో ట్యాక్స్

- స్టాండర్డ్ డిడక్షన్‌కు అదనంగా ఎన్‌పీఎస్ కంట్రిబ్యూషన్‌పై డిడక్షన్ పొందొచ్చు
- కొత్త ట్యాక్స్ విధానంతో భారీగా తగ్గుతున్న పన్ను భారం

బిజినెస్‌డెస్క్, వెలుగు:

కొత్త ట్యాక్స్ విధానంలో రూ.12 లక్షల ఆదాయం వరకు ట్యాక్స్ కట్టాల్సిన అవసరం లేదు. అదే ఉద్యోగులైతే అదనంగా రూ.75,000 వేల స్టాండర్డ్ డిడక్షన్ పొందొచ్చు. కాబట్టి వీరు రూ.12,75,000 ఆదాయం వరకు ఎటువంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ, ఉద్యోగులు కేవలం రూ.12.75 లక్షల వరకు మాత్రమే కాదు రూ.13 లక్షల 70 వేల ఆదాయం వరకు ఎటువంటి ట్యాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదంటే నమ్ముతారా? స్టాండర్డ్ డిడక్షన్‌తో పాటు నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్) కంట్రిబ్యూషన్స్‌పై డిడక్షన్ క్లెయిమ్ చేసుకోవచ్చు. కొత్త ట్యాక్స్ విధానం వచ్చాక సుమారు అన్ని రకాల డిడక్షన్లను కేంద్రం తీసేసింది. కానీ, ఉద్యోగుల ఎన్‌పీఎస్ అకౌంట్‌కు కంపెనీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే కంట్రిబ్యూషన్‌పై పన్ను మినహాయింపు పొందడానికి అవకాశం కల్పించింది. కంపెనీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఉద్యోగులకు ఇచ్చే ఎన్‌పీఎస్ కంట్రిబ్యూషన్‌పైనే సెక్షన్ 80సీసీడీ (2) కింద ట్యాక్స్ డిడక్షన్ పొందడానికి వీలుంటుంది. ఉద్యోగి సొంతంగా చేసుకునే ఎన్‌పీఎస్ కంట్రిబ్యూషన్‌పై డిడక్షన్స్ ఉండవు. కాగా, సాధారణంగా కంపెనీలు చేసే ఎన్‌పీఎస్ కంట్రిబ్యూషన్ ఉద్యోగుల గ్రాస్ శాలరీలో కలిసి ఉంటుంది. అందువలన ఈ అమౌంట్‌పైన ట్యాక్స్ పడుతుందని గుర్తుంచుకోవాలి.

వివిధ శాలరీల వద్ద ఎన్‌పీఎస్ డిడక్షన్ ఇలా

ఆదాయం (రూ.లక్షల్లో)	బేసిక్ శాలరీ(50%) (రూ.లక్షల్లో)	ఎన్‌పీఎస్ కంట్రిబ్యూషన్‌లో డిడక్షన్(రూ.లలో)	ట్యాక్స్ పడే ఆదాయం (రూ.లక్షల్లో)	మొత్తం ట్యాక్స్ (రూ.లలో)
13.7	6.85	95,900	11.99	జీరో
16	8	1.12 లక్షలు	14.13	91,950
24	12	1.68 లక్షలు	21.57	2.39 లక్షలు
32	16	2.24 లక్షలు	29.01	4.50 లక్షలు

ట్యాక్స్ డిడక్షన్స్ ఎలా పొందొచ్చంటే?

కంపెనీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఉద్యోగులకు కోసం చేసే ఎన్‌పీఎస్ కంట్రిబ్యూషన్‌పై సెక్షన్ 80సీసీడీ (2) కింద ట్యాక్స్ డిడక్షన్‌ను క్లెయిమ్ చేసుకోవచ్చు. కానీ, ఈ క్లెయిమ్ చేసే అమౌంట్ సంబంధిత ఉద్యోగి బేసిక్ శాలరీలో 14 శాతానికి మించకూడదు. అంటే ఒక వ్యక్తి యాన్యువల్ శాలరీ రూ.16 లక్షలు అయితే ఇందులో 50 శాతం బేసిక్ శాలరీ అనుకుంటే రూ.8 లక్షల్లో గరిష్టంగా 14 శాతం అంటే రూ.1.12 లక్షల వరకు మాత్రమే ట్యాక్స్ డిడక్షన్ క్లెయిమ్ చేయొచ్చు. ఇదే పాత పన్ను విధానంలో అయితే బేసిక్ శాలరీలో 10 శాతం వరకు మాత్రమే డిడక్షన్ పొందడానికి వీలుంటుంది. ఉద్యోగుల కోసం చేసే పీఎఫ్, ఎన్‌పీఎస్, సూపర్‌యాన్యుషన్ వంటివి మొత్తం కలిపి రూ.7,50,000 దాటితే ఈ లిమిట్‌కు మించిన ఆదాయంపై కంపెనీలు ట్యాక్స్ కట్టాల్సి ఉంటుంది. ఈ లిమిట్ లోపు అమౌంట్‌ను తమ బిజినెస్ ఖర్చులుగా చూపించి, ట్యాక్స్ మినహాయింపు పొందడానికి వీటికి వీలుంటుంది.

ఉదాహరణ: రమేశ్ అనే ప్రైవేట్ ఉద్యోగికి ఏడాదికి రూ.13.7 లక్షల ఆదాయం వస్తుందని అనుకుందాం. ఇందులో బేసిక్ శాలరీ 50 శాతం అయితే రూ.6.85 లక్షలు అవుతుంది. కంపెనీ రమేశ్ ఎన్‌పీఎస్ అకౌంట్‌కు చేస్తున్న ఎన్‌పీఎస్ కంట్రిబ్యూషన్‌లో ఆయన బేసిక్ శాలరీలో గరిష్టంగా 14 శాతం వరకు అమౌంట్‌ను ట్యాక్స్ డిడక్షన్ కింద పొందొచ్చు. రూ.6.85 లక్షల్లో 14 శాతం అంటే రూ.95,900. స్టాండర్డ్ డిడక్షన్ కింద మరో రూ.75 వేల మినహాయింపు పొందొచ్చు. రూ.95,900+ రూ.75,000 అంటే రూ.1,70,900. ఈ అమౌంట్‌ను రూ.13.70 లక్షల నుంచి తీసేస్తే రూ.11,99,100 పై ట్యాక్స్ లెక్కిస్తారు. ట్యాక్స్ రిబేట్ కలుపుకుంటే రూ.12 లక్షల ఆదాయం వరకు ట్యాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు. కాబట్టి ఉద్యోగి గరిష్టంగా రూ.13.70 లక్షల ఆదాయం వరకు ట్యాక్స్ చెల్లించాల్సిన అవసరం ఉండదు.

వెనక్కి తగ్గిన ట్రంప్ ప్రభుత్వం.. మార్కెట్ జూమ్

న్యూఢిల్లీ: మెక్సికో, కెనడాపై ఇంకో నెల వరకు అదనపు టారిఫ్‌లు వేయమని యూఎస్ ప్రభుత్వం ప్రకటించడంతో గ్లోబల్ మార్కెట్లతో పాటు ఇండియన్ మార్కెట్ మంగళవారం ర్యాలీ చేసింది. బెంచ్‌మార్క్ ఇండెక్స్‌లు సుమారు రెండు శాతం లాభపడ్డాయి. సెన్సెక్స్ 1,397 పాయింట్లు (1.81 శాతం) పెరిగి 78,584 పాయింట్ల దగ్గర ముగిసింది. నిఫ్టీ 378 పాయింట్లు ఎగిసి 23,739 దగ్గర సెటిలయ్యింది. సెన్సెక్స్‌లో ఎల్ అండ్ టీ షేర్లు 5 శాతం ర్యాలీ చేయగా, అదానీ పోర్ట్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్ సిమెంట్, ఏషియన్ పెయింట్స్ షేర్లు ఎక్కువగా లాభపడ్డాయి. మరోవైపు ఐటీసీ హోటల్స్, జొమాటో, నెస్లే, మారుతి షేర్లు నష్టాల్లో ముగిశాయి. బడ్జెట్ బాగున్నా ట్రంప్ వార్ వలన సోమవారం మార్కెట్‌లు నష్టపోయాయని, కానీ మంగళవారం సెషన్‌లో మిగిలిన ఏషియన్ మార్కెట్లతో పోలిస్తే ఎక్కువగా లాభపడ్డాయని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఎనలిస్ట్ వినోద్ నాయర్ అన్నారు. ఎనర్జీ, బ్యాంకింగ్, మెటల్ షేర్లలో కొనుగోళ్లు పెరిగాయని పేర్కొన్నారు. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ మంగళవారం 1.35 శాతం లాభపడగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.20 శాతం పెరిగింది. సెక్టార్ల పరంగా చూస్తే, ఇండస్ట్రియల్స్, ఎనర్జీ, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండెక్స్‌లు 3.42 శాతం వరకు లాభపడ్డాయి.

గత 5 ఏళ్లలో ఇండియాలోకి 339 ఫారిన్ కంపెనీలు

న్యూఢిల్లీ: గత ఐదేళ్లలో 339 ఫారిన్ కంపెనీలు ఇండియాలో రిజిస్టర్ చేసుకున్నాయని కార్పొరేట్ అఫైర్స్ సహాయ మంత్రి హర్ష మల్హోత్రా రాజ్యసభలో పేర్కొన్నారు. ఈ ఏడాది మూడు ఫారిన్ కంపెనీలు ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, కేరళలలో ఒక్కోటి చొప్పున రిజిస్టర్ చేసుకోగా, తమిళనాడులో రెండు ఫారిన్ కంపెనీలు రిజిస్టర్ చేసుకున్నాయని వివరించారు. గత ఐదేళ్లుగా ఫారిన్ కంపెనీల రిజిస్ట్రేషన్లు తగ్గుతూ వస్తున్నాయి. 2020లో 90 విదేశీ కంపెనీలు ఇండియాలో రిజిస్టర్ చేసుకోగా, 2021 లో ఈ నెంబర్ 71 కి తగ్గింది. 2022 లో 64 కి, 2023 లో 57 కి, 2024 లో 53 కి పడింది.

రిజిస్టరైన కంపెనీలు 1,38,027

కిందటేడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది జనవరి 26 వరకు మొత్తం 1,38,027 కంపెనీలు రిజిస్టర్ అయ్యాయని హర్ష మల్హోత్రా రాజ్యసభలో పేర్కొన్నారు. ఇదే టైమ్‌లో సుమారు 17,654 కంపెనీలు మూతపడ్డాయని తెలిపారు. 2023-24 లో 22,044 కంపెనీలు మూతపడగా, 2022-23 లో 84,801 కంపెనీలు క్లోజయ్యాయి.

తగ్గిన ఏషియన్ పెయింట్స్ ప్రాఫిట్

న్యూఢిల్లీ: ఏషియన్ పెయింట్స్‌కు కిందటేడాది డిసెంబర్‌తో ముగిసిన క్వార్టర్ (క్యూ3) లో రూ.1,128.43 కోట్ల నికర లాభం (కన్సాలిడేటెడ్) వచ్చింది. 2023 డిసెంబర్ క్వార్టర్‌లో వచ్చిన రూ.1,475.16 కోట్లతో పోలిస్తే 23.5 శాతం తగ్గింది. డిమాండ్ తగ్గడంతో కంపెనీ సేల్స్ పడిపోయాయి. ఏషియన్ పెయింట్స్ రెవెన్యూ రూ.9,103.09 కోట్ల నుంచి రూ.8,549.44 కోట్లకు తగ్గింది.

నెక్ గుడ్ల ధరలు

	ఫామ్‌గేట్ (100కు)	డజన్
హైదరాబాద్	₹440	72
వరంగల్	₹442	72

సెన్సెక్స్ 1397 78,584

నిఫ్టీ 378 23,739

బంగారం ధరలు (10గ్రాములు)

హైదరాబాద్

₹85,200 (24 క్యారెట్లు)	₹78,100 (22 క్యారెట్లు)
₹63,900 (18 క్యారెట్లు)	

వెండి ధర (కేజీ) హైదరాబాద్ ₹1,07,000

హిండెన్‌బర్గ్‌ను ఎవరికీ భయపడి

మూసేయడం లేదు: నాథన్

న్యూఢిల్లీ: హిండెన్‌బర్గ్ రీసెర్చ్‌ను ఎవరికీ భయపడి మూసేయడం లేదని ఈ సంస్థ ఫౌండర్ నాథన్ అండర్సన్ పేర్కొన్నారు. పని ఎక్కువ కావడంతోనే మూసేస్తున్నామని తెలిపారు. షేర్లను అదానీ గ్రూప్ మానిప్యులేట్ చేస్తోందని ఈ కంపెనీ 2023 జనవరిలో ఓ రిపోర్ట్‌ను విడుదల చేసింది. దీని దెబ్బకు అదానీ గ్రూప్ షేర్లు 70 శాతం వరకు అప్పుడు పడ్డాయి. ఇండియాకు వ్యతిరేకంగా పనిచేస్తున్న గ్రూప్‌లతో, జార్జ్ సోరస్‌తో హిండెన్‌బర్గ్‌కు సంబంధం ఉందని ఆరోపణలు వచ్చాయని, ఇలాంటి ఆరోపణలకు స్పందించడం కంటే సైలెంట్‌గా ఉండడం బెటర్ అనే వీటిని పట్టించుకోలేదని నాథన్ అన్నారు.

ఓజోన్ పొర విచ్ఛిన్నత

జనరల్ స్టడీస్



ఓజోన్ పొరను మొదటిసారిగా సి.ఎఫ్. స్కోబీన్ గుర్తించారు. మూడు పరమాణువుల ఆక్సిజన్‌ను ఐసోటోప్ ఆక్సిజన్‌గా పిలుస్తారు. భూ ఉపరితలానికి సరాసరి 20 - 25 కి.మీ.ల ఎత్తులో స్ట్రాటోస్ఫియర్ వాతావరణ పొరలో ఓజోన్ పొర విస్తరించి ఉంటుంది. సూర్యుడి నుంచి విడుదలయ్యే అతినీలలోహిత కిరణాలు భూమిని చేరకుండా అంబ్రెల్లా మాదిరిగా ఓజోన్ పొర కాపాడుతుంది. ముఖ్యంగా యూవీ-బి కిరణాల బారి నుంచి సంరక్షిస్తుంది. ఓజోన్ పొరను డియూ (డబ్సన్ యూనిట్ల)లో కొలుస్తారు.

ఓజోన్ పొర

స్ట్రాటోస్ఫియర్‌లో ఉండే ఆక్సిజన్ పరమాణువులు సూర్యుడి నుంచి విడుదలయ్యే అతినీలలోహిత కిరణాలతో చర్య జరిపి రెండు ఆక్సిజన్ పరమాణువులుగా విడిపోతాయి. ఒక ఆక్సిజన్ పరమాణువు మరో ఆక్సిజన్ పరమాణువుతో జరిపే చర్య వల్ల ఓజోన్ పొర ఏర్పడుతుంది.

విచ్ఛిన్నతకు కారణాలు

ఓజోన్ పొర విచ్ఛిన్నతకు కారకంగా క్లోరోఫ్లోరో కార్బన్ (సీఎఫ్ సీఎల్)ను గుర్తించారు. దీనిని సాధారణంగా ఫ్రియాన్‌గా పిలుస్తారు. ఫ్రియాన్‌ను రిఫ్రిజిరేటర్లలో ఉపయోగిస్తారు. ఇవేకాకుండా ఏరోసోల్స్, క్లీనింగ్ ఏజెంట్స్ కూడా ఓజోన్ విచ్ఛిన్నతకు కారణం అవుతాయి. స్ట్రాటోస్ఫియర్‌లో ఉండే హలోన్, బ్రోమిన్ ఆటమ్స్, నైట్రోజన్ ఆక్సైడ్ వాయువులు (వీటిని సూపర్ సోనిక్ జెట్ విమానాలు విడుదల చేస్తాయి) ఓజోన్ విచ్ఛిన్నతకు కారణమవుతాయి. బ్రిటిష్ శాస్త్రవేత్త జోసెఫ్ ఫోర్మెన్ 1985లో తొలిసారిగా అంటార్కిటికా ఖండంలో ఓజోన్ పొర విచ్ఛిన్నతను గుర్తించారు.

దుష్ఫలితాలు

ఓజోన్ పొర విచ్ఛిన్నత వల్ల అతినీల లోహిత కిరణాలు భూమిని నేరుగా చేరడం వల్ల భూఉపరితల ఉష్ణోగ్రత పెరుగుతుంది. భూ ఉపరితల ఉష్ణోగ్రత పెరగడం వల్ల మంచుతో కప్పి ఉండే ప్రాంతాల మంచు కరిగిపోతుంది. అతినీలలోహిత కిరణాలు నేరుగా జీవులను తాకడం ద్వారా చర్మ క్యాన్సర్లు వస్తాయి. రోగనిరోధక శక్తి నశిస్తుంది. మానవులకు శ్వాస సంబంధ వ్యాధులు పెరుగుతాయి. ఎక్కువ కాలం మానవులను అతినీల లోహిత కిరణాలు తగలడం ద్వారా జన్యు సంబంధ వ్యాధులు సంభవిస్తాయి.

యూఎన్ఓ చర్యలు

వియన్నా కన్వెన్షన్: 1985లో ఓజోన్ పొర క్షీణతకు సంబంధించి పలు సూచనలు చేసిన మొదటి కన్వెన్షన్ ఇది. ఈ ఒప్పందంపై 20 దేశాలు సంతకాలు చేశాయి.

మాంట్రియల్ ప్రోటోకాల్: 1987లో కెనడాలోని మాంట్రియల్‌లో జరిగిన అంతర్జాతీయ ఒప్పందం. ఇది 1989 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశం ఓజోన్ క్షీణతకు కారణమైన పదార్థాల విడుదలను నియంత్రించడం. అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలకు ఓజోన్ క్షీణతకు కారణమైన సీఎఫ్ సీలను, ఇతర పదార్థాలను నియంత్రించే విధానానికి సంబంధించి రోడ్ మ్యాప్స్ సూచించారు. ఈ ప్రోటోకాల్ క్లోరోఫ్లోరో కార్బన్ల వినియోగాన్ని 2000 సంవత్సరం నాటికి ప్రపంచవ్యాప్తంగా నిలిపివేయాలని పేర్కొన్నది. ఈ ఒప్పందం జరిగిన సెప్టెంబర్ 16ను ఓజోన్ పొరను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని సూచిస్తూ అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవంగా పాటించాలని మాంట్రియల్ ప్రోటోకాల్ ఒప్పందంలో ప్రపంచ వాతావరణ సంస్థ ప్రకటించింది. 1991లో ఓజోన్ పొర పరిరక్షణకు యూఎన్ఓ ఆధ్వర్యంలో వియన్నాలో జరిగిన ఒప్పందంపై 1992లో భారత్ సభ్య దేశంగా సంతకం చేసింది. ఈ సమావేశంలో 2030 నాటికి ఓజోన్ క్షీణతకు కారణమైన ఫర్ హైడ్రోక్లోరోఫ్లోరో కార్బన్స్ విడుదలను పూర్తిగా నియంత్రిస్తామని భారత్ పేర్కొన్నది. ఇది పర్యావరణ పరిరక్షణపై దేశ నిబద్ధతను చాటుతున్నది.

లండన్ సదస్సు: 1992లో జరిగిన ఈ సదస్సులో క్లోరోఫ్లోరో కార్బన్లకు ప్రత్యామ్నాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని తృతీయ ప్రపంచ దేశాలకు బదిలీ చేయడానికి ఒప్పందం జరిగింది. వీటిని అమెరికా వంటి అగ్రదేశాలు పూర్తి నిషేధించాయి. భారత్‌లో సీఎఫ్ సీలకు ప్రత్యామ్నాయంగా హెచ్‌ఎఫ్‌సీ పదార్థాన్ని తయారు చేసి రెఫ్రిజిరేషన్, ఎయిర్ కండీషనర్లలో ఉపయోగిస్తున్నారు.

కిగాలి ఒప్పందం: రువాండా రాజధాని కిగాలిలో 2016, అక్టోబర్‌లో వాతావరణంలోకి విడుదలవుతున్న ఓజోన్ పొర క్షీణతకు కారణమైన హైడ్రోఫ్లోరో కార్బన్ (హెచ్‌ఎఫ్‌సీ)లను నియంత్రించడమే లక్ష్యంగా ఈ ఒప్పందం జరిగింది. ఇందులో 197 దేశాలు పాల్గొన్నాయి. సీఎఫ్‌సీలకు బదులుగా హైడ్రోఫ్లోరో కార్బన్లను రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండీషనర్లలో వినియోగించేవారు. కానీ హెచ్‌ఎఫ్‌సీల వల్ల కూడా వాతావరణం వేడెక్కుతూ ఉండటంతో వీటిని కూడా ఈ సమావేశంలో నిషేధించారు. ఈ ఒప్పందం మాంట్రియల్ ప్రోటోకాల్ ఒప్పందానికి సవరణ. కిగాలి ఒప్పందంలో పాల్గొన్న సభ్యదేశాలను మూడు గ్రూపులుగా విభజించారు. ఇందులో భారత్ మూడో గ్రూపులో ఉన్నది.

వర్షంతోపాటు జలాశయాల్లో చేరిన కొన్ని అణువుల ఎమినో ఆసిడ్స్ కదలికల రూపంలో మార్పు చెంది జీవపదార్థం డిఎన్‌ఏగా ఆవిర్భవించింది. ఈ డిఎన్‌ఏ నుంచి ఏక కణజీవులు వాటి నుంచి నీలి ఆకుపచ్చ శైవలాలు, అవి జరిపే కిరణజన్య సంయోగక్రియలో సౌరశక్తిని గ్రహించి సముద్రాల్లోని కార్బన్ డై ఆక్సైడ్ నుంచి కార్బన్ ఆహారంగా స్వీకరించి ఆక్సిజన్‌ను వ్యర్థ పదార్థంగా వాతావరణంలోకి పంపించేవని తద్వారా వాతావరణంలో ఆక్సిజన్ గాఢత పెరిగిందని శాస్త్రవేత్తల అభిప్రాయం. అందువల్ల ఓజోన్ వాయువు ప్రకృతిలో సహజంగానే ఉత్పత్తి అవుతుంది. ఈ విధంగా వాతావరణంలో సాంద్రీకృతమైన ఆక్సిజన్ భూమి నుంచి 50 కి.మీ. ఎత్తులో సూర్యరశ్మిలోని అతినీలలోహిత కిరణాల ప్రభావం వల్ల రసాయనికంగా చర్యనొంది, అదే సంఘటనం వల్ల ఓజోన్ పొర వాతావరణంలోని స్ట్రాటోస్ఫియర్ ప్రాంతంలో 25 నుంచి 35 కి.మీ.ల ఎత్తులో 90 శాతం కేంద్రీకృతమై ఉండటంతోపాటు ట్రోపోస్ఫియర్‌లో కూడా 16 కి.మీ. ఎత్తులో 10 శాతం కేంద్రీకృతమై ఉంటుంది. అయితే, ఇది ట్రోపోస్ఫియర్‌లో పరిమితికి మించి ఉన్నప్పుడు భూమి మీద జీవజాతుల పరంగా చెడు ప్రభావాన్ని కలగజేస్తుంది. ఇది స్మాగ్ కాలుష్యం ఏర్పడటంలో కీలక పాత్ర వహించడమే కారణం. అయితే, ఇది స్ట్రాటోస్ఫియర్‌లో ఉన్నప్పుడు అతినీలలోహిత కిరణాలను నియంత్రిస్తూ జీవజాతి మనుగడకు ఉపయోగపడుతుంది.

దేశంలోనే తొలి ఏఐ యూనివర్సిటీ

దేశంలోనే తొలి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యూనివర్సిటీని మహారాష్ట్రలో ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు అమలు కోసం పలు రంగాల నిపుణులతో మహారాష్ట్ర ఐటీశాఖ కార్యదర్శి నేతృత్వంలో ఓ టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటైంది. ఇందులో ఐఐటీ ముంబై డైరెక్టర్లు, గూగుల్ ఇండియా, మహీంద్రా గ్రూప్, ఎల్ అండ్ టీ సంస్థల ప్రతినిధులు, ఐటీ మంత్రిత్వశాఖ అధికారులు, రాజీవ్ గాంధీ సైన్స్ అండ్ టెక్నాలజీ కమిషన్ నిపుణులు ఉన్నారు. ఇప్పటికే రెండుసార్లు సమావేశమైన కమిటీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు తుది రోడ్‌మ్యాప్‌ను రూపొందించేందుకు కసరత్తు చేస్తోంది. దేశ సాంకేతిక, విద్యారంగాన్ని బలోపేతం చేసే ప్రయత్నాల్లో భాగంగా ఈ యూనివర్సిటీ కీలక పాత్ర పోషించనున్నది. ఏఐ, సంబంధిత రంగాల్లో అత్యాధునిక ఏఐ పరిశోధనను ప్రోత్సహించడం, విద్యారంగంలో ఏఐ అనువర్తనాన్ని మెరుగుపరచడానికి యూనివర్సిటీ పనిచేస్తుంది. ఏఐ ఎనేబుల్డ్ లెర్నింగ్ టూల్స్, పరిశ్రమలు, విద్యా సహకారంపై దృష్టి సారించి విద్యార్థులను నైపుణ్యాలతో అభివృద్ధి చెందేలా కీలకపాత్రను పోషించనున్నది.

వెలుగు సక్సెస్

డెహ్రాడూన్‌లో జాతీయ క్రీడలు

ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ప్రధాని నరేంద్ర మోదీ 38వ జాతీయ క్రీడా పోటీలను ప్రారంభించారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 14 వరకు జరిగే జాతీయ క్రీడల్లో 26 రాష్ట్రాలు, ఎనిమిది కేంద్రపాలిత ప్రాంతాలు పాల్గొంటున్నాయి. ఈ క్రీడల్లో రాష్ట్ర జట్లతోపాటు సైనిక దళాల జట్లు కూడా పాల్గొంటున్నాయి. ఈ పోటీల్లో 32 క్రీడాంశాల్లో 10 వేల మంది క్రీడాకారులు పోటీ పడుతుండగా, వీరిలో 49 శాతం మంది మహిళలే. అథ్లెట్ల సంఖ్య ప్రకారం ప్రపంచంలోనే ఇదే అతి పెద్ద క్రీడా టోర్నీ.

- ఒలింపిక్ క్రీడలైన అథ్లెటిక్స్, స్విమ్మింగ్, షూటింగ్, రెజ్లింగ్, బ్యాడ్మింటన్, హాకీ, బాక్సింగ్ తదితర క్రీడలతోపాటు సంప్రదాయ ఆటలైన కబడ్డీ, ఖోఖో పోటీలు కూడా నిర్వహిస్తున్నారు.
- కేరళకు చెందిన కలరిప్పయట్టు, యోగాసనాలు, మల్లఖంబ్, రాఫ్టింగ్ క్రీడలను కేవలం ప్రదర్శన కోసమే క్రీడల జాబితాలో చేర్చారు. వీటికి పతకాలు ఇవ్వరు.
- ఉత్తరాఖండ్ రాష్ట్రం ఆవిర్భవించి 25 ఏండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో జాతీయ క్రీడలను ఇక్కడ నిర్వహిస్తున్నారు.

మస్కట్: ఉత్తరాఖండ్ రాష్ట్ర పక్షి మోనాల్ స్ఫూర్తితో ఈ క్రీడలకు మౌలి మస్కట్‌ను తయారు చేశారు. ఉత్తరాఖండ్ ప్రకృతి అందాలను, ఘనమైన సాంస్కృతిక వైవిధ్యాన్ని చాటేలా దానిని తీర్చిదిద్దారు.

- తొలి జాతీయ క్రీడలు 1924లో లాహోర్‌లో నిర్వహించారు. వీటిని మొదట్లో ఇండియన్ ఒలింపిక్ గేమ్స్‌గా పిలిచేవారు. అయితే, 1940లో జాతీయ క్రీడలుగా పిలవడం ప్రారంభించారు. ఈ క్రీడలు ప్రతి రెండేండ్లకు ఒకసారి జరుగుతాయి. 2023 జాతీయ క్రీడలు గోవాలో జరిగాయి.

జాతీయ సమగ్రత

దేశంలో ఉన్న విస్తృతమైన భిన్నత్వాన్ని దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగంలో సమైక్యత, సమగ్రత అనే పదాలు చేర్చారు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సమగ్రత అనే పదాన్ని చేర్చారు. పీఠికలో అంతర్భాగంగా ఉన్న సౌభ్రాతృత్వ భావన ద్వారా సమైక్యత, సమగ్రతలను సాధించవచ్చు. దేశంలో ప్రస్తుతం కొన్ని విభజన శక్తులు దేశ సమగ్రతకు, సమైక్యతకు భంగం కలిగించేవిగా ఉన్నాయి.

జాతీయ సమైక్యతకు అవరోధాలు

కులతత్వం: ఒక కులం వారు మరో కులంపై ఈర్ష్య, ద్వేషం, పక్షపాతాలను కలిగి ఉండే ప్రవర్తనే కులతత్వం. కులతత్వం అంటే వ్యక్తి తన కులం లేదా ఉపకులం పట్ల అంధవిశ్వాసాన్ని కలిగి ఉండటం. డి.ఎన్.ప్రసాద్ ప్రకారం రాజకీయాలుగా మారిన కుల విశ్వాసమే కులతత్వం. ఈ కులతత్వం ప్రస్తుత జాతీయ సమైక్యతకు భంగం కలిగిస్తున్నది.

మతతత్వం: ఆధునిక భారతదేశ చరిత్రలో మతవాదం ఒక నిర్దిష్టమైన భావజాలంగా అభివృద్ధి చెందింది. ఒక మతానికి చెందిన ప్రజలు తమ రాజకీయ, సాంస్కృతిక, సామాజిక మత ప్రయోజనాల కోసం మత ప్రాతిపదికన సంఘటితమై ఉద్యమించడం మతతత్వంగా చెప్పవచ్చు.

ప్రాంతీయతత్వం: ప్రాంతం అనేది ఒక సామాజ శాస్త్రీయ అస్తిత్వం. ఎస్.ఆర్.మహేశ్వరి అభిప్రాయం ప్రకారం ప్రాంతం అనేది భౌగోళిక పరిస్థితి, స్థలాకృతి, భాష, మతాలు, సాంస్కృతిక ఆచరణలు, ఆచారాలు, అభివృద్ధి సామాజిక ఆర్థిక రాజకీయదశలు, చారిత్రిక నేపథ్యం, సమష్టి జీవన విధానం, ప్రజల్లో మనం అనే భావన లాంటి చలాంకాల ఆధారంగా ఇతర ప్రాంతాల కంటే ప్రత్యేకంగా ఉండే ప్రాంతం.

భాషాతత్వం: భారతదేశం విభిన్న మతాలకు, భౌగోళిక ప్రదేశాలకు, జాతులకు, భాషలకు నిలయం. భారత రాజ్యాంగంలో 22 భాషల ప్రస్తావన ఉంది. అయితే, గత కాలం నుంచి ప్రస్తుతం వరకు భాషను ఆధారంగా చేసుకుని ప్రత్యేక ప్రాంత, ప్రత్యేక రాష్ట్రోద్యమాలు చోటుచేసుకున్నాయి.

సమైక్యతకు పెంపునకు చర్యలు

ప్రవేశిక: భారత రాజ్యాంగ ప్రవేశికను గమనించినట్లయితే మతతత్వ నిరోధానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు స్పష్టం అవుతాయి.

**లౌకికతత్

ఆదాబ్ హైదరాబాద్

సంపాదకీయం..

అవినీతి వ్యతిరేక పోరాటం పేరుతో వంచించిన కేజ్రీవాల్!

అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరి..ఆయనకు తానే ఏకలవ్య శిష్యుడిగా ప్రచారం చేసుకుని.. రాజకీయాల్లోకి వచ్చిన ఓ ఐఆర్ఎస్ అధికారి అరవింద్ కేజ్రీవాల్.. అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ పుట్టుకకు దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు ఆప్ సంచలనంగా మారింది. ఆప్ టోపీలు ధరించి హమ్ ఆమ్ ఆద్మీ హూం.. అనేవారు. అవినీతిపై పోరాటాలు చేశారు. సామాజిక సమస్యలపై నృత్య రూపకాలు ప్రదర్శిస్తూ ప్రజలను ఆకట్టుకునేవారు. సామాన్య ప్రజలకోసం ఇంతగా ఆలోచించిన పార్టీ లేదని, అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యమంత్రి అయిన కొత్తలో కేజీవ్రాల్ ప్రజా సమస్యలపై కేంద్రంపై పోరాడేందుకు నిరసన ప్రదర్శనలు నిర్వహించేవారు. దేశ వ్యాప్తంగా ఒకప్పుడు మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్ పార్టీ సృష్టించిన సంచలనమే ఆప్ కూడా సృష్టించింది. కేజీవ్రాల్‌తో చేతులు కలిపేందుకు ఎందరో మేధావులు అనేక రాష్ట్రాల్లో ముందుకు వచ్చారు. వారిలో లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ్ వంటి వారు ఉన్నారు. అలాంటి ఆప్ పూర్తిగా కనుమరుగు అయ్యే ప్రమాదం ఏర్పడింది. ఈ క్రమంలో తాజాగా ఢిల్లీ ఎన్నికల్లో గెలిస్తేనే.. కేజ్రీవాల్‌కు రాజకీయ భవితవ్యం ఉన్నట్లు. లేకుంటే ఆయనకు రాజకీయ సమాధి తప్పదు. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా..అంటే బిజెపి మాటల్లో శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను బాగా దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇప్పుడు ఢిల్లీలో మాత్రం ఆయనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడు తోంది. ఆయన మంత్రులు అంతా అవినీతిలో పట్టుబడ్డారు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా..అవినీతి లేనిదే ఇవి నిలవవు. లిక్కర్ కేసులో బిఆర్ఎస్ అధినేత కవిత దూరిందం టేనే అవినీతి ఉందని స్పష్టం అయ్యింది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలు మొదలు పెట్టారు. అందుకే పదేళ్లుగా ఢిల్లీ పీఠం పట్టుకుని గట్టిగా అతుక్కు పోయిన కేజ్రీవాల్‌కు ఈ ఎన్నికలు అంతు సులువు కాదు. ఆయన పక్కన ఉన్న ఎమ్మెల్యేలు అంతా పార్టీని వీడుతున్నారు. కేజ్రీవాల్నిజస్వరూప తెలిసిన వారు బయట పడుతున్నారు. అందుకే ఢిల్లీలో 2013 నుంచీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజీవ్రాల్ భవిష్యత్ ఏమిటి అన్న విషయం గతంలో ఏనాడు లేని విధంగా చర్చ జరుగుతోంది. ఎందుకంటే అవినీతి అన్న వ్యవహారం నుంచి కేజ్రీవాల్ వైదొలిగారు. బిజెపిని ఢీకొంటాడన్న భ్రమలు తొలగిపోయాయి. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజకయీంగా బీజేపీని ఒంటరిగా ఢీకొంటున్నారు. ఆ తరవాత అంతటి తెగువుతొ అరవింద్ కేజీవ్రాల్ రాజకీయంగా బిజెపికి ఎదురొడ్డి నిలిచాలిచారు.. 2019లో జరిగిన సార్వత్రక ఎన్నికల్లో ఢిల్లీలో బీజేపీ మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు దక్కించుకున్నా, ఆరునెలల తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి పూర్తి మెజారిటీ తెచ్చిపెట్టిందటే అది కేజ్రీవాల్ పట్ల ప్రజలకున్న విశ్వాసంగా చూడాలి. తన పథకాల్లో ప్రజల్లో ఆదరణ లభించడంతో తనకు తిరుగులేదని భావించి ఒక దశలో ప్రధానమంత్రి పదవి కోసం కూడా కలలు కన్న కేజీవ్రాల్, ఆ దిశగా రాజకీయాలు నడిపారు. అదే కేజ్రీవాల్ ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అధునాతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలు, మహిళలు బస్సెక్కితే ఉచితంగా ప్రయాణించేందుకు గులాబీ రంగు టికెట్, మొహల్లా వైద్యశాలలు.. వీటన్నిటితో ఢిల్లీ ప్రజలు కేజీవ్రాల్ వైపే మొగ్గు చూపారు. ఈ క్రమంలో పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించవచ్చని కేజ్రీవాల్‌కు అర్థం అయిపోయింది. అందుకే అవినీతి వ్యతిరేక ఉద్యమ కాడిని పదిలేశారు. తానే అవినీతికి కేంద్రంగా మారారు. తన పార్టీవారు, మంత్రులు పలువురు ఇందులో కూరుకుపోయారు. చివరకు లిక్కర్ కేసులో కేజ్రీవాల్ జైలుకు వెళ్లి వచ్చారు. ఈ క్రమంలో 2020లో వచ్చిన ఫలితాలు ఇప్పుడు పునరావృత మవుతాయని చెప్పలేని పరిస్థితి ఢిల్లీలో నెలకొంది. 2019లో మాదిరి 2024లో కూడా బీజేపీ మరోసారి మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు సాధించింది. దీన్ని బట్టి ఢిల్లీ ప్రజలు జాతీయ స్థాయిలో నరేంద్రమోదీనే ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నారని రెండోసారి రుజువైంది. కాని అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కేజీవ్రాల్‌ను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని ఖచ్చితంగా చెప్పేందుకు తగిన కారణాలు కానరావడం లేదు. ఎందుకంటే అవినీతి వ్యవహారంతో కేజ్రీవాల్ ప్రతిభ మసకబారింది. ఆమ్ ఆద్మీ పార్టీ కూడా స్వయంగా తన ప్రతిష్ఠ దిగజారి పోయేలా చేసుకుంది. ఏ అవినీతి పునాదిగా ఆయన పార్టీ అవతరించి ందో ఆ అవినీతే కాలనాగులా ఆయననే చుట్టుముట్టుకుంది. తనకంటూ విలాసవంతమైన భవంతిని నిర్మిం చుకోవడమే కాదు, ప్రభుత్వ పథకాల్లో కూడా వాటా కొట్టేయడం గురించి విజిలెన్స్ నివేది కల్లో బయట పడింది. మొహల్లా క్లినిక్‌లలో నకిలీ పేషంట్లను సృష్టించారని, జరగని వైద్య పరీక్షలను జరిగినట్లు చూపించారని, నాణ్యత లేని మందులు సరఫరా చేశారని ఈ నివేది కలు వెల్లడించాయి. ఒకప్పుడు ఎలాంటి మచ్చాలేని ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతి పాఠాలు వంటబట్టించుకుంది. అణగారిన వర్గాల నుంచి అవతరించిన పార్టీలకు కూడా అవినీతి చెదలు పట్టడం రాజకీయంగా దురదృష్టం. తెలంగాణ సాధనలో కెసిఆర్ ఎంతగానో పోరా డినా అవినీతి ఇప్పుడు ఆయన పార్టీని కూడా మింగేసింది. జగన్ అవినీతి రాజకీయాలు కూడా ఎపిలో వైసిపిని ముంచాయి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఆశ్చర్యానికి గురిచేయదనే చెప్పాలి.

చరిత్రలో నేడు

ఫిబ్రవరి 05 2025

- 1915: ఆంధ్ర ప్రజా నాట్య మండలి వ్యవస్థాపకుడు గరికపాటి రాజారావు జననం (మ. 1963).
- 1920: బుర్రకథ పితామహుడుగా పేరొందిన షేక్ నాజర్ జననం (మ. 1997).
- 1936: కన్నడ భాషా రచయిత కె.ఎస్.నిసార్ అహ్మద్ జననం.
- 1961: రచయిత, ప్రజా ఉద్యమనేత వట్టికోట ఆళ్వారుస్వామి మరణం (జ. 1915).
- 1976: భారతీయ సినిమా నటుడు అభిషేక్ బచ్చన్ జననం.
- 2008: ఆధ్యాత్మిక యోగి మహర్షి మహేష్ యోగి మరణం (జ. 1918).



– అభిషేక్ బచ్చన్

రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాహిత్య అంశాలపై వ్యాసాలు, అభిప్రాయాలు, కవితలు ఈ-మెయిల్ ద్వారా మాకు పంపవచ్చు.
మా మెయిల్ ఐడి: aadabhydeditor@gmail.com
whatsaap:8367301118 ,Ph : 040-48523454
– ఎడిటర్

ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణ సంకల్పంతో..!

సున్నా శాతం పేదరికం: ఆలోచనల్లో లక్ష్యాల దార్శనికతను జోడించి, అంకెల్లో 50 లక్షల కోట్లకు పైగా చూపిస్తూ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మనదేశం గురించి గురజాడ వారి మాటలతో "దేశమంటే మట్టి కాదోయ్/దేశమంటే మనుషులోయ్ అంటూ 2047 వంద ఏళ్ళ స్వాతంత్ర్య భారత్ ముఖచిత్రాన్ని ఆశావాదపు దృక్పథంతో ఆవిష్కరించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 వార్షిక బడ్జెట్ సాక్షిగా..! పేదలు,యువత, రైతులు,మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతను చూపిస్తూ వారి ప్రసంగం కొనసాగింది.ప్రపంచం నేడు మా ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల గురించి చర్చిస్తుందంటూనే, 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.మధ్యతరగతి కుటుంబాలకు వార్షిక ఆదాయపు పన్ను 12 లక్షల వరకు మినహాయింపు కల్పించటం ఊరట కలిగించే విషయం.నుస్థిరాభివృద్ధిని కొనసాగించేందుకు నిర్మాణాత్మక సంస్కరణలు తప్పవంటూ,సున్నా శాతం పేదరికం వుండేలా అభివృద్ధి భారతాన్ని నిర్మించు కోవాలంటూ మన బాధ్యతను గుర్తు చేశారు.

కృత్రిమ మేధ విస్తరణతో కూడిన విద్య: కృత్రిమ మేధ విస్తరణతో చాలా తక్కువ కాలంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో విప్లవాత్మక మార్పులు వస్తాయి.దానికనుగుణంగా మన విద్యా విధానంలో, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంలో మనం ముందుండాలి. అందుకే అందరికీ క్వాలిటీ విద్యలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్ బ్యాండ్ సేవలు, డిజిటల్ శిక్షణ,e-books, విద్యా రంగంలో AI వినియోగం వంటివి స్వాగతించాల్సిన అంశాలుగా చెప్పుకోవచ్చు.పదేళ్ళలో ఐఐటీ ల్లో విద్యార్థుల సంఖ్య పెంపు, ఐదేళ్ళలో అదనంగా 75వేల మెడికల్ సీట్లు, అంగన్వాడీ కేంద్రాలకు కొత్త హంగులు,IIT మరియుIISCల్లో పరిశోధకులకు ఫెలో షిప్ లు,5 ఐఐటీ ల ఏర్పాటు,50వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ తదితర కార్యక్రమాల ప్రతిపాదనలు ఆశావాదపు అవకాశాలుగానే కనిపిస్తున్నాయి.

ఆహార కేంద్రంగా భారత్: ప్రపంచ ఆహార కేంద్రంగా భారత్ వుండాలనే సంకల్పంతో వ్యవసాయానికి బడ్జెట్‌లో ప్రముఖ పాత్ర అందించారు.ఆహార భద్రత కోసం జీన్ బ్యాంకు ఏర్పాటు,పీఎం ధన్ ధాన్య్ కృషి యోజన పథకంతో 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి, 3లక్షల నుంచి 5 లక్షలకు కిసాన్ కార్డుల పెంపు,పప్పు ధాన్యాల కోసం 6 సంవత్సరాల ప్రణాళిక,పత్తి ఉత్పాదకతను పెంచటం, గ్రామాలన్నింటికీ మంచి నీరు తదితర పథకాలతో రైతులకు లాభసాటి వ్యవసాయానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను బడ్జెట్లో ప్రతిపాదించింది. ఎలక్ట్రానిక్ వాహనాలు, మొబైల్ ఫోన్ల వినియోగం పెరిగేలా ధరలు తగ్గించారు.క్యాన్సర్ మందులు,లిథియం బ్యాటరీల ధరల తగ్గుదలతో పాటు,ఉడాన్ పథకం ద్వారా 120 రూట్లలో విమాన ప్రయాణ సౌకర్యం,గిగ్ వర్కర్లకు ఆరోగ్య భీమా,గుర్తింపు కార్డులు, విద్యుత్ రంగంలో సంస్కరణలు, ఎస్సీ, ఎస్టీ మహిళల కోసం కొత్త పథకం,పర్యాటక ప్రాంతాల అభివృద్ధి,అన్ని జిల్లా ఆసుపత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్‌లు వంటి ఎన్నో వివిధ రంగాల కార్యక్రమాలతో ఆర్థిక మంత్రి బడ్జెట్ అందరినీ ఆకర్షించే ప్రయత్నం చేసింది.

అభివృద్ధి భారతాన్ని నిర్మించుకోవాలంటూ: ముఖ్యంగా బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బడ్జెట్ కేటాయింపులో మిత్రధర్మం మరియు రాజకీయ కోణం స్పష్టంగా కనిపిస్తోంది.సులభతర వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూనే, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశారు.భారీ పెట్టుబడుల లక్ష్యంతో మూడో ఆర్థిక వ్యవస్థగా, గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్ గా వుంటూ వికసిత భారత్ గా మన సుదీర్ఘ ప్రయాణం ఎందాక వెళ్తుందో కాలమే నిర్ణయించాలి.స్క్రిప్ట్ బాగానే వుంది.మరి సినిమా ఎలా వుంటుందో మన భవిష్యత్తు చెప్పాలి.ఏదేమైనా...విశ్వ గురువుగా విశ్వ శాంతి కోసం మనదేశం పురోగమనంలోనే కొనసాగాలని ఆశిస్తూ...

– ఫిజిక్స్ అరుణ్ కుమార్, 9394749536

నేటితరం వనితలకు ఆదర్శనీయం అహల్యా బాయి హొల్కర్

భారతదేశం ఎన్నో విలక్షణమైన సాంప్రదాయాలకు పుట్టినిల్లు. వైవిధ్యమైన సహజ వనరులకు ప్రకృతి సంపదలకు ఒక గొప్ప చిరునామా. ఇలాంటి గొప్ప చరిత్ర ఉన్న భరతభూమి పై ఎన్నో రంగాలలో తమ ధన,మాన ప్రాణాలను త్యాగం చేసిన వారెందరో ఉన్నారు. అలాంటి మహనీయులలో అతి గొప్పనైన వ్యక్తిత్వం కలిగిన లోకమాత, వీరవనిత అహల్యాబాయి హొల్కర్ ఒకరు మేకలు, గొర్రెలు మేపుకునే సామాన్య కుటుంబాని చెందిన మహారాష్ట్రలోని చౌండి అనే ఒక మారుమూల గ్రామంలో 1725 మే 31వ తేదీ అహల్యా బాయి జన్మించింది.మరాఠా సామ్రాజ్యానికి వెన్నుముక అయినా సుబేదార్ మల్హార్ రావు కుమారుడు ఖండే రావు, అహల్యా బాయిల వివాహం 1733లో పూణేలో ఘనంగా జరిగింది.హైందవ స్వరాజ్యంలోని అగ్రశేణి సర్దార్ లలో మల్హార్ రావు ఒకరు. వివాహం తర్వాత అహల్యా బాయి మొదటిసారిగా ఇండోర్ లోని హొల్కర్ల రాజ్య ప్రసాదానికి వచ్చింది.కోడలు శ్రద్ధ, శక్తులను గమనించిన మామ మల్హార్ రావు ఆమెకు అన్ని అంశాల్లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు.12 ఏండ్ల బాలికగా హొల్కర్ల కోడలిగా, మొదటిసారి ఇండోర్ రాజభవనంలో అడుగుపెట్టినప్పటి నుండి మల్హార్‌రావు వారి భార్య గౌతమీ బాయిలు ఆమెను ఎంతో అపురూపంగా చూసుకున్నారు.అండగా నిలబడ్డారు ఎన్నో నేర్పారు. అహల్యా దేవి వ్యక్తిత్వం వికసించ డానికి ఎంతో సమర్థవంతంగా ఎన్నో క్లిష్ట పరిస్థితులను చక్కదిద్దే నేర్పు వారి వలన అహల్యా బాయి సొంతమైంది. భర్త ఖండే రావు, కూతురు ముక్తాబాయి మరణం ఆమెను బాధకు గురిచేసింది. అత్త గౌతమీ బాయి మరణం ఆమెకు చాలా పెద్ద దెబ్బ కానీ మామ మల్హార్ రావు మరణాన్ని మాత్రం ఆమె తట్టుకోలేక పోయింది. తన జీవిత వికాసానికి ఒక ఆధార స్తంభాన్ని కోల్పోయింది. ఆర్థిక లావాదేవీలు,పాలన సంబంధ వ్యవహారాలు,న్యాయ సంబంధమైన తీర్పులలో ఆమె చాలా నిక్కచ్చిగా వ్యవహరించేది. నీతి, నిజాయితీకి, పక్షపాత రాహిత్యానికి మారుపేరుగా అహల్యా బాయి ఎదిగింది. ఆమెతో పని చేసిన ప్రతివారు ఆమెను అభిమా నించే వారు. ఆమె వ్యక్తిత్వం పట్ల ఆకర్షితులై గౌరవించేవారు. ఆయుధా గారాన్ని తరచూ సందర్శిస్తూ ఏయే ఆయుధాలను నమ కూర్చు కోవాలో అంచనా వేసి ఆయుధాగారాన్ని పటిష్టపరచింది. అహల్యా కారణంగా హొల్కర్లు ఒక బలమైన సైనిక శక్తిగా ఎది గారు. ఆయుధాలు సమకూర్చుకోవటానికి తగిన నిధులను త్వరిత గతిన విడుదల చేయాలని ఆదేశించేది.ఒక కొత్త ఫిరంగుల తయారీ కర్మాగారాన్ని నెలకొల్పటానికి కావలసిన చర్యలను చేపట్టింది. వివిధ రకాల మరఫిరంగులు వాటిల్లో ఉపయోగించే ఫిరంగి గుండ్ల గురించి ఆమెకు పరిజ్ఞానం ఉండేది .ఫిరంగులు ,గుండ్ల తయారీ నిపుణులకు కావలసిన నిధులను అహల్య సమ కూర్చడం తో వారు రేయింబవళ్ళు కష్టపడి అనతికాలంలోనే ఒక కొత్త ఆయుధ కర్మాగారం గ్వాలియర్‌లో నిర్మించారు. ఇదంతా అహల్యాదేవి కృషి వల్ల సాధ్యమైంది. మనదేశాన్ని ఆంగ్లేయులు కైవసం చేసుకోవడంలో ఆంగ్లేయులు అధునిక ఆయుధాలు కలిగి ఉండడం ఒక ముఖ్యమైన అంశమని చెప్తారు. అయితే అహల్యా బాయి నిర్మించిన ఆయుధ కర్మాగారం పట్ల చరిత్రకారుల చూపు సారింప బడలేదు.హిందూ రాజులు తగినఆయుధాలను సమకూర్చుకోలేని అసమర్థులనే మాట నేటికీ ప్రచారంలో ఉంది. అహల్యాదేవి శకం మహిళా సాధికారతకు నిలువెత్తు దర్పణంగా నిలిచింది. మహిళలను సాధికారులను చేయటానికి ఆమె గట్టి కృషి చేసింది. ఇందికే పరిమితమయ్యే మహిళలను భుజం తట్టి ధైర్యసాహసా లతో పురుషులకు మహిళలు తీసుపోరని ఉద్బోధిం చింది.స్త్రీల పట్ల వివక్ష ఉండకూడదని సమాజానికి నేర్పింది. వితంతువులకు అండగా నిలిచి స్వయం ఉపాధి కల్పించింది. పెళ్లి అనేది ఆమె దృష్టిలో ఇద్దరు కలిసి అన్యోన్యంగా ఒకరికి ఒకరు తోడుగా కలిసి బ్రతకడం రెండు ఆత్మలు ఒకటే అవడం అంతేకానీ బేరసారాల ద్వారా దగ్గర అవడం కాదు. ఆడపిల్లను హిందూ ధర్మంలో లక్ష్మీ దేవితో పోలుస్తారు అటువంటి ఆడపిల్లను సగౌరవంగా కోడలిగా తీసుకెళ్లాల్సిన వారు వరకట్నం అడగటం ఏమిటని ఆమెకు అని పించింది. వెనువెంటనే వరకట్నం నిషేధిస్తూ ఒక శాసనం చేస్తూ తన సందేశం ప్రజలందరికీ చేరేలాప్రకటించుమని ఆదేశాలు ఇచ్చింది. ఏ కులం వారైనా ఏ మతం వారైనా వరకట్నం ఇచ్చిన, పుచ్చుకున్నా నేరమవుతుందని ఆశాసనంలో పేర్కొంది. వరకట్నంపుచ్చుకున్న వాళ్ళు పుచ్చుకున్న దానికి రెట్టింపు మొత్తాన్ని, ఇచ్చినవాళ్లు ఎంత ఇస్తే అంతే మొత్తాన్ని, ఎవరైనా మధ్యవర్తులు ఉంటేవారు ఎంత పుచ్చుకుంటే అంత మొత్తాన్ని హొల్కర్ల కార్యాలయానికి చేర్చాలని శాసనం చేసింది. అహల్యాదేవి ఒకపూర్తి మహిళా సైనిక దళాన్ని నిర్మించింది. 50 మంది మెరికల్లాంటి యువతు లను ఎంపిక చేసి వారికి సైనిక శిక్షణ ఇప్పించింది. ఇది చరిత్రలో ఒక అరుదైన ఘట్టం. మహిళలు సైనిక దుస్తులు ధరించి కత్తులు ,ధనుర్బాణాలు, ఈటెలు చేపట్టి పురుష సైనికులతో సమా నంగా క్షేత్ర తేజాన్ని ప్రదర్శిం చడానికి సిద్ధమవుటం ఒకఅద్భుతమైన కాలంగా చెప్పవచ్చు. 70 వేల మంది సైనికులు అహల్యాదేవి కోసం పోరాడేందుకు సిద్ధమయ్యారు. అహల్యా దేవిశక్తి సామర్థ్యా లను తక్కువ అంచన వేశా మని ఆమె తేలికగా లొంగిపో యే మహిళ కాదని అనుకోని ప్రమాదం ఎదురైనా, అస మాన ధైర్యం తో ఎదుర్కోగల మహిళని ఆమె జోలికి వెళ్లడం వృధా ప్రయాసని అనవసరంగా రక్తంచిందించడమే తప్ప మరేమీ ఉండదని ఆనాటి కుట్రదారులు గ్రహించారు. యుద్ధాలు, రాజకీయాలు సంధులు గెలుపు ఓట ములు ధైర్య సాహసాలు పట్టువి డుపుల గురించి చర్చలు పాలనకు సంబంధించిన లోతైన అవగా హనను ఇస్తాయని ఆమెకు తెలిసిన ఒక గొప్ప తంత్రం.

– వంశీకృష్ణ గౌడ్ బండి, 9550837962

తప్పుదారి పట్టించే కథనాల పట్ల జాగ్రత్త

సిరియన్ పరిణామాలు, ఇస్లామిక్ రాజ్య ఉచ్చు..

సిరియాలో ఇటీవలి పరిణామాలు వేడి చర్చలకు మరియు విభిన్న కథనాలకు దారితీశాయి, వాటిలో కొన్ని ప్రమాదకరమైనవి తప్పుదారి పట్టించేవి. ఈ సంఘటనలను ఇస్లామిక్ స్టేట్ (ISIS) విజయంగా చిత్రీకరించడానికి లేదా ముస్లిం యువత చేరవలసిన విస్తృత, దైవికంగా ఆమోదించబడిన ప్రచారంలో భాగంగా వాటిని చిత్రీకరించడానికి కొంతమంది రాడికల్స్ చేసిన ప్రయత్నం అత్యంత ఆందోళనకరమైన వాటిలో ఒకటి. ఈ వక్రీకరించబడిన వివరణ తప్పు మరియు ప్రమాదకరమైన ఉచ్చు, ముఖ్యంగా యువ మరియు ప్రభావితమైన మనస్సులకు. మధ్యప్రాచ్యంలోని అనేక ఇతర వర్గాల మాదిరిగానే, సిరియన్ సంఘర్షణ బహుముఖంగా ఉంది, వివిధ వర్గాలు నియంత్రణ, ప్రభావం మరియు మనుగడ కోసం పోటీ పడుతున్నాయి. ISIS యొక్క అవశేషాలు సహా కొన్ని తీవ్రవాద గ్రూపులు ఈ పరిణామాలను వారి "కాలిఫేట్" అని పిలవబడే దానిలో భాగంగా ప్రదర్శించడానికి ప్రయత్నిస్తున్నాయి, ఇది వారి రాడికల్ భావజాలంలో పాతుకుపోయిన భావన. అయితే, ఈ కథనం పాలన, న్యాయం మరియు ఇస్లామిక్ రాజ్య భావన యొక్క నిజమైన ఇస్లామిక్ అవగాహన నుండి చాలా దూరంగా ఉంది. "ఇస్లామిక్ స్టేట్" అనే పదం కేవలం రాజకీయ నినాదం కాదని, హింస, తీవ్రవాదం లేదా భూభాగ ఆక్రమణ ద్వారా దానిని సాధించలేమని అర్థం చేసుకోవడం ముఖ్యం. ఇస్లాంలో ఇస్లామిక్ రాజ్యం యొక్క నిజమైన భావన ఖురాన్ మరియు ప్రవక్త మొహమ్మద్ (స) సున్నత్ ఆధారంగా న్యాయం, శాంతి మరియు చట్ట పాలనను సమర్థిస్తుంది. ISIS లేదా ఖలీఫాను స్థాపిస్తున్నట్లు చెప్పుకునే అటువంటి ఏవైనా సమూహాల చర్యలు తీవ్రవాదం, హింస మరియు ఇస్లామిక్ బోధనల యొక్క తప్పుడు వివరణలో పాతుకుపోయాయి. ISIS అధ్వర్యంలో "ఇస్లామిక్ స్టేట్" అని పిలవబడేది విధ్వంసం, అణచివేత మరియు ఉగ్రవాదంపై నిర్మించబడింది. ఇది న్యాయం, దయ మరియు మానవ గౌరవం పట్ల గౌరవం వంటి ఇస్లాం యొక్క ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘించిన రాజకీయ సంస్థ. ముస్లిం సమాజానికి శాంతి, శ్రేయస్సును తీసుకురావడానికి బదులుగా, ISIS బాధ, రక్తపాతం, విభజనను తెచ్చిపెట్టింది. ఇస్లాం పేరుతో దాని ఉగ్రవాదం, మతపరమైన హింస మరియు క్రూరత్వం యొక్క వ్యూహాలు విశ్వాసాన్ని దెబ్బతీయడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ముస్లింలను నిరాశపరిచాయి. కొంతమంది రాడికల్స్ మరియు తీవ్రవాదులు ఇప్పుడు సిరియాలో జరుగుతున్న పరిణామాలను ఇస్లామిక్ స్టేట్ విజయంగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తున్నారు. భావోద్వేగాలను ప్రేరేపించడం ద్వారా మరియు తమను తాము ఇస్లాం యొక్క "నిజమైన" రక్షకులుగా చూపించడం ద్వారా ముస్లిం యువకులను తమ ర్యాంకుల్లోకి చేర్చుకోవాలని వారు లక్ష్యంగా పెట్టుకున్నారు. విజయవంతమైన ఖలీఫా పునర్జన్మను చిత్రీకరించడానికి వారు యుద్ధాల చిత్రాలు, నినాదాలు, "జిహాద్" సూచనలను కూడా ఉపయోగించవచ్చు. అయితే, ఈ కథనం ఇస్లాం ఏమి బోధిస్తుంది మరియు జిహాద్ భావన నిజంగా అర్థం ఏమిటో తప్పుడు అవగాహనపై ఆధారపడి ఉంటుంది. ఇస్లామిక్ సంప్రదాయంలో జిహాద్ ప్రధానంగా వ్యక్తిగత అభివృద్ధి కోసం పోరాటం, సమాజంలో న్యాయం మరియు ధర్మాన్ని నిలబెట్టడానికి కృషి చేయడం. ఇది అర్థరహిత హింసకు లేదా ఉగ్రవాదం ద్వారా అధికార స్థాపనకు పిలుపు కాదు. నిజమైన జిహాద్ అణచివేత, అన్యాయం మరియు నిరంకుశత్వంతో పోరాడటం గురించి, మరియు ఇది అనేక రూపాల్లో చేయవచ్చు – విద్య, దాతృత్వం, శాంతియుత ప్రతి ఘటన లేదా ఒకరి సమాజాన్ని దురాక్రమణ నుండి రక్షించడం ద్వారా. ఇది మతపరమైన విధి ముసుగులో హింస మరియు గందరగోళాన్ని ప్రోత్సహించే సమూహంలో చేరడం గురించి కాదు. ఏదైనా సంఘర్షణలో పాల్గొనాలని భావించే ముస్లిం యువతకు, అల్లాహ్ మార్గంలో పోరాటం (జిహాద్) అనుమతించ బడిన పరిస్థితులను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. చట్ట బద్ధమైన ఆత్మరక్షణ మరియు యుద్ధం అంటే ఏమిటో ఇస్లాం స్పష్ట మైన మార్గదర్శకాలను కలిగి ఉంది, వీటిలో ప్రధానంగా చట్టబద్ధ మైన అధికారం, న్యాయమైన కారణం, అమాయకుల రక్షణ, శాంతియుత పరిష్కారం, సంప్రదింపులు/ఏకాభిప్రాయం ఉన్నాయి. న్యాయమైన మరియు సమర్థుడైన పాలకుడి నేతృత్వం లోని చట్టబద్ధమైన ఇస్లామిక్ రాజ్యం మాత్రమే ముస్లిం సమాజ రక్షణ కోసం యుద్ధం ప్రకటించే అధికారం కలిగి ఉంటుంది. దీని అర్థం గుర్తింపు పొందిన ఇస్లామిక్ ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ వ్యక్తి లేదా సమూహం ఇస్లాం తరపున ఏకపక్షంగా యుద్ధం ప్రకటించలేరు. "ఖలీఫా" అనే భావనను స్వీయ-ప్రకటిత సమూ హాలు బలవంతంగా విధించలేవుబీ అది ఇస్లాం సూత్రాలను సమర్థించే నిజమైన, చట్టబద్ధమైన రాష్ట్రం నుండి రావాలి. అదేవి ధంగా, ఇస్లాంలో జిహాద్ అణచివేత, నిరంకుశత్వం లేదా దురాక్ర మణకు వ్యతిరేకంగా రక్షించడానికి మాత్రమే అనుమతించ బడుతుంది. వ్యక్తిగత లాభం లేదా రాజకీయ అధికారం కోసం హింసను ప్రారంభిం చడం ఒక సాకు కాదు. న్యాయం, దయ మరియు మానవ గౌరవం యొక్క సూత్రాలను ఎల్లప్పుడూ కొనసాగించాలి. అమా యక పౌరులు, మహిళలు, పిల్లలు మరియు పోరాట యోధులు కాని వారిని లక్ష్యంగా చేసుకోవడాన్ని ఇస్లాం ఖచ్చితంగా నిషేధి స్తుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. జిహాద్ ముసుగులో అమాయక ప్రాణాలకు హాని కలిగించే ఏ చర్య అయినా ఇస్లాం బోధనలకు విరుద్ధం. ఉగ్రవాదంలో పాల్గొనే తీవ్రవాద గ్రూపులు ఈ ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘిస్తాయి. ఏదైనా రకమైన

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

ట్రంప్ వీరంగం

తెలిసిన దయ్యమే కనుక, ప్రమాదం కూడా ఊహించినట్టుగానే ఉన్నది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రెండోరాకడతో ప్రపంచం ఇప్పటికే ఉత్పాతాలకు సిద్ధపడింది. గద్దెనెక్కగానే ఏం చేయబోతున్నానో ఆయన ముందుగానే చెప్పాడు. అమెరికాకి మళ్ళీ ఔన్నత్యాన్ని అద్దడానికి, గతకాలపు కీర్తిని తెచ్చి తలకు చుట్టడానికి ఇంటాబయటా కూడా సమూల ప్రక్షాళనకు ఒడిగడతానని ప్రమాణం చేశారాయన. అందులో భాగంగా అగ్రరాజ్యానికి తలవంపులు తెచ్చే వెకిలిపనులకు కూడా ఆయన వెనుకాడడం లేదు.

పన్నులు, సుంకాలతో ఆయన మిత్రులనూ, శత్రువులనూ ఉక్కిరిబిక్కిరి చేయడం ఆరంభించారు. అక్రమవలసదారులను కట్టకట్టి సైనిక విమానాల్లోకి తోసి సరిహద్దులను దాటించేస్తున్నారు. అనాదిగా అమెరికాతో అనుబంధం ఉన్న కెనడా, మెక్సికోలమీద పాతికశాతం సుంకాలు విధించి, శత్రుదేశం చైనామీద ప్రస్తుతానికి పదిశాతంతో సరిపెట్టాడాయన. అరవై శాతం సుంకాలతో చైనాకు ఊపిరాడకుండా చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పుకున్నా, ఎందుచేతనో వెనక్కుతగ్గారు. మెక్సికో దారికి వస్తున్నదనీ, సయోధ్య కుదిరితే సరేసరి, లేదంటే నెలరోజుల తరువాతైనా వాతలు తప్పవంటూ ఆ తరువాత ఆదేశాల అమలును వాయిదావేశారు ట్రంప్. అమెరికా అధ్యక్షుడి సుంకాలదాడికి ఈ మూడుదేశాలు చేతనైనమేరకు తక్షణ ప్రతీకారం తీర్చుకున్నాయి. అమెరికా తప్పుడు విధానాలమీద ప్రపంచ వాణిజ్యసంస్థలో అమీతుమీ తేల్చుకుంటానని చైనా అంటోంది. మొత్తానికి ట్రంప్ ఆరంభించిన వాణిజ్యయుద్ధం అంతర్జాతీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. చాలాదేశాల మార్కెట్ సూచీలు ఆదుర్దాగా కదులుతున్నాయి. త్వరలోనే యూరోపియన్ యూనియన్ వంతు వస్తుందని కూడా ఆయన ప్రకటించారు. అధ్యక్షుడి అంతిమలక్ష్యం మిగతాదేశాలను రాయబారానికి దించడం, లొంగివచ్చేవరకూ ఒత్తిడి పెంచడం కనుక ఈ వాణిజ్య యుద్ధానికి అంతా తయారుకాక తప్పదు. ఇప్పటికైతే భారతదేశం జోలికి రాకపోయినా, హార్లీడేవిడ్సన్ వంటి ఉదాహరణలతో, ఎత్తిపొడుపులతో, చిన్నాచితకా దాడితో ఆయన కార్యరంగాన్ని ఎప్పటినుంచో సిద్ధం చేసివుంచారు. ఆ విధానాలను కాస్తంత రుచి చూసిన అనుభవం కూడా ఉన్నది కనుక, ఏయే అంశాల్లో రాజీపడాలో, వేటిని రాజకీయంతో నెట్టుకురావాలో మనం గమనించుకోవాలి. ఈనెలలో మోదీ జరపబోయే అమెరికా పర్యటన, ఆలింగనం స్థాయికి ఎదిగిన ఇద్దరి స్నేహం ఈ విషయంలో ఎంతమేరకు ఉపకరిస్తుందో చూడాలి.

ట్రంప్ సుంకాల యుద్ధానికి మిగతాదేశాలు మొదట్లో కాస్తంత తడబడినా, త్వరితంగానే తట్టుకొని నిలబడతాయి, ఎదురొడ్డిపోరాడతాయి. పెంచిన సుంకాల దెబ్బకు సరుకుల రాకడ తగ్గి, ధరలు పెరిగి సామాన్య అమెరికన్‌కు సెగ పుట్టడానికి కొంత సమయం పట్టవచ్చు. వలసజీవులమీద ఉక్కుపాదం మోపడం జనరంజకంగా ఉంటుందేమో కానీ, అమెరికా ఆర్థికాన్ని రక్షించదని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఆ శ్రామికజనం లేనిదే దేశం కదలదని ట్రంప్‌కు మాత్రం తెలియదా? రియల్ ఎస్టేట్ సహా చాలా రంగాల్లోకి తన వ్యాపారసామ్రాజ్యాన్ని విస్తరించిన ట్రంప్‌కు ఖర్చుతక్కువ కూలీలు ఏ అడ్డామీద దొరుకుతారో అవగాహన ఉండదా?

ఈ ఏరివేతలు, తరలింపులు ఎంతకాలం, ఏ స్థాయిలో సాగుతాయో తెలియదు కానీ, గద్దెనెక్కిన కొద్దిరోజులకే ట్రంప్ వీరంగం అవధులు దాటిపోతోంది. ప్రజాస్వామ్యానికీ, భావస్వేచ్ఛకు పుట్టినిల్లని చెప్పుకొనే అమెరికా పునాది విలువలను ఆయన కుదిపేస్తున్నారు. ఏ ఆదర్శాలకు, ఆశయాలకు స్టాట్యూ ఆఫ్ లిబర్టీ ప్రతీగా నిలబడిందో వాటికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. పదిహేనునెలల గాజాయుద్ధంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ ఎంత అమానవీయంగా వ్యవహరించారో ప్రత్యేకంగా చెప్పుకోనక్కరలేదు. అమెరికా, దాని మిత్రదేశాలు తప్ప, మిగతా ప్రపంచమంతా అక్కడ సాగిన మారణకాండకు తల్లడిల్లిపోయింది. ఈ యూదునాయకుడి ఆధ్వర్యంలో పాలస్తీనియన్ల ఊచకోతను అంతర్జాతీయ సంస్థలూ సంఘాలూ ఖండించాయి. తక్షణమే యుద్ధం ఆగాలనీ, ఆకలితో అల్లాడుతున్నవారికి అన్నం అందాలనీ ఘోషించాయి. అమెరికన్ యూనివర్సిటీల్లో గాజా ఊచకోతలకు వ్యతిరేకంగా విద్యార్థులు సాగించిన ఉద్యమం ఎలా చూసినా హద్దులు దాటిందేమీ లేదు. అమెరికా స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు ప్రతీకగా ఆ దేశానికి మంచిపేరు తెచ్చిందే తప్ప, అవమానించిందేమీ లేదు. కానీ, నిరసనల్లో పాల్గొన్నవారిని స్వదేశాలకు తిరిగి పంపించేయాలన్న ట్రంప్ నిర్ణయం ఇజ్రాయెల్‌ను సంతృప్తిపరచవచ్చు, నెతన్యాహును మెప్పించవచ్చు కానీ, అమెరికాపరువు దిగజార్చింది.

పన్ను రాయితీలతో ఆర్థికాభ్యుదయమా?

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు నిధుల కేటాయింపు సమృద్ధిగా ఉంటేనే ప్రపంచ వ్యాప్తంగా భారత్ వ్యూహాత్మక ప్రయోజనాలు నెరవేరుతాయి. ఈ కీలక శాఖకు 2024-25 సవరించిన బడ్జెట్‌లో నిధుల కేటాయింపు రూ. 25,277 కోట్లు కాగా 2025-26లో రూ.20,516 కోట్లు మాత్రమే కేటాయించారు!

దౌత్య విధులకు నిధుల కోత!

గల్ఫ్ లేఖ

అంకితభావం, చిత్తశుద్ధి, సహనం, జిజ్ఞాస... ఈ నాలుగు అంశాలు భారతీయులకు దేవుడు ఇచ్చిన వరం. అగ్రరాజ్యం అమెరికా మొదలు ఆఫ్రికాలోని ఇథియోపియా దాకా ప్రపంచం నాలుగు దిక్కుల్లోను భారత వైభవం పరిఢవిల్లడానికి ఆ విశిష్టతలే ఒక ప్రధాన కారణం. వైద్య రంగం, నిర్మాణ, ఐ.టి రంగాలలో ప్రపంచవ్యాప్తంగా భారత్ గౌరవాదరాలు పొందడంలో విదేశాలలోని భారతీయ యువత పాత్ర కీలకమైనది, ప్రశస్తమైనది, అభినందనీయమైనది. ఇటువంటి స్నేహ వారధి వ్యవస్థ మరే దేశానికి లేదనడంలో అతిశయోక్తి లేదు.

విశ్వ గురువు మన మాతృభూమి అని మనం సగర్వంగా చెప్పుకుంటున్నాం. అందుకు తగినట్లుగా ప్రధాని మోదీ అంతర్జాతీయ దౌత్య వ్యవహారాలలో నిరంతరం నిమగ్నమై ఉంటారు. భారత్ ప్రతిష్ఠను ఇనుమడింపచేయడానికి ఆయన చేయని ప్రయత్నాలు లేవు. దేశ ప్రతిష్ఠ, వైభవాన్ని చాటి చెబుతూ సమస్త దేశాలతోను ద్వైపాక్షిక సంబంధాలు పెంపొందించుకోవడం ద్వారా జాతి ప్రయోజనాలను సాధించుకోవాలి. ఈ రాజనీతి కర్తవ్య నిర్వహణలో ఏ దేశానికైనా దాని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కీలకమైనది. అమెరికాతో సహా అనేక అభివృద్ధి చెందిన దేశాల ప్రాబల్యం నలుమూలలలో ఉండడానికి కారణం ఆయా దేశాల విదేశీ వ్యవహారాల శాఖలు తమ జాతీయ ప్రయోజనాలు పరిరక్షించుకోవడంలో వ్యూహాత్మకంగా వ్యవహరించే తీరుతెన్నులే.

అంతర్జాతీయ దౌత్య వ్యవహారాలలోకి భారత్ కంటే చాలా వెనుక వచ్చిన చైనా వ్యూహాత్మకంగా భారత్‌ను మించిపోతోంది. మన పొరుగు దేశాలు మొదలు ఆఫ్రికా రాజ్యాల దాకా చైనా పై చేయి సాధించడంలో విజయవంతమవుతోంది. ఆఫ్రికాతో భారత్ సంబంధాలు చరిత్రాత్మకమైనవి అయినా మన తర్వాత చైనా అక్కడ ప్రవేశించి విస్తరించిన తీరు అనూహ్యం. చైనా ప్రభుత్వ దూకుడుకు తోడుగా భారత్ తరహా ప్రవాస యువత ఆ దేశానికి ఉంటే ఆ కమ్యూనిస్టు రాజ్యం పలుకుబడి ప్రపంచ వ్యాప్తంగా ఎంత అధికంగా ఉండేదో ఊహించడం కూడ కష్టం.

భారత్ విదేశీ వ్యవహారాల శాఖలో ప్రతిభా సామర్థ్యాలకు కొదవ లేదు. కార్యాచరణ విషయానికి వస్తే అది మాటలకు తగినట్లుగా లేదు! గతంతో పోల్చితే గడిచిన కొన్ని సంవత్సరాలుగా బడ్జెట్‌లో విదేశీ వ్యవహారాల శాఖకు మెరుగయిన కేటాయింపులు ఉంటున్నాయి, సందేహం లేదు. అయితే ప్రభుత్వం వక్కాణించే విశ్వగురువు ప్రచారానికి అనుగుణంగా కేటాయింపులు లేవు. ప్రపంచవ్యాప్తంగా దేశ ప్రతిష్ఠను చాటాలనుకుంటున్న ప్రభుత్వం తన మొత్తం బడ్జెట్‌లో కనీసం అర శాతం కేటాయింపులు కూడ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చేయలేదు.

ఈ కీలక శాఖకు 2025-26 బడ్జెట్‌లో రూ. 20,516 కోట్లు కేటాయించగా 2024-25 సవరించిన బడ్జెట్‌లో నిధుల కేటాయింపు రూ. 25,277 కోట్లు. అంటే ఈ సారి రూ. 4,761 కోట్ల కోత విధించారు! వ్యూహాత్మక మిత్ర దేశాలలో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ఉద్దేశించిన కేటాయింపులు ఏటా నిరాశాజనకంగా ఉంటున్నాయి. ఈ సారీ అదే పరిస్థితి. శ్రీలంకకు రూ.300 కోట్లు, నేపాల్‌కు రూ. 700 కోట్లు, బంగ్లాదేశ్‌కు రూ. 120 కోట్లు కేటాయించారు. అదే విధంగా ఆఫ్ఘనిస్తాన్‌కు రూ. 100 కోట్లు, ఇరాన్-ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులోని చాబహార్ రేవు కేంద్రానికి రూ.100 కోట్ల కేటాయింపు జరిగింది. ప్రస్తుతం అఫ్ఘనిస్తాన్‌లోని తాలిబాన్ పాలకులకు పాకిస్థాన్ సర్కారుకు పడడం లేదు. పైగా ఇటీవల దుబాయిలో ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రితో భారత్ విదేశీ వ్యవహారాల కార్యదర్శి సమావేశమైన తర్వాత కూడ ఆ దేశానికి రూ. 100 కోట్లు మాత్రమే కేటాయించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. భారత్‌కు అన్ని విధాలుగా సహకరించే భూటాన్‌కు రూ. 2150 కోట్లతో విదేశీ సహాయంలో సింహభాగం ఆ కీలక హిమాలయ రాజ్యానికి కేటాయించడం ముదావహం. భూటాన్‌లో జలవిద్యుదుత్పత్తి, ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలకు భారత్ నిర్మాణాత్మకంగా సహాయం అందిస్తుంది.

ఆధునికీకరణలో భాగంగా, పాస్‌పోర్టుల జారీలో విప్లవాత్మక మార్పులను సర్కారు అమలు చేస్తోంది. ఆధార్ కార్డుతో అనుసంధానం చేస్తూ ఎలక్ట్రానిక్ చిప్‌తో కూడిన పాస్ పోర్టులు జారీ చేస్తున్నారు. ఈ దృష్ట్యా పాస్‌పోర్టులు, ఇమ్మిగ్రేషన్ కొరకు ఈ సారి రూ. 1,913 కోట్లు కేటాయించారు. విదేశాలలోని భారతీయ ఎంబసీల నిర్వహణకు ఈ సారి 4,206 కోట్లు కేటాయించారు. గత ఏడాది కేటాయింపుల (రూ.3969 కోట్లు) కంటే అధికమైనా రూపాయి విలువ పతనమైన విషయాన్ని మరిచిపోకూడదు. పైగా ప్రవాసులు నానా ఇబ్బందులు ఎదుర్కొనే కీలక గల్ఫ్ దేశాలలో భారతీయుల సహాయార్థం అదనపు సిబ్బంది నియామకాలకు అవసరమైన నిధులు కేటాయించలేదు. గల్ఫ్‌లో ఏ దేశంలోనైనా న్యాయస్థానానికి వెళ్ళి భారతీయులకు సహకరించే దౌత్య ఉద్యోగులకుగాను ఒక్క వాహనం కొనుగోలుకు సైతం నిధులు కేటాయించలేదు. బడ్జెటులో విదేశాలలో ఇబ్బందులు ఎదుర్కొనే మహిళలకు సహాయ కార్యక్రమాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించినా వాటికి కనీసం ఒక కోటి రూపాయలు సైతం ఇవ్వలేదు.

విశ్వగురువు, వికసిత్ భారత్ ఆశయాలకు అనుగుణంగా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు నిధుల కేటాయింపు సమృద్ధిగా ఉంటేనే ప్రపంచ వ్యాప్తంగా భారత్ వ్యూహాత్మక ప్రయోజనాలు నెరవేరుతాయి. దేశ ప్రతిష్ఠ పెరుగుతుంది.

■ మొహమ్మద్ ఇర్ఫాన్
(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

పాత పార్లమెంట్ భవనంలోని రీడింగ్ రూమ్ పై భాగంలో వివిధ సంస్థానాధీశుల రాచరిక చిహ్నాలు కనపడతాయి. స్వాతంత్ర్యం రాకముందు ఈ రీడింగ్ రూమ్ సంస్థానాధీశుల ఛాంబర్‌గా ఉండేది. రాజులు పోయారు, రాచరిక చిహ్నాలు పోయాయి. స్వాతంత్ర్యం తర్వాత సామాన్యులు పార్లమెంట్‌లో ప్రవేశించడం ప్రారంభమైంది. పుచ్చలపల్లి సుందరయ్య లాంటి నేతలు సైకిల్‌పై కూడా పార్లమెంట్‌కు వచ్చేవారు. మరి ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయి? సంస్థానాధీశులకు బదులు ఇప్పుడు కోట్లకు పడగెత్తినవారు పార్లమెంట్‌లో ప్రవేశిస్తున్నారు. తెలుగుదేశం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు సైకిల్‌పై పార్లమెంట్‌కు వస్తే అది ఒక అరుదైన దృశ్యంలా కనిపిస్తోంది. అసలు సంపన్నులు కాని వారు పార్లమెంట్ సభ్యులు కావడం అరుదుగా మారింది. 18వ లోక్‌సభలో 93 శాతం మంది ఎంపీలు కోటీశ్వరులైతే, కోటీశ్వరులు కానివారు పార్లమెంట్‌కు రావడం అసాధ్యమని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్ సంస్థ తెలిపింది. రూ.10 కోట్లకు పైగా ఆస్తులు సంపాదించిన ఎంపీలు 42 శాతం మంది ఉన్నారు. లోక్‌సభ పరిస్థితి ఈ విధంగా ఉంటే, రాజ్యసభలో సంపన్నులు కానివారు ప్రవేశించడం అతి కష్టంగా మారింది. మొత్తం రాజ్యసభ సభ్యుల ఆస్తుల సగటు విలువ రూ.87 కోట్లు దాటితే బీజేపీకి చెందిన 90 మంది రాజ్యసభ ఎంపీల ఆస్తుల విలువ రూ.37 కోట్లకు పైగా ఉంటుంది. పట్టణాల్లో నివసించేవారి సగటు ఆస్తుల విలువ కంటే ఎంపీల ఆస్తులు 27 రెట్లు ఎక్కువ ఉంటుందని ఒక అధ్యయనం పేర్కొంది.

■ ఎ. కృష్ణారావు
ఇండియాగేట్

భారతదేశంలో సంపన్నులూ-మధ్యతరగతికీ మధ్య సంపద విషయంలో వ్యత్యాసం చట్టసభల్లోనే స్పష్టంగా కనబడుతుంది. ఒకప్పుడు కేవలం రూ. 10 కోట్లతోనే దేశం మొత్తం ఎన్నికలు జరిగేవి. ఇప్పుడు వేల కోట్లు ఎన్నికల్లో ప్రవహిస్తున్నాయి. సంపన్నులకు అన్ని రకాల రాయితీలు, లక్షల కోట్ల రుణాలు, ప్యాకేజీలు, నల్లధనం పెంచుకునేందుకు అవకాశాలు కల్పిస్తున్నారు. వారు ఎన్నికలను ప్రభావితం చేసేందుకు, చట్టసభల్లో ప్రవేశించేందుకు దోహదం చేస్తుంటే, సామాన్యులను శాంతింపచేసేందుకు రేషన్‌తో పాటు రకరకాల ఉచితాలు, పథకాలు, మహిళా సమ్మాన్ యోజన వంటి తాయిలాలు ప్రకటిస్తున్నారు. ఇదీ మన దేశ రాజకీయాల్లో పరిఢవిల్లుతున్న ప్రజాస్వామ్యం!

కేవలం సైద్ధాంతిక నిర్ణయాల ద్వారా భావోద్వేగాలను రేకెత్తించి మధ్యతరగతిని ఆకట్టుకోవడం సాధ్యపడదని బీజేపీ గ్రహించినట్లు కనిపిస్తోంది. ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ చట్టం, రామమందిర నిర్మాణం వంటివి ఎన్ని జరిగినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి అంతగా ప్రయోజనం కలగలేదు. ఏమీ ఖర్చుపెట్టకుండానే, రకరకాల పన్నుల ద్వారా వారి జేబులకు కత్తెర వేస్తూ, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ, నిత్యావసర వస్తువులు ఆకాశానికి పెరిగిపోయినా విస్మరిస్తూ ఉంటే మధ్యతరగతి ఎంతకాలం మౌనం పాటిస్తారు? మెజారిటీ జీఎస్టీ వసూళ్లు మధ్యతరగతి నుంచే లభిస్తున్నాయని ఒక అంచనా. స్కూలు ఫీజుల్లో కూడా జీఎస్టీ వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. కార్పొరేట్లు చెల్లించే పన్నులకంటే వ్యక్తిగత పన్నుల వసూళ్లు దాదాపు రూ. 2లక్షల కోట్లు ఎక్కువ. వ్యక్తిగత పన్నుల వసూళ్లు 19 శాతం పెరిగితే కార్పొరేట్ పన్ను వసూళ్లు 7 శాతమే పెరిగాయి. ఇందుకు కారణం ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలే. ఉదాహరణకు 2019 సెప్టెంబర్‌లో కార్పొరేట్ పన్నును 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించారు. బ్యాంకులకు లక్షల కోట్లు ఎగ్గొట్టిన సంపన్నులను ఏమీ చేయడం లేదనే ఒక అభిప్రాయం నెలకొని ఉన్నది. కార్పొరేట్లు తాము ఆర్జించిన మొత్తాన్ని పెట్టుబడులు పెడతారని, ఉద్యోగాలు కల్పిస్తారని ప్రభుత్వం ఆశించింది కాని అది జరగలేదు సరికదా, వారు తమ ఖజానాలు నింపుకున్నారు. గత దశాబ్దంలో తీవ్రమైన ద్రవ్యోల్బణం రీత్యా మధ్యతరగతి తమ ఆదాయాలు పెరగకపోవడాన్ని గమనించారు. వచ్చిన డబ్బులన్నీ మళ్లీ ఏదో రూపేణా లాగేసుకుంటున్నట్లు వారు గమనించారు.

బహుశా అన్ని విధాల నష్టపోతున్నది మధ్యతరగతి వారేనన్న అభిప్రాయం గత కొద్ది సంవత్సరాలుగా నెలకొని ఉన్నది. ఆ మధ్యతరగతిని శాంతింపచేయడం కోసమే రెండు రోజుల క్రితం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు స్పష్టమవుతోంది. పార్లమెంట్ ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశంలోని మధ్యతరగతి ఆకాంక్షలను నెరవేర్చినప్పుడే ఆర్థిక ప్రగతి సుసాధ్యమవుతుందని ప్రకటించారు. 'ఈ దేశ మధ్యతరగతి ప్రజలు, పేదలకు లక్ష్మీదేవి ఆశీర్వాదం లభిస్తుందని ఆశిస్తున్నాను..' అని బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజే మోదీ మీడియాతో అన్నారు.

బీజేపీ పట్ల మధ్యతరగతిలో ఒక రకమైన ఉదాసీనత పెరుగుతూ వస్తోంది. ఈ విషయం గ్రహించినందువల్లే బీజేపీ తన మార్గాన్ని మార్చుకుంది. ఒకప్పుడు ఉచితాలను వ్యతిరేకించిన మోదీ రాష్ట్రాల ఎన్నికల్లో ఉచితాలను ప్రకటించడానికి అనుమతించారు. ఇప్పుడు మధ్యతరగతిని కూడా ఆకట్టుకోవడం తప్పనిసరి అని బీజేపీ గ్రహించింది. ఢిల్లీ ఎన్నికలను మాత్రమే కాదు, రాబోయే ఎన్నికలను కూడా దృష్టిలో ఉంచుకుని దేశ వ్యాప్తంగా తన ఆర్థిక విధానాలపై అభిప్రాయాన్ని మార్చేందుకు మోదీ ప్రయత్నాలు ప్రారంభించినట్లు స్పష్టమవుతోంది. 'నేను కూడా మనిషిని. తప్పులు చేయడం సహజం. నేనేమీ దేవుడిని కాదు..' అని జనవరి మొదటి వారంలో ఒక పాడ్‌కాస్ట్‌లో నరేంద్రమోదీ అనడంలో అంతరార్థం ఆయన తదుపరి చర్యల్లో కనపడుతోంది. గత పదేళ్లుగా లేని ఆదాయ పన్ను మినహాయింపులను ప్రకటించడం ఇందుకు నిదర్శనం. మొత్తానికి మోదీ, ఆయన బృందం తమ తప్పులు సరిదిద్దుకోవడానికి పెద్దగా సమయం తీసుకోరని, రాజకీయంగా పట్టుకోల్పోకుండా చూడడమే వారి ప్రధాన లక్ష్యమని స్పష్టంగా అర్థమవుతుంది. అందుకే గిగ్ వర్కర్లతో సహా తమ ఓటు బ్యాంకుతో ముడివడి ఉన్న పలు వర్గాలను సంతృప్తిపరిచేందుకు త్వరితంగా చర్యలు చేపట్టేందుకు ప్రయత్నించింది. ఒక్క బీమా రంగంలో వంద శాతం పెట్టుబడులను అనుమతించడం తప్ప ఏ రంగంలోనూ విధానపరమైన మార్పులు చేయలేదు. అభివృద్ధి పగ్గాలను ప్రైవేట్ రంగానికి అప్పగించాలని ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు తయారు చేసిన ఆర్థిక సర్వే చెప్పినప్పటికీ ప్రభుత్వం బడ్జెట్‌లో మాత్రం ఆచితూచి చర్యలు తీసుకుంది. ఈ సారి పన్ను చెల్లించేవారికి రాయితీలు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టంగా చెప్పారని ఫైనాన్స్ సెక్రటరీ తెలిపారు.

భారతదేశంలో మధ్యతరగతి జనాభా రోజురోజుకూ పెరుగుతుందని ఒక అంచనా. జనాభాలో 31 శాతం మధ్యతరగతి వారే కాగా వారి సంఖ్య 2031 నాటికి 38 శాతం, 2047 నాటికి 70శాతానికి చేరుకుంటుందని, దాదాపు వంద కోట్ల మేరకు మధ్యతరగతి ప్రజలే ఉంటారని పీపుల్ రీసర్చ్ ఆన్ ఇండియన్ ఎకానమీ (ప్రైస్) వంటి సంస్థలు చెబుతున్నాయి. అందుకే పాశ్చాత్య బహుళ జాతి సంస్థల యజమానులు ప్రధానంగా ఎఫ్ఎంసిజి రంగానికి చెందిన వారి దృష్టి భారతదేశంపై పడుతోంది. 2019 ఎన్నికలతో పోలిస్తే 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నష్టపోవడానికి కారణం మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ఓటర్లు బీజేపీకి దూరం కావడమేనని లోక్‌నీతి- సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ (సిఎస్‌డిఎస్) ఎన్నికల అనంతరం నిర్వహించిన సర్వేలో తేల్చింది. తక్కువ ఆదాయవర్గాలవారు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని, మధ్యతరగతి వర్గాల ఆదాయం పెరుగుతున్న కొద్దీ వారు బీజేపీకి ఎడం అవుతున్నారని ఈ సర్వే పేర్కొంది. మధ్యతరగతి ఓట్లలో మొత్తంగా 3 శాతం తగ్గినప్పటికీ లోక్‌సభలో మెజారిటీ సాధించలేకపోయింది. బీజేపీ పట్ల బలంగా ఉన్న 11 శాతం మధ్యతరగతి ఓటు దూరమైతే ఆ పార్టీ సమస్యలో పడుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2004లో మధ్యతరగతి ఓట్లు దూరమైనందువలన అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వం ఓడిపోయిందని వారి అభిప్రాయం.

అయితే పన్ను మినహాయింపులు ప్రకటించినంత మాత్రాన మధ్యతరగతి సంతృప్తి చెందుతుందా అన్న ప్రశ్నకు జవాబు చెప్పలేము. 2024లో దేశంలో కేవలం 8.6 కోట్ల మంది మాత్రమే ఆదాయపన్నును చెల్లించారు. అయినప్పటికీ ప్రభుత్వం మధ్యతరగతి వర్గాలకు అనుకూలంగా మారిందనే అభిప్రాయం ఏర్పర్చేందుకు ఈ చర్య ఉపయోగపడింది.. అనేకమంది పేదలు మధ్యతరగతి వర్గానికి మారుతున్నారని, అందువల్ల మధ్యతరగతిని సంతోషపెట్టే చర్యలు తీసుకోవడం సరైనదేనని తెలుగుదేశం అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బడ్జెట్‌పై ఢిల్లీలో వ్యాఖ్యానిస్తూ అన్నారు. అయితే అత్యధిక సంపన్నులు అట్టడుగు వర్గాలకు చేయూతనిచ్చే మార్గాలపై చర్చ జరగాలని, జీఎస్టీని సరళీకృతం చేయాలని ఆయన సూచించారు. అదే సమయంలో సంపద సృష్టించకుండా సంపదను పంచిపెట్టే విధానాలపై చర్చించాలని ఆయన కోరారు. ఎన్డీఏలో కీలక భాగస్వామి అయిన చంద్రబాబు సూచనలను ఎన్డీఏ ప్రభుత్వం సానుకూలంగా పట్టించుకునే అవకాశాలు లేకపోలేదు.

అదే సమయంలో దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న నిరుద్యోగం, ఆదాయ అసమానతలు, శ్రామిక శ్రేణుల్లో నవీన నైపుణ్యాలు కొరవడడం వంటివాటిపై కూడా వాస్తవప్రాతిపదికన ఒక రోడ్ మ్యాప్ (మార్గదర్శక ప్రణాళిక) రూపొందించాల్సిన అవసరం ఉన్నది. చట్టసభల్లో సామాన్యులు, మధ్యతరగతివారు ప్రవేశించేందుకు తగిన రాజ్యాంగ సంస్కరణలు తీసుకురావాల్సిన ఆవశ్యకత కూడా స్పష్టంగా కనిపిస్తోంది. బిలియనీర్ల సంఖ్య పెరిగిపోతోంది. చట్టసభల్లో సంపన్నుల సంఖ్య సైతం అధికమవుతోంది. ఈ పరిణామాలు వ్యవస్థలకూ ప్రజలకూ మధ్య అంతరాలకు సూచికలు కావా? కేవలం పన్ను రాయితీలు, మినహాయింపులతో ఈ అగాధాలను అధిగమించగలుగుతామా?

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

గోవా విమోచనలో రేడియో యోధురాలు

ఈ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా ప్రకటించిన 139 మంది పద్మవిజేతలలో లిబియా లోబో సర్దేశాయి ఉండడంతో మళ్లీ గోవా విముక్తి పోరాటానికి దన్నుగా నిలిచిన సీక్రెట్ రేడియో 'వాయిస్ ఆఫ్ ఫ్రీడమ్' వార్తల్లోకి వచ్చింది. 2024 మే 25న తన నూరవ పుట్టినరోజును గోవా రాజధాని పనాజీ నగరంలో జరుపుకున్న అపురూప వనిత లిబియా లోబో. గోవాలో ప్రాక్టీస్ చేసిన తొలి లాయరు మాత్రమే కాదు; స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గోవా, దమన్, దయ్యు కేంద్రపాలిత ప్రాంతానికి టూరిజం డైరెక్టరుగా కూడా ఆమె సేవలందించారు. అంతేకాదు గోవా కాలేజ్ ఆఫ్ హోమ్ సైన్స్‌ను ప్రారంభించారు. ఆమె విలక్షణంగా నెలకొల్పిన గోవా ఉమెన్ కోఆపరేటివ్ బ్యాంక్ ఇప్పటికీ కేవలం మహిళా ఉద్యోగులతో దిగ్విజయంగా నడుస్తోంది. Voz da Liberdabe అని పోర్చుగీసు భాషలో, Goenche SodvonechoAwaz పేరుతో కొంకణి భాషలో ప్రసారాలు చేసిన సీక్రెట్ రేడియో చరిత్ర అద్వితీయం.

1961 డిసెంబరు 19న గోవాకు స్వేచ్ఛ సిద్ధించిన వేళ అత్యంత ఆశ్చర్యమనిపించే సంఘటన జరిగింది. లిబియా లోబో, వామన్ సర్దేశాయి ఇద్దరూ విమానానికి రేడియో ట్రాన్స్‌మీటర్ బిగించి, ఇంకో లౌడ్ స్పీకర్ అమర్చి, పూలూ కరపత్రాలూ చల్లుతూ గోవా స్వాతంత్ర్యాన్ని ప్రకటిస్తూ రెండు గంటలపాటు ఆకాశయాన ప్రసారం చేశారు. 1955 నవంబరు 25న వారి ఆధ్వర్యంలో మొదలైన సీక్రెట్ రేడియో 'వాయిస్ ఆఫ్ ఫ్రీడమ్' గోవాకు స్వాతంత్ర్యం లభించిన రోజున విజయోత్సవంలో పాల్గొని, ఆ తర్వాత ప్రసారాలు ఆపివేసి విలువైన చరిత్రగా నిలిచింది.

1961 డిసెంబరు 19న గోవాకు స్వేచ్ఛ సిద్ధించిన వేళ అత్యంత ఆశ్చర్యమనిపించే సంఘటన జరిగింది. లిబియా లోబో, వామన్ సర్దేశాయి ఇద్దరూ విమానానికి రేడియో ట్రాన్స్‌మీటర్ బిగించి, ఇంకో లౌడ్ స్పీకర్ అమర్చి, పూలూ కరపత్రాలూ చల్లుతూ, గోవా స్వాతంత్ర్యాన్ని ప్రకటిస్తూ ఒక రెండు గంటలపాటు ఆకాశయాన ప్రసారం చేశారు! 1955 నవంబరు 25న వారి ఆధ్వర్యంలో మొదలైన సీక్రెట్ రేడియో 'వాయిస్ ఆఫ్ ఫ్రీడమ్' గోవాకు స్వాతంత్ర్యం లభించిన రోజు ఇలా విజయోత్సవంలో పాల్గొని, ఆ తర్వాత ప్రసారాలు ఆపివేసి విలువైన చరిత్రగా మారిపోయింది.

1510లో గోవా ప్రాంతం పోర్చుగీసు స్థావరంగా మారిపోయింది. బ

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

తరంగ సంప్రదాయం నిలబడాలి

ఎందరో మహానుభావులు వాగ్గేయకారులుగా భక్తిసాగరంలో పుడమిని పులకింపజేశారు. వారిలో శ్రీ నారాయణతీర్థుడి స్థానం విశేషమైంది. యక్షగాన సంప్రదాయానికి,భజన సంప్రదాయానికి మనదైన కూచిపూడి నృత్యానికి పూనికగా,భూమికగా నిలిచినవాడు నారాయణ తీర్థుడు.సిద్ధేంద్రయోగి వంటివారికి పథనిర్దేశం చేసిన గురువర్యుడు.త్యాగయ్య గురువుశొంఠి వెంకటరమణయ్య తండ్రి వెంకటసుబ్బయ్య కూడా నారాయణతీర్థుడిని గురువుగాతన గుండెలో నిలుపుకున్నారు.'శ్రీకృష్ణతత్వం' తెలియాలంటే లీలాశుకుని,జయదేవుని, నారాయణ తీర్థుని కృతులను ఆలకిస్తే,సర్వం బోధపడుతుందని మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య వంటి వారు పలుమార్లు చెప్పారు.ఈ ముగ్గురు మహనీయులలో నారాయణతీర్థుడుమన తెలుగు వాడు.ఎందరో వాగ్గేయకారులకు,నాట్యాచారులకు పరమగురువుగా ప్రబోధం చేసిన వాడు.నారాయణతీర్థుడు అనగానే గుర్తుకు వచ్చేది 'తరంగాలు'.కృష్ణం కలయ సఖి సుందరం,బాల గోపాలకృష్ణ పాహి పాహి.. వంటివి నృత్య ప్రదర్శనలలో తరచూ మనకు వినిపించే గీతాలు.శరణం భవ కరుణాం మయి,ఆలోకయే శ్రీ బాలకృష్ణం,గోవర్ధన గిరిధర...మొదలైన కీర్తనలు యావత్తు దక్షిణభారతంలోనే బహుళ ప్రచారంలో ఉన్నాయి.తరంగాలలో ఉండే రుచే వేరు,ఆ మత్తు,గమ్మత్తు వేరు.అనుభవించినవారికి అర్థమవుతుంది.ఆ దివ్య గానామృతంలో మునిగితే బయటకు రావడం అసాధ్యం.దరువులు,జతులతో సాగేఈ గాన సంప్రదాయంపరమ విలక్షణమైంది.ఇది పూర్తిగా మనదైన విద్య, మనదైన కళ,మనదైన సంప్రదాయం.బాలగోపాల మా ముద్దర.... తరంగాన్ని రాత్రంతా పాడుతూ,ఆడుతూ తాదాత్మ్యం చెందుతూ వేడుక చేసుకొనే సంప్రదాయం నిన్నమొన్నటి వరకూ ప్రకాశం జిల్లా అద్దంకి సీమలో ఉండేది.రామాయణంవారు, బొమ్మరాజువారు,ఘోరకవివారు తరంగగానంలో ప్రసిద్ధులు. ఘంటసాల వెంకటేశ్వరరావు మొట్టమొదటగా విన్నది, నేర్చుకున్నది తరంగాలనే.మేనమామ ర్యాలి పిచ్చయ్య తరంగగానంలో ప్రముఖులు. ఘంటసాల తండ్రి కూడా తరంగాలు అద్భుతంగా పాడేవారు.సుప్రసిద్ధ నాటి భానుమతి కుటుంబానిది కూడా అదే సంప్రదాయం.శరణం భవ కరుణాం మయి వంటి తరంగాలను ఆమె సినిమాల్లో స్వయంగా పాడారు కూడా.ఇప్పటికీ అద్దంకి,ఒంగోలు ప్రాంతంలో తరంగగానం చేసేవారు ఎందరో ఉన్నారు.నారాయణతీర్థుడు సింగరకొండ నృసింహస్వామి సన్నిధిలో గడిపినప్పుడు ఆ ప్రాంతానికి చెందినఅరవై గ్రామాలవారు స్వయంగా ఆయన నుంచే తరంగాలు నేర్చుకున్నారు.అట్లే,కృష్ణా జిల్లా దివిసీమలోని శ్రీకాకుళం,కూచిపూడి ప్రాంతాలలోనూ తరంగ గాయకులు ఉన్నారు.అక్షరాస్యులు,నిరక్షరాస్యులు సైతం వడలు మరచి నృత్యం చేస్తూ, భక్త్యావేశంతో పాడేఈ సంప్రదాయం తమిళ, కన్నడిగులను కూడా విశేషంగా ఆకర్షించింది. ముఖ్యంగా నెల్లూరు,ప్రకాశం,గుంటూరు,కృష్ణాతీరంలో తరంగసంప్రదాయం వందల ఏళ్ళు విలసిల్లింది.ఇప్పటికీ,ఒంగోలుకు చెందిన ఘోరకవి సంపత్ కుమార్ వంటివారు ఈ సంప్రదాయానికి దివిటీ పడుతూ మన మధ్యనే ఉన్నారు.తరంగాలను 'శ్రీకృష్ణ లీలా తరంగిణి' పేరుతో నారాయణతీర్థుడు రచించారు.భాగవతంలోని దశమ స్కంధం నుంచి కథలను,విశేషాలను తీసుకొని కీర్తనలుగా మలచారు.రుక్మిణీ కల్యాణంతో ఈ మహారచన సంపూర్ణమవుతుంది.ఈ కృతులలో శ్రీకృష్ణుడి లీలలుపరమ సమ్మోహనంగా ఆకృతిదాల్చాయి.మొత్తం 12 భాగాల్లో 152 కీర్తనలు ఉంటాయి.కొన్ని ప్రక్షిప్తాలను కూడా కలుపుకుంటే ఈ సంఖ్యపెరుగుతుంది.ప్రతి కీర్తనకుముందు శ్లోకం ఉండడంఇందులో ప్రత్యేకత.మధ్య మధ్యలో గద్యాలు,దరువులు,జతులు ఉంటాయి.ఇంతటి విశేష రచన దేశంలో ఎక్కడా కనిపించదు. కీర్తనలన్నీ సంస్కృతంలో రాసినా,తెలుగు వింటున్నంత తేటగా ఉంటాయి. సంగీతం,సాహిత్యం,నృత్యాత్మకం ముప్పేటలుగా ముడివేసుకొని సాగే ఈ కీర్తనలురస,భావ, భక్తిబంధురాలు.ఇటువంటి మహాసృష్టి చేసిన నారాయణతీర్థుడి స్వగ్రామం గుంటూరు జిల్లా మంగళగిరి దగ్గర కాజా.వీరి పూర్వనామంతల్లావజ్జుల గోవిందశాస్త్రి.ఒక సందర్భంలో, వేదాద్రిలోని కృష్ణానదిలో మనఃసన్యాసం తీసుకొన్నారు.ఆ తర్వాత వారణాసికి పయనమయ్యారు.అక్కడ యతీంద్రుడిగాదీక్ష ధరించారు.ఒరిస్సా మొదలు దక్షిణాది రాష్ట్రాలన్నీ సంచరించారు.ఎక్కడెక్కడో తపస్సు చేశారు.నిత్యం గానం,ధ్యానంలో తరించారు.సద్గురు శివనారాయణతీర్థుడుగా ప్రసిద్ధికెక్కారు.ఆంధ్రదేశంలోని కృష్ణాతీరంలో పుట్టి,తమిళనాడులోని కావేరీ నదీ పరీవాహక ప్రాంతంలోని తిరుపుందుర్తిలో యోగ మార్గంలో సజీవ సమాధి అయ్యారు.తెలుగు తిథుల ప్రకారంఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి వీరి జననం.మాఘ శుద్ధ అష్టమివీరు జీవసమాధియైన రోజు.వీరు క్రీ.శ 1600-1700 సంవత్సరాల మధ్య జీవించినట్లుగా తెలుస్తోంది.పుణ్య దినాల్లో జన్మస్థలమైన కాజా లోనూ,తుది పయనం చేసిన తిరుపుందుర్తిలోనూప్రతిఏటా పెద్దఎత్తున ఉత్సవాలు జరుగుతాయి.ఈ రెండు ప్రదేశాలలోనే కాక,యావత్తు దక్షిణాదిలో సంగీత ప్రియులు, భక్తులు శ్రీనారాయణతీర్థుడిని స్మరిస్తూ తరంగ గానం చేస్తూ నీరాజనాలు పలుకుతారు.'తరంగ కాలక్షేపం' గొప్ప ఆచారంగా తెలుగునాట ప్రసిద్ధి.ఎందరినో తరింప జేసి,ఎందరో శిష్యప్రశిష్యులను సంపదగా పొందిన నారాయణతీర్థుడుపరమ పుణ్యుడు,ధన్యుడు.తరంగాలతో పాటు పారిజాతాపహరణం(తెలుగు యక్షగానం),శాండిల్య భక్తిసూత్ర వ్యాఖ్య,భాట్ట భాషాప్రకాశం వంటిఎన్నో విశిష్ట రచనలు చేశారు.కొన్ని ముద్రితములుగా,కొన్ని అముద్రితములుగాకాశీ విశ్వవిద్యాలయంలో ఉన్నట్లు చెబుతారు.నారాయణతీర్థుడు తీర్చిదిద్దిన సంప్రదాయాన్ని నిలబెట్టడమే మనంఆ మహావాగ్గేయకారునికిఇచ్చే నిజమైన నివాళి.ఈ సంప్రదాయాన్ని నిలబెట్టాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలి.తరంగాలు మిగిలిన వాగ్గేయకార కీర్తనల వంటివి కావు. తగుమాత్రం రాగంతో,భావానికి ప్రాధాన్యతనిస్తూ,పూర్తి భక్తిభావంతో,లయ ప్రధానంగా, భజన/యక్షగాన సంప్రదాయంలో సాధన చేయాలి.పాడుతూ నాట్యం చేస్తూ,నాట్యం చేస్తూ పాడేగొప్ప విన్యాసం ఈ సంప్రదాయంలో ఉంటుంది.మంచి మృదంగవాద్య సహకారం అవసరం. ఘోరకవి సంపత్ కుమార్ వంటివారితో తెలుగునేల నలుచెరుగులా ఔత్సాహికులకు శిక్షణ ఇప్పించడం ద్వారాఈ సంప్రదాయాన్ని నిలుబెట్టుకోవచ్చు.శ్రీ నారాయణ తీర్థునిపైజయదేవుని ప్రభావం ఉన్నదని పెద్దలు చెబుతారు.కీర్తనా రచనలోతాళ వైవిధ్యం ప్రత్యేక ఆకర్షణ.పల్లవి,చరణాలు వివిధ తాళాలలో పాడుతూ ఉంటే? పాడేవారే కాక, వినేవారు కూడా మైమరచినాట్యం చేసేలా అంతటి ఆకర్షణ ఉంటుంది.దరువులు,జతులు సమ్మోహనం చేస్తాయి.ప్రసిద్ధమైన రాగాలే కాక,కర్ణాటక సారంగ,మంగళకాపి వంటి 'అపూర్వ',అపురూప రాగాలను కూడా నారాయణతీర్థుడు లోకానికి పునఃపరిచయం చేశారని పండితులు చెబుతారు.హిందుస్థానీ రాగమైనద్విజావంతి వంటి రాగాలను కర్ణాటక సంగీతంలోకి తెచ్చినవారిలో తీర్థులవారిని మొదటివారుగానూ కొందరు చెప్పుకొస్తారు.కర్ణాటక సంగీతానికిబహుళ ప్రాచుర్యం తెచ్చిన తొలితరం వాగ్గేయకారులలో నారాయణ తీర్థుడి స్థానం విలక్షణమైంది.గీతం -వాద్యం- నృత్యం మూడింటిని సమప్రతిభతో వెలయించినపరమోత్తమ వాగ్గేయకారుడు.'పరమ భాగవతోత్తముడు'శ్రీ నారాయణతీర్థుడు పదహారణాల తెలుగువాడు.

వికసిత భారత్..సరైన బడ్జెట్

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్2025-2026 ఆర్థిక సం"రానికి రూ" 50.65 లక్షల కోట్ల అంచనాలతో లోకసభకు భారీ బడ్జెట్ ను సమర్పించారు. గతంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు భిన్నంగా 2047 నాటికి వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా ఆర్థిక వ్యవస్థలో సామాజిక న్యాయం' సమ్మిళితాభివృద్ధి' వృద్ధి అభివృద్ధిదిశగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రపంచ అనిశ్చితి నేపథ్యంలో నెమ్మదించిన ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక పునరుతేజాన్ని కలిగించ టానికి అనేక ప్రతిపాదనలు చేశారు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో అగ్రశ్రేణి స్థాయికి చేర్చ డానికి సమ్మిళిత సమగ్రాభివృద్ధి పై బడ్జెట్ దృష్టి పెట్టింది. సమాజంలో ప్రధానంగా నాలుగు వర్గాల సంక్షేమం పై బడ్జెట్ దృష్టి పెట్టింది. పేదలు 'మహిళలు' అన్నదాతలు యువత. వీరు పురోగమిస్తె దేశంపురోగమిస్తోంది .ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 10 వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను 10 యేళ్ల కాలంలో 5.వ స్థానానికి చేరుకునేందుకు కృషి జరిగిందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.సామాజిక స్థితితో సంబంధం లేకుండా అందరికీ సమాన అవకాశాలు' వనరులు అందాయని వనరుల కేటాయింపు కంటే ఎక్కువగా ఫలితాల సాధన పై దృష్టి పెట్టడం వల్ల గత10 ఏళ్ళ లో25 కోట్ల మంది పేదరికం నుండి విముక్తి లభించింది. రక్షణ రంగానికి సముచిత కేటాయింపులు రైతులకు 6 పథకాలు.దీర్ఘకాలిక వ్యాధులకు వినియోగించే కొన్ని ఔషధాలకు సుంకల మినహాయింపు. కొత్తగా 75 వేలమెడికల్ సీట్లు. కిసాన్ క్రెడిట్ కార్డ్ 'విద్యా రంగములో కృత్రిమ మేధ వినియోగం' బీమా రంగములో విదేశీ పెట్టుబడులు పరిమి తి పెంపు వృద్దులకు వచ్చే బాంక్ వడ్డీ పై పన్ను మినహాయింపు బ్యాటరీల ప్రోత్సాహం మున్నగు ప్రతిపాదనలు చేశారు.జి'డి'పీలో4'4 శాతంఆర్థిక లోటు పరిమితం అవుతుందని అంచనా.సాంకేతిక విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే బడ్జెట్ లక్ష్యమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.ఈ లక్ష్య సాధనకు ప్రజా భాగస్వామ్యం (జన్ భాగి దారి)సభ్కాసాత్ సబ్కాప్రయాస్స్ (అందరితో కలిసి అందరి కృషి)సబ్ కా వికాస్(అందరివికాసం)అవసరాన్ని గుర్తించారు. పౌరులకు విస్తృత అవకాశాలుకల్పించడం.మెరుగైన ఉపాధి అవకాశాలు. వృద్ధి రేటు పెరుగుదల' స్థిరమైన 'సూక్ష్మ ఆర్థిక వ్యవస్థ బలోపేతం ద్వారా బడ్జెట్ లక్ష్యాల సాధనకు కేటాయింపులు చేశారు.దీర్ఘకాలిక లక్ష్యాలైన ఆర్థిక సంఘటితత్వం ఉపాధి కల్పన వృద్ధిరేటును ఊత మిచ్చేందుకు వీలుగా డిమాండును పెంచేందుకు భిన్నమైన నిర్ణయాలు ప్రకటించారు.ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేసే చర్యలుకేంద్ర బడ్జెట్ ను స్థూలంగా పరిశీలిస్తే అంతర్జాతీయ పరిణామాలను తట్టుకొని మన ఆర్థిక వ్యవస్థ నిలబడేలా మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా నూతన ఆవిష్కరణలతో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే విధంగా గ్రామీణ వ్యవసాయదారులకు మేలుచేస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి స్వావలంబన దోహదపడే ప్రతిపాదనలు చేసింది. ఉన్నంతలో ఈబడ్జెట్ వ్యవసాయ రంగానికి భరోసా నిచ్చిందని చెప్పవచ్చు. గత 4ఏళ్లలో కనిష్ఠ స్థాయికి స్థూల దేశియోత్పత్తి (జిడిపి) 6.4 శాతం వృద్ధి రేటు మాత్రమే సాధిస్తుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. కానీ వాస్తవ పరిస్థితులు దానికి భిన్నంగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా మందగించిన ఆర్థిక వ్యవస్థలు భౌగోళిక 'రాజకీయ అనిశ్చితి పెరుగుతున్న ద్రవ్యోల్బణం ప్రజల వినియో స్థాయి' పడిపోవడం' నిరుద్యోగిత డాలర్ తో పోల్చుకుంటే రూపాయి విలువ క్షీణత వల్ల మన దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటుపై ప్రభావం పడింది. జి'డి'పి అంచనా కుదించబడినందున ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేసే విధానాలకు ఈ బడ్జెట్ ప్రాధాన్యత ఇచ్చింది.

వినియోగ రంగానికి పెద్దపీట

మౌలిక సదుపాయాల కల్పన' ఉద్యోగాల కల్పన' వ్యాపార సౌలభ్యత పెంచడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆర్థిక వ్యవస్థను పునర్నిర్వింప చేస్తుందని పన్నుల సంస్కరణలు ప్రోత్సాహకాలు ఆర్థిక అభివృద్ధికి కీలకంగా ఉన్నందున వాటిలో సంస్కరణలు ఉంటాయని జి'డి'పి పెరగాలంటే ప్రజల వినియోగం పెరగాలి .ప్రజల వినియోగం పెరగాలంటే చేతుల్లో డబ్బులు ఉండాలి.

జనరంజక పథకాలు బడ్జెట్

బడ్జెట్‌లో జనరంజక నిర్ణయాలు పథకాలు ప్రకటించలేదు. ద్రవ్యలోటు తగ్గింపుకు ప్రాధాన్యమిచ్చారు. మౌలిక వసతుల కల్పనకు 2024లో రూ"11.11 లక్షల కోట్లు కేటాయించగా 2025-2026 బడ్జెట్లో రూ"10.18 కోట్లు మాత్రమే కేటాయించారు. దాదాపు 93వేల కోట్లు ఖర్చు కాలేదు లోకసభ ఎన్నికల వల్ల ఖర్చు చేయకుండా మిగిలిపోయాయి.

మధ్య తరగతి బడ్జెట్

2025-26 బడ్జెట్ పేదలు యువత రైతులు మహిళలు పురోభివృద్ధి లక్ష్యంగా మధ్యతరగతి వర్గాలకు వరాలు అందించింది.

సంక్షేమం బడ్జెట్

వికసిత భారత దిశగా సంస్కరణలు కొనసాగిస్తూ సంక్షేమానికి పెద్దపీట వేసింది.వృద్ధిబి ఉపాధి కల్పన బి బడ్జెట్ సమ్మిళిత వృద్ధే లక్ష్యంగా ఉద్యోగాల సృష్టికి ప్రాధాన్యత ఇచ్చారు.గృహ నిర్మాణం పర్యాటకం పునరుత్పాదక ఇంధన వనరుల ప్రోత్సాహకాలు ప్రకటించారు. బడ్జెట్లో మహిళలు యువత స్వయంసహాయ బృందాల మహిళల సాధికారిత సాధనకు బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి. పరిశోధనలకు అవిష్కరణలకు అధిక నిధులు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయం అని ఆర్థిక వేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

మహిళా శిశు సంక్షేమం

మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖకు బడ్జెట్లో 2024 -25 ఆర్థిక సం" రూ" 23'182.98 కోట్లు ఇవ్వగా 2025- 2026 బడ్జెట్లో రూ" 26'889.69కోట్లు కేటాయించారు. సక్షమ్ అంగన్వాడి పోషణ్ 2.0కింద అత్యధికంగా రూపాయలు 21 '960 ఖర్చు చేస్తారు పౌష్టికార లోపాన్ని అధిగమించి చిన్నారుల సంరక్షణ బలోపేతం చేసేందుకు నిధులు వినియోగిస్తారు. పిల్లలకు పౌష్టికాహారం బడ్జెట్ 8కోట్ల మంది పిల్లలకు పౌష్టికాహారం అందించడానికి కోటిమంది గర్భిణులకు బాలింతలకు 20 లక్షల మంది కిషోర ప్రాయ బాలికలకు ఈ పథకం కింద ప్రయోజనం లభిస్తుంది. వెనుకబడిన(ప్రాంతాల్లో పోషకాహార పరంగా సహాయపడుతుంది. ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయమహా అభియాన్ కింద 120 కోట్లు కార్పస్ ఫండ్ గా కేటాయించారు.మిషన్ వాత్సల్య వాత్సల్య మిషన్ కురూ"1500 కోట్లు కేటాయించారు.అనాధ పిల్లలకు సంరక్షిత వాతవరణం కల్పించి వీరికి కుటుంబ ఆధారిత రక్షణ కల్పించడం. ధత్తును ప్రోత్సహించడం.

మహిళా సాధికారిత మిషన్ శక్తి

మహిళా సాధికారిక సాధన కొరకు మిషన్ శక్తి కిందరూ" 3'150 కోట్లకు పెంచారు. వన్ స్టాప్ కేంద్రాలు' నారి అదాతలు 'మహిళా సహాయ వాణులు 'మహిళా పోలీసు వాలంటీర్లకు రూ"628 కోట్లు కేటాయించారు .నిర్భయ నిది నిర్భయ నిధికి రూ"30 కోట్లు కేటాయించి మహిళల హక్కులకు భద్రతకు భరోసా ఇవ్వడం హర్షణీయం ఎస్సీ 'ఎస్టీ 'వర్గాలను వ్యాపార వేత్తలుగా మార్చడం దేశంలో తొలిసారిగా ఎస్టీ 'ఎస్టీ వర్గాలకు చెందిన మహిళలకు రుణ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ పథకం ద్వారా దేశంలోని 5 లక్షల మంది ఎస్సీ 'ఎస్టీ మహిళలు వ్యాపారవేత్తలుగా పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశం ఉంటుంది. రూ"2 కోట్ల చొప్పున రుణాలనుహ మంజూరు చేస్తారు. వీరి వ్యాపారాలకు కేంద్ర ప్రభుత్వమే ఆర్థికంగా భరోసానిస్తుంది.

మహిళల ఆరోగ్యం బడ్జెట్

మాతాశిశు సంరక్షణ కొరకు ఉన్న పథకాలను ఓ సమీకృత కార్యక్రమం కిందికి తీసుకు రావడం మెరుగైన పోషకాహార పంపిణీ ఆశా వర్కర్స్ అంగన్వాడీ కార్యకర్తలుహ సహాయకులను ఆయుష్మాన్ భారత్ కింద ఆరోగ్య.బీమా కల్పన చర్యలు జనాభాలో సగబాగం వున్న మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఆర్థిక సాధికారతకుఉపకరిస్తుంది.మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడే చర్య.విద్యారంగం బడ్జెట్ దేశంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ప్రపంచంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలుపాలన్న విద్య' వైద్య రంగాల్లో ఉన్నతప్రమణాలు నెలకొల్పాలంటే విద్య 'వైద్య రంగాలకు ఎక్కువ నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది. జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం దేశ జి'డి'పిలో కనీసం 6% కేటాయించాలి. కానీ గత దశాబ్ద కాలంగా 4'1 శాతం మాత్రమే కేటాయింపులు జరిగాయి .క్షేత్ర స్థాయిలో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించడానికి ఈ బడ్జెట్లో రాబోయే 5 ఏళ్లలో ప్రభుత్వ స్కూల్లో 50వేల అటల్ టింకరింగ్ ల్యాబ్లు ఏర్పాటు చేయడం హర్షణీయం. వచ్చే ఐదేళ్లలో అన్ని ప్రభుత్వ మాధ్యమిక' ప్రాథమిక పాఠశాలలకు బ్రాడ్ బాండ్ కనెక్షన్ ఇచ్చి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యారంగానికి చేరువ చేయడం .

జ్ఞాన భారత మిషన్ ఏర్పాటు ద్వారా ఐ'ఐ'టీ ఐ 'ఐ'ఎస్ అభ్యసించే విద్యార్థులకు 10వేల కోట్ల ఉపకార వేతనాలు ఇవ్వడం వల్ల ఉన్నత విద్యను ప్రోత్సహించేటువంటి చర్యగా పేర్కొనవచ్చు.

నూతన ఆవిష్కరణలు

నూతన ఆవిష్కరణల వల్ల సృజన నైపుణ్యం పెరిగి మానవ వనరుల అభివృద్ధికి దోహదపడే చర్యలుగా

పెర్కోవచ్చు .

వ్యవసాయం అనుబంధ రంగాలు బడ్జెట్

వ్యవసాయ రంగం సహకార రంగానికి ప్రాధాన్యత వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కొరకు వ్యవసాయ అనుబంధ రంగాలకు గత ఏడాదితో పోలిస్తే కేటాయింపులు పెరిగాయి. చేపల ఉత్పత్తి పాల ఉత్పాదకత' ఆహార శుద్ధి పరిశ్రమలు 'వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రైవేట్ 'పబ్లిక్ పెట్టుబడుల ఆహ్వానం నూనె గింజల ఉత్పత్తి 'ఉత్పాదకత పెంచడం వంట నూనెల్లో ఆత్మనిర్భరత సాధనకు వ్యూహాల రూపకల్పన వేరు శనగ' నువ్వులు 'ఆవాలు సోయా 'సన్ ఫ్లవర్ పంటల ప్రోత్సాహం .వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి రైతులకు ఇచ్చే కిసాన్ క్రెడిట్ లిమిట్ మూడు నుంచి ఐదు లక్షలకు పెంచడం పప్పు ధాన్యాల పంటలపై ప్రత్యేక దృష్టి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన వాణిజ్య పంట అయిన కాటన్ కోసం ప్రత్యేక బోర్డ్ ఏర్పాటు తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చర్యలు వ్యవసాయంగ అభివృద్ధికి దోహదపడతాయి. రైతాంగం ఉపయోగించే వ్యవసాయ పరికరాలపై జిఎస్టీ తగ్గించి రాయితీలు ఇస్తే రైతాంగానికి మరింత మేలు చేకూరుతుంది.

ఆరోగ్య సేవలు

ప్రభుత్వం ఆరోగ్య సేవలు అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. దేశవ్యాప్తంగా రాబోయేరోజుల్లో అన్ని జిల్లా కేంద్రాల్లో డేకేర్ క్యాన్సర్ సెంటర్ల ఏర్పాటు అభినందనీయం.బ్యాంకుల ఏర్పాటు ద్వారా విత్తనాల కొరతను అధిగమించడం. ఆహార సమస్యను పరిష్కరించడం ఆహార భద్రత కొరకు అధిక దిగుబడించేటువంటి వంగడాలను ఉత్పత్తి చేయడం వాతావరణ తట్టుకొని సస్యరక్షణ చర్యలు పప్పు దాన్యాల దిగుబడులు పెంచటానికి రూ" 1000కోట్లతో ప్రణాళిక చేపట్టడం. బీహార్లో మఖాన బోర్డ్ ఏర్పాటు. పత్తి దిగుబడి పెంచేందుకు ఐదేళ్ల ప్రణాళిక.దీర్ఘకాలిక దృష్టి తో రూపొందించిన బడ్జెట్ గుణాత్మక మార్పులతోభారత్ 2047 నాటికివికసిత భారత్ లక్ష్య సాధన దిశగా శీఘ్రతర వృద్ధితో అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగి అన్ని రంగా లలో గణనీయమైన అభివృద్ధి సంక్షేమం సాధించి ప్రపంచంలో తృతీయ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని ఆశిద్దాం .

నేదునూరి కనకయ్య

వృద్ధుల సంరక్షణ కోసం పటిష్ట ప్రణాళిక

భారతదేశంలో జనాభా పరివర్తన జరుగుతున్నందున, వృద్ధుల జనాభా 2025 అంతంనాటికి నాటికి మొత్తం జనాభాలో 12%కి పెరుగుతుందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ శతాబ్దంలో ఎప్పటికప్పుడు పెరుగుతున్న వృద్ధ జనాభా సామాజిక మరియు ఆర్థిక సవాళ్లను మరియు మరియు పలు సామాజిక కారణాల వలన ఆరోగ్య వ్యవస్థపై అపారమైన ఒత్తిడిని కలిగిస్తుంది.ప్రతి కుటుంబంలో తక్కువ మంది పిల్లలు, సాంప్రదాయకంగా భారతదేశంలో వృద్ధులను చూసుకుంటున్న మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడం, వేగవంతమైన పట్టణీకరణ మరియు అణు కుటుంబాల పెరుగుదల వంటి సామాజిక అంశాలు వైద్య మరియు సామాజిక-ఆర్థిక వృద్ధాప్య సమస్యలపై ఎక్కువ దృష్టి పెట్టాలని సామాజిక శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు .దేశం ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలలో వృద్ధులకు మెరుగైన సంరక్షణ ఒకటిగా గుర్తించబడింది. ఇందుకు కారణాలు అనేకం. ముఖ్యంగా వైద్య రంగంలో వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ లోపిస్తోంది. వైద్య విద్య పాఠ్యాంశాల్లో వృద్ధుల సంరక్షణ ప్రస్ఫుటంగా లేదు. అదేవిధంగా నర్సింగ్ మరియు ఇతర పారామెడికల్ సిబ్బందికి వృద్ధ రోగులకు సంరక్షణ అందించడంలో అధికారికంగా శిక్షణ లేదు. భారతదేశంలోని చాలా వైద్య పాఠశాలల్లో జెరియాట్రిక్స్‌లో ప్రత్యేక శిక్షణ లేదు. జెరియాట్రిక్స్ అనేది తక్కువ ప్రొఫైల్‌లో ఉన్న ప్రత్యేకత, ఇది అకాడెమియాలో కనిపించదు, చాలా తక్కువ మంది దీని పట్ల ఆసక్తి చూపిస్తున్నారు.దానితో వృద్ధులకు మెరుగైన ఆరోగ్య సేవలు అనేది ఒక మిథ్యగా మారింది.సమకాలీన సామాజిక, ఆర్థిక పరిస్థితులు వృద్ధులకు శాపంగా మారాయి. నేటి వృద్ధులు తమ కుటుంబ సభ్యుల అభివృద్ధి కోసం ఎన్నో త్యాగాలు చేసినవారే. అయినప్పటికీ కుటుంబంలో వారికి సముచిత స్థానం లభించకపోవడం బాధాకరం. ఊతకర్రల సాయంతో నడిచే వృద్ధులు వీధుల్లోకి నెట్టివేయబడి అనాథలుగా మిగిలిపోతున్నారు.2004లో వృద్ధుల సమస్యలపై స్పెయిన్‌లో 86 దేశాల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వృద్ధుల సంక్షేమం, సంరక్షణ కోసం 46 తీర్మానాలు ఆమోదించారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉదాసీనత వల్ల వృద్ధుల సమస్యను సామాజిక సంక్షేమ కోణంలో ఆలోచించకపోవడం శోచనీయం. దేశంలో ఇటీవల వృద్ధాశ్రమాల సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. వృద్ధాశ్రమాల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం మారుతున్న ప్రజల జీవనశైలి అని చెప్పవచ్చు. పూర్వం కుటుంబాలు ఉమ్మడి కుటుంబాలుగా ఉండేవి. అక్కడ పెద్దలను గౌరవించేవారు, వారి పిల్లలు, మనుమలను చూసుకునేవారు. పిల్లలు మంచి ఉద్యోగావకాశాల కోసం దూరమవుతారు. వృద్ధులు ఒంటరిగా, నిర్లక్ష్యానికి గురవుతున్నారు. దీనికి తోడు చాలా మంది యువకులు ఉద్యోగాల కోసం, తల్లిదండ్రులను వదిలి విదేశాలకు వలసవెళ్తున్నారు. దీని ఫలితంగా వృద్ధులకు సాంగత్యం, సంరక్షణ లభించే వృద్ధాశ్రమాలు పెరుగుతున్నాయి. అయితే వీటిలో కమర్షియల్ విధానాలే తప్ప వృద్ధాప్యంలో వృద్ధులకు కావలసిన ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు లభించడం లేదు.ఇటీవల భారత ప్రభుత్వం వృద్ధుల హక్కులను కాపాడే దిశగా గణనీయమైన పురోగతిని తీసుకుంది. 2007లో పార్లమెంటు తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం అని పిలవబడే ఒక బిల్లును ఆమోదించింది, ఇది తల్లిదండ్రులు లేదా సీనియర్ సిటిజన్‌లను పిల్లలు లేదా బంధువుల ద్వారా నిర్వహించడం తప్పనిసరి చేసింది. ఎవరైనా తమ తల్లిదండ్రుల పట్ల తమ బాధ్యతలను విస్మరిస్తే అది చట్టరీత్యా శిక్షార్హమవుతుందని ఒక శిక్షాస్పదమైన నిబంధనను కూడా అందులో చేర్చింది. అయితే ఈ చట్టం అమలులో విఫలమయినందున దేశంలో వృద్ధుల సంరక్షణ ఇంకా మిథ్యగానే మిగిలింది.చట్టాలు మరియు విధానాలు మనకు కుటుంబ విలువలను మరియు పెద్దల పట్ల గౌరవాన్ని నేర్పించలేవు. అందువల్ల, లేత వయస్సులో పెద్దల పట్ల గౌరవాన్ని పెంపొందించడంలో తల్లిదండ్రులకు ప్రధాన పాత్ర ఉంది. ప్రత్యేక కోర్సులు మరియు శిక్షణల ద్వారా వృద్ధాప్య సంరక్షణలో ఆరోగ్య నిపుణుల సామర్థ్యాన్ని పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించాలి మరియు సమాజంలోని వృద్ధులకు సామాజిక-ఆర్థిక మద్దతు విధానాలను అభివృద్ధి చేయాలి.

సి.హెచ్.ప్రతాప్

భీష

వేతన జీవులకు పన్ను తగ్గింపు అందుకే..

ఇటీవలి బడ్జెట్‌లో రూ.12 లక్షల దాకా ఆదాయం ఉన్న వేతన జీవులకు పూర్తిగా పన్ను మినహాయించడానికి కారణం.. వారంతా క్రమం తప్పకుండా పన్ను కడుతూ దేశానికి చేస్తున్న సేవను గౌరవించేందుకే మేం పన్ను మినహాయింపు ఇచ్చాం. 'గత మూడు నాలుగేళ్ల నుంచి మేం ట్యాక్స్ పేయర్స్‌తో మాట్లాడుతున్నాం. పన్ను చెల్లించే విషయంలో వారు ప్రభుత్వాన్ని పూర్తిగా నమ్ముతున్నారు. కొత్త ఆదాయపన్ను చట్టం మొత్తం పన్ను ప్రక్రియను సులభతరం చేస్తుంది. పాత పన్ను విధానంలో మినహాయింపులు కావాల్సిన వారి కోసం దానిని కూడా అందుబాటులోనే ఉంచాం.

- నిర్మలా సీతారామన్, కేంద్ర ఆర్థిక మంత్రి

ఈ రోజు.. దేశ చరిత్రలో నిలిచిపోతుంది!

1931 నుంచి ప్రతి పదేళ్లకు ఓసారి జనగణన చేపట్టారు. 2014 నుండి ఇప్పటివరకు జన గణన జరగలేదు. 2021 నుంచి ఇప్పటి వరకు కేంద్రం ఏ సర్వే చేయలేదు. బలహీన వర్గాలకు వారి హక్కులు ఇవ్వడం బీజేపీకి ఇష్టం లేదు. ఈ రోజు.. దేశ చరిత్రలో నిలిచిపోతుంది. త్వరలో టీసీ, ఎస్సీ, మైనారిటీలకు న్యాయం జరగనుంది. అన్ని రాష్ట్రాల్లో కుల గణన చేయాలని డిమాండ్ రానుంది. అందుకు ఈ రోజు మేం ప్రవేశపెట్టే డాక్యుమెంట్ రిఫరెన్స్ తీసుకోవాల్సి వస్తుంది. కుల గణన సర్వే డేటాను సంక్షేమ పథకాల విధానాల తయారీకి వాడతాం.

- రేవంత్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్‌లోనూ కుల గణన చేపట్టాలి!

రాష్ట్రంలో ఐదున్నర కోట్ల మంది జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలి. మనమెంతో మనకంతా అన్నట్లుగా.. జనాభా ప్రాతిపదికన వారికి న్యాయంగా రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాల్సి ఉంది. అందుకు ఏపీలోనూ కుల గణన సర్వే చేపట్టాలి. గత ప్రభుత్వం ఎన్నికల ముందు కుల గణన చేపట్టినా..మాజీ ముఖ్యమంత్రి ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారు. బీజేపీ డైరెక్షన్‌లోనే సర్వే రిపోర్టు బయటకు రాకుండ కుట్ర చేశారు. ఇప్పుడు అలా జరగొద్దు.

- వైఎస్ షర్మిల, ఏపీ పీసీసీ చీఫ్

epaper.dishadaily.com
facebook.com/dishatelugunews | twitter.com/dishatelugu | instagram.com/dishatelugu
బుధవారం, ఫిబ్రవరి 05, 2025
దిశ DISHA ..towards truth

కుల గణనతో దేశంలో పెను విస్ఫోటనం!

దశాబ్దాలుగా మేధావులు, రాజకీయ నాయకులు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్న సమగ్ర కుల గణనను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయ వంతం చేసింది. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు హామీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కృతకృత్యురాలవడం దేశంలోని వెనుక బడిన వర్గాలకు ఎంతో సంతోషాన్ని ఇచ్చే విషయం అనడంలో ఎంత మాత్రం సందేహం లేదు.

బిహార్ రాష్ట్రంలో నితీష్ కుమార్ ప్రభుత్వం కుల గణన చేసినా కోర్టు ఉత్తర్వులతో ప్రభుత్వ ఆదేశాలు అమలు కాక పోవడంతో దేశంలోని మెజారిటీ వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద మైనారిటీ వర్గాలు తీవ్ర నిరాశకు గురయినాయి. రాహుల్ గాంధీ స్వయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని నియంత్రిస్తూ కుల గణన విజయవంతం అయ్యేలా చూడటం ఈ వర్గాలను ఆనందంలో ముంచెత్తింది.

జన గణనలో కుల గణన అంటూ..

2022 సెప్టెంబర్ 20న మొదలైన రాహుల్ గాంధీ జోడో యాత్రలో భాగంగా అనేక చోట్ల చేసిన ప్రసంగాల్లో కుల గణన గురించి ప్రస్తావించారు. 90 సంవత్సరాల తర్వాత కుల గణన ద్వారా ఈ కులాల స్థితిగతులను సమగ్రంగా విశ్లేషించి వీరి అభ్యున్నతికి వివిధ ప్రణాళికలు తయారు చేసి దేశాన్ని అభ్యుదయ మార్గంలో నడపడానికి వీలు పడుతుందని ఆయన పదేపదే పేర్కొంటూ వచ్చారు. ప్రతిపక్ష పార్టీ నేత, ఇండియా కూటమి ఇచ్చిన వత్తాసుతో వెనుకబడిన వర్గాల నాయకులు బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి పెంచడంలో విజయవంతం కావడం ఇక్కడ గమనించదగ్గ విషయం. 2011లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడంలో బీజేపీ సహా ఎన్డీఏ పార్టీలు సఫలీకృతులయ్యారు. అప్పట్లోనే సోషల్ ఎకనామిక్ సర్వే చేసిన ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో.. అధికారం చేపట్టిన బీజేపీ, ఎన్డీఏ పార్టీలు కప్పదాట్లు వేస్తూ కుల గణనను దాచి తుంగలో తొక్కాయి. 2014 నుండి వివిధ వర్గాల నుండి వస్తున్న ఒత్తిడికి తలవంచి 2019 ఎన్నికల్లో సులువుగా గెలవడం కోసం జన గణనకు బడ్జెట్‌లో సుమారు 8700 కోట్లు కేటా యించి వెనుకడిన వర్గాలను జనగణనలో కుల గణన పేరిట బుజ్జగించి అధికారం చేజించుకున్నాయి.

కుల గణనపై నస్నమిరా అంటున్న ఎన్డీఏ

2020 జనవరిలో వచ్చిన కరోనా నేథ్యంలో ఈ అంశాన్ని విజయవంతంగా ఎన్డీఏ ప్రభుత్వం బుట్టదాఖలు చేసింది. అలాగే అనేక వంకలు చెప్పు కుంటూ 2024 ఎన్నికల నేపథ్యం లో జన గణన వాయిదా వేశామని, ఎన్నికల అనంతరం మొదలు పెడతామని వెనుకబడిన వర్గాల్లో ఆశలు రేకెత్తించింది. అగ్రవర్ణాల నాయకత్వం లోని బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఒత్తిడి నేపథ్యంలో దేశంలో ప్రతి 10 ఏళ్లకు తప్పక నిర్వహించవలసిన జన గణనను నిర్విరామంగా వాయిదా వేస్తుండటం శోచనీయం. 2021లో ముగించాల్సిన జన గణనను ఐదు ఏళ్లు గడిచినా చప్పుడు చేయడం లేదు. 146 కోట్ల భారత ప్రజల కోసం జన గణన మొదలు పెట్టక ఐక్యరాజ్యసమితి దృష్టిలో చులకన అవుతున్నాయి. దేశంలోని అన్ని వర్గాలూ ఎన్డీఏ తీరు చూసి నిశ్చేరపోతున్నారు.

రాష్ట్రంలో కుల గణన సర్వేసక్సెస్!

ఈ నేపథ్యంలో 2020 సెప్టెంబర్‌లో నేను స్వయంగా సుప్రీంకోర్టు తలుపు తట్టగా ఇదే ఎన్డీఏ ప్రభుత్వం 78 పేజీల తన అఫిడవిట్‌లో భారతదేశంలో జన గణన



కుల గణన అసాధ్యమని దాని వల్ల భారత దేశ సమగ్రత దెబ్బ తింటుందని చెప్పడం దేశంలోని మెజారిటీ వెనుకబడిన వర్గాలను ఆశ్చర్యపరిచింది. కేవలం వెనుకబడిన వర్గాలను వెంటాడుతున్న కుల పరమైన వెనుకబాటుతనాన్ని తెలుసు కోవడం తద్వారా నివారణ చర్యలు తీసుకునే పీలును కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకించడం దానిపై ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం షాక్ కలిగిస్తోంది. 2024 జనవరి నెలలో మళ్లీ రాహుల్ గాంధీ దేశంలోని అభ్యుదయ వర్గాలను ఉత్తేజపరిచిన నేపథ్యంలో, ఇండియా కూటమి గత సార్వత్రిక ఎన్నికల్లో దాదాపు ప్రభుత్వం ఏర్పాటుకు అతి చేరువకు చేరుకోవడం గొప్ప కీలక పరిణామం. జనవరి 12న ఢిల్లీలో భారత్ అభియాన్ నేతృత్వంలో జోడో న్యాయ యాత్ర సన్నాహక సమావేశంలో తెలంగాణ నుండి సభ్యుడిగా నేను పాల్గొని ఆ సమావేశంలో రాహుల్ గాంధీని కలిసి కులగణన అవసరంపై అభ్యర్థించాను. ఆయన క్షణాల్లో తెలంగాణ ముఖ్యమంత్రిని ఆదేశించడం, 2024 ఫిబ్రవరిలో శాసనసభ తీర్మానం చేయడం.. అన్నీ యుద్ధ ప్రాతిపదిక మీద జరిగి నేడు తెలంగాణ రాష్ట్రంలో కుల గణన సర్వే విజయవంతం కావడం, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించడం చకచకా జరిగిపోయాయి.

శాశ్వత పరిష్కారమే బెటర్!

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుపుతామని చెప్పడం అన్ని వర్గాల్లో ఆసక్తి కలిగించింది. కొన్ని పెట్టుబడిదారీ వర్గాల పత్రికలు రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ ఉందని పెచ్చరించాయి. కానీ కోటి ఆశలతో గెలిపించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమను పూర్తిగా సంతృప్తి పరుస్తుందని నమ్మకంతో తెలంగాణలోని వెనుకబడిన వర్గాలు ఆశతో ఎదురుచూస్తున్నాయి. 42 శాతం రిజర్వేషన్స్‌కి కేంద్ర అనుమతి అవసరం లేదు. రానున్న కొద్ది రోజుల్లో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికితే అందరూ ఊపిరి తీసుకుంటారనడంలో ఏమాత్రం సందేహం లేదు.

ఆళ్ల రామకృష్ణ
విశ్రాంత చీఫ్ ఇంజనీర్
99669 44244

ఆగని పరువు హత్యలు... ఏం సాధిస్తున్నట్టు?

రోజు రోజుకు టెక్నాలజీ పెరుగుతున్నా.. ఇంకా మన దేశంలో పరువు హత్యలు ఆగడం లేదు. ఏదో ఒక రాష్ట్రంలో తరచూ పరువు హత్యలు జరుగుతూనే ఉన్నాయి. తమ కూతుళ్లు తక్కువ కులం అబ్బాయిని ప్రేమించి, పెళ్లి చేసుకుని తమ పరువు తీశారనే కోపంతో కొందరు తల్లిదండ్రులు ఊహించని దారుణాలకు పాల్పడుతున్నారు. ప్రేమ పెళ్లి చేసుకున్న కూతురు క్షేమం కోరుకోకుండా.. పక్కా ప్లాన్ ప్రకారం ఏకంగా అల్లుళ్లను క్రూరంగా చంపేస్తున్నారు.

వాస్తవానికి పరువు హత్యలు మన దేశంలో కొత్తేమీ కాదు. ప్రతీ హత్యా ఓ సంచలనమే. పరువు, ప్రతిష్ట అనే మాయలో పడి కన్నబిడ్డల్నే చిదిమేస్తున్న తండ్రులున్నారు. అల్లుళ్లను హతమారుస్తున్న మామలున్నారు. పేగు తెంచుకు పుట్టిన బిడ్డ అన్న ఆలోచన లేకుండా తల్లులే బిడ్డల గొంతు నులిమి చంపేస్తున్నారు. ఆరు నెలల క్రితం ఓ అమ్మాయిని కులాంతర వివాహం చేసుకున్నందుకు 2025 జనవరి 26న సూర్యాపేటలో వడ్లకొండ కృష్ణ (30) అనే యువకుడిని దారుణంగా చంపేశారు. కృష్ణ భార్య భార్గవి కుటుంబ సభ్యులు హత్య చేసి, కటకటాలు లెక్కిస్తున్నారు. ఈ పరువు హత్యతో వారు ఏం సాధించినట్టు..? తరాలు మారుతున్నా కులం, మతం పేరుతో జరుగుతున్న హత్యలు ఇప్పటికీ ఆగడం లేదు. కులం మారి పెండ్లిళ్లు చేసుకుంటే అయిపోళ్లే బొందవెడుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా కొంతమందిలో ఇసుమంతైనా మార్పు రావడం లేదు. మనిషి ప్రాణం తీసేస్తే పరువు తిరిగొస్తుందా..? ఇప్పుడు తమ భర్తలను పొగొట్టుకున్న యువతుల పరిస్థితి ఏంటి..? ఎవరైనా ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి ఇక లేడన్న నిజాన్ని వాళ్లు ఎలా జీర్ణించుకోగలరు..?

జైలుకెళితే పరువు మిగులుతుందా?

భారతీయ సమాజంలో ఇప్పటికీ కులాంతర, మతాంతర వివాహాల పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతుండడం బాధాకరం. ఇప్పటికే మన దేశంలో వందల సంఖ్యలో పరువు హత్యలు జరిగాయి. వెలుగులోకి రాని సంఘటనలు ఎన్నో ఉన్నాయి. దేశంలో అక్షరాస్యత, విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి. కానీ, కుల, మత దురభిమానాలు తగ్గడం లేదు. పరువు హత్యలపై ఇప్పటికే ఎన్నో సినిమాలు వచ్చాయి. అయినా కొందరు తల్లిదండ్రులు, సోదరులు మారడం లేదు. క్షణికావేశంలో కొంతమంది తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాలు వారినే బలిపశువులను చేస్తున్నాయి. ఇతర కులం వారిని పెళ్లి చేసుకున్నారనో, తక్కువ కులం వారిని పెళ్లి చేసుకున్నారనో లేదా వారిని ప్రేమించారని తెలిసినా, వారిని వదలడం లేదు. కన్న కూతురు, కొడుకులను కూడా హతమారుస్తున్నారు కొందరు తల్లిదండ్రులు. మరికొందరు కులం గురించి పట్టించుకోకున్నా ఆస్తులు, అంతస్తులు, ఆర్థిక పరమైన తేడాలను గమనిస్తున్నారు. అంతేకాదు ప్రాంతీయ వివక్షలను కూడా చూడటం ఆందోళనకరం. కొందరు తల్లిదండ్రులు ఇలాంటి దారుణాలకు పాల్పడి జైలు పాలవ్వడం ఒక ఎత్తు అయితే.. జైలుకు వెళ్లి వచ్చినా కూడా తమ తీరును మార్చుకోకపోవడం మరింత విచారకరం.

ద్వేషించడాన్నే ప్రేమిస్తున్న కులం

రెండు వేల సంవత్సరాలకు పైగా మన సమాజాన్ని అంధకారం, అజ్ఞానంలో ఉంచటంలో కుల వ్యవస్థ పాత్ర చాలా ఉంది. శ్రమ చేసే వారికి చదువు లేకుండా చేసింది కులమే. మనుషుల మధ్య ఐక్యత, సాన్నిహిత్యం లేకుండా చేస్తోంది కులమే. ప్రేమించడాన్ని సహించదు సరికదా ద్వేషించడాన్నే ప్రేమిస్తుంది. ఉన్నత చదువులు చదివి, విదేశాల్లో పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసే వారు తిరిగి మన దేశానికొచ్చి తన కులమెక్కడుందో వెతుక్కొని, సొంత కులంలోనే పెండ్లి చేసుకుంటున్నారంటే కులమెంతగా ప్రభావం చూపుతుందో అర్థమవుతోంది. ఎవరైనా కులాంతర వివాహాలు చేస్తున్నా, ప్రోత్సహిస్తున్నా వారిని ధర్మం తప్పినట్లు కుల సమాజం చూస్తోంది. హంతకులుగా మారుతున్న రక్త సంబంధికులు తాము చేసింది తప్పని అనుకోవడం లేదు. కుల ధర్మాన్ని కాపాడటానికే ఈ పని చేశామని గొప్పగా భావిస్తున్నారు కొందరు.

కులం కొందరికి వరం.. ఎందరికో శాపం

కులాల కుంపట్లు పోయే వరకూ ఈ తరహా ఘటనలు తరచూ జరుగుతూనే ఉంటాయి. ఇప్పటికే కులాంతర వివాహం చేసుకున్న వారికి కేంద్రం నగదు అందిస్తూ ప్రోత్సహిస్తోంది. అయినా సమాజంలో మార్పు రావడం లేదు. ముఖ్యంగా మన సమాజాన్ని పట్టి పీడిస్తున్న భయంకరమైన జబ్బు కుల వ్యవస్థే. కుల ప్రభావం లేని రంగం లేదంటే అతిశయోక్తి కాదు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లవుతున్నా ఇప్పటికీ దాదాపు 30 కోట్ల మంది అంటరానితనం, కుల వివక్షతో అణచివేయబడుతున్నారని గణాంకాలే చెబుతున్నాయి. మన దేశంలో కులం కొందరికి వరమైతే, ఎందరికో శాపంగా మారుతోంది. కులాల చిచ్చుతో రగులుతున్న మన సమాజానికి శస్త్ర చికిత్స తక్షణ అవసరం. ఆ రోజు రావాలంటే ప్రజల్లో సామాజిక చైతన్యం రావాలి. కుల రహిత సమాజం ఆవిర్భవించాలి.

- ఉపేందర్ పెండెం
91607 62682

రాజకీయ ఒత్తిళ్లతోనే కేసులు



ప్రభుత్వాలు మారినప్పుడల్లా గెలిచిన రాజకీయ నాయకులు తమకు వ్యతిరేకంగా ఉన్న ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలపై కేసులు నమోదు చేయిస్తూ వారి కుటుంబాలను రోడ్డున పడేస్తుంటారు. ఏదైనా రాజకీయ సభ జరిగితే అందులో ప్రజాప్రతినిధి రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం దానికి కార్యకర్తలు జేజేలు కొట్టడంతో గొడవలకు దారి తీయడం వంటివి ఈ మధ్య కాలంలో చాలా పెరిగిపోతున్నాయి. అందులో జరిగిన సంఘటనలో కేసులలో ఇరుక్కుని కార్యకర్తలు ఆర్థికంగా చితికి పోతున్నారు. వారు నమ్ముకున్న పార్టీ, నాయకుల కోసం ఎంతకైనా తెగించి కటకటాల పాలవుతున్నారు. అలాంటి కార్యకర్తల ఆలోచనలు మారాలి.

గొడవలతో కార్యకర్తలకు తీవ్ర నష్టం..

పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడి బ్యానర్లు కట్టి ఇంటింటా ప్రచారాలు చేసి కుటుంబాన్ని కొద్ది రోజులు దూరం పెట్టి తిండి తిప్పలు మాని తాను నమ్ముకున్న నాయకుడిని గెలిపించాలని తపనతో చాలామంది కార్యకర్తలు పని చేస్తున్నారు. అలాంటి కార్యకర్తను జాగ్రత్తగా చూసుకోవాల్సిన నాయకులు రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తూ గొడవలకు దారి తీసేలా ప్రోత్సహిస్తున్నారు.. ఆ గొడవలలో ఆ నాయకులు పాల్గొనకుండా కార్యకర్తలను ముందుకు వదిలి ఆ నాయకుడు అక్కడి నుండి వెళ్లిపోతున్నారు. కార్యకర్తలు గాయాల పాలవ్వడం, వారిపై కేసులు నమోదు అవ్వడం మనం చూస్తూ వస్తున్నాం. కార్యకర్తపై కేసు నమోదై జైలు పాలైతే తన కుటుంబాన్ని ఎవరు పోషించాలి? కుటుంబ సభ్యుల మనోవేదనను పార్టీల కార్యకర్తలు ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి.

ప్రజాప్రతినిధులు అందరూ ఒకటే..

కార్యకర్తలు తెలుసుకోవాల్సింది తెర వెనకాల ప్రజాప్రతినిధులు అందరూ ఒకటేనని. ఎక్కడైన కలిస్తే వారు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకోవడం జరుగుతూనే ఉంది. సామాన్య కార్యకర్తలు ఆ సన్నివేశాన్ని ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదు అనేది అంతుచిక్కని ప్రశ్న. వారు ఒకరికొకరు గౌరవించుకుంటూ తమపై కేసులు బుక్ అవుతున్నా కనీసం పట్టించుకోవడం లేదని కొందరు కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా వారి బాధను వెళ్లబుచ్చుకుంటున్నారు. అలా కేసుల పాలవుతున్న కార్యకర్తలు దాదాపు 5 లేదా 6 సంవత్సరాలు ఆ కేసును ఎదుర్కోవాల్సి ఉంటుంది. కిందిస్థాయి కార్యకర్తలలో ఒక వైరాన్ని నెలకొల్పుతున్నారనేది నమ్మలేని నిజం.. అందుకే ఇప్పటికైనా ప్రజా ప్రతినిధుల లాగా పార్టీకి చెందిన కార్యకర్తలు ఎలాంటి గొడవలకు పోకుండా ఉండాలి.

కేసు భర్చు పార్టీ భరించాలి!

పార్టీ మనుగడ కోసం నాయకుని ఎదుగుదల కోసం పోరాడే కార్యకర్తపై అనివార్య కారణాలతో పార్టీ సమావేశంలో గానీ, అధికారిక సమావేశంలో గాని గొడవలు జరిగి కేసులు పాలవుతే ఆ పార్టీ ఆ కేసుకు అయ్యే డబ్బులను మొత్తాన్ని కట్టాలి. ఆ పార్టీల తరఫున ఉండే లాయర్లతో కేసులు వాదించేలా చర్యలు చేపట్టాలి. రాజకీయ పార్టీలకు ఆదాయ మనరులు పుష్కలంగానే ఉన్నప్పటికీ, కేసులు అయితే మాత్రం ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా ఆ భర్చును భరించడానికి ముందుకు రావడం లేదు. ఎలక్షన్ల కోసం కోట్లు భర్చు చేసే రాజకీయ పార్టీలు సొంత పార్టీ కార్యకర్త నాయకుడు కోసం పార్టీ కోసం కేసుల పాలవుతుంటే వారిని రక్షించడంలో మొండి చేయి చూపుతున్నారు. సామాన్య కార్యకర్తలకు రోజూ పని చేస్తే గాని కుటుంబం గడవదు అలాంటి వారిపై అనువార్య కారణాలతో కేసులు అయితే ఆర్థికంగా ఇంకా వారి కుటుంబం చితికి పోతుంది. ఇప్పటికైనా పార్టీల కోసం కార్యకర్తలపై కేసులు అయితే వాటికి అయ్యే భర్చుతో పాటు కార్యకర్త కుటుంబానికి ప్రతి నెలనెలకూ సరిపడా నిత్యావసర వస్తువులను కూడా ఆ పార్టీలు ఇవ్వాలి. అలా పార్టీలు ఇవ్వకపోతే.. కార్యకర్తలు ఎలాంటి గొడవలకు పోకుండా వెనుదిరగాలి.

సింగిరెడ్డి అశోక్
76618 01107

సామాజిక సంక్షేమానికి తగ్గిన కేటాయింపులు

ఇటీవల కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో పేదరిక నిర్మూలన, రైతులు, మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు ప్రకటించారు. కానీ వాస్తవ స్థితి అందుకు విరుద్ధంగా ఉంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో, కొవిడ్-19 ప్రభావంతో సామాజిక రంగానికి భారీగా 30% వ్యయం కేటాయించబడగా, జీడీపీలో 5.3% వాటా ఉండేది. కానీ, కొవిడ్ ప్రభావం తగ్గిన తర్వాత ఈ వాటాలు క్రమంగా తగ్గుముఖం పట్టి 2023-24 నాటికి స్థిరంగా కొనసాగుతున్నాయి. 2025-26 బడ్జెట్ ప్రకారం, సామాజిక రంగం వ్యయం ప్రభుత్వ మొత్తం ఖర్చులో 19%గా ఉందగా, జీడీపీలో ఇది 2.6% మాత్రమే ఉంది. ఇది ప్రపంచ స్థాయిలో సామాజిక రంగ ఖర్చు తక్కువగా ఉన్న దేశాల జాబితాలో మన స్థితిని ప్రతిబింబిస్తుంది.

కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ప్రవేశపెట్టే యూనియన్ బడ్జెట్, దేశ పౌరుల జీవితాలను ప్రత్యక్షంగా ప్రభావితం చేసే కీలక ఆర్థిక పత్రం. బడ్జెట్‌లోని ప్రతి నిర్ణయం – ఉపాధి హామీ చట్టం, ఆహార భద్రతా చట్టం, సామాజిక భద్రతా పెన్షన్లు మొదలైన వాటికి కేటాయించే నిధులు – ప్రజల దైనందిన జీవితాలపై గణనీయమైన ప్రభావం చూపుతాయి. ప్రజలు బడ్జెట్‌ను అర్థం చేసుకోవడం ద్వారా ప్రభుత్వ ఖర్చులో పారదర్శకతను పరిశీలించి, తమ హక్కులను కాపాడుకోగలరు.

ఉపాధి హామీ పథకం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేదరిక నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తోంది. అయితే, యూనియన్ బడ్జెట్‌లో గత సంవత్సరంలో కేటాయించిన ₹86,000 కోట్లను పెంచలేదు. జీడీపీలో భాగంగా చూస్తే, గత ఆర్థిక సంవత్సరంలో ఇది 0.26% ఉండగా, ఈసారి 0.24%కి తగ్గిపోయింది, ఇది గత ఐదేళ్లలో అతి తక్కువ స్థాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన నిధులు ఇప్పటికే పూర్తిగా ఖర్చయ్యాయి, అయినప్పటికీ అదనపు కేటాయింపులు చేయలేదు. జనవరి 27 నాటికి ఉన్న డేటా ప్రకారం, ఉపాధి హామీ బకాయిలు రూ.11,423 కోట్లకు చేరుకున్నాయి. ఇంకా ఆర్థిక సంవత్సరం ముగియడానికి రెండు నెలలు మిగిలి ఉండటంతో, ఈ బకాయిలు మరింత పెరిగే అవకాశం ఉంది. 2025-26 కోసం కేటాయించిన రూ.86,000 కోట్లలో దాదాపు 15-20%ను 2024-25 బకాయిలు తీర్చడానికే వినియోగించాల్సి ఉంటుంది. దీంతో 2025-26కి అందుబాటులో ఉండే నికర కేటాయింపు రూ.70,000 కోట్లకు పరిమితం కావచ్చు. ఈ తక్కువ బడ్జెట్ ఉపాధి హక్కుకు ఆటంకం ఏర్పడటమే కాకుండా, పని డిమాండ్‌ను కూడా దెబ్బతీస్తుంది. ఇది వేతన చెల్లింపుల్లో ఆలస్యానికి దారితీసి, గ్రామీణ కార్మికుల ఆర్థిక పరిస్థితిని మరింత కష్టతరం చేస్తుంది.

ఆహార భద్రతా చట్టం

2021లో జరగాల్సిన జన గణన జరగకపోవడంతో, ఆహార భద్రతా చట్టం అమలు నుండి దేశవ్యాప్తంగా దాదాపు 10 కోట్ల మంది దూరమయ్యారని 'రైట్ టు ఫుడ్ క్యాంపెయిన్' అంచనా వేసింది. ఈ నేపథ్యంలో, ఆహార భద్రతా చట్టం కేటాయింపులు పెంచాలని పౌర సమాజం నిరంతరం డిమాండ్ చేస్తూ వస్తోంది. అయితే, ప్రభుత్వం పెంచకపోవడం దురదృష్టకరం.

పీఎం జన్‌మన్ పథకం

అత్యంత వెనుకబడి ఉన్న ఆదిమ గిరిజన సముదాయాల కోసం కేంద్ర ప్రభుత్వం 2023 నవంబరులో 'పీఎం జన్‌మన్' పథకం ప్రకటించినప్పుడు, వారి జనాభా 28 లక్షలుగా అంచనా వేసింది. అయితే, 2024 జూలై నాటికి ఈ సంఖ్య 44.71 లక్షలకు పెరిగింది. అందువల్ల, ఈ బడ్జెట్‌లో ఆ మేరకు పథకం కేటాయింపులు పెరుగుతాయని ఆశించారు. కానీ, ఊహించిన విధంగా కేటాయింపుల్లో మార్పు జరగలేదు. 2025-26 కేటాయింపు గత సంవత్సరంతో పోల్చితే రెట్టింపు అయినట్లు కనిపించినా, పథకం ప్రకటించినప్పుడు కేటాయించిన రూ.24,000 కోట్లకు లోబడే కేటాయింపు జరిగింది.

సామాజిక భద్రతా పెన్షన్లు

కేంద్ర బడ్జెట్‌లో సామాజిక భద్రత పెన్షన్లకు కేటాయించిన నిధులు గత ఏడాదితో పోలిస్తే పెరగకపోవడం నిరాశాజనకంగా ఉంది. దేశం మొత్తానికి కేవలం రూ.9,600 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది ఆంధ్రప్రదేశ్ పెన్షన్ బడ్జెట్‌లో మూడవ వంతు కంటే, అలాగే తెలంగాణ బడ్జెట్ కంటే కూడా తక్కువ. సామాజిక భద్రత పెన్షన్లకు మరింత నిధులు కేటాయించాల్సిన అవసరం స్పష్టంగా ఉన్నా, కేంద్ర ప్రభుత్వం దీనిపై నిర్లక్ష్యం చూపడం బాధాకరం.

బడ్జెట్‌లో మెరుగైన అంశాలివి

ఐతే ఈ బడ్జెట్‌లో సంక్షేమానికి సంబంధించి చెప్పుకోదగిన అంశాలు లేకపోలేదు. గిగ్ వర్కర్లను ఇప్పుడు పీఎం జన ఆరోగ్య యోజన పరిధిలోకి తీసుకువచ్చారు. దానివలన దాదాపు 1 కోటి మంది కార్మికులు ప్రయోజనం పొందనున్నారు. అలాగే, స్టార్టప్‌లకు, మొదటిసారి వ్యాపారాన్ని ప్రారంభిస్తున్న వారికి మద్దతుగా రూ.10,000 కోట్ల నిధిని ఏర్పాటు చేశారు. దానివలన స్వయం ఉపాధి కోరుకున్న వారికి మంచి వార్త. మొత్తంగా చూస్తే, ఈ బడ్జెట్‌లో కొన్ని సానుకూల మార్పులున్నప్పటికీ, ప్రాథమిక సంక్షేమ రంగాలకు అవసరమైన ప్రాధాన్యత లభించలేదు. ముఖ్యంగా ఉపాధి హామీ, ఆహార భద్రత, సామాజిక భద్రతా పెన్షన్ రంగాల్లో తగిన నిధుల కొరత గ్రామీణ పేద ప్రజల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. భవిష్యత్తులో మరింత సమతుల్యమైన బడ్జెట్ రూపకల్పన కోసం ప్రభుత్వ ఖర్చులను పారదర్శకంగా సమీక్షించడం, ప్రజా ఒత్తిడిని పెంచడం అవసరం.

చక్రధర్ బుద్ధ
సీనియర్ పరిశోధకులు
92465 22344

ఈనాడు

వ్యవస్థాపక సామర్థ్యాలకు పదును

యువతరంలో నైపుణ్యాలను పెంపొందిస్తే, వారి శక్తియుక్తులను సరైన దిశలోకి మళ్లిస్తే, సొంతకాళ్లపై విజయ శిఖరాలను అధిరోహించాలన్న స్ఫూర్తిని వారిలో ప్రేరేపిస్తే- వాటి ఫలితాలు ఎలా ఉంటాయి? ఆ విధంగా ప్రణాళికాబద్ధంగా దిశానిర్దేశం చేయగలిగితే- నవతరంలో సృజనాత్మక సామర్థ్యాలు రెక్కలల్లార్చుకుంటాయి. అవకాశాలను ఒడిసిపట్టుకోగలిగే లాఘవం, వ్యవస్థాపకులుగా ముందడుగు వేయగలిగే ధైర్యం, ప్రతికూలతలను అధిగమించి ఎంచుకున్న రంగంలో రాణించగల సంకల్పబలం భావితరానికి సహజాభరణాలవుతాయి. అలాంటి యువతీ యువకులే వినూత్న వ్యాపారాలూ ప్రజావసరాలను వేగంగా సమర్థంగా తీర్చగలిగిన డిజిటల్ వేదికలతో దేశార్థిక వ్యవస్థకు వెలుగులద్దగలరు. అందుకే నాయకులను ఉద్దేశించి ప్రఖ్యాత అమెరికన్ రచయిత జిగ్ జిగ్లర్ ఇలా చెప్పేవారు- 'మీరు వ్యాపార సామ్రాజ్యాలను నిర్మించలేరు. కానీ, వ్యక్తులను యోగ్యులుగా తీర్చిదిద్దగలరు. అలా మీరు సానపట్టినవారు వ్యాపారాలను శరవేగంగా విస్తరించగలరు'! ఇదే ఆలోచనతో 'స్టార్టప్ ఇండియా' కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం- భారతావని ప్రగతికి సరికొత్త చోదకశక్తులను సిద్ధం చేస్తోంది!

స్టార్టప్ ఏర్పాటుకు కావాల్సిందల్లా సృజనశీలతే. విలక్షణ వ్యాపార నమూనాలతో వినియోగదారులను ఆకట్టుకునే సత్తువ ఉంటే చాలు, చేయూతనందించడానికి పెట్టుబడిదారులే ఆసక్తి చూపుతారు. అలా వెంచర్ క్యాపిటలిస్టు(వీసీ)ల నుంచి భారతీయ అంకుర సంస్థల్లోకి వరసగా కొన్నేళ్ల పాటు పోటెత్తిన పెట్టుబడుల ప్రవాహం 2023లో నెమ్మదించింది. 'గ్లోబల్‌డేటా' సంస్థ నివేదిక ప్రకారం, ఆ సంవత్సరం మన స్టార్టప్‌లు 'వీసీ'ల నుంచి 790 కోట్ల డాలర్లే సమీకరించగలిగాయి. నిరుడు పరిస్థితులు కాస్త మెరుగుపడి 1130 కోట్ల డాలర్లు వచ్చాయి. విదేశీ మదుపరులపై ఎక్కువగా ఆధారపడే అగత్యాన్ని అంకుర సంస్థలకు తప్పించడానికి, వాటికి దేశీయంగానే పెట్టుబడులను సమకూర్చడానికి కేంద్రం తాజా బడ్జెట్‌లో 'ఫండ్ ఆఫ్ ఫండ్స్' (ఎఫ్‌వోఎఫ్) పథకాన్ని ప్రకటించింది. దానికి రూ.10వేల కోట్లను కేటాయించింది. 'ఎఫ్‌వోఎఫ్' వల్ల వచ్చే అయిదేళ్లలో అయిదు వందల అంకుర సంస్థలు లాభపడతాయంటున్నారు. ముఖ్యంగా పెట్టుబడుల సమీకరణలో ఇబ్బంది పడుతున్న స్వచ్ఛ ఇంధన, కృత్రిమమేధ, డీప్‌టెక్, స్పేస్‌టెక్ స్టార్టప్‌లకు ఇది ఆలంబన కాగలదనే విశ్లేషణలు వెల్లువెత్తుతున్నాయిప్పుడు!

సీడ్ ఫండ్, క్రెడిట్ గ్యారెంటీ పథకాలు, పన్ను మినహాయింపులు వంటివి దేశీయంగా స్టార్టప్ సంస్కృతి వేళ్లనుకోవడానికి కారణమయ్యాయి. 2016లో 306కే పరిమితమైన అంకుర సంస్థలు నేడు 1.61 లక్షలకు పైబడ్డాయి. అవి ప్రత్యక్షంగా 17లక్షలకు పైగా ఉద్యోగాలను సృష్టించాయి. 2023లో జీడీపీలో 1.6శాతం వాటా కలిగిన స్టార్టప్‌లు 2030 నాటికి అంతకు 3.5రెట్ల సంపదను సమకూర్చగలవని ఇటీవలే ఓ నివేదిక అంచనా వేసింది. అయితే, అంకుర సంస్థలు నిలదొక్కుకునేలా చూడటంలో ఇంక్యుబేటర్లు కీలకమైనవి. యూకే, అమెరికా, చైనాల్లో అలాంటివి ప్రతి పది లక్షల జనాభాకు ఎనిమిది నుంచి పది వరకు ఉంటే- ఇండియాలో సగటున 0.8 ఇంక్యుబేటర్లే పనిచేస్తున్నాయి. వాటి సంఖ్య పెంపు, కళాశాలల్లోనూ అలాంటి కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వాలు కృషి చేయాలి. సామాజిక, ప్రాంతీయ అంతరాలకు అతీతంగా ప్రోత్సాహక వాతావరణాన్ని కల్పిస్తే- దేశీయంగా ఏటా బయటికొస్తున్న 15 లక్షల మంది ఇంజినీరింగ్ పట్టభద్రుల్లో ఎంతోమంది వ్యవస్థాపకులుగా తమనుతాము నిరూపించుకోగలరు. చైనా స్టార్టప్ డీప్‌సీక్ అంతర్జాతీయంగా సృష్టించిన సంచలనం లాంటి వాటికి అప్పుడు యువభారతమూ వేదికవుతుంది!



మన సమాజంలో బాధలు, విషాదాలు అనేకం ఉన్నాయి. కళాకారులెవరూ వాటి ప్రభావానికి గురి కాకుండా ఉండలేరు. నేనేదైనా కళాసృష్టి చేస్తే దానికి ప్రేరణ సమాజం నుంచే వస్తుంది.

– అమర్‌నాథ్ సెహగల్
ప్రఖ్యాత శిల్పి, చిత్రకారులు

బలహీనతలు

బలాలు ఉన్నట్లే ఎంతటి పేరు ప్రఖ్యాతులున్న మనిషికైనా బలహీనతలూ కొన్ని ఉంటాయి. అవి అతడికి పరీక్ష పెడుతుంటాయి. ఏదో ఒక సందర్భంలో ఇతరులకు పట్టిస్తుంటాయి. వారు ఆ బలహీనతలతో ఆడుకుంటారు. బలహీనతల కారణంగానే మనిషి మరొకరికి లొంగిపోతాడు. వాటివల్ల గతంలో సామ్రాజ్యాలే కూలిపోయాయి.

ఒకరికి తిండి బలహీనత. మరొకరికి నిద్ర, ఇంకొకరికి శారీరక సుఖం... ఇలా ఎన్నో బలహీనతలు మనిషిని నిర్వీర్యం చేస్తూ ఉంటాయి. ఈ బలహీనతలు ఎందుకు కలుగుతాయి? ఇవి పుట్టుకతోనే ఉంటాయా? మధ్యలో వస్తాయా? అంటే కొన్ని పుట్టుకతో ఉంటే మరి కొన్ని వయసు పెరుగుతున్నకొద్దీ వస్తాయి. ప్రపంచాన్ని చూసి ఆశ, వ్యామోహాలు పెంచుకుని, వాటి వెంట పరుగులు తీయడం వల్ల బలహీనతలు ఏర్పడతాయి. దుర్యోధనుడికి రాజ్యమంతా తానే ఏలాలన్నది బలహీనత అయితే రావణాసురుడు పరస్త్రీని అపహరించి అంతమయ్యాడు.

మాయా ప్రపంచం బలహీనతల పుట్ట. మనిషి బలంగా నిలబడితే తప్ప జీవితం సాగించలేడు. అవి మంచివాళ్లనే కాదు. జ్ఞానులను కూడా పడగొడతాయి. మన బలహీనతల్ని మనం గుర్తించాలి. పిల్లలు మిఠాయి వెంట పడుతున్నట్లు, మనం కూడా కొన్ని అలవాట్ల వెంటపడి బలహీనులమై పోతాం. మనోనిబ్బరం అధికంగా ఉన్నవాళ్లు బలహీనతలను అధిగమిస్తారు. జ్ఞానశక్తి ఉన్నవాళ్లు మనోబలాన్ని పెంచుకొని తమ లోపాలను సరిచేసుకుంటారు. బలహీనతలను మొగ్గలోనే తుంచకపోతే అవి అలవాట్లుగా మారి జీవితాన్ని నాశనం చేస్తాయి. కొంతమంది ఎవరినైనా తమ దార్లోకి తెచ్చుకోవాలంటే, వాళ్ల బలహీనతను పట్టుకుని, తదనుగుణంగా వ్యవహరిస్తారు. తమ పనిని సులువు చేసుకుంటారు. అందుకే మన లోపాలను ఇతరులకు తెలియనివ్వకూడదంటారు.

అంతర్యామి

మాయా రక్కసి కొమ్ములే బలహీనతలు. అవి మనుషులను పొడిచి పొడిచి చంపేస్తాయి. బలహీనతలను దాటిరావడానికి బలం కావాలి. ధైర్యం కావాలి. దైవశక్తి కావాలి. నిజమైన పరిపూర్ణుడైన మనిషిగా బతకాలంటే బలహీనతలు ఉండకూడదు. శరీరంలో, మనసులో తిష్ఠ వేసుకున్న వాటిని వెళ్లగొట్టాలి. ముందు అవి బయటకపోతే అప్పుడు మంచి గుణాలతో నింపుకోవచ్చు. అందరితో మంచిగా ఉంటూ, అందరికీ మంచి చేయాలనే బలహీనత ఉండాలి. అది, చివరికి బలంగా మారుతుంది. అననుకూల బలహీనతలను సానుకూల బలాలుగా మార్చుకోవచ్చు. భయపడి పారిపోతున్న, బలహీనుడిగా భావించుకుంటున్న అర్జునుణ్ని లేపి, శ్రీకృష్ణుడు తన దివ్యజ్ఞాన ఉపదేశం ద్వారా మహాబలవంతుడిగా మార్చాడు. కురుక్షేత్ర యుద్ధం చేయించాడు. కుటుంబం మనకు బలం. పుట్టిన ఊరు, దేశం మన బలాలు. దేహం, మంచి మనసు కూడా అలాంటివే. మనిషిగా పుట్టినందుకు లోకానికి మంచి చెయ్యాలనే సంకల్పమే పెద్ద బలం. దీంతో మనలోని బలహీనతలను ఎదిరించాలి. అప్పుడే మంచిమనిషి అని లోకం గుర్తిస్తుంది. బలహీనతలు ఆకాశంలో మబ్బుల్లా చెదిరిపోతాయి. జీవన సూరీడు ప్రకాశిస్తాడు.

– ఆనందసాయి స్వామి

హోరాహోరీ సమరం.. ఎవరిది విజయం?

దిల్లీ శాసనసభకు నేడు ఎన్నికలు జరగనున్నాయి. హస్తిన ఓటర్లు ఎలాంటి తీర్పు ఇస్తారోనని దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. 70 సీట్లున్న అసెంబ్లీలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడానికి ఆమ్‌ఆద్మీ పార్టీ(ఆప్), భాజపా, కాంగ్రెస్ చివరి వరకు శ్రమించాయి. ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు పదునైన వ్యూహాలనూ పన్నాయి. ఈ త్రిముఖ పోరులో జన హృదయాన్ని గెలుచుకునేదెవరో?

షీలా దీక్షిత్ ముఖ్యమంత్రిగా 1998 నుంచి 2013 వరకు నడచిన కాంగ్రెస్ ప్రభుత్వం హస్తినపై ప్రత్యేక ముద్ర వేసింది. 1998లో ఓటమి చవిచూసిన భారతీయ జనతా పార్టీ 27 ఏళ్ల తరవాత మళ్లీ దిల్లీ పగ్గాలు చేపట్టాలని పట్టుదలగా బరిలో దిగింది. 2014లో తొలిసారి దిల్లీ పీఠమెక్కిన ఆప్ ఎన్నో సవాళ్లు, వివాదాలు ఎదురైనా మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటోంది. పోటీ అంతా భాజపా-ఆప్ మధ్యే కేంద్రీకృతమైనట్లు కనిపించినా, కాంగ్రెస్ వల్ల ఆప్ ఓట్లకు గండి పడవచ్చనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

దూకుడుగా ప్రచారం

ఎన్నికల ప్రచార సభల్లో మూడు పార్టీల నేతలు ఒకరి మీద ఒకరు దుమ్మెత్తిపోసుకున్నారు. విద్వేషం వెళ్లగక్కడంలో ఎవరికివారే సాటి అనీ అనిపించుకున్నారు. తమను ఎన్నుకుంటే దిల్లీవాసుల జీవితాలు మారిపోతాయనీ, ఆప్ అధినేత కేజ్రీవాల్ చెప్పేవన్నీ అసత్యాలేనని దిల్లీ భాజపా శాఖ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా గళమెత్తారు. దిల్లీలో వాడవాడలా ఆప్ సర్కారు ఏర్పాటుచేసిన మొహల్లా క్లినిక్‌లలో కోట్ల రూపాయల కుంభకోణం జరుగుతోందని కేంద్ర ఆరోగ్య మంత్రి, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆప్‌ను మించిన జనాకర్షక పథకాలను తీసుకొస్తామని భాజపా ఎన్నికల ప్రణాళికను విడుదల చేస్తూ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ప్రకటించారు. తన ప్రధాన నినాదాలను కమల దళం ఈసారి అంతగా ప్రయోగించలేదు. దానికి బదులు విద్య, ఆరోగ్యం, మహిళా హక్కుల గురించే ఎక్కువగా ప్రస్తావించింది.

ఆప్ అధినేత కేజ్రీవాల్ దిల్లీలో తాను చేసిన అభివృద్ధి గురించి ప్రచార సభల్లో ఏకరవుపెట్టారు. నగరంలోని పట్పర్ గంజ్‌లో ఆయన సభకు జనం పెద్దసంఖ్యలో హాజరయ్యారు. వారిని చూసి కేజ్రీవాల్ కూడా ఆశ్చర్యచకితులయ్యారు. పట్పర్ గంజ్ నియోజక వర్గంలో 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థి మనీశ్ సిసోదియా కేవలం 3000 ఓట్ల ఆధిక్యంతో గెలిచినా, కేజ్రీవాల్ సభకు భారీగా జనం హాజరవడం విశేష పరిణామమే. ఈసారి సిసోదియా పట్పర్ గంజ్ నుంచి పోటీచేయడం లేదు. ఆయన బదులు అవధ్ ఓఝాను ఆప్ అభ్యర్థిగా నిలబెట్టారు. పూర్వాశ్రమంలో ఆయన సివిల్ సర్వీస్ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేవారు. సిసోదియా ఈసారి జంగ్‌పురా నుంచి పోటీచేస్తున్నారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ పోలైన ఓట్లలో 50శాతాన్ని ఆప్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ గెలుచుకున్నారు. ఈసారి ఆయన బదులు సిసోదియా బరిలో దిగారు. ఆయన భాజపా అభ్యర్థి తర్విందర్ మార్వా, కాంగ్రెస్ అభ్యర్థి, దిల్లీ మాజీ మేయర్ ఫర్హాద్ సూరీలను ఎదుర్కొంటున్నారు. జంగ్‌పురాలో గత మూడు ఎన్నికల్లోనూ ఆప్ అభ్యర్థులే గెలిచారు.

అవినీతి ఆరోపణలు

కేజ్రీవాల్ రాజీనామాతో దిల్లీ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన అతిశి ఆగ్నేయ దిల్లీలోని కాలికాజీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ వాగ్దానాలనే ఆమె వల్లెవేశారు. అతిశీకి భాజపాకు చెందిన రమేశ్ బిధూరి నుంచీ, అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా నుంచీ గట్టి పోటీ ఎదురవుతోంది. బిధూరీ దక్షిణ దిల్లీ నుంచి రెండుసార్లు ఎంపీగా, మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2015లో చాందినీ చౌక్ నియోజకవర్గం నుంచి ఆమ్‌ఆద్మీ అభ్యర్థిగా ఎన్నికైన అల్కా లాంబా 2019లో కాంగ్రెస్ గూటికి చేరారు.

ఆప్ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అవినీతి జరుగుతోందన్నది భాజపా నాయకుల ఆరోపణ. అదే సమయంలో ఆప్ పథకాలను పోలిన సంక్షేమ పథకాలనే భాజపా ఎన్నికల ప్రణాళికలూ ప్రకటించాయి. పార్టీ అగ్రనేతలు అమిత్ షా, జేపీ నడ్డా, అనురాగ్ ఠాకూర్‌లు విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికల్లో ఇదే కొట్టొచ్చినట్లు కనపడింది. భాజపా పాలిత ఉత్తర్‌ప్రదేశ్‌లో కనీస వసతులు కూడా లేవనీ, దిల్లీలో ఆ పార్టీని గెలిపిస్తే సంక్షేమ పథకాలకు చెల్లుచీటీయేనని ఓటర్లను కేజ్రీవాల్ హెచ్చరించారు. కానీ, భాజపా గెలిస్తే సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని అమిత్ షా వాగ్దానం చేశారు.

బస్తీమే సవాల్!

కరోల్‌బాగ్ ప్రచార సభలో ప్రసంగించిన యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్- దిల్లీలో తీవ్రంగా కలుషితమైన యమునా నదినీ, ఉత్తర్‌ప్రదేశ్‌లో కుంభమేళా యాత్రికులు స్నానాలు చేస్తున్న స్వచ్ఛ గంగనూ పోల్చిచూసుకోవాలని పిలుపిచ్చారు. కేజ్రీవాల్‌ను అబద్ధాల ఏటీఎంగా ఆయన అభివర్ణించారు. కరోల్‌బాగ్‌లో భాజపా అభ్యర్థి దుష్యంత్ గౌతమ్ తరపున ఆదిత్యనాథ్ ప్రచారం చేశారు. అక్కడ గౌతమ్‌ను గత రెండు ఎన్నికల్లోనూ ఆప్ నాయకుడు విశేష్ రవి పెద్ద మెజారిటీతో ఓడించారు. ఈసారైనా తనను గెలుపు వరిస్తుందనే ఆశతో గౌతమ్ బరిలో దిగారు. షకూర్ బస్తీ నియోజకవర్గంలో భాజపా దిల్లీ ఆలయ విభాగ అధ్యక్షుడు కర్నైల్ సింగ్ పోటీచేస్తున్నారు. ఈ విభాగాన్ని 2022లో ఏర్పాటుచేశారు. షకూర్ బస్తీ నుంచి మూడుసార్లు అసెంబ్లీకి ఎన్నికైన సత్యేంద్ర జైన్‌తో కర్నైల్ సింగ్ తలపడుతున్నారు. కర్నైల్ తనను తాను ధర్మ సేవకుడిగా అభివర్ణించుకుంటారు. ఆయన తరపున భాజపా జాతీయ అధ్యక్షుడు నడ్డా ప్రచారం చేయడంబట్టి షకూర్ బస్తీ సీటుకు పార్టీ ఎంత ప్రాముఖ్యమిస్తోందో అర్థం చేసుకోవచ్చు. మొత్తం మీద విమర్శలు ప్రతి విమర్శలతో దిల్లీ ఎన్నికల ప్రచారమంతా హోరెత్తిపోయింది. సంక్షేమ వరదానాలూ వెల్లువెత్తాయి. తలపడుతున్న మూడు పార్టీల్లో ఓటర్లు ఎవరిని ఎంచుకుంటారు అన్నదే ఆసక్తికరం. దిల్లీ ఫలితాల ప్రభావం జాతీయ రాజకీయాలపైనా పడుతుందన్నది వాస్తవం.

– బిలాల్ భట్

వినండి ముందు!

'మాట్లాడితే మన అజ్ఞానం బయటపడుతుంది. వింటూ ఉంటే జ్ఞానం పెరుగుతుంది' అని నానుడి. వినడం గురించి ఆలోచిస్తూ ఉంటే భౌమన్ ప్రతిపాదించిన లిక్విడ్ మాడర్నిటీ గుర్తుకొస్తోంది. ఈ ద్రవాధునికత పేరిట వర్తమాన సమాజ ధోరణులను ఆయన మనముందు పెట్టారు. ఏకకాలంలో రెండుమూడు ఆలోచనలతో పనులు చేయడం ఇందులో ఒక ధోరణి. మీరు ఇది గమనించే ఉంటారు. ఇంట్లో టీవీ మోగుతుంటుంది. అదే సమయంలో చేతిలోని మొబైల్ ఫోన్‌లో ఫేస్‌బుక్కో, ఇన్‌స్టాగ్రామో ఓపెన్ చేసి ఉంటుంది. సోఫాలో పేపర్ పరిచి ఉంటుంది. అక్కడున్న వ్యక్తి ఏది చూస్తున్నాడో, ఏది వింటున్నాడో, ఏది చదువుతున్నాడో అర్థంకాని పరిస్థితి. ఆ సమయంలో ఎవరైనా ఏదైనా చెబితే అది అతని మనసులోకి ఎక్కుతుందా?

వినడం, ఏకాగ్రతతో వినడం గురించి తెలుసుకోవాల్సింది చాలానే ఉంది. వినడం ఒక కళ. ఎదుటివారు ఏం చెబుతున్నారో వినకపోతే, అతడేమిటో మనకు అర్థం కాదు. సమూహాల కలయిక వినడం, ఆచరించడం ద్వారానే సాధ్యపడుతుంది. విద్యార్థులు పాఠం వినేటప్పుడు తగినంత శ్రద్ధ కనపరచకపోతే, తరగతి గది సమయమంతా వృథా అయిపోతుంది. ఒక ఉపాధ్యాయుడికి 'అన్నమాట' అనేది ఊతపదం. పాఠం చెప్పేటప్పుడు ఆయన ఆ ఊతపదాన్ని ఎన్ని సార్లు పలికారని లెక్క వేసుకునే విద్యార్థులు పాఠం మీద శ్రద్ధ పెట్టలేరనేది సుస్పష్టం. ఏదైనా స్పష్టంగా విన్నప్పుడు మాత్రమే తిరిగి స్పష్టంగా చెప్పగలుగుతాం. విషయం బాగా అర్థం కావాలంటే, తప్పనిసరిగా జాగ్రత్తగా వినాల్సిందే.

వినేటప్పుడు కేవలం పదాల ఉచ్చరణకు మాత్రమే కాకుండా... ఆ పదాల్లోని అక్షరాల కూర్పు, ఆ పదం వల్ల ఏర్పడుతున్న భావచిత్రం, ఆయా పదాల మధ్య అనుసంధానం తదితర అంశాలకూ ప్రాధాన్యం ఇవ్వాలి. అలాగే చెబుతున్న వ్యక్తి కళ్లలోకి సూటిగా చూస్తూ వినాలి. అక్షరాలు చెప్పలేని భావాలు కళ్లు చెబుతాయనేది అప్పుడు మాత్రమే తెలుస్తుంది. అర్థం చేసుకోవడానికి వినాలి. విన్న తరవాత సమాధానం చెప్పడం కోసమే వినకూడదు. ఎదుటివారు చెప్పేది పూర్తిగా విన్న తరవాతే స్పందించాలి. విన్నది ఎంతవరకు అర్థమైందో ఎదుటివారికి తెలియడం కోసం వారు అడిగినప్పుడు స్పందించాలి. వినడాన్ని ఒక కళగా అభ్యసిస్తేనే ఇది సాధ్యమవుతుంది.

మనం చెప్పేది అవతలివారు శ్రద్ధగా వింటున్నప్పుడే మనకు మాట్లాడబుద్ధేస్తుంది. కాబట్టి వ్యక్తిగత సంబంధాల్లో పరస్పర నమ్మకాన్ని పెంచే వాటిలో వినడం ముఖ్యమైనది. అంతేకాదు, వర్క్‌లైఫ్‌లో ప్రొడక్టివిటీ పెరగాలి అన్నా వినడం నేర్చుకోవాలి. అందుకే ఎవరైనా మాట్లాడుతున్నప్పుడు ఊరికే ఊకొడుతూ కూర్చోకుండా మనసారా విందాం.

– బండ్ల మాధవరావు

సుంకాల బాదుడుతో సాధించేదేంటి?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరసపెట్టి సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. డాలర్‌కు ప్రత్యామ్నాయం వెతుక్కునే దేశాలను భారీ సుంకాలతో దెబ్బతీస్తానని హెచ్చరించారు. అక్రమ వలసదారులను స్వదేశాలకు తిప్పిపంపుతూ సక్రమంగా వలస వచ్చినవారిలోనూ భయాలు నింపుతున్నారు. భారత్ నుంచి అక్రమంగా అమెరికాకు వలసవెళ్లిన వారినీ సైనిక విమానాల్లో స్వదేశానికి పంపేస్తున్నారు. చైనా, కెనడా, మెక్సికోలపై సుంకాలు పెంచేసి, పనామా కాలువను స్వాధీనం చేసుకుంటానని బెదిరించారు. దాంతో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్‌లు ఉన్నపాటున ట్రంప్‌తో సంప్రతింపులు జరిపారు. తమ సరిహద్దుల గుండా అమెరికాలోకి వెళ్లే అక్రమ వలసదారులను, మాదక ద్రవ్యం ఫెంటానిల్ అక్రమ రవాణానూ అడ్డుకుంటామని వారు హామీ ఇచ్చారు. దాంతో ఆ రెండు దేశాలపై విధించ దలచిన 25శాతం పన్నును నెల రోజులపాటు వాయిదా వేస్తున్నట్లు ట్రంప్ తాజాగా ప్రకటించారు.

ఆ మూడు దేశాల మధ్య...

ట్రంప్ అన్నట్టుగానే చైనా మీద సుంకాలను 10 శాతం పెంచేశారు. దీనికి ప్రతిగా చైనా కూడా కొన్ని అమెరికన్ ఉత్పత్తులపై 10-15శాతం సుంకాలు పెంచుతానని ప్రకటించింది. ట్రంప్ ఇక తన గురి బ్రిటన్, ఐరోపా సమాఖ్యల మీదేనని సూచించారు. డెన్మార్క్ నుంచి గ్రీన్‌ల్యాండ్‌ను కొంటానని ప్రతిపాదించారు. తన చర్యలు అమెరికన్లను తాత్కాలికంగా నొప్పించినా, దీర్ఘకాలంలో మేలు చేస్తాయని ఆయన చెబుతున్నారు. అక్రమ వలసలను, డ్రగ్స్‌ను అరికట్టి స్వదేశీ పరిశ్రమలకు ఊతమివ్వడమే తన లక్ష్యమని అంటున్నారాయన. తాము చేస్తున్నది వాణిజ్య యుద్ధం కాదని, మాదక ద్రవ్యాలపై యుద్ధమని ట్రంప్ యంత్రాంగం ప్రకటించింది.

అమెరికాకు కెనడాతో ఏటా 6,000 కోట్ల డాలర్ల వాణిజ్య లోటు ఉంటోందన్నది ట్రంప్ విమర్శ. అయితే, 95శాతం లోటుకు కెనడా నుంచి అమెరికా చేసుకుంటున్న చమురు, గ్యాస్, బంగారం దిగుమతులే కారణం. వీటిని మినహాయిస్తే అమెరికాకే మిగులు ఉంటుంది. 1990 దశకంలో అమెరికా, కెనడా, మెక్సికోలు కుదుర్చుకున్న ఉత్తర అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(నాఫ్టా) కింద మూడు దేశాల మధ్య ఎగుమతి దిగుమతులపై సుంకాలు ఎత్తివేశారు. దాంతో అమెరికా నుంచి వలు ఆటోమొబైల్ కంపెనీలు కార్మిక వ్యయం, ఇతర ఖర్చులు తక్కువగా ఉండే మెక్సికోకు తరలిపోయాయి. అవి అక్కడి నుంచి తమ ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేస్తూ లబ్ధి పొందుతున్నాయి. ఇప్పుడు సుంకాల పెంపుతో మెక్సికో, కెనడా, చైనాల నుంచి అమెరికాకు దిగుమతయ్యే ఆహారం, ఆటోమొబైల్స్, ఈ-కామర్స్ వస్తువులు ఖరీదవుతాయి.

ప్రస్తుతం 800 డాలర్లకన్నా తక్కువ ధర ఉండే వస్తువులను డీ మినిమిస్ విధానం కింద సుంకాలు లేకుండానే అమెరికాలోకి అనుమతిస్తున్నారు. దాంతో చైనా, మెక్సికో తదితర దేశాల నుంచి తక్కువ ధర పలికే ప్యాకేజీలు ఈ-కామర్స్ ద్వారా అమెరికాలోకి పెద్దయెత్తున దిగుమతి అవుతున్నాయి. ఈ ప్యాకేజీల్లో ఫెంటానిల్, కొకైన్ వంటి మాదక ద్రవ్యాలూ ఉంటున్నాయి. వాటికి బానిసై వేలాదిమంది అమెరికన్లు చనిపోతున్నారు. దశాబ్దం క్రితం డీ మినిమిస్ నిబంధన కింద ఏటా అమెరికాలోకి 14 కోట్ల ప్యాకేజీలు రాగా, ప్రస్తుతం ఆ సంఖ్య 100 కోట్లకు చేరింది. వాటి విలువ 4,800 కోట్ల డాలర్లకు పైమాటే! ట్రంప్ డీ మినిమిస్ నిబంధనను రద్దు చేయడంతో అలీబాబా వంటి చైనీస్ ఈ-కామర్స్ కంపెనీలకు దెబ్బపడి, అమెజాన్ వంటి అమెరికన్ కంపెనీలకు లాభదాయకమవుతుంది.

పెరుగుతున్న ధరలు, పడిపోతున్న జీవన ప్రమాణాలతో సతమతమవుతున్న తెల్లజాతి అమెరికన్ ఓటర్లు తమ ఆగ్రహాన్ని అక్రమ వలసలపైకి మళ్లించారు. దాన్ని సద్వినియోగం చేసుకున్న డొనాల్డ్ ట్రంప్ పెద్ద మెజారిటీతో అమెరికా అధ్యక్షుడిగా గద్దెనెక్కారు. అధికారంలోకి వచ్చీరావడంతోనే పలు దేశాలతో వాణిజ్య యుద్ధానికి తెరతీశారు.

ఇండియా పరిస్థితి...

ట్రంప్ మరో 50 దేశాలపై సుంకాలను 2.5శాతం పెంచుతానని, అవి దారికి రాకపోతే 10శాతానికి పెంచుతానని హెచ్చరించారు. కానీ, దాన్నింకా అమలులో పెట్టలేదు. ట్రంప్ చైనీస్ వస్తువులపై సుంకాలను పెంచడం భారతీయ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులకు లాభదాయకం కావచ్చు. చైనీస్ ఎలక్ట్రానిక్స్ కన్నా భారతీయ వస్తువులు చవగ్గా లభించడమే దీనికి కారణం. ఇండియా కూడా చైనా మాదిరిగా సుంకాలను దుర్వినియోగం చేస్తోందని ట్రంప్ విమర్శిస్తున్నా, ఇంతవరకు భారత్‌పై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఈ క్రమంలోనే తాజా కేంద్ర బడ్జెట్ అమెరికన్ వస్తువులపై సుంకాలను తగ్గించడానికి చర్యలు తీసుకుంది. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 2017-18లో చైనాపై సుంకాలు పెంచేశారు. దాంతో చైనా తన వస్తువులను వియత్నాం, మెక్సికోల ద్వారా అమెరికాకు ఎగుమతి చేయసాగింది. ఈసారి ఆ మార్గమూ మూసుకుపోవడం భారత్‌కు లాభించవచ్చు!

డాక్టర్ ఎస్.అనంత్
ఆర్థిక సామాజిక విశ్లేషకులు

ఏమవుతున్నారు?

జీవితంలో స్థిరపడటానికి విద్య ఎంతగానో తోడ్పడుతుంది. సమాజంలో ఎలా మెలగాలో నేర్పిస్తుంది. పేదరికం, కుటుంబ సంబంధిత కారణాల వల్ల ఇండియాలో చాలామంది పిల్లలు చదువును మధ్యలోనే వదిలిపెడుతున్నారు. దేశీయ యువతలో ఆయా వయసుల వారీగా అమ్మాయిలు, అబ్బాయిలు ఎంత శాతం మంది పాఠశాల, కళాశాలల్లో నమోదు కాలేదంటే...

వయసు	అబ్బాయిలు	అమ్మాయిలు
14	3.1	4.6
15	6.5	7.7
16	11.5	10.4
17	20.1	16.8
18	31.6	33.4

(ఆధారం: అసర్ నివేదిక-రూరల్,2023)

ఎవ్వాయ్! ఓడ్జో!!

బాగా తెలివిగా ఆడాల్సిన ఆట అనగానే మనకు టక్కున గుర్తొచ్చేది చదరంగం. ఈ మైండ్‌గేమ్‌లో తన ఎత్తుగడలతో ప్రత్యర్థులను చిత్తు చేస్తున్నాడో బుడతడు. బోలెడు పతకాలూ అందుకుంటున్నాడు. ఇంతకీ ఆ నేస్తం ఎవరంటే..

హైదరాబాద్‌లోని కొండాపూర్‌కు చెందిన అదుళ్ల దివిత్‌రెడ్డికి ఎనిమిదేళ్లు. కొద్ది రోజుల క్రితం ఇటలీలో జరిగిన అండర్-8 వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం, అల్బేనియాలో జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు, కాంస్య పతకాలు సాధించి ఔరా అనిపించాడు. ఈ నేస్తం చిన్నప్పటి నుంచే చురుగ్గా ఉండేవాడు. తన ప్రతిభను సాఫ్ట్‌వేర్ ఉద్యోగులైన అమ్మానాన్నలు

చెస్‌లో బుజ్జి రాజు!

మహేశ్‌రెడ్డి, సింధూజ గుర్తించి చెస్‌ను పరిచయం చేశారు. ఆటలో చురుకుదనం చూసి.. ప్రత్యేక శిక్షణ ఇప్పించాలనుకున్నారు. విశాఖపట్నానికి చెందిన చెస్ కోచ్ పోలవరపు రామకృష్ణ దగ్గర ఆన్‌లైన్‌లో శిక్షణ ఇప్పించారు. అలా అయిదేళ్ల వయసు నుంచే చదరంగంలో మెలకువలు నేర్చుకోవడం ప్రారంభించాడీ లిటిల్ ఛాంపియన్. రోజుకు 10 నుంచి 12 గంటలు

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
5 ఫిబ్రవరి 2025
తెలంగాణ

శిలాజ ఇంధనాలు విచ్చలవిడి వాడకమే

వాతావరణ వేడికి కారణం!

ఏం సంగతి శిలాజ ఇంధనాల నుండి తక్కువ కార్బన్ శక్తి వనరులకు దూరంగా ఉండాలి. ఈ మూలాలు శిలాజ ఇంధనాల కంటే చౌకగా ఉంటే ఈ ట్రాన్-సిషన్ చాలా సులభం. హెూ-వెవర్, శిలాజ ఇంధనాలు తరచూ సబ్సిస్-డ్రాయింగ్ చేయబడతాయి, ఇది స్వల్పకాలిక ఆర్థిక ప్రోత్సాహకాలను తగ్గిస్తుంది.ఎందుకంటే సబ్సిడీలను వివిధ మార్గాల్లో విడదీయవచ్చు, వినియోగం, స్పష్టమైన, ఇంప్లిసిట్ వ్యక్తులు ఈ ప్రశ్నకు వేర్వేరు సంఖ్యలను కోట్ చేయవచ్చు, వందల బిలియన్ల యు.ఎస్. డాలర్ల నుండి 7 ట్రిలియన్ డాలర్ల వరకు ఉంటుంది.స్పష్టమైన రాయితీలతో ప్రారంభిద్దాం: గుడ్ మార్నింగ్ శిలాజ ఇంధనాలను చౌకగా చేయడానికి ప్రభుత్వ చెల్లింపులు.ఈ చెల్లింపులు శిలాజ ఇంధన ఉత్పత్తిదారుల వైపుకు వెళ్ళవచ్చు, తద్వారా మాజీ-ట్రాక్షన్, శుద్ధి వ్యయం తక్కువగా ఉంటుంది ('ఉత్పత్తి సబ్సిడీలు' అని పిలుస్తారు) లేదా వినియోగదారులకు వారు మార్కెట్ ధర కంటే చౌకగా సిల్ ఇంధనాలను కొనుగోలు చేయవచ్చు (వినియోగ సబ్సి-డైస్ అని పిలుస్తారు). శిలాజ ఇంధనాల కోసం గ్లోబల్ స్పష్టమైన రాయితీలు 2022లో సుమారు 1.5 ట్రిలియన్లు. ఇది రష్యా లేదా ఆస్ట్రేలియా వంటి దేశాల మొత్తం జిడిపికి సమానంగా ఉంటుంది.

ఈ స్పష్టమైన రాయితీలలో 80% వినియోగదారులకు మిగిలినవి శిలాజ ఇంధన ఉత్పత్తికి వెళ్ళాయి. 2022 లో గ్లోబల్ సబ్సిడీలు పెరిగాయి, ఎందుకంటే రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేయడం వల్ల శక్తి ధర పెరిగింది. వినియోగ రాయితీలు 2021 నుండి 2022 కు సుమారు రెట్టింపు అయ్యాయి , 2023 లో వారి మునుపటి స్థాయికి తిరిగి వచ్చాయి.

2022లో, గ్యాస్ ధర 400%వరకు పెరిగింది. గ్యాస్ విద్యుత్తుపై ధర టోపీని ఉంచడం వంటి వినియోగదారుల కు మద్దతు ఇవ్వడానికి దేశాలు చానిజంలను అమలు చేశాయి. ఇప్పుడు, ఈ డబ్బు ఇంధనాలకు సబ్సిడీ ఇచ్చే దిశగా ఉంది. కానీ పేరు హించినట్లుగా ఇది 'స్పష్టమైన' సబ్సిడీ కాదుబీ గవర్నమెంట్ల దృష్టి గృహాలు ,వ్యాపారాలకు శక్తిని భరించటం,ప్రత్యేకంగా శిలాజ ఇంధనాలు కాదు. చౌకగా, అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ ఇంధన వనరులు లేకుండా ఈ రాయితీలను తీసివేయడం కొన్ని గృహాలను ఇంధన పేదరికంలోకి నెట్టివేస్తుంది.

ఇప్పటివరకు, మేము ప్రపంచ స్థాయిలో ఉప-లక్షణాలపై దృష్టి సారించాము, కాని దేశాల మధ్య భారీ తేడాలు ఉన్నాయి. మ్యాప్ 2లో, మీరు ప్రతి వ్యక్తికి శిలాజ ఇంధన రాయితీల స్థాయిని చూడవచ్చు. ఇందులో ప్రోడక్షన్, వినియోగ సబ్సి-డైస్ ఉన్నాయి, ఇది శక్తి సంక్షోభానికి ముందు 2021 కొరకు చూపబడింది.

ఆశ్చర్యకరంగా, అతిపెద్ద రాయితీలు ఇచ్చిన దేశాలు పెద్ద శిలాజ ఇంధన ఉత్పత్తిదారులు. ప్రధాన చమురు ఉత్పత్తిదారులు, సౌదీ అరా-బియా, తుర్మెనిస్తాన్, లిబియా మరియు అల్-గెరియా, శిలాజ ఇంధన ఉత్పత్తికి తోడ్పడటానికి వ్యక్తికి 500 (కొన్నిసార్లు 1,000 కంటే ఎక్కువ) ఖర్చు చేశారు. ఈ రాయితీలు జిడిపిలో 10% కంటే ఎక్కువ ప్రాతినిధ్యం వహిస్తాయి. ఐరోపా, ఉత్తర మరియు దక్షిణ అమెరికా మరియు తూర్పు ఆసియాలోని దేశాలు సాధారణంగా వ్యక్తికి 100 కంటే తక్కువ, ఆఫ్రికా, దక్షిణ ఆసియాలో, ఇది 20 కన్నా తక్కువ మరియు సున్నాకి దగ్గరగా కొన్ని సార్లు. భారతదేశం కోసం, ఈ మొత్తం 2021లో 3, ఇది 2015లో 9 నుండి తగ్గింది.

శిలాజ ఇంధనాల వైపు వెళ్ళే సబ్సిడీల మొత్తంగా కోట్ చేసిన టి ఆర్ 7 ట్రిలియన్లు మీరు విన్నాను. ఇది నేను ప్రారంభంలో పేర్కొన్న 1.5 ట్రిల్-సింహం కంటే నాలుగు రెట్లు ఎక్కువ. ఎందుకంటే ఇది శిలాజ ఇంధనాలను కాల్చే సామాజిక ఖర్చులను అవ్యక్త రాయితీలు కలిగి ఉంటుంది. మేము శిలాజ ఇంధనాలను కాల్చినప్పుడు, మేము స్థానిక ఎయిర్ పోల్-ల్యూషన్కు కారణమవుతాము, వాతావరణ మార్పులను నడిపిస్తాము.

చార్ట్ 3 7 ట్రిల్-లియోన్ బొమ్మను దాని భాగాలుగా విచ్ఛిన్నం చేస్తుంది. ఎక్స్-ప్లిసిట్ సబ్సిడీలలో (18%) కాన్-సిక్షన్ సబ్సిడీలు (14%), ఉత్పత్తి రాయితీలు (4%) , ఫో-రెగోన్ వ్యాట్ (5%) ఉన్నాయి. వాయు కాలుష్యం (30%), క్లి-మేట్ మార్పు (30%) , రహదారి వినియోగ ప్రభావాలు (17%) వంటి బాహ్యతల నుండి అవ్యక్త ఉప-డైస్ (77%) తలెత్తుతాయి. గ్రాఫిక్‌లోని ఒక విభాగం వివిధలను విలీనం చేస్తుంది, ఉత్పత్తిదారు/వినియోగ మద్దతును తగ్గించడం, పోలూ-టియోన్ లేదా కార్బన్ పన్నులను అమలు చేయడం మరియు రహదారి పన్నులు లేదా రద్దీ ధరలను ఉపయోగించడం వంటి రాయితీలను తగ్గించడం.

2.శిలాజ ఇంధనాల విచ్చలవిడి వాడకంతో కర్బన ఉద్గారాలు వెల్లువెత్తు న్నాయి. తత్ఫలితంగా భూఉపరితలంతో పాటు సాగరజలాలూ సలసల మంటున్నాయి. 1880లతో పోలిస్తే 2019-23 మధ్య సముద్రాలు 0.21 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా వేడెక్కాయి. భవిష్యత్తులో పరిస్థితులు ఇంకా విషమించనున్నాయన్న తాజా పరిశోధనాంశాలు కలవరపరుస్తు న్నాయి. కర్బన ఉద్గారాల్లో అధిక భాగాన్ని సంద్రాలే శోషించుకుంటాయి. అవి ఉష్ణతాపానికి లోనైతే బీకర తుపానులు విరుచుకుపడతాయి. రుతుపవనాలు గతితప్పి కోట్లాది జీవితాలు అల్లకల్లోలమవుతాయి. ఏడున్నర వేల కిలోమీటర్లకు పైగా తీరం, విపరీతమైన జనసాంద్రత కలిగిన ఇండియా వంటి దేశాలు మరింతగా నష్టపోతాయి, వాతావరణ మార్పులతో ఇప్పటికే సముద్ర మట్టాలు పెరిగి చాలా తీర ప్రాంతాలు ముంపు ముప్పును ఎదుర్కొంటున్నాయి. సముద్రపు నీరు చొచ్చుకొచ్చి ఎన్నో చోట్ల భూగర్భజలాలు ఉప్పుకకమవుతున్నాయి. పంట భూములు నాశనమవుతున్నాయి. కర్బన ఉద్గారాలను తగ్గించకపోతే- మానవాళి భారీ మూల్యం చెల్లించు 'కోవాల్సి వస్తుందన్నది వాస్తవం!

పుణెలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రోపికల్ మిటియరాలజీ (ఐఐటీఎం), ఇతర అంతర్జాతీయ సంస్థల పరిశీలనల ప్రకారం 1950-2020 మధ్య హిందూ మహాసముద్ర ఉష్ణోగ్రత 12 డిగ్రీల సెల్సియస్ మేర పెరిగింది. 2020-2100 నడుమ అది 17-3.8 డిగ్రీల సెల్సియస్కు చేరుకోవచ్చని అంచనా. దానివల్ల తుపానుల తీవ్రత పెరుగుతుంది. సాగర జీవవైవిధ్యం చిన్నాభిన్నమవుతుంది. ఉష్ణోగ్రతలు కట్టుతప్పడం వల్ల గతంతో పోలిస్తే అరేబియా తీర ప్రదేశాలూ సైక్లోన్లతో సతమతమవుతున్నాయి. పర్యావరణానికి హానిచేస్తున్న మానవుడి దుశ్చర్యల మూలంగానే మాడు పగలగొట్టే ఎండలు, బెంబేలెత్తించే చలిగాలులు, కుండపోత వానలు, వరదలు వంటివి కోరలు చాస్తున్నాయి. ఇలాంటి ప్రకృతి విపత్తులన్నీ కలిసి నిరుడు తొలి తొమ్మిది నెలల్లోనే దేశీయంగా మూడు వేల మందిని పొట్టనపెట్టుకున్నాయి. 32 లక్షల హెక్టార్లలో పంటలను పాడుచేశాయి. వాతావరణ మార్పులు ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది చిన్నారుల చదువులకు ఆటంకం కలిగిస్తూ, వారి భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నట్లు యునిసెఫ్ ఇటీవల ఆందోళన వ్యక్తంచేసింది. ప్రకృతి ఉత్పాతాల విపరిణామాల విస్తృతికి ఇదో నిదర్శనం!

కర్బన ఉద్గారాల పాతకంలో సింహభాగం వాటా సంపన్న రాజ్యాలదే. వాటి దుష్పరిణామాలకు బలిపశువులవుతోంది మాత్రం పేద, మధ్యాదాయ దేశాలే. ఈ క్రమంలో ఈ శతాబ్దం చివరి నాటికి భూతాపంలో పెరుగుదలను 15 డిగ్రీల సెల్సియస్కు పరిమితం చేయాలన్న పారిస్ ఒప్పంద- ధనిక దేశాలపై గురుతర బాధ్యత మోపింది వాతావరణ మార్పులను నియంత్రించేందుకు వర్ధమాన రాజ్యాలకు అవి నిధులు సమకూర్చాలని తీర్మానించింది. అమెరికా అధ్యక్షుడిగా తన తొలి జమానాలో క్లైమేట్ ఫైనాన్స్ను డొనాల్డ్ ట్రంప్ మొండి చెయ్యి చూపించారు. ఈ దఫా కూడా పారిస్ కట్టుబాటును కాలదన్నారు. వాతావరణ మార్పులను బూటకాలుగా అయన కొట్టిపారేయడం- శాస్త్రవేత్తలూ పర్యావరణ ప్రేమికులను దిగ్భ్రాంతపరుస్తోంది. జీవావరణానికి ప్రాణాంతకమైన కర్బన ఉద్గారాల కట్టడిలో అంతర్జాతీయ కృషి పలుచన కాకుండా ఇండియా, చైనా, యూరోపియన్ దేశాలు జాగ్రత్త వహించాలి. ప్రపంచ జనాభాలో మూడో వంతు హిందూ మహాసముద్ర తీరంలోనే నివసిస్తోంది. అక్కడ భూ, సాగర ఉపరితల ఉష్ణోగ్రతలు అదుపు తప్పకుండా చూసుకోవడానికి ఆయా దేశాలు ఉమ్మడి కార్యాచరణను సిద్ధం చేసుకోవాలి. లేకపోతే భవిష్యత్తు వాతావరణ వేడితో ప్రాణకోటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉంటాయి. ప్రపంచాదినేతలు వాతావరణ సమతుల్యత ఉండే విధంగా తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం
సెల్ నెంబర్ : 9849577610

హిందూ, ముస్లిం భాయి భాయి!

తూ హిందూ బనేగానా.. ముసల్మాన్ బనేగా.. ఇన్సాన్కి ఔలాద్ హై ఇన్సాన్ బనేగా!అనే మొహమ్మద్ రఫీ పాడిన దశాబ్దాల క్రితం పాటను అందులోని చరణాలను నిజం చేస్తూ, భారతదేశంలోని హిందూ, ముస్లిం, సిక్కు ఈసాయిలు, తమ ఐక్యత ను ఎన్నో సందర్భాలలో చాటడడం ద్వారా, పరస్పరం కష్టాల్లో ఉన్నపుడు ఆదుకోవడం ద్వారా సమాజం ముందు రుజువులను పెడుతున్నారు.సమాజంలో కులం, మతం అంటూ మూసుకుని పోయిన మతోన్మాద శక్తుల కండ్లు తెరిపిస్తున్నారు.అయినా భారతదేశంలోని రాజకీయాలు సమాజంను చీల్చి మనుషులను హిందూ, ముస్లింల పేరిట విడదీసి వాడుకుని తమ పబ్బం గడుపు కుంటున్నారు. గత నెల 29 న యూపీ లోని కుంభమేళ లో విఐపి ల రాకట ఇతర కారణాల వల్ల, జనం ఉరుకులు పరుగుల వల్ల చాలా మంది కింద పడిపోయి గాయాల పాలు అయ్యారు. 30 మంది దాకా ఊపిరి కోల్పోయారు.అప్పుడు భక్తుల అహాకారలు రోదనలు ఎవరు వినే పరిస్థితి లేదు. మృతుల సంఖ్యను 24 గంటలు దాటినా కూడ చెప్పే వారు లేరు, ఎక్కడికక్కడ కలిసి వచ్చిన వారు చెల్లా చెదురు అయ్యారు.

అలహాబాద్లో ముస్లింలు ఇండ్ల తలుపులు తెరిచారు!

ఇలాంటి పరిస్థితుల్లో అలహాబాద్ ముస్లింలు హిందూ భక్తులను ఆదుకోడానికి వారికి షెల్టర్ ఇవ్వడానికి తమ ఇండ్ల తలుపులే కాదు మసీదుల దర్గాల, మదర్సల తలుపులు తెరిచేసారు.ఒక రకంగా చెప్పాలంటే వారిని తమ గుండెల్లో దాచుకోడానికి గుండెలు తెరిచారు.అందులో దాదాపు 25 వేల మందికి ఆశ్రయం కల్పించడమే కాదు మంచి నీళ్లు, భోజనం ఏర్పాట్లు చేసారు. గంగా,జమునా తెహజీబ్ ను వారక్కడ 'అభి జిందా హై! అని రుజువు చేసారు.

కుంభమేళకు ముస్లింలు వెళ్లి ఉంటే!

కుంభ మేళాకు ముస్లింల ప్రవేశాన్ని నిషేదించిన నేపథ్యంలో అక్కడికి ముస్లింలు వెళ్ళలేదు! అక్కడికి ముస్లింలు వెళ్లి ఉంటే, ఆ అవకాశం కలిగి ఉంటే ఇంకేంది ముస్లిం లే అక్కడ కుంభ మేళాలో సంఘటనకు,భక్తుల మరణానికి కారణం అని, అనే వారు, గతంలో ఢిల్లీ లో మసీదు కు ఒక జల్సాలో పాల్గొన దానికి ముస్లింలు వస్తే, వాళ్ళ వాళ్లే కరోనా వచ్చిందని,కరోనను వారే తెచ్చారు,అని ఆరోపించి వారిని ఇబ్బంది పెట్టిన విషయం ఎలా మర్చిపోగలం! భారతదేశంలో మతోన్మాద బీజేపీ ఆర్ఎస్ఎస్,విశ్వ హిందూ పరిషద్,బజరంగ్ దళ్, లాంటి వాటికీ నేతలకు దేశం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర పోరాటంలో పోరాడి ప్రాణాలు అర్పించిన, ముస్లిం లు దేశ సమగ్రత, ఐక్యత కోసం నేటికీ కుల, మతాలకు అతీతంగా బతుకుతున్న మెజారిటీ ప్రజలు కనిపించరు. అలహాబాద్లో కుంభమేళా కు వచ్చిన భక్తులు ఇబ్బంది పడినపుడు వారిని ఆదుకోడానికి తెరిచిన ముస్లింల ఇండ్ల తలుపులు, మసీదుల, మదర్సల తలుపులు, అక్కడ భక్తులు పొందిన ఆశ్రయం కనిపించదు! కనిపించలేదు!

కండ్లుండి హృదయం ఉండి చూడలేని!

కండ్లుండి, హృదయం ఉండి చూసి ఉంటే సీఎం, పీఎంలు కనీసం అభినందించే వారు, ప్రస్తావన కూడ లేదు!మెయిన్ స్ట్రీమ్ మీడియాలో ఇంత పెద్ద విషయం కనిపించలేదు. ఒక్క వార్త లేదు. సోషల్ మీడియా ద్వారా విషయం వెలులోకి వచ్చింది. ఆశ్రయం పొందిన భక్తుల ప్రశంసలు కనిపించాయి. ముస్లిం ల తారీఫ్ బహుత్ జంకే! అనే విధంగా భక్తులు చేస్తూ! హిందూ, ముస్లిం భాయి, భాయి అంటూ అలహాబాద్ ముస్లిం సోదరులు నిరూపించారు అన్నారు!భారత్ అంటే ఇదే!సారే జహాన్ సే అచ్చా మేరా భారత్! మేరా భారత్ మహాన్!పెహ్లే ఇన్సాన్ హై హమ్! ముందు మనం మనుషులం! ఆ తర్వాతే కులమైన, మతమైన!

ఎండి. మునీర్,
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

అవినీతి పునాదులపై భావి భారతం

ఇందుగలదందులేదని సందేహము వలదు
ఎందెందు వెదకి చూచిన అందందే గలదు
అవినీతి రక్కసి
ఇంతింతై వటుడింతయైనట్లు
రూపు దాల్చుతుంది మహమ్మారి
చూడగలమేమో అవినీతి రహిత
రంగంబు భవిష్యత్తు యందు.

అవినీతి అనేది దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని సమాజాలను ప్రభావితం చేసి వాటి అభివృద్ధిని క్షీణింపజేస్తున్నది. ఇది దేశ అభివృద్ధికి పట్టిన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలాగా తయారయ్యింది. అవినీతి అనేది విశ్వాసం, సమగ్రత, పురోగతిని దెబ్బతీస్తుంది. ఇది అసమానతని, అన్యాయాన్ని, సామాజిక అశాంతిని, కేవలం వ్యక్తిగత లాభాన్ని, అధికారం, వనరుల దుర్వినియో గాన్ని ప్రోత్సహించి, దేశ ప్రగతిని నిలువరిస్తుంది. దేశ ప్రగతి సాధనలో ప్రధాన పాత్ర పోషిస్తూ ప్రజా సేవా రంగాలుగా గుర్తింపును పొందిన విద్య, వైద్య మరియు రాజకీయ రంగాలు నేడు అవినీతి పునాదులపై తమ ఉనికిని చాటుకుంటున్నాయి.రేపటి భావి భారత భవిష్యత్తు ఈ అవినీతి పునాదుల మీదే నిర్మితం కాబోతుందా... అనే సందేహం కలుగుతుంది,ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే. సమాజంలోని ప్రతి ఒక్కరి జీవితంతో అవినీతి విడదీయలేనంతగా పెనవేసుకుపోయి తన ప్రభావాన్ని చూపెడుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ప్రజలను ముందుండి మంచి భవిష్యత్తు వైపు నడిపించవలసిన నాయకులు, ప్రజలను మరియు చట్టాలను పరిరక్షించవలసిన ప్రభుత్వ ఉన్నతాధికారులు, " వైద్యో నారాయణో హరిః " అని కొనియాడబడే వైద్యులు, వేల కోట్లకు అధిపతులైన పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, ముఖ్యంగా సామాజినికి విలువలు నేర్పవలసిన విద్యాలయాలు అవినీతి కోర్రల్లో చిక్కుకోవడం భావి భారతమంతా అవినీతిమయం కాబోతుందనే సంకేతానికి దారితీస్తుంది. పెద్ద పెద్ద డిగ్రీలు చదువుకోని సామాన్యులలో కంటే, విశ్వవిద్యాలయాల్లో పెద్ద పెద్ద చదువులు చదువుకుని పెద్ద స్థాయి ఉద్యోగాల్లో ఉన్నవారిలోనే ఈ అవినీతి మూలాలు ఉండటం అందరిని ఆశ్చర్యపరిచే విషయం. ప్రస్తుతం అన్ని వృత్తులు లాగానే అవినీతి కూడా కొంతమందికి పూర్తిస్థాయి జీవనోపాధి వృత్తిగా మారుపోతుందంటేనే అర్థం చేసుకోవచ్చు సమాజంలో అవినీతి ఏ స్థాయిలో ఉందో. అవినీతి అణిచివేతకు ప్రభుత్వాలు అనేక చట్టాలను రూపొందించినప్పటికీ వాటిని అమలు పరచడంలో పారదర్శకత లేకపోవడం వల్ల అవినీతి సమాజంలో రోజురోజుకు ఉగ్రరూపం దాలుస్తుంది. దేశ ప్రగతికి అడ్డంకిగా మారుతున్న ఈ అవినీతి కలుపు మొక్కను సమాజం నుంచి నిర్మూలించాలంటే ప్రజలు , సమాజంలోని వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు పరస్పర సహకారంతో చిత్తశుద్ధితో కలిసి పని చేయాలి. నైతిక విలువలను విస్మరిస్తే, దేనినైనా చాలా సులభంగా సాధించవచ్చు మరియు చాలా వేగంగా అభివృద్ధి చెందవచ్చు. కానీ, ఏదో ఒక రోజు అవినీతిగా సంపాదించిన సంపద కంటే కొన్ని రెట్లు విలువైన పరువు ప్రతిష్టలు నడిరోడ్డులో నిట్ట నిలువుగా కూలి, కుటుంబ సభ్యుల ముందు, స్నేహితుల ముందు,సమాజం ముందు దోషులుగా నిలబడవలసిని పరిస్థితి వస్తుంది. అందుకే, అక్రమార్జనతో **... తస్మాత్ జాగ్రత్త.**

నుబోలు రాజశేఖర్,
తాడేపల్లిగూడెం,
పశ్చిమగోదావరి జిల్లా,

2021 సవరణ పెన్షన్ వస్తలేదు!



11 వేతన ఒప్పందం ద్వారా పెరిగిన సవరణ పెన్షన్, వాటి బకాయిలు బొగ్గు గని కార్మికులకు రావడం లేదు. ఇంతవరకు రాలేదు. అసలే కరువు లో అధిక మాసం ను ఎదురుకుంటున్న రిటైర్డ్ కార్మికులు ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నారు. ధరలు ఆకాశాన్ని అంటే విధంగా పెరిగి పోయాయి. ఏది కొందమన్నా పిరమే, అయి పాయె, తిను బండారాల మీద కూడ జిఎస్టీ మోతె నాయే! పదవీ విరమణ గావించిన రిటైర్డ్ కార్మికులు, ఇతర సంస్థల ఉద్యోగాలు చేసి పదవీ విరమణ చేసిన రిటైర్డ్ ఉద్యోగులకు జీఎస్టీ నుంచి ఏమైనా మినహాయింపు ఉందా? లేదు కదా! అందుకే వారికి న్యాయంగా రావాల్సిన ఇవ్వాల్సిన పెన్షన్, సవరణ పెన్షన్, దాని బకాయిలు ఇస్తే కొంత అయినా తమ అవసరాలకు ఉపయోగపడుతాయి అంటు న్నారు, రిటైర్డ్ కార్మికులు, పాత పెన్షన్ నెలకు 1000 రూపాయలు కూడ లభించని వారి పెన్షన్ పెంపు ప్రహసం అవుతున్నది.కేసులు వాయిదాలలో ఉన్నాయి. ఇక పీఎఫ్ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశాల్లోను, పక్కా నిర్ణయా లు లేవు, కనీసం విషయం మీద ఎవరికీ పట్టింపు లేదు! పాత పెన్షనర్ల పరిస్థితి కడు దీనంగా ఉంది.

లైవ్ సర్టిఫికెట్ ఇచ్చినా పెన్షన్ వస్తలేదు!

చాలా మందికి లైవ్ సర్టిఫికెట్లు సమర్పించినప్పటికీ 10 నెలల నుంచి పెన్షన్ రాని వాళ్లు ఉన్నారు. ఇది సరిగా లేదు, అది సరిగా లేదు అంటూ, కమిషనర్ల కిరికిరి ఒకటి, పెన్షన్ రావడం లేదని పిర్యాదులు చేసినా వారు పట్టించుకోవడం లేదు!ఇలా పెన్షన్ రాని కుటుంబాలు ఆందోళన పడుతున్నాయి. ఇలాంటి విషయాలు చూడడానికి సింగరేణి నుంచి అన్ని కమిషనర్ కార్యాలయాల్లో ఎవనైనా ఒక భాద్యుడిని ఉంచాలి. ఒక ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయాలి!ఈ సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయి.

సింగరేణి సీఎండీ దృష్టి సారించాలి!

2021, జులై, (11వ వేతన ఒప్పందం) నుంచి రిటైర్డ్ కార్మికులకు రావాల్సిన సవరణ పెన్షన్, దాని బకాయిల విషయం లో సింగరేణి సీఎండీ ఎన్. బలరాం దృష్టి సారించాలి. తమకు న్యాయం చేయాలి అంటూ వారు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే లైవ్ సర్టి ఫికెట్ లు సబ్మిట్ చేసినా పెన్షన్ రాని వారి విషయం లో కూడ సీఎండీ దృష్టి పెట్టాలి.కాగా సింగిల్ పెన్షనర్స్ (భర్త చనిపోయి, బతికి ఉన్న భార్య) ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల భార్య ల కు సింగరేణి లో ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలి. సిఆర్ఎమ్మెస్ కార్డు కు సంబంధించి కొత్తగా కార్డు కోసం 60 వేల రూపాయలు కాకుండా, సగం అంటే 30 వేల రూపాయలు మాత్రమే తీసుకుని కార్డు ఇవ్వాలి!అలా మానవీయ కోణం లో నిర్ణయం తీసుకోవాలి. రిటైర్డ్ కార్మికుల దీన పరిస్థితి ప్రాక్టికల్ గా నేను చూస్తున్నాను, కొన్ని కుటుంబాల్లో తండ్రి ఉద్యోగం (డిపెండెంట్) చేస్తున్న కొడుకులు కూడ తల్లి, తండ్రుల ఆలనా, పాలనా చూడడం లేదు! వారి ఆసుపత్రి ఖర్చులు భరించడానికి సిద్ధంగా లేరు.అలాంటి వారి పరిస్థితి చాలా దీనంగా ఉన్నది. ఇలాంటి భార్య, భర్తల్లో ఎవరో ఒకరు చనిపోయి, ఒంటరి గా మిగులుతే వారి పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉన్నది, అందుకే మానవీయ కోణంలో సీఎండీ బలరాం జీ!ఆలోచించి వారి వైద్యం విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఒంటరి మహిళలకు సగం డబ్బులు తీసుకోండి!

ఒంటరి రిటైర్డ్ కార్మికుడి భార్యలకు 30 వేలు తీసుకుని సీపీఆర్ ఎమ్మెస్ కార్డు ఇవ్వాలి!బలరాం జీ! మీ ప్రతీ నిర్ణయం మానవవీయ కోణం లో ఉంటుంది!ఈ విషయం లోను మీ దృష్టి కోసం ప్రత్యేక విజ్ఞప్తి!మొత్తంగా సీపీఆర్ఎమ్మెవస్ కార్డు కు ఒక అవకాశం ఇచ్చి 40 వేలు ఉన్న దాన్ని 60 వేలు కట్టాలని సర్కులర్ వచ్చింది. 40 వేలు కట్టలేకే చాలా మంది గతంలో కార్డు తీసుకోలేదు! ఇప్పుడు 60 వేలు అంటున్నారు!గతం లో మాదిరే 40 వేల కు తగ్గించడానికి యూనియన్ నాయకులు ప్రయత్నాలు చేయాలి!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

చేతన

ఉచితాల ఊసులు
ఊటలా ప్రసంగాలు
ఊరిస్తున్నాయి
ఓటరు ఉచితాల
వలలో చిక్కాలని

కాసుల బాసులు
అధికార వారసులు
డాబు దర్పంతో
తూగుటయ్యాలలూగే
రకరకాల మదగజాల ధ్వజాల
ఊరేగింపులు...

సామాన్యుడి ప్రగతి
రథసారథులు కావాలి
అంటూ
కల్ల బొల్లి మాటలు
స్వేచ్ఛా చేపల పై ఆశల వల

రాచకూటములు...
ఓటు ఎవరికి జరుగుబాటు
ఓటు ఎవరికి గెలుపు బాట
చేతనలోకి ఓటరు రావాలి
సగటు మనిషి ఆకలి తీరాలి

రేడియమ్
9291527757

రూపాయి పతనాన్ని ఆపలేమా..!



అమెరికా డాలర్తో పోలిస్తే భారత్ రూపాయి మారకపు విలువ భారీగా పతనం అవుతోంది. గతంలో ఎన్నడు లేని విధంగా రూపాయి విలువ ఆల్ టైం కనిష్టానికి పడిపోయి,రూ: 87.29 క్షీణించి సోమవారం పాతాళానికి పడిపోయింది.ఇంతే కాదు రూపాయి పతనం ఇంకా ఉందనే ఆందోళన వ్యక్తం అవుతుంది. ఈ ప్రభావం ఇప్పటికే వివిధ రంగాలపై కనిపిస్తుంది. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు ఖర్చులు నిమిత్తం గతంలో కంటే అధిక మొత్తంలో చెల్లించాల్సి వస్తుంది, తల్లిదండ్రులు తల్లడిల్లి పోతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు మండిపోతున్నాయి. స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్ల మేర మదుపర్ల సంపద ఆవిరి అయిపోతుంది. దిగుమతులు ఖరీదైపోతున్నాయి, ఈ పరిస్థితి ఎంత కాలం ఉంటుందనే విషయాన్ని ఆర్థిక నిపుణులు అంచనా వేయలేకపోతున్నారు. అమెరికా అధ్యక్షుడు బాధ్యతలు తీసుకున్న వెంటనే ట్రంప్ ప్రకటిస్తున్న నిర్ణయాలు,విధానాల వల్ల డాలర్ ఇంకా బలపడి వర్ధమాన దేశాల కరెన్సీలు బలహీనపడే పరిస్థితి ఉందని చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర పెరుగుతుంది. దీనివల్ల దిగుమతులు భారం అధికమై దేశానికి ఆర్థిక లోటు తీవ్రమౌతుంది. రూపాయి విలువ క్షీణించడానికి మరో కారణం ఆర్థిక పరిస్థితుల్లో ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి ఉద్యోగాల్లో కోత, సరుకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లుఎదురు అవుతున్నాయి. ఇవన్నీ రూపాయి విలువపడిపోవడానికి దోహదపడుతున్నాయి. అమెరికా డాలర్ విలువ రూపాయితో పోల్చితే ఈ సంవత్సరానికి 90కి వరకు చేరిన ఆశ్చర్య పడాల్సింది లేదని నిపుణులు పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడమే దీనికి పరిష్కారం అని నిపుణులు సూచిస్తున్నారు. రూపాయి బలపడినప్పుడే ఇబ్బందులు తగ్గుతా యని, ధరల్లో స్థిరత్వం సాధించవచ్చని వివరిస్తున్నారు.

రూపాయి పతనం:

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్లో రూపాయి విలువ భారత కరెన్సీ చరిత్రలోనే అత్యంత కనిష్ట (క్షీణ) దశకు పతనమవుతోంది. అమెరికన్ డాలర్ తో పోలిస్తే 87.29 కనిష్ట స్థాయికి దిగజారింది. "రూపాయి పతనం గత పది ఏళ్లలో మారకపు విలువ ఎంతగా తగ్గిందంటే?" ఇలా.. 2015- 66.15/ 2016-67.93/2017-63.87/2018-69.77,/2019-71.38 / 2020-73.07/ 2021 -74.34/ 2022-82.74/ 2023-83.21/2024/ 84.70/ డిసెంబర్ 3 దాక. ఆధారం లోకసభలో కేంద్రం వెల్లడించిన వివరాలు.

తాజాగా..3,జనవరి,2025న,రూ:87.29పాతాళానికి దిగజారింది రూపాయి పతనానికి కారణాలు : ఎగుమతుల కన్నా దిగుమతులు ఎక్కువగా ఉండడం.. కరెంటు ఖాతా లోటులిముడి చమురు ధరలు పెరుగుదల తదితర అంతర్జాతీయ మరియు దేశీయంగా ఆర్థిక క్రమశిక్షణ లేమి. లిదుబారా పెరిగిపోవడం. ఎగుమతులు పెంచి, దిగుబతులు తగ్గించుకోవడంలో పాలన విధానంలో చిత్తశుద్ధి లేకపోవడం లాంటి తదితర విధానాల మూలంగా రూపాయి పతనానికి దారితీస్తుంది.మన దేశ జనాభా లో 60శాతం,35 ఏళ్ల లోపు వారే.

అంతుపట్టని హస్తిన ఓటరు మనోగతం

ఢిల్లీ పీఠం ఎవరికి దక్కుతుంది? రెండున్నర దశాబ్దాలుగా అధికారం అందని ద్రాక్షగా మారిన కమలనాథులను ఈసారైనా ఢిల్లీ ఓటర్లు కరుణిస్తారా? లేక వరుసగా మూడోసారి కూడా ఆమ్‌ఆద్మీ పార్టీనే అందలం ఎక్కిస్తారా? డబ్ల్యూ సీట్ల ఢిల్లీ అసెంబ్లీకి బుధవారం జరిగే పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో తెలియాలంటే మరో నాలుగు రోజులు వేచి ఉండాల్సిందే. ఆమాటకొస్తే ఢిల్లీ ఓటరు మనోగతాన్ని అంచనా వేయడం అంత సులభం కాదు కూడా. వారి మనసులో ఏముందో కనిపెట్టడం కాకలుతీరిన రాజకీయ పరిశీలకులకు కూడా ఒక పట్టాన అర్థం కాదనేందుకు పదేళ్ల క్రితం జరిగిన ఎన్నికలను ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అప్పట్లో అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ కు పట్టం కట్టిన హస్తిన ఓటరు, అనూహ్యంగా లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాడు. ఐదేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 62 సీట్లలో ఆప్‌ను గెలిపించిన ఓటర్లు, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీలోని మొత్తం ఏడు పార్లమెంటరీ స్థానాలనూ కమలానికే కట్టబెట్టారు. అందుకనే ఢిల్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఉత్కంఠ రేకెత్తిస్తూ ఉంటాయి. మూడు ప్రధాన పార్టీలు బరిలో ఉన్నా పోటీమాత్రం ఆప్, బిజెపిల మధ్యేనన్న సంగతి ఢిల్లీలో ఎవరినడిగినా చెబుతారు. 2013కు ముందు వరుసగా పదిహేనేళ్లపాటు దేశ రాజధానిని ఏలిన కాంగ్రెస్, ఆప్ ఆవిర్భావంతో తెరమరుగైంది. పూర్వవైభవం కోసం పాకులాడుతున్న ఆ పార్టీ ఈసారి ఎన్నికల్లో సాధించే సీట్లకంటే, ఎవరి ఓట్లను చీలుస్తుందనే అంశమే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. జనాభాలో 67 శాతం మంది మధ్యతరగతి వారే కావడంతో వారి ఓట్లను గంపగుత్తగా కొల్లగొట్టేందుకు ప్రధాన పార్టీలు రెండూ వీలైనన్ని ఉచిత హామీలను గుప్పిస్తూ ప్రచారాన్ని హోరెత్తించాయి. బిజెపి తరఫున కేంద్ర మంత్రులతోపాటు ప్రధాని మోడీ సైతం పలు సందర్భాల్లో ఆప్ నేతల అవినీతి, కేజ్రీవాల్ నిర్మించుకున్న 'అద్దాల మేడ' వంటి అంశాలను ఎన్నికల ప్రచారంలో ప్రధానాస్త్రాలుగా మలచుకున్నారు. మొన్నటి కేంద్ర బడ్జెట్లో 12 లక్షల రూపాయల వరకు ఆదాయ పన్ను మినహాయింపు కల్పించడం ఢిల్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి వేసిన ఎత్తుగడగా విపక్షాలు అభివర్ణించాయి. ఇప్పటికే దుమ్మెత్తిపోస్తున్నాయి. కేజ్రీవాల్ సైతం ఇడిని ఉసిగొల్పి తనను కేంద్రంలోని పెద్దలు జైలుపాలు చేశారంటూ ఓటర్ల సానుభూతిని పొందే ప్రయత్నం చేశారు. అంతటితో ఆగకుండా, యమున నీటిని కలుషితం చేయడం ద్వారా ఎన్నికల్లో ఆప్‌ను బద్నాం చేసేందుకు హర్యానా ముఖ్యమంత్రి కుట్ర పన్నారంటూ ధ్వజమెత్తి, బిజెపి నేతలను ఆత్మరక్షణలో పడవేసేందుకు ప్రయత్నించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గర్భిణులకు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం, అద్దె ఇళ్లలో నివసిస్తున్నవారితో సహా పేదలకు ఉచిత కరెంటు.. ఇలా ఒకటేమిటి, అమలు సాధ్యాసాధ్యాలను పట్టించుకోకుండా అన్ని పార్టీల నేతలూ హామీలను గుమ్మరించారు. ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షాలుగా ఉంటూ, ఢిల్లీ బరిలో కత్తులు దూసుకుంటున్న ఆప్, కాంగ్రెస్‌ల వల్ల చివరికి కమలనాథులే లాభపడతారన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఆప్ నేతలను వెంటాడుతున్న అవినీతి ఆరోపణలు కూడా ఎన్నికల్లో ఆ పార్టీపై ప్రతికూల ప్రభావాన్ని చూపే ప్రమాదం లేకపోలేదు. బిజెపి విషయానికొస్తే, గతంతో పోలిస్తే ఢిల్లీలో ఆ పార్టీ బాగా పుంజుకున్న మాట వాస్తవం. గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు పునరావృతమైన పక్షంలో కమలనాథుల విజయం నల్లేరుపై నడకేనని చెప్పవచ్చు. అయితే, కేజ్రీవాల్‌కు సరిసమానమైన నేత లేకపోవడం ఆ పార్టీకి పెద్ద లోటు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటూ గెలుచుకోలేకపోయిన కాంగ్రెస్ ఈసారి ఉనికి కోసం తాపత్రయపడుతోంది. అయినా ఉచిత హామీలు ఇవ్వడంలో మాత్రం వైరి పక్షాలకు ఏమాత్రం తీసిపోలేదు. ముల్లును ముల్లుతోనే తీయాలన్న నానుడి తరహాలో అవినీతి వ్యతిరేక పోరాటంతో వెలుగులోకి వచ్చి, అధికారాన్ని చేపట్టిన ఆమ్ ఆద్మీ పార్టీపై అదే అవినీతి ముద్ర వేసి అధికారంనుంచి దింపేందుకు బిజెపి చేసిన ప్రచారం ఏమాత్రం ఫలించిందో చూడాలన్నా, తనతో సహా పలువురు పార్టీ నేతలను జైలుపాలు చేసి, అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కమలనాథులు కుట్రలు పన్నారన్న కేజ్రీవాల్ ప్రచారం ఎంతవరకూ పనిచేసిందో చూడాలన్నా ఈ నెల 8 వరకూ వేచి ఉండక తప్పదు మరి!

నేటి మాట

ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాలో తొక్కిసలాట పెద్ద ఘటన కాదు. అతి చేస్తున్నారు. అక్కడ జనసందోహం విషయంలో ఏర్పాట్లను చాలా బాగా నిర్వహిస్తున్నారు. హిందూ క్యాలెండర్ ప్రకారం అత్యంత శుభప్రదమైన రోజుల్లో ఒకటైన మౌని అమావాస్య సందర్భంగా జనవరి 29న తొక్కిసలాట చోటు చేసుకున్నది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక గణాంకాల ప్రకారం ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద తెల్లవారు జామున తొక్కిసలాటలో కనీసం 30 మంది ప్రాణాలు కోల్పోయారు. 60 మంది గాయపడ్డారు. నేను కుంభమేళాకు వెళ్లాను. మేము చక్కని స్నానం చేశాం. అంతా పక్కాగా నిర్వహిస్తున్నారు. తొక్కిసలాట జరిగిందన్నది నిజమే. అది ఎంత పెద్దదో నాకు తెలియదు.

- హేమమాలిని, బిజెపి ఎంపి

అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ఇటీవల తొక్కిసలాట ఘటనలో మరణించిన వారి సంఖ్యను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దాచిపెడుతోంది. ప్రభుత్వం నిరంతరం బడ్జెట్ గణాంకాలు ఇస్తూనే ఉంది. అదే విధంగా మహా కుంభమేళాలో మరణించిన వారి గణాంకాలు సైతం ఇవ్వాలి. అక్కడి ఏర్పాట్లపై స్పష్టత ఇవ్వడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. కుంభమేళా నిర్వహణ బాధ్యతలు ఆర్మీకి అప్పగించాలి. మృతుల సంఖ్య, క్షతగాత్రులకు అందించిన వైద్యం, మందులు, ఆహారం, రవాణా వంటి అన్ని వివరాలను పార్లమెంటుకు సమర్పించాలి. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నిజాన్ని దాచిన వారిని శిక్షించాలని డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

- అఖిలేశ్ యాదవ్, ఎస్‌పి అధినేత

ఢిల్లీ పీఠం దక్కేదెవరికి?

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. అంతే జోరుగా నాయకుల ఆరోపణల స్థాయి, భాషా దిగజారింది. సరే, అది వేరే చర్చ. అదలా ఉంచితే, అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌కు, లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి జై కొడుతూ వస్తున్న ఢిల్లీ ఓటర్లు ఈసారి కూడా అదే వరవడిని కొనసాగిస్తారా? లేక అందుకు భిన్నంగా ఓటేస్తారా? అనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. మరోవంక ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అంశాలపై వివిధ కోణాల్లో చర్చలు జరుగుతున్నాయి. విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అందులోనూ ప్రధానంగా మూడు అంశాలు చర్చకు వస్తున్నాయి. అందులో మొదటిది ఆప్ అవినీతి, రెండవది ఉచిత వరాలు, మూడవది సామాజిక సమీకరణల (అంటే హిందుత్వ, కుల గణన) ప్రభావంపై ఇటు మీడియాలో, అటు రాజకీయ పార్టీలు, ప్రజల్లోనూ చర్చ జరుగుతోంది. మూడు ప్రధాన పార్టీలు, ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్), అలాగే బిజెపి, కాంగ్రెస్ ఉచిత వరాలు అందలం ఎక్కిస్తాయని కొంతలో కొంత ఆశపడుతున్నాయి. ముఖ్యంగా, అధికార ఆప్ వరసగా మూడు పర్యాయాలు తమను అధికార పీఠం ఎక్కించిన ఢిల్లీ ఓటర్లు తమ పదేళ్ల ఫ్లస్ పాలనలో అమలు చేసిన సంక్షేమ (ఉచిత) పథకాలకు, కొత్తగా ప్రకటించిన తాజా ఉచిత వరాలకు ఓటేసి మరో మారు అధికార అప్పగిస్తారని ఆశపడుతోంది. అలాగే, కాంగ్రెస్ కూడా ఆప్‌కు పోటీగా ఉచిత హామీలను కురిపించి ఓట్ల పంట పండించుకోవాలని చూస్తోంది. చివరకు, బిజెపి కూడా, నలుగురితో నారాయణ గుంపులో గోవింద అన్నట్లు, మేము సైతం.. అంటూ ఉచిత గళం ఎత్తుకుంది. అయితే, ఉచితం ఒక్కటి గట్టెక్కిస్తుందనే భరోసా లేకనో ఏమో, అన్ని పార్టీలు, ముఖ్యంగా ప్రధాన ప్రత్యర్థులుగా భావిస్తున్న ఆప్, బిజెపి కొత్త కొత్త వ్యూహాలకు పదును పెడుతున్నాయి.

ఇటు ఆప్, అటు బిజెపి నాయకులు అలవికాని హామీలతోపాటుగా, అదుపుతప్పి పరస్పర ఆరోపణలకు దిగుతున్నారు. చివరకు ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ బిజెపి పాలిత పొరుగు రాష్ట్రం హర్యానా ప్రభుత్వం ఢిల్లీకి వచ్చే యమునా నదీ జలాలో విషం కలిపిందని ఆరోపించారు. నిజానికి ఇది చాలా తీవ్రమైన ఆరోపణ. ప్రజల ప్రాణాలకు సంబంధించిన విషయం, ఒక మాజీ ముఖ్యమంత్రి ఆధారాలు లేకుండా ఇలాంటి ఆరోపణ చేస్తారని అనుకోలేం.అందుకే, ఈ ఆరోపణకు సంబంధించి ఆయన వద్ద ఏవైనా ఆధారాలు ఉంటే కోర్టుకు సమర్పించాలని హర్యానా హైకోర్టు ఆదేశించింది. నిజానికి, ఆయన వద్ద ఆధారాలు ఉంటే, ఆయన కేంద్ర ప్రభుత్వ దృష్టికి, కాదంటే సర్వోన్నత న్యాయస్థానం దృష్టికో తీసుకు వెళ్ళవలసినది. కానీ, ఆయన రాజకీయ ఆరోపణగా వినియోగించుకున్నారు. దీని బట్టి చూస్తే ఢిల్లీ ఎన్నికలకు రాజకీయ పార్టీలు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నాయో (ఏ స్థాయికి దిగజారుతున్నాయో అనలేమో) అర్థం చేసుకోవచ్చును. అంతేకాదు, రాజకీయ పార్టీల ఆలోచనలు ఎంతలా దిగాజారుతున్నాయో, ఎంతలా కలుషితం అవుతున్నాయో ఈ ఉదంతం మరో మారు ధ్రువీకరించింది.

అదొకటి అయితే అధికార ఆప్ అవినీతిని అటు బిజెపి, ఇటు కాంగ్రెస్ టార్గెట్ చేస్తున్నాయి. ముఖ్యంగా, లిక్కర్ కుంభకోణం మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చుచేసి తమ కోసం నిర్మించుకున్న అధికార నివాసం శేషమహల్ లోపల దాగున్న వైభోగాలు, వాటికి తోడు మొహల్లా దవాఖానాలు, ఇతర ప్రజాపద్ధలకు సంబంధించి కాగ్ నివేదిక ఎత్తిచూపిన అపకతవకలు, అక్రమాల లక్ష్యంగా ప్రతిపక్ష బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఆరోపణ అస్త్రాలను సంధిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలను ప్రజలు ఎంతవరకు విశ్వసిస్తున్నారు అనేది ఫిబ్రవరి 8 గానీ తెలియదు. అయితే అన్నా హజారే సారథ్యంలో జరిగిన అవినీతి వ్యతిరేక ఆందోళన ద్వారా రాజకీయ అవతార ఎత్తిన అరవింద్ కేజ్రీవాల్ కడుపున పురుడు పోసుకున్న ఆప్, పదేళ్ళ పైబడిన పాలనలో చోటుచేసుకున్న అవినీతి ఆరోపణలను ప్రజలు ఏ విధంగా తీసుకుంటున్నారు? అవినీతి ఆరోపణలు ఓటర్లను ఏ మేరకు ప్రభావితం చేస్తాయి? అనేది, ప్రస్తుతం వెయ్యి డాలర్ల ప్రశ్నగా పరిశీలకులు భావిస్తున్నారు. అయితే, గత అనుభవాల ఆధారంగా చూస్తే మినహాయింపులు లేకుండా రాజకీయ వ్యవస్థ అంతటా వ్యాపించిన అవినీతిని ఓటర్లు అన్ని సందర్భాలో ఒకేలా చూస్తారని అనుకోలేం. అలాగే అవినీతి అంశం అందరినీ ఒకేలా ప్రభావితం చేస్తుందని అనుకోలేమని సెఫాలజిస్టులు, రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అలాగే, హద్దులు దాటిన అవినీతిని, ముఖ్యంగా ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చిన పార్టీలు, నాయకుల అవినీతిని ప్రజలు అసలు అంగీకరించరని చరిత్ర చెపుతోంది. అందుకు తెలంగాణలో బిఆర్ఎస్ ఓటమి సహా చాలా చాలా ఉదాహరణలే ఉన్నాయి. అందుకే అవినీతి వ్యతిరేక పోరాటం ద్వారా పురుడుపోసుకున్న ఆప్ ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఢిల్లీ ఓటర్లు చీపురు

తిరగేస్తారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అందుకే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై వస్తున్న ఊహాగానాలు ఢిల్లీలోనే కాదు, దేశ వ్యాప్తంగా ఆసక్తి రేపుతున్నాయి. ఢిల్లీ ఓటర్లు అవినీతికి ఓటేస్తారా? ఓడిస్తారా? అనే ప్రశ్న ప్రధానంగా వినవస్తోంది. అవినీతి ఆరోపణలకు భయపడవలసిన అవసరమే లేదని, ఇటు కాంగ్రెస్ నాయకులకు, అటు అధికార గణాలకు ఒక విధమైన భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇచ్చిన భరోసా కారణంగానో ఏమో కాంగ్రెస్ నాయకులు (అందరూ కాదు) అదే బాటలో ఉత్సాహంగా ముందుకు సాగారు. ఆకాశమే హద్దుగా ఆస్తులు సంపాదించుకున్నారు. అవినీతి సౌధాలను నిర్మించుకున్నారు. ఇది రాజకీయ ప్రత్యర్థులు చేసిన ఆరోపణ కాదు. సమయ సందర్భాలు వేరైనా, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కర్ణాటక మాజీ స్పీకర్ కెఆర్ రమేష్ కుమార్ 'గాంధీ, నెహ్రూల పుణ్యాన కాంగ్రెస్ నాయకులుగా మనం తరతరాలకు సరిపడా సంపదను కూడా బెట్టుకున్నామని బహిరంగంగానే అంగీకరించారు. అవును, మనీలాండరింగ్ ఆరోపణలపై తమ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించిన సమయంలో రమేష్ కుమార్, నెహ్రూ మొదలు సోనియా గాంధీ వరకు నాలుగు తరాల గాంధీ, నెహ్రూల పేరున మూడు నాలుగు తరాలకు సరిపడ సంపాదించుకున్నామని, అందుకు ప్రతిగా ఇప్పుడు సోనియా గాంధీకి అండగా నిలిచి రుణం తీర్చుకోవాలని కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. అంటే, గాంధీ, నెహ్రూల కుటుంబ అండదండలతో కాంగ్రెస్ నాయకులు కుబేరులు అయ్యారని కాంగ్రెస్ నాయకుడే అంగీకరించారు. నిజానికి, రమేష్ కుమార్‌కు చాలా ముందుగా, కాంగ్రెస్ అగ్రనేత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పాలనలో అవినీతి అంద నంత ఎత్తుకు ఎదిగిపోయిందని ఆందోళన వ్యక్తపరిచారు. పేద ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ప్రతి రూపాయిలో కేవలం 15 పైసలు, అంతకంటే తక్కువ మాత్రమే నిజమైన లబ్ధిదారులకు చేరుతోందని, మిగిలిన మొత్తం మధ్య దళారీలు/ కాంగ్రెస్ నాయకుల జేబుల్లోకి పోతోందని పార్టీ వేదిక నుంచే ప్రకటించారు. ఆఫ్ కోర్స్, రాజీవ్ గాంధీ చెప్పింది అక్షర సత్యం కాకపోవచ్చును. కానీ, కాంగ్రెస్ పార్టీ అవినీతికి పర్యాయపదంగా మారిపోయిందనే అభిప్రాయానికి బలాన్ని చేకూర్చింది. అలాగే, రాహుల్ గాంధీకి మిస్టర్ క్లీన్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. అయితే, ఆ తర్వాత కాలంలో బోఫోర్స్ కుంభకోణం వెలుగు చూసింది. రాజీవ్ గాంధీ మిస్టర్ క్లీన్ ఇమేజ్ మసకబారిపోయింది. రాజీవ్ గాంధీ వ్యక్తిగత ఇమేజ్‌తో పాటుగా కాంగ్రెస్ పార్టీ ఇమేజ్ కూడా మసకబారి పోయింది. 1984లో రాజీవ్ గాంధీ నేతృత్వంలో 404 సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ, ఐదేళ్ళ తర్వాత 1989లో అదే రాజీవ్ గాంధీ సారథ్యంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అందులో సగం సీట్లు కూడా గెలవలేదు. కేవలం 197 స్థానాలకే పరిమితం అయింది. ఒక



విధంగా చూస్తే బోఫోర్స్ కుంభకోణం రాజీవ్ గాంధీ క్లీన్ ఇమేజ్ ని చెరిపేయడమే కాకుండా, కాంగ్రెస్ మళ్ళీ కోలుకోలేని విధంగా దెబ్బతీసింది. ఇక ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఏ ఎన్నికల్లోనూ సంపూర్ణ మెజారిటీ సాధించలేకపోయింది. అలాగే, 2004 నుంచి 2014 వరకు సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ సారథ్యంలో ఏర్పడిన ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పదేళ్ళ కాలంలో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంది. పర్యవసానంగా కాంగ్రెస్ పార్టీ ఓటమి వెంట ఓటమిని ఎదుర్కొంటోంది. రాజీవ్ గాంధీ బోఫోర్స్ కుంభకోణం కాంగ్రెస్ పార్టీని 200 సీట్లకు పరిమితం చేస్తే, సోనియా మన్మోహన్ ప్రభుత్వ అవినీతి చిట్టా, మూడంకెలకు దూరం చేసింది. వరసగా 2014, 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనీసం వంద స్థానాలను గెలవలేకపోయింది. 2024 లో అనేక పార్టీలతో జట్టుకట్టి 'ఇండియా' కూటమిగా ఏర్పడిన కూడా కాంగ్రెస్ పార్టీ స్కోర్ వందకు ఒక్కటి తక్కువ దగ్గరే ఆగిపోయింది. అంతేకాదు, అరడజనుకు పైగా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యమే లేదు. ఒకటి రెండు రాష్ట్రాలు మినహా మరే రాష్ట్రంలోనూ హస్తం పార్టీ స్కోర్, ఐదు అంకెను చేరలేదు. అలాగే, రాష్ట్రాల లోనూ... మూడంటే మూడే రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది. అంటే రాజీవ్ గాంధీ బోఫోర్స్ కుంభకోణం మొదలైన కాంగ్రెస్ పతన ప్రయాణం... సోనియా, మన్మోహన్ ఏలుబడిలో వెలుగు చూసిన అవినీతి భాగోతం మీదగా సాగుతోంది. సో... రేపటి ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ గెలుపు ఓటముల్లో 'అవినీతి' ఒక ప్రధాన కొలమానం కానుంది. అవినీతి వ్యతిరేక పోరాటం ద్వారా పురుడు పోసుకున్న పార్టీ చివరకు అవినీతి పరీక్షకు నిలవపలసి రావడం.. 'ఆప్' గెలుపు ఓటములను మించిన విషాదం.

రాజనాల బాలకృష్ణ
9985229722

పంట భూముల్లోకి పరిశ్రమలు వస్తే..

పాలనా పగ్గాలు చేపట్టగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 2024లో దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో మొదటిసారిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా రాష్ట్రానికి రూ. 40 వేల కోట్లకు పైగా పెట్టుబడుల ఒప్పందాలు కుదిరాయి. ఆగస్టు 2024లో అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో మరో రూ. 36 వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. దీంతో తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం రూ. 76,232 కోట్ల మేర పెట్టుబడులను సాధించుకోగలిగింది. మరోసారి రాష్ట్రంలో విదేశీ పెట్టుబడుల యాత్రలో భాగంగా గత నెల ముఖ్యమంత్రి, తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంతో కలిసి సింగపూర్‌లో మూడు రోజులు పర్యటించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక ఎఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటుకు ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్‌తో రూ. 3,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదిరింది. దాదాపు రూ. 450 కోట్లతో నగరంలో భారీ ఐటి పార్కు ఏర్పాటుకు క్యాపిటల్యాండ్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. సింగపూర్ నుంచి సిఎం బృందం దావోస్ పర్యటన చేపట్టింది. దావోస్‌లో ఈ నెల 20 నుండి నాలుగు రోజులపాటు సాగే ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బృందంతో పాల్గొన్నారు. 21వ తేదీన అక్కడి తెలంగాణ పెవిలియన్‌లో రూ. 15 వేల కోట్లతో వివిధ ప్రాజెక్టుల కోసం ఒప్పందాలు కుదిరాయి. 22న ఒకే రోజు రూ. 56300 కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. ఇందులో సన్ పెట్రో కెమికల్స్ అనే సంస్థ తెలంగాణలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. చివరి రోజైన 23 నాడు ఏకంగా రూ. 91500 కోట్ల పరిశ్రమ స్థాపనకు ఒప్పందాలు జరిగాయి. ఇవే కాకుండా మరెన్నో విదేశీ కంపెనీలతో కూడా ఆ వేదికగా ఒప్పందాలపై సంతకాలు అయ్యాయి. ఇలా దావోస్ వేదికపై ఈసారి మొత్తం రూ.179 వేల కోట్ల పెట్టుబడుల రాకకు దారి పడింది. అదే వేదికపై నుండి పెట్టుబడుల ఆకర్షణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి ప్రమాణాల నగరంగా అభివృద్ధి చేస్తామని అంటున్నారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో హైద్రాబాద్‌ను కాలుష్యరహితంగా నెట్‌జీరో సిటీగా తీర్చిదిద్దుతామంటున్నారు. నగరంలో మౌలిక సదుపాయాలు, నైపుణ్య మానవ వనరులు, అనువైన వాతావరణం అన్ని ఉన్నాయని పెట్టుబడిదారులకు హామీ ఇస్తున్నారు. ఇలా వేల కోట్ల పెట్టుబడులు, ముఖ్యమంత్రి హామీల వార్తలు పత్రికల్లో చూస్తుంటే హైదరాబాద్ ఎంత అభివృద్ధి చెందుతోంది అని ఆనందం పడాలా లేక ఈ పరిశ్రమలన్నీ నగరం చుట్టూ విస్తరించాక రాబోయే విపత్తులు గుర్తొచ్చి బెంగపడాలా అనే సందిగ్ధం మొదలైంది. నిజంగా రేవంత్ రెడ్డి అంటున్నట్లుగా తెలంగాణ అంత సిద్ధంగా ఉందా? హైదరాబాద్‌లో పరిశ్రమలు వస్తే తెలంగాణ మొత్తం అభివృద్ధి చెందుతుందా? అసలు అభివృద్ధి అంటే ఏమిటి? అనే మౌలిక ప్రశ్నలకు సమాధానం కావాలి. ఈ పెట్టుబడుల ఒప్పందాల ద్వారా వచ్చే పరిశ్రమల స్థాపనకు ప్రధానంగా తెలంగాణ నేలపై వేల ఎకరాల స్థలం కావాలి. ప్రభుత్వం దగ్గర అంత భూమి ఉన్నదా? మరో ప్రధాన సమస్య కాలుష్యం. పరిశ్రమల ద్వారా వచ్చే కాలుష్యం వల్ల చుట్టూ ఉన్న గ్రామాలు, పంట భూములకు రక్షణ ఎవరు కల్పిస్తారు? రెండు నెలల క్రితం హైదరాబాద్ కు 130 కి.మీ. దూరంలో ఉన్న లగచర్ల అనే గ్రామం ఫార్మా విలేజీకి మా భూములు ఇచ్చేదిలేదని అధికారులకు ఎదురు తిరిగి వార్తల్లోకి ఎక్కింది. ఆ ప్రతిపాదనను రద్దు చేసిన ప్రభుత్వం మందుల కంపనీ కాదు వేరేవి పెడతామని భూసేకరణ కోసం కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. దేనికీ భూములు ఇవ్వమని ఆ గ్రామస్థులు కరాఖండిగా చెప్పేస్తున్నారు. వద్దంటున్నా ఆగకుండా ఇంత తొందరగా మరో ప్రకటన ఇచ్చి ప్రభుత్వం ఎందుకు తొందర పడుతుందో అర్థం కాదు. ప్రజల అంగీకారం లేకుండా భూసేకరణ చట్టబద్ధం కాదు. భూసేకరణ కోసం గ్రామసభలో తీర్మానం కావాలి, అందులో 80% యజమానుల అంగీకారం ఉండాలని చట్టంలో ఉంది. భూమికి బదులు భూమి లేదా తగిన నష్టపరిహారం, ఇంటి స్థలం, కంపెనీలో ఉద్యోగం అనే ఆశలు చూపినా వీటిలో ఏది సక్రమంగా అమలు కావడం లేదు. భూమికి మార్కెట్ ధర చెల్లించలేదని కోర్టుల చుట్టూ తిరుగుతున్న గ్రామీణులు ఎందరో ఉన్నారు. పదేళ్ల క్రితం సాగు ప్రాజెక్టుల కోసం చేసిన భూసేకరణ చిక్కులే ఇంకా తేలలేదు. ఈ నేపథ్యంలో కొత్త పెట్టుబడుల ఒప్పందాలతో ఎన్ని గ్రామాలు, ఎన్ని ఎకరాల భూములు మాయమవుతాయో తెలియదు. ఓ లెక్కా పత్రం లేకుండా ముఖ్యమంత్రి అక్కడ ఒప్పందాలపై సంతకాలు పెడుతుంటే ఇక్కడ భూములు వణుకుతున్నాయి. పంట భూములన్నీ పరిశ్రమలకు కట్టబెట్టి రైతు కుటుంబాలను రోడ్డున పడేయడం అభివృద్ధి కాదు. ఆ పరిశ్రమల్లో కుటుంబానికి ఒక ఉద్యోగం ఇచ్చినా.. అదేదో వాచ్‌మన్ లాంటిదే ఉంటుంది. ఎందుకంటే ఆ పరిశ్రమలకు అవసరమయ్యే నైపుణ్యాలు గలవాళ్ళు ఆ కుటుంబాల్లో ఉండరు. ప్రయివేట్ రంగానికి ఎప్పుడు తమ ప్రయోజనాలే ప్రధానం. ఎప్పుడూ ఇచ్చిన మాట నిలుపుకోదు. అనంతపురంలోని కియా కార్ల ఫ్యాక్టరీ భూములు కోల్పోయిన వారికి పనులీయకుండా ఇప్పటికీ తిప్పుకుంటున్న వార్తలు వస్తున్నాయి. మరి ముఖ్యంగా కంపెనీ ఉద్యోగాల విషయానికొస్తే ఉద్యోగ భద్రత అసలే ఉండదు. పని గంటలు వారిష్టమే. మన కార్మిక చట్టాలు, ఉద్యోగ సంఘాలు అక్కడ చెల్లవు. కంపెనీ ఉద్యోగం అనగానే సంబరపడేంత సీనేమీ అక్కడ లేదు. ఒక ప్పుడు నగరం చుట్టూ పళ్ళతోటలు, కూరగాయల, పూలసాగు ఉండేది. ఇప్పుడు వందల కి.మీ. దూరం నుండి అవి నగరానికి వస్తున్నాయి. ఇప్పటికే హైదరాబాద్ చుట్టూ ఉన్న ఎన్నో గ్రామాల వ్యవసాయ భూములు ఐటి పరిశ్రమలకు ధారాదత్తం అయ్యాయి. వాటి వల్ల గ్రామీణులకు దక్కింది కూలి బతుకే. ఆ రోజుల్లో లక్షలకే మురిసిపోయి కోల్పోయినవారి భూములు ఇప్పుడు కోట్ల ధరలు పలుకుతున్నాయి. గ్రామీణులు రెంటికీ చెడ్డారు. అందుకోసం పారిశ్రామిక అభివృద్ధి ఏ మేరకు జరగాలి, సాగు భూముల పరిస్థితి ఏమిటి, ఈ ఒప్పందాల వల్ల సామాన్యుడికి ఒరిగేదేమిటి అనే అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.



బి.నర్సన్
94401 28169

బీహార్, ఎపి బడ్జెట్టా?

దేశమంతా ఎంతో ఆసక్తిగా చూస్తున్న 2025–26 ఏడాదికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 50,65,345 లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. దీంతో అందరి చూపు బడ్జెట్ మీదే ఉంది. ఏయే శాఖకు ఎంత కేటాయింపులు ఉంటాయి, పన్ను మినహాయింపుల దగ్గర నుంచి ధరల వరకు వేటి మీద బడ్జెట్ ప్రభావం ఎంత

05022025-DIS-04_Layout 1 2/5/2025 2:34 AM Page 1

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. e-mail: editpage@ntnews.com

నమస్తే తెలంగాణ

పాతాళానికి రూపాయి

రిజర్వ్ బ్యాంకు ద్రవ్య విధానాన్ని సమీక్షించేందుకు ఇంకా కొన్ని రోజులే ఉందనగా రూపాయి దారుణంగా రికార్డు స్థాయిలో పతనమైంది. డాలరు విలువతో పోలిస్తే రూ. 87 దిగువకు జారిపోవడంతో ద్రవ్యోల్బణ భయాలు అలముకుంటున్నాయి. చైనా, మెక్సికో, కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధం ప్రకటించిన నేపథ్యంలో డాలరు సూచీ గణనీయంగా 1.24 శాతం పైకి పోవడం ఫలితంగానే రూపాయి లోలోతుల్లోకి కుంగిపోయింది. సోమవారం రోజువారీ ట్రేడింగ్‌లో అత్యధికంగా నష్టపోయి 87.29గా నమోదైంది. రాబోయే రోజుల్లో మరింతగా పతనమవుతుందని కూడా హెచ్చరికలు వెలువడుతున్నాయి. రూపాయి విలువ పడిపోవడం వల్ల డాలరు కొనుగోలు మరింత కష్టతరమవుతుంది. దిగుమతుల చెల్లింపు భారమవుతుంది.

రూపాయి పతనంతో భారత ఆర్థిక వ్యవస్థపై చాలావరకు ప్రతికూల ప్రభావం పడుతుంది. దిగుమతుల విలువ, ముఖ్యంగా ముడిచమురు ధర గణనీయంగా పెరుగుతుంది. దీని ప్రభావం అన్నిరంగాల్లోనూ కనిపిస్తుందని ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అంతేకాకుండా పెట్టుబడులు తరలిపోతాయి. విదేశీ రుణాలు తీసుకున్న కంపెనీలకు వడ్డీ చెల్లింపులు భారమవుతాయి. సామాన్యులు ద్రవ్యోల్బణం కింద నలిగిపోతారు. ఉప్పులు, పప్పులతో సహా అన్ని నిత్యావసర సరుకుల ధరలు కొండెక్కుతాయి. ఎక్కువగా దిగుమతుల మీద ఆధారపడే ఎలక్ట్రానిక్స్ రంగం మీద ఒత్తిడి అధికంగా ఉంటుంది. విదేశీ చదువులు మరింత ఖరీదవుతాయి. బ్రిక్స్ చొరవలో భాగంగా డాలరు మారకం నుంచి వైదొలగాలని భారత్ భావిస్తున్నది. అలా డాలరును వదిలేస్తే భారత్ దిగుమతులపై టారిఫ్ పెంచుతానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల ప్రచారం జరుగుతున్న రోజుల్లోనే హెచ్చరించారు. ఆ తాఖీదు కార్యరూపం దాలిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు.

'రూపాయి విలువ తగ్గలేదు.. డాలరు విలువ పెరిగింది.. అంతే' అనేది కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వాదన. 'డాలరుతో పోలిస్తే రూపాయి బలహీన పడటంపై నేను కూడా ఆందోళన చెందుతాను. కానీ ఇతర కరెన్సీల మారకంలో స్థిరంగా ఉంది' అని ఆమె చెప్పుకొచ్చారు. కానీ మనదేశ వాణిజ్యంలో 86 శాతం డాలరు మారకంగానే జరుగుతుందనేది మరువరాదు. మిగిలింది కేవలం 14 శాతం మాత్రమే. రూపాయి పతనానికి ప్రముఖంగా కనపడే కారణాల్లో విదేశీ సంస్థాగత మదుపరులు వాటాలు వదిలించుకునే పనిని ఎడతెరిపి లేకుండా చేస్తుండటం అనేది ఒకటి. భారీగా పెరుగుతున్న వాణిజ్య లోటు మరో కారణంగా చెప్పవచ్చు. రెండూ కలిసి రూపాయిపై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నాయి. రూపాయి పతనం వల్ల కొన్ని ప్రయోజనాలూ ఒనగూరుతాయి. భారతీయ ఎగుమతుల్లో పోటీతత్వం పెరుగుతుంది. భారత్‌కు డాలర్లు పంపించే ప్రవాసుల సంపద కూడా పెరుగుతుంది. ఇండియాలో ఎగుమతి సంపాదన విలువా పెరుగుతుంది. ఐటీ, ఫార్మా వంటి ఎగుమతి ఆధారిత పరిశ్రమలు దీనివల్ల లాభపడటమూ జరుగుతుందనేది వాస్తవం. అయితే అసలు సమస్యతో పోలిస్తే ఇవి లెక్కలోకి వచ్చేవి కావు. రిజర్వ్ బ్యాంక్ త్వరలో చేపట్టనున్న దిద్దుబాటు చర్యల మీదే రూపాయి భవిత ఆధారపడి ఉంటుందని చెప్పక తప్పదు.

బహుజనుల మీద ముసుగు దాడి

అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ బహుజన వధూవరులను ఆశీర్వదిస్తూ 2014 అక్టోబర్‌లో కల్యాణలక్ష్మి పథకం తెచ్చిండు. అప్పటి నుంచి 2023 సెప్టెంబర్ నాటికి 6.35 లక్షల బీసీ కొత్త జంటలు ఈ పథకం కింద కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నయి. కేసీఆర్ దిగిపోయాక వచ్చిన ఇంకో 1.65 లక్షల కొత్త జంటల దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి. ఈ పెండింగ్ దరఖాస్తుల వాళ్లు కొత్తగా పెళ్లయిన వారు కాబట్టి ఇంకా వీరికి సంతానం కలగలేదనే అనుకుందాం. పాత వారిలో కూడా వెయ్యి జంటలకు పిల్లలు పుట్టలేదు అనుకుందాం. వీళ్లు పోగా మిగతా 6.34 లక్షల జంటలకు ఇద్దరి చొప్పున లెక్కేసినా 12.68 లక్షల మంది బీసీ బిడ్డలు పుట్టాలి కదా! కానీ ఈ పదేండ్ల కాలంలో కేవలం 11.44 లక్షల మంది మాత్రమే బీసీ జనాభా పెరిగినట్టు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం లెక్కలు కట్టింది.

వర్ధెల్లి వెంకటేశ్వర్లు

మేం ఎంత మందిమి ఉన్నామో.. రాజ్యాధికారంలో మాకంత వాటా ఉండాలనేది బీసీల చిరకాల స్వప్నం. మండల్ కమిషన్ నుంచి ఇప్పటి వరకు బీసీ రిజర్వేషన్లపై ఎప్పుడూ ఏదో రచ్చ జరుగుతూనే ఉంది. ముఖ్యంగా చట్టసభల్లో అంటే అసెంబ్లీ, పార్లమెంటులో ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ ఉంది. బీసీలకు లేదు. బీసీల ఆకాంక్షను పసిగట్టిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచుతామని 2023 కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చింది. 2024 నవంబర్ మాసంలో హడావుడిగా కులగణన చేసినట్టు కలరింగ్ ఇచ్చింది. ఎట్ట కేలకు కట్టుకథలతో అల్లిన కాకి లెక్కలను అసెంబ్లీలో పెట్టింది. రాష్ట్రంలో బీసీల జనాభా 46.25 శాతం మాత్రమేనని, ముస్లిం బీసీలు 10. 08 శాతం ఉన్నట్టు చెప్పింది. హిందూముస్లిం బీసీలను కలుపుకొంటే మొత్తం బీసీ జనాభా 56.33 శాతం మించడం లేదని క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు.

దేశ జనాభాలో బీసీలు 52 శాతం ఉన్నారని 1980లో మండల్ కమిషన్ తేల్చి చెప్పింది. ఉత్త రాదితో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో బీసీ జనాభా ఎక్కువగా ఉన్నదని అదే కమిషన్ నిర్ధారించింది. ఈ మౌలిక సూత్రాన్ని బేస్ చేసుకొనే తెలంగాణలో బీసీ కుల సంఘాలు తమది 60 శాతం జనాభా అని వాదిస్తూ వస్తున్నాయి. ఇది ఉజ్జాయింపే అయినా వాస్తవ లెక్క కూడా ఒకటి, అర శాతం అటూ ఇటుగా ఇదే.

> **గొప్ప విభాజక సంవత్సరం 1921 నుంచి భారత దేశ జనాభా స్థిరంగా పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కాలంతో పాటుగా తెలంగాణ బీసీ జనాభా కూడా పెరుగుతుంది. గొప్ప విభాజక సంవత్సరం ప్రకటనను అనుసరించి పెరగాలి కూడా. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రోకు తప్పిన లెక్క చెప్తున్నది. బీసీ జనాభా 46.25 శాతమే ఉందట.1980లోనే 52 శాతం బీసీలు ఉన్నారని మండల్ కమిషన్ నిగ్గు తేల్చిన నాటి నుంచి దేశ జనాభా పెరుగుతూ పోతుంటే తెలంగాణలో మాత్రం బీసీ జనాభా ఎందుకపోయిందా? అనేది రేవంత్‌రెడ్డి తేల్చి చెప్పాల్సిన ప్రశ్న.**

తెలంగాణలో బీసీ జనాభా పెరుగుదలకు కల్యాణలక్ష్మి పథకమే ఓ కొలమానం. 2018 మార్చి నాటికి 2.1 లక్షల జంటలు దరఖాస్తు చేసుకున్నాయి. 2021 సెప్టెంబర్ నాటికి 4.13 లక్షల జంటలు, 2022 నవంబర్ నాటికి 5.23 లక్షల జంటలు, 2023 సెప్టెంబర్ నాటికి 6.35 లక్షల స్త్రీ పురుష జంటలు పెండ్లి చేసుకున్నాయి. 2023 అక్టోబర్ నుంచి 2024 సెప్టెంబర్ నాటికి 1.65 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యమంత్రిగా కేసీఆర్ దిగిపోయే నాటికి కల్యాణలక్ష్మి కింద 11.79 లక్షల మంది బీసీ,ఎస్సీ, ఎస్టీ వధూవరులు.. షాదీముబారక్ కింద 2.14 లక్షల ముస్లిం జంటలు దరఖాస్తు చేసుకున్నాయి. మొత్తం 13.93 లక్షల దరఖాస్తుల్లో బీసీలు7 లక్షల మంది. ఈ లెక్కన చూసుకున్నా బీసీల వాటా 50.1 శాతానికి మించే ఉంది. ఉద్యోగులు, ఆర్థిక స్థిరత్వం, ఇన్‌కమ్ టాక్స్ కట్టే బీసీలు ఇందులోకి రాలేదు. వాళ్లను కూడా కలుపుకొంటే ఇంకో 6.5 లక్షల జంటలు అదనం. తొమ్మిదేండ్ల కాలంలో 14.45 లక్షల బీసీలు పెండ్లి చేసుకున్నారు. వీళ్లకు ఇద్దరేసి పిల్లల చొప్పున లెక్కలు కడితే 28.90 లక్షల మంది కొత్త బీసీ జనాభా వచ్చినట్టే. కానీ, విచిత్రంగా ఈ పదేండ్ల కాలంలో 21.52 లక్షల మంది బీసీలు చనిపోయినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే నివేదించిందని ఆ పార్టీ ఎమ్మెల్సీ ఒకరు ఆందోళన చెందటం గమనార్హం.

> **వాస్తవ లెక్కలను విస్మరించి, అంచనాలకు, ఊహకు కూడా అందనంతగా బీసీ జనాభా 46.25 శాతానికి తగ్గిందనే లెక్కలు ప్రజల ముందు పెట్టడంలో అంతర్యం ఏమిటి? బీసీ రిజర్వేషన్ల ప్రస్థావన వచ్చిన ప్రతిసారి ఓసీల రిజర్వేషన్ల గురించి కూడా చర్చ వస్తున్నది. మీ దగ్గర ఉన్న సమాచారం ఏంటి? శాస్త్రీయంగా ఏదైనా కమిషన్ నివేదిక ఉన్నదా? అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి.**

2014లో కేసీఆర్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం తెలంగాణ ఓసీల జనాభా కేవలం 9.77 శాతం ఉన్నట్టు తేలింది. రేవంత్‌రెడ్డి కుల గణనలో మాత్రం వారు 13.31 శాతానికి పెరిగినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం లెక్కలు తీసింది. ఓసీల జనాభా 10 శాతానికి మించే ఉన్నదని చెప్పే ప్రయత్నంలో బీసీ జనాభా శాతాన్ని కుదించినట్టు స్పష్టంగా కనిపిస్తున్నది. బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభాను తగ్గించి రిజర్వేషన్లను కుదించేందుకు కాంగ్రెస్ నేతలు ఎత్తులు వేస్తున్నారు. ఈ సర్వేను ముందుగా కాంగ్రెస్ పార్టీలోని బీసీ ప్రజా ప్రతినిధులు వ్యతిరేకించాలి. తప్పుడు నివేదికలు రూపొందించిన ప్లానింగ్ అధికారులను నిలదీయాలి. కానీ దురదృష్టవశాత్తు ఈ అంకెల గారడీకి కాంగ్రెస్ బీసీ నేతలు వత్తాసు పలకటం విచారకరం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీసీ సంక్షేమశాఖ 2020లో అప్‌డేట్ చేసిన వివరాల ప్రకారం.. తెలంగాణలో మొత్తం 112 వెనుకబడిన కులాలు ఉన్నాయి. గ్రూప్-ఏలో 43, గ్రూప్-బీలో 23, గ్రూప్-సీలో ఒకటి, గ్రూప్-డీలో 31, గ్రూప్-ఈలో 14 కులాలు ఉన్నాయి. అన్ని బీసీ కులాలకు కలిపి 29 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులాల వారీగా సామాజిక, ఆర్థిక అంశాల వివరాలు సేకరించి ఉంటే నిజంగా బీసీల జనాభా ఎంత ఉందో, వారి జీవన ప్రమాణాలు ఎలాఉన్నాయో బయటపడేది. ఇవేమీ లేకుండా కులగణన చేశామని హడావుడి చేయడం, 42 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపడం ఒక బూటకం. ఇదేదో చరిత్రలో నిలిచిపోయే ఘట్టం అన్నట్టుగా సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు.

38 ఏండ్ల కిందనే 1986లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం ఎన్టీఆర్ బీసీ రిజర్వేషన్ల మీద ముర్రీధర్‌రావు కమిషన్‌ను వేశారు. ఆయన సిఫార్సు ప్రకారం ఎన్టీఆర్ బీసీ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 44 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేశారు. కానీ పెంచిన రిజర్వేషన్లను కోర్టు కొట్టేసింది. పార్లమెంటు ఆమోదం లభించలేదు.

> **2010లో కృష్ణమూర్తి వర్సెస్ కర్ణాటక ప్రభుత్వం కేసులో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు, జనాభా లెక్కలు లేకుండా ఏ ప్రాతిపదికన అమలు చేస్తారని, ఆ రిజర్వేషన్లు చెల్లవని సుప్రీంకోర్టు కొట్టేసింది. జనాభా లెక్కలు శాస్త్రీయంగా ఉంటే ఆ మేరకు పెంచవచ్చని తీర్పు చెప్పింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసిన లెక్కలకు సమగ్రత, శాస్త్రీయత లేదని బీసీ సంఘాలే ఆరోపణలు చేస్తున్నాయి.**

జాజుల శ్రీనివాస్‌గౌడ్, జూలూరి గౌరీశంకర్, జస్టిస్ ఈశ్వరయ్య లాంటి బీసీ సంఘం నేతలు ఈ నివేదిక ప్రతులను చించి అవతల పారేశారు. ఇటువంటి కుల గణన సర్వే కోర్టుల శాస్త్రీయ నిర్ధారణ పరీక్షల ముందు నిలబడగలుగుతుందా? కేవలం బీసీ కులాలకు నమ్మించడం కోసమే తప్ప.. బహుజనులను బతికించే కులగణన కాదని అర్థం అవుతున్నది.

కనకదుర్గ దంటు,
89772 43484

భాషలో స్థాయిలు

ప్రతి భాషలోనూ వివిధ స్థాయిలు ఉంటాయి. మానవుడు పుట్టి, పెరుగుతున్నప్పుడు రకరకాల భాషా స్థాయిల ప్రభావానికి గురవుతాడు. సరిగ్గా పలకలేని స్థితిలో పిల్లలు తమ ముద్దు మాటలతో పెద్దవారిని మురిపిస్తారు. పెద్దయ్యాక కూడా ఎవరైనా కొన్ని అక్షరాలు పలకలేదనుకోండి, వారి భాష వలన వారే హేళనకు గురవుతారు. 'క' పలకలేని పెద్దవాడు కూడా 'కోడి క్కొక్కారకో' అనమంటే 'తోడి తొత్తారోతో' అంటాడు, వెక్కిరింతకు బలవుతాడు.



పిల్లల వయసు పెరుగుతున్న కొద్దీ కుటుంబంలోని ఇతర వ్యక్తులు మాట్లాడే భాషా స్థాయే వారికి అలవడుతుంది. విద్యాగంధం లేని కుటుంబాలలో సాధారణంగా చిన్న పిల్లలు ఇంటి బయట కూడా తమ స్థాయిలో ఉన్నవారితోనే కాలం గడుపుతారు. ఇంట్లో కూడా నిరక్షరాస్యులైన తల్లిదండ్రులుంటే ఆ కింది స్థాయి భాషే వారికి స్థిరపడుతుంది. ఆ స్థాయి పెరిగి, భాషలోని అభ్యంతరకరమైన పదాలు, అసభ్యకరమైన భావాలు వేరు చేసి చూడాలంటే వారికి భాషా సంస్కారం ఉన్న మనుషులతో స్నేహం కానీ, పాఠశాలలో ఇతర విద్యార్థులను చూసి నేర్చుకునే చురుకుతనం ఉంటేనూ, పెద్దవుతున్న కొద్దీ సమాజంలో సంస్కారం ఉన్న సజ్జనులతో తిరగడం కానీ జరిగితే వారికి సంస్కారవంతమైన భాష పట్టుబడే అవకాశం ఉంటుంది. లేకపోతే యాభై ఏండ్లు దాటినా, గౌరవప్రదమైన పదవులు సంపాదించినా, కనిష్ఠస్థాయి భాషలోనే వారు మాట్లాడతారు.

ఈ రకంగా పెరిగే స్థాయిలను బట్టి ఏ భాషలోనైనా నాలుగు రకాలు ఉంటాయి.

1. కేవలం తమ కుటుంబ భాష, తమ స్థాయిలో ఉన్నవారి భాష మాత్రమే మాట్లాడే వీరిది కిందిస్థాయిలో ఉండిపోయే దానిని 'శ్లాంగ్' అంటారు. ఇది తెలియనివారి ముందు, చాలామందిలో ఉన్నప్పుడు మాట్లాడకూడని స్థాయి, 2. కుటుంబంలో శ్లాంగ్ మాట్లాడేవారి పిల్లలు కూడా చాలామంది చదువు మొదలుపెట్టినప్పటి నుంచి, అభ్యంతరకర పదాలు, అసభ్య భావాలు కలిగించే పదాలు, ఉపాధ్యాయుల శిక్షణలో వదిలేసి చుట్టుపక్కల వారికి సిగ్గు, బాధ కలిగించని భాష నేర్చుకుంటారు. ఇంట్లో వారి భాషే వాడినా, బయటివారి దగ్గర కాస్తా మర్యాదగా మాట్లాడతారు. ఇది కొద్దిగా ఫార్మల్ - అంటే నియంత్రించబడిన భాష అవుతుంది, 3. చాలా కొద్ది మందికి చదువుతో పాటు భాష మీద పట్టు సాధించాలనే కోరిక కలిగి, ఆ పరిస్థితికి, చుట్టూ ఉన్న మనుషులకు సరిపోయే భాష వాడి సంస్కారవంతుడన్న ముద్ర సమాజంలో సంపాదిస్తారు. ఇది పూర్తిగా నియంత్రించబడిన ఫార్మల్ భాష. పైస్థాయికి చెందినది, 4. విశ్వవిద్యాలయస్థాయికి వెళ్లి పూర్తిగా సభలలో, సెమినార్లలో మాట్లాడవలసి వచ్చినప్పుడు సరైన పదాలు, క్లిష్టమైన వాక్యాలు, జాతీయాలు, సందర్భోచితంగా ఉపయోగించగలిగిన దానిని పాండిత్య భాష, ఎకడమిక్ భాష అంటారు. ఇది అన్నింటికంటే పైస్థాయిది. ఇన్ని స్థాయుల్లో భాషను వాడవచ్చు అనికూడా చాలా మందికి తెలియదు. అయితే భాష మనిషికి ఉన్న ఒకే ఒక ఆయుధం. జంతు ప్రదర్శనశాలలో కాక మనిషిని బయట ఉంచగలిగినది భాష ఒక్కటే! అదొక్కటే మనిషికి, మృగానికి ఉన్న తేడా!

> **నాగరిక ప్రపంచంలో నివసిస్తున్నామని అనుకుంటున్న మనం పదే పదే ఈ భాషా స్థాయుల్లో వ్యత్యాసాల వలన మనసులు ఎందుకు కష్టపెట్టుకుంటున్నాము? ఎందుకంటే భాషా సంస్కారం లేనివాళ్లు, అది అవసరం కూడా లేదనుకునే మూర్ఖులు ధనం ఉపయోగించి వివిధ రంగాలలో, ముఖ్యంగా రాజకీయాలలోకి వస్తున్నారు కనుక, నాయకులుగా ఉంటున్నారు కనుక.**

తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి పబ్లిక్‌లో మాట్లాడే భాషా స్థాయి గురించి ఒక జీవో తేవాలని ప్రకటించగానే, దానికి విపక్షాలు, సోకాల్డ్ మేధావులు స్పందించిన తీరు ఆశ్చర్యంగా అనిపించింది. వారు అన్నదేమిటంటే.. 'ఎవరి గురించైనా, ముఖ్యంగా గౌరవనీయ పదవుల్లో ఉన్నవారి గురించి, మాట్లాడేటప్పుడు భాషా స్థాయి కూడా గౌరవప్రదంగా ఉండాలనీ, నీచ స్థాయి పదాలు వాడినా, ఆధారాలు లేకుండా కువిమర్శలు చేసినా శిక్షలు విధించాలనీ అన్నారు. ఇందులో అభ్యంతరకరమైన దేమీ లేదు. అయితే విపక్షాలు- బీజేపీ, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల నాయకులు, జేఏసీ నాయకుడిగా ప్రభుత్వం చేసే ప్రతి పనినీ వక్రీకరించి విమర్శించే ప్రొఫెసర్ కోదండరాం, ఇతర మేధావులమని అనుకునేవాళ్లు చేసిన విమర్శలు, కామెంట్లు విచిత్రంగా ఉన్నాయి. భాష మంచిది వాడాలంటే విమర్శ చేయకూడదని అర్థమా? లేక తాము తమ అక్కసు వెళ్లగక్కడానికి కింది స్థాయి భాష మాత్రమే బాగుంటుందని వారి అభిప్రాయమా?

భావవ్యక్తీకరణ స్వేచ్ఛ అంటే ఏదైనా, ఎట్లాగైనా మాట్లాడవచ్చని అర్థమా? గౌరవప్రదమైన భాషలో, వ్యక్తిగత దూషణలు లేకుండా విమర్శించే హక్కు ఉంటుంది కదా! డీమానిటైజేషన్, జీఎస్టీలాంటి ప్రజావ్యతిరేక చర్యలకు రాని కోపం గౌరవంగా మాట్లాడమంటే రావడం వింత కదా! త్రికరణ శుద్ధి అన్న పదం బహుశా వీరికి తెలియదేమో! అంటే భావం, మాట, ప్రవర్తన! మనిషి లోపలి భావాలు అతను చెప్తే కానీ ఎవరికీ తెలియవు. కొన్నాళ్లు పోతే కానీ ప్రవర్తన అర్థం కాదు. మనిషి మాట ఒక్కటే అతని వ్యక్తిత్వాన్ని వెంటనే ప్రతిబింబించేది. అతని సంస్కారం ఇతరులకు తెలిసేది భాష వలననే. 'యూ ఆరే ఫూల్' అన్నా 'యూ ఆర్ నాట్ వెరీ వైజ్' అన్నా అర్థం ఒక్కటే. కానీ ఫూల్ అనేది నకారాత్మక పదం, వైజ్ అన్నది సకారాత్మక పదం. రెండింటికీ ఎదుటివారి ప్రతిస్పందన వేరుగా ఉంటుంది. ఒక భాషావేత్త అంటాడు 'పాజిటివ్ లాంగ్వేజ్ గెట్స్ పాజిటివ్ రిజల్ట్స్, నెగటివ్ లాంగ్వేజ్ గెట్స్ నెగెటివ్ రిజల్ట్స్' అని!

> **ఆ మధ్య అటువంటి ఒక మేధావే రాసిన ఒక పుస్తకం శీర్షికే దుమారం లేపింది. 'కోమటోళ్లు-సామాజిక స్మగ్లర్స్' అని దాని టైటిల్. దానికి బదులు 'మోసపోయిన బహుజనులు' అని పెట్టినట్టయితే ఎక్కువ మంది చదివేవారు కదా ఆ పుస్తకం! భాష అనేది మనిషికి ఉన్న ఒకే ఒక వరం. మనిషి శరీరం, తెలివి పెరిగినట్టే భాషా స్థాయి కూడా పెంచుకుంటే సామాజిక గౌరవం, వ్యక్తిగత ఆదరం పెరగడమే కాకుండా వారు తమకంటే చిన్నవారికి ఆదర్శ పురుషులవుతారు.**

అవమానం కూడా చాలా తెలివిగా చేయొచ్చు. ఒక సన్న సందులోంచి వెడుతున్న ఒక రచయితకు, లావుగా ఉండి అడ్డంగా నుంచున్న మనిషి ఎదురయ్యాడు. పైగా 'ఫూల్స్‌కు నేను దారి ఇవ్వను' అన్నాడు పరుషంగా, రచయిత పక్కకు జరిగి 'నేను ఇస్తాను, మీరు వెళ్లవచ్చు' అన్నాడు చిరునవ్వుతో. 'కూరలో ఉప్పెక్కువైందా' అని అడిగిన భార్యకు 'లేదు, నేనే రెండు వంకాయలు తక్కువ తెచ్చాను' అని చెప్పే తెలివైన భర్త ఎక్కువ సుఖపడతాడు కదా! 'నాకే చీర బాగుందా అడిగిన భార్యకి', 'నీకే చీరైనా బ్రహ్మోండమే, చీరకే అందం వస్తుంది' అనే భర్త ఈ భాషా సంస్కారం లేని మేధావుల కంటే తెలివైన వాడు కదా! ఎప్పుడో చదువుకున్న పద్యాలలోంచైనా నీతి ప్రవర్తన నేర్చుకోవాలి కదా!

'నొప్పింపక, తానొవ్వక' మాట్లాడేవాడికి సమాజంలో అత్యంత గౌరవం ఉంటుంది. దీనికి పెద్ద తెలివి, ప్రజ్ఞ, మేధ అవసరం లేదు. మనిషిగా ఆత్మగౌరవం ఉంటే చాలు, ఎదుటివారికి గౌరవాన్నివ్వాలని సోయి ఉంటుంది. ఈ గౌరవం కేవలం భాష ద్వారానే వ్యక్తపరచగలం. ఇక భావ సంస్కారం కూడా లేనివారిని జన్మనిచ్చిన బ్రహ్మదేవుడు కూడా మార్చలేడు. వారికి తమ భావాలు, ఆలోచనలు, అభిప్రాయాలు తప్పని, వాటిని ఇతరుల ముందు అనకూడదనీ కూడా తెలియనంత అమాయకులు. ఇది గుర్తించటానికి వారికి ఇంకొన్ని జన్మలు పోవాలి.

ప్రతిసారి అందరూ అనుకుంటారు.. అంతా అయిపోయిందని. ఆయన పని ఖతమైందని. ఇక ఇంతేనని,ఆ పార్టీ పని ముగిసినట్టేనని. ఇక పైకి లేచే అవకాశమే లేదని. 2001 నుంచి వెక్కిరింపులు, విమర్శలు, దూషణలు, భీత్కారాలు. ఇలాగే కొనసాగుతూ ఉంటుంది. అన్ని మెట్లూ దిగజారి.. విలువల వలువలు విప్పేసుకొని మరీ వీరంగమాడుతుంటారు.

కేసీఆర్ అంటే వారికి హడల్

పెద్ది సుదర్శన్ రెడ్డి

కేసీఆర్ అనే పేరు వింటేనే ప్రధాన మీడియా గగుర్పాటుకు గురవుతుంది. రాజకీయ నేతలు ఉలికిపాటుకు గురవుతారు. ఆయన విజయాలను చూస్తుంటారు. కానీ, ఆయన పరాజయాలను మాత్రం పూనకం వచ్చినట్టు సెలబ్రేట్ చేసుకుంటారు. శివాలుగుతారు. పోరుగు రాష్ట్ర రాజకీయ నేతల సంబురాలైతే అంతే ఉండదు. భారత రాజకీయాల్లో ఇన్నిరకాలుగా, ఇంత తీవ్రంగా మాటలు ఎదుర్కొన్న నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ ఒక్కరే. కానీ ఆ ఒక్క కేసీఆరే.. మహా మహులను సైతం నివ్వెర పోయేలా మట్టికరిపించారు. ఆ ఒక్క కేసీఆరే తెలంగాణ అన్న పదం వాడకుండా మనుగడ సాగించలేని స్థితికి రాజకీయ నాయకులను తీసుకొని వచ్చారు. పార్టీ పెట్టిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ బావుటా ఎగురవేశారు. 2004 ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోక తప్పని పరిస్థితిలోకి కాంగ్రెస్ పార్టీని నెట్టేశారు. 2009లో చంద్రబాబు సైతం తనతో పొత్తు కోసం వెంపర్లాడేలా చేసుకున్నారు. చంద్రబాబుతో 'జై తెలంగాణ' అనిపించారు. 2004లో రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ పేరును చేర్చడం దగ్గర నుంచి తెలంగాణ బిల్లుపై రాష్ట్రపతి సంతకం చేయించేదాకా కేసీఆర్ వ్యూహ ప్రతివ్యూహాలను అర్థం చేసుకోవడం సోకాల్డ్ కింగ్‌మేకర్లమని అనుకొనేవారికి సైతం సాధ్యం కాలేదు. కేసీఆర్ సైలెంట్‌గా ఉన్నా మీడియాకు వార్తే. లేకపోయినా వార్తే.

2009లో '14-ఎఫ్' పై న్యాయస్థానం తీర్పు చెప్పిన సందర్భానికి కొద్ది రోజుల ముందు వరకు తెలంగాణలో ఎలాంటి రాజకీయ కార్యక్రమాలు జరుగలేదు. 14-ఎఫ్‌తో కేసీఆర్ ఉద్యమాన్ని సునామీలా ఎగిసిపడేలా చేశారు. చంద్రబాబు, కిరణ్‌కుమార్ కూటనీతితో దాన్ని అడ్డుకున్నా, అప్పటిదాకా తెలంగాణలో తటస్థంగా ఉన్న వారిలో సైతం చైతన్యాన్ని నింపింది. తెలంగాణ ఇస్తే పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడానికి కూడా సిద్ధమని ప్రకటించారు. రాష్ట్రపతి ఆమోదం తరువాత కాంగ్రెస్ చెయ్యివ్వడంతో ఒంటరిగానే బరిలోకి దిగారు.

> **తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా కేసీఆర్ తీసుకొన్న నిర్ణయాలన్నీ అనూహ్యమైనవే. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏండ్లలో ఏ ఒక్క ప్రధానమంత్రి, ఏ ఒక్క ముఖ్యమంత్రి సైతం కలలో కూడా ఊహించని నిర్ణయాలే ఇవి. వ్యవసాయ సంబంధమైన నిర్ణయాలైనా, ఉపాధి సంబంధమైన నిర్ణయాలైనా, బడుగువర్గాల ఉన్నతీకరణ కోసం తీసుకొన్న నిర్ణయాలైనా ఏవైనా సరే ఎవరూ ఊహించనివి. అంతుపట్టనివి.**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో శిఖండి రాజకీయాలతో అడ్డగోలు ఆరోపణలు చేయటంతో పాటు కేసీఆర్ కంటే తాము గొప్ప పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రాదనుకున్న అధికారం వచ్చేసరికి వారి కండ్లు బైర్లుకమ్మాయి. అయితే, ఆ తర్వాత కొద్ది రోజులకే తత్త్వం బోధపడింది. అన్ని స్కీములను కేసీఆర్ ఎలా అమలు చేయగలిగారో అంతుపట్టలేదు. తాము ఎలా అమలు చేయాలో అర్థం కాలేదు. దీంతో కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని రాజకీయం చేయడం మొదలుపెట్టారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్నది. ఈ కాలంలో ఒకటి రెండుసార్లు తప్ప కేసీఆర్ బయటకు వచ్చి మాట్లాడలేదు. ఒక ప్రైవేట్ చానల్ చేసిన ఇంటర్వ్యూలో సైతం అధికారంలో ఉన్నవారికి శుభం కలగాలని ఆశించారే తప్ప మరొక్క మాట మాట్లాడింది లేదు. కానీ, పాలకులు మాత్రం కేసీఆర్‌ను, కేసీఆర్ పాలనను నిత్యం వార్తల్లో ఉంచుతున్నారు. ముఖ్యమ

సంపాదకీయం

విద్యకు ప్రాధాన్యతేది?

'దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది' అని పెద్దలంటారు. కానీ పాలకులకు దీని అభివృద్ధి పట్టదు. నాణ్యమైన విద్యను అందిస్తామని హామీనిచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ మాటను ఎప్పుడో మర్చిపోయింది. బడ్జెట్‌లో విద్యకు చేస్తున్న కేటాయింపులు ప్రపంచ దేశాలతో పోల్చితే చాలా తక్కువ. సోషలిస్టు క్యూబాతోనే కాదు అనేక పశ్చిమ, యూరోపియన్ దేశాలు, ఇతర అభివృద్ధి చెందుతున్న బ్రెజిల్, దక్షిణాఫ్రికా, కెన్యా లాంటి దేశాల కంటే చాలా తక్కువ కేటాయింపులు జరుగుతున్నాయి. విద్యారంగం మీద ప్రాధాన్యం మేరకు ఖర్చు చేస్తున్న దేశాలు అభివృద్ధి సాధిస్తున్నాయి. ఈ విషయంలో ఎంతోమంది అనేక రకాల సూచనలు చేసినా, ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీలూ నివేదికల రూపంలో అందించినా అవి బుట్టదాఖలే. యూపీఏ హయాంలో విద్యారంగం నాశనమైందని, తాము వస్తే నాణ్యమైన విద్యనందించే విధంగా బడ్జెట్లో అత్యధిక నిధులు కేటాయిస్తామని బీజేపీ చెప్పింది. కానీ 2013-14 నుంచి 2024-25 వరకు విద్యకు కేటాయించిన నిధులు నామమాత్రమే. తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్లోనూ అదే పరిస్థితి. "ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్" పేరుతో వేద విద్యకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడమంటే విద్యలోకి మతాన్ని జొప్పించడమే.

బీజేపీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది 2013-14 బడ్జెట్‌లో 3.16 శాతం నిధులను విద్యకు కేటాయించగా, 2024-25లో అది 1.53 శాతానికి తగ్గిపోయింది. ఉన్నతవిద్యకు కేటాయింపులు 2013-14లో 1.6 శాతం ఉండగా 2024-25లో ఒక శాతానికి పడిపోయాయి. 2025-26 బడ్జెట్‌లో 2.53 శాతం నిధులను మాత్రమే విద్యకు కేటాయించారు. అందులో పాఠశాల విద్యకు 1.5 శాతం, ఉన్నత విద్యకు 0.98 శాతం నిధులు దక్కాయి. ఈ మాత్రం నిధులతో దేశంలోని లక్షా 50వేల ఉన్నత పాఠశాలల్లోని పదివేల బడుల్లో అటల్ టింకరింగ్ ప్రయోగశాలలను అభివృద్ధి చేస్తామని, వచ్చే నాలుగేండ్లలో నలభైవేల పాఠశాలలకు విస్తరిస్తామని ప్రతిపాదించారు. పాఠశాలలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని, రూ.500 కోట్లతో ఏఐ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఆర్థికమంత్రి సెలవిచ్చారు. గతం కంటే ఎక్కువ కేటాయింపులు చేశామని చెప్పుకున్నా ఆ తర్వాత సవరించిన అంచనాల్లో తగ్గడం గ్యారంటీ. గతేడాది సీఎం పోషణ కింద (మధ్యాహ్న భోజనం పథకం కోసం) రూ.12 వేల కోట్లు కేటాయింపులు జరిగినా సవరించిన అంచనాల్లో పది వేల కోట్లు వరకు పరిమితమైంది. ప్రయోగశాలల అభివృద్ధిలోనూ మార్పులేదు.

ఉన్నత విద్యను మెరుగుపరిచేందుకు భారీగా నిధులు అవసరం. అయితే, ఆ మేరకు నిధుల కేటాయింపు జరగడం లేదు. కానీ ప్రస్తుత బడ్జెట్‌లో ఈ అంశం పట్టించుకోలేదు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, ఐఐటీలు, నిట్‌లు, ఇతర కేంద్ర-రాష్ట్ర విశ్వవిద్యాలయాలు నాణ్యమైన విద్యనందించడంలో కష్టాలను ఎదుర్కొంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ 200 విశ్వవిద్యాలయాల్లో భారతీయ యూనివర్సిటీలు మూడు మాత్రమే ఉన్నాయి. దీనకంతటికీ సరైన నిధుల కేటాయింపులేకపోవడమే. నిధుల కేటాయింపు లేకుండా భారతీయ సంస్థలు అంతర్జాతీయంగా పోటీపడలేని పరిస్థితి.

ఉన్నత విద్యను మెరుగుపరిచేందుకు భారీగా నిధులు అవసరం. అయితే, ఆ మేరకు నిధుల కేటాయింపు జరగడం లేదు. కానీ ప్రస్తుత బడ్జెట్‌లో ఈ అంశం పట్టించుకోలేదు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, ఐఐటీలు, నిట్‌లు, ఇతర కేంద్ర-రాష్ట్ర విశ్వవిద్యాలయాలు నాణ్యమైన విద్యనందించడంలో కష్టాలను ఎదుర్కొంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ 200 విశ్వవిద్యాలయాల్లో భారతీయ యూనివర్సిటీలు మూడు మాత్రమే ఉన్నాయి. దీనకంతటికీ సరైన నిధుల కేటాయింపులేకపోవడమే. నిధుల కేటాయింపు లేకుండా భారతీయ సంస్థలు అంతర్జాతీయంగా పోటీపడలేని పరిస్థితి. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల కోసం సిఫారసులు చేసినప్పటికీ ఆ దృష్టి లేకుండా పోయింది.

ఇటీవలి కాలంలో ప్రభుత్వ విద్యాసంస్థల ప్రాముఖ్యత తగ్గించి, ప్రయివేట్ రంగాన్ని ప్రోత్సహించే విధంగా నిర్ణయాలు తీసుకున్నారు. విద్యాసంస్థలు ఆర్థికంగా స్వయం పోషితమవ్వాలనే పేరుతో వాటి ఫీజులను పెంచడం, కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రాధాన్యతనివ్వడం, ప్రభుత్వ సహాయాన్ని తగ్గించడం, ఉపాధ్యాయ నియామకాలను తగ్గించడం వంటివి ప్రభుత్వ విధానాల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. నూతన జాతీయ విద్యావిధానంలో పేదలకు ఉన్నత విద్య నిరాకరించబడుతోంది. ఈ ప్రయివేటీకరణ ధోరణితో సామాన్యులకు ఉన్నత విద్య మరింత ఖరీదైనదిగా మారుతోంది. విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉండగా, ప్రభుత్వం బడ్జెట్లో అతి తక్కువ నిధులు కేటాయిస్తూ మౌలిక సౌకర్యాల విషయంలో శ్రద్ధ వహించడం లేదు. ఇది ప్రయివేటు విద్యాలయాల వైపు విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగమే. వాస్తవానికి కొఠారి కమిషన్ ఆరుశాతం స్థూల జాతీయ ఆదాయాన్ని విద్యారంగానికి కేటాయించాలని సూచించింది. ఆ రకంగా విద్యా బడ్జెట్‌ను పెంచి, సామాన్యులకు నాణ్యమైన విద్యనందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. విద్యావ్యవస్థ అభివృద్ధి చెందాలంటే, ప్రజలు, విద్యార్థులు, విద్యావేత్తలు అందరూ కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.

సుంకాలను వ్యతిరేకించేవారంతా చైనా అదుపులో ఉన్నట్టేనట!

ఎం కోటేశ్వరరావు
8331013288

డోనాల్డ్ ట్రంప్ ఎన్నికల ముందునుంచీ ప్రకటించినట్టుగానే ప్రపంచ వాణిజ్య పోరుకు తెరతీశాడు. తన పన్నులను వ్యతిరేకించే విదేశమైనా లేక అమెరికాలో ఉన్న కంపెనీ అయినా సరే వారంతా చైనా అదుపులో ఉన్నట్టేనన్నాడు. ఇది రాసిన సమయంలో చెప్పిన మాటలకు, పాఠకులకు చేరే సమయానికి మార్పులు, విస్తరణ జరిగే రీతిలో ట్రంప్ వేగం కనిపిస్తోంది. కెనడా, మెక్సికోల మీద విధించిన పన్నుల అమలు కొంతకాలం వాయిదా వేస్తామనటంతో పాటు 'ఐరోపా మీద త్వరలో విధిస్తా ,వారు అమెరికా పట్ల భయంకరంగా వ్యవహరించారు, లాభాలకు ఒక అవకాశంగా తీసుకున్నారు, చైనా మీద ప్రకటించిన మొత్తాన్ని పెంచుతా' అన్నాడు. స్వంత జనాలు, కంపెనీలతో పాటు ప్రపంచవృద్ధికి నష్టం, అమెరికా పలుకుబడికీ దెబ్బ అన్న అనేక మంది ఆర్థికవేత్తల హెచ్చరికలను ఖాతరు చేయటం లేదు. కెనడా, మెక్సికోలపై 25శాతం, చైనా వస్తు దిగుమతుల మీద పదిశాతం పన్ను విధిస్తూ ఫిబ్రవరి ఒకటవ తేదీన ఉత్తర్వులు జారీ చేశాడు. ఇప్పటి వరకు వెల్లడైన వైఖరులను చూస్తే అదిరించి బెదిరించి దారికి తెచ్చుకోవాలన్న ఎత్తుగడ కనిపిస్తోంది.పన్నులను వ్యతిరేకిస్తున్న వారు ఎవరైనా కుహనా వార్తల వాల్‌స్ట్రీట్ జర్నల్, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే(హెడ్జ్ ఫండ్స్) వారు లేదా సంస్థలు చైనా అదుపులో ఉన్నట్టే అన్నాడు. తన నిర్ణయాలకు అద్భుత స్పందన వస్తున్నదని చెప్పుకున్నాడు. ఇతర దేశాలకు రాయితీల రూపంలో అమెరికా లక్షల కోట్ల డాలర్లు నష్టపోతున్నదన్నాడు. జనాలకు ఆర్థికంగా కొంత నొప్పి కలగవచ్చుగానీ అమెరికా ప్రయోజనాలకు ఆ మాత్రం భరించక తప్పదన్నాడు. దక్షిణాఫ్రికా భూములను గుంజు కుంటున్నదని, కొన్ని సామాజిక తరగతుల పట్ల చెడుగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, ఆ దేశానికి రానున్న రోజుల్లో నిధులు నిలిపివేస్తామని, గతంలో ఇచ్చినవాటి మీద దర్యాప్తు చేస్తామని చెప్పాడు.

ఖండనలతో పాటు యావత్ ప్రపంచం అప్రమత్తమై ఎలా ఎదుర్కోవాలా అన్న శోధనలో పడింది. అక్రమంగా దిగుమతి అవుతున్న ఫెంటానిల్ నిరోధానికి జాతీయ అత్యవసర పరిస్థితిని ట్రంప్ ప్రకటించాడు.కృత్రిమ సింథటిక్, నల్లమందుతో తయారుచేసే నొప్పి నివారణ, మత్తు మందును ఫెంటానిల్ అని పిలుస్తున్నారు. దీన్ని ఔషధంగా వినియోగించటానికి అనుమతి ఉంది. మాదక ద్రవ్యంగా కూడా వినియోగిస్తున్నారు.అక్రమంగా దిగుమతి అవుతున్న ఫెంటానిల్ అమెరికాలో లక్షల మంది ప్రాణాలు తీసిందని అధ్యక్ష భవన మీడియా కార్యదర్శి కారోలిన్ లీవిట్ ఆరోపించారు. డోనాల్డ్ ట్రంప్ అంటే అమెరికా, అమెరికా అంటే ట్రంప్ అన్నట్లుగా పరిస్థితి తయారుకావటంతో కొంతమంది ఇప్పుడు ట్రంపెరికా అని పిలుస్తున్నారు. తాము చర్చలను తప్ప ఘర్షణను కోరుకోలేదని, కానీ ప్రతికూల చర్యలకు పూనుకోక తప్పటం లేదని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షియిన్‌బామ్ ఎక్స్ ద్వారా ప్రకటించారు. మెక్సికో ప్రయోజనాల రక్షణకు అవసరమైన చర్యలన్నింటినీ తీసుకోవాలని తమ ఆర్థిక మంత్రిని కోరినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల ముఠాలతో మెక్సికో ప్రభుత్వం కుమ్మక్కయినందునే తాము పన్నులు విధించాల్సి వస్తోందంటూ అధ్యక్షభవనం చెప్పిన సాకును ఆమె ఖండించారు. అమెరికా నుంచి దిగుమతయ్యే ఏయేవస్తువులను లక్ష్యంగా చేసుకోవాలో ఇంకా వెల్లడించలేదు. స్వతంత్ర మెక్సికో చరిత్రలో జరిగిన అతిపెద్ద దాడుల్లో ఇదొకటని, అమెరికా-కెనడా-మెక్సికో కుదుర్చుకున్న ఒప్పందానికి ఇది విరుద్ధమని పాలకపార్టీ నేత రికార్డో, ఆర్థిక మంత్రి ఎబ్రార్డ్ ప్రకటించాడు. తాము నష్టపోతామని, వారికీ అదే జరుగు తుందన్నారు.ప్రస్తుతం అమెరికాకు ఎగుమతుల్లో చైనాతో మెక్సికో పోటీపడుతోంది. మూడోవంతు మెక్సికో జీడీపీ అమెరికాకు ఎగుమతులపై ఆధారపడి ఉంది. ఎగుమతి, దిగుమతుల్లో మెక్సికో వాణిజ్య మిగుల్లో ఉంది. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే పంది మాంసం, జున్ను, వ్యవసాయ ఉత్పత్తులు, ఉక్కు, అల్యూమినియం వస్తువుల మీద ఐదు నుంచి ఇరవైశాతం వరకు పన్నులు విధించాలని ఆలోచిస్తున్నది. బీరు,వైన్,పండ్లు, పండ్ల రసాలతో సహా అమెరికా నుంచి వచ్చే వస్తువులపై ఇరవైఐదు శాతం పన్ను విధించనున్నట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడేవ్ ప్రకటించాడు. తొమ్మిదివేల కిలోమీటర్ల దూరం ఉన్న సరిహద్దులో ఇరు దేశాల వాణిజ్య లావాదేవీలు రోజుకు రెండున్నర బిలియన్ల డాలర్ల మేర జరుగుతున్నాయి. పన్నుల విధింపు తమ మీద ఆర్థిక యుద్ధం ప్రకటించటం, రెండు దేశాల మధ్య ఉన్న చారిత్రక బంధాన్ని ఉల్లంఘించటమే అంటూ దీన్ని తాము, కెనడియన్లతో కలసి ప్రతిఘటిస్తామని బ్రిటీష్ కొలంబియా ప్రధాని డేవిడ్ ఇబ్బె ప్రకటించాడు. డాలర్‌కు డాలర్ అన్న పద్ధతిలో దెబ్బతీస్తామని కెనడాలోని ఓంటారియో రాష్ట్ర నేతలు చెప్పారు. తమ మీద అడ్డగోలుగా పన్ను విధిస్తే గట్టిగా ప్రతి స్పందిస్తామని ఐరోపా యూనియన్ ప్రతినిధి వ్యాఖ్యానించాడు.

ట్రంప్ చర్యను ఖండిస్తూ చర్చలకు ద్వారాలను తెరిచే ఉంచామని చైనా వాణిజ్య ఆర్థిక మంత్రిత్వశాఖలు ప్రకటించాయి. ప్రపంచ వాణిజ్య సంస్థలో పన్నుల విధింపును సవాలు చేస్తామని ప్రకటించాయి. ఫెంటానిల్ అమెరికా సమస్య. దాని మీద ఏ చర్య తీసుకున్నా తాము మద్దతు ఇస్తామని చైనా స్పష్టం చేసింది. తాము ఇప్పటికే అమెరికాకు సహ కరిస్తున్నామని, గణనీయమైన ఫలితాలు కూడా వచ్చాయన్నారు. ట్రంపు పన్నులు చైనా ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బ కాదని వాణిజ్యరంగ నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ ఆర్థిక రంగం మీద అమెరికా పన్నులు ఎలాంటి ప్రభావితం కలిగిస్తాయోనన్న ఆందోళన చెందుతున్నట్లు జపాన్ ఆర్థిక మంత్రి కాటో చెప్పాడు.తమ మీద ప్రభావం ఎలా ఉంటుందో చూసి తగిన చర్యలు తీసుకుంటామన్నాడు. మెక్సికోలో ఉత్పత్తి కేంద్రాలున్న దక్షిణ కొరియా కంపెనీల మీద ఎలాంటి ప్రభావం పడుతుందో సన్నిహితంగా గమనించాలని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ శాంగ్ మోక్ ప్రభుత్వ సంస్థలను ఆదేశించాడు. కొన్ని కంపెనీలు అమెరికాలో ఉత్పత్తి జరపాలని ఆలోచిస్తున్నాయి. పీజా, కార్ల ధరలు పెరుగుతాయి సిద్ధంగా ఉండండి అంటూ అమెరికా ఆర్థికమంత్రి స్కాట్ బెసెంట్ హెచ్చరించాడు. కార్ల విడి భాగాల దిగుమతులపై పన్ను విధించి ధరలు పెరిగేందుకు దోహదం చేయవద్దని అమెరికన్ ఆటోమోటివ్ పాలసీ మండలి అధ్యక్షుడు మాట్ బ్లంట్ కోరాడు. పరిణామాలు, పర్యవసానాలను ఎదుర్కొనేందుకు భారత్‌తో సహా వర్ధమాన దేశాలన్నీ సిద్ధమవ్వాలని కోటక్ మహీంద్ర బ్యాంక్ స్థాపకుడు ఉదయ్ కోటక్ కోరారు. తమకు నష్టం చేసే దేశాలన్నింటి మీద పన్నులు వేస్తానని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా వస్తువులను అన్యాయంగా భారత్ అడ్డుకుంటున్నదని ఆరోపించాడు.

ట్రంప్ పన్నులతో జరిగేదేమిటి అన్న చర్చ ఎన్నికలకు ముందే ప్రారంభమైంది. బస్తీమే సవాల్ అంటూ అన్ని దేశాల మీద తొడగొట్టిన కారణంగా మిగతా దేశాలన్నింటికీ కలిపి ఎంత నష్టం జరుగుతుందో ఒక్క అమెరికాకు అంత ఉంటుంది. ఏయేవస్తువుల మీద పన్నులు విధిస్తారు, చేసిన ప్రకటనలు, ఇచ్చిన ఆదేశాలకు ట్రంప్ కట్టుబడి ఉంటాడా అన్నది కూడా చూడాల్సి ఉంది. బెదిరించటం వెనక్కు తగ్గటం అతని చరిత్ర. తొలిసారి అధికారానికి వచ్చినపుడు అక్రమ వలసలను నివారించడంలో విఫలమైనందున మెక్సికో వస్తువులపై ఐదు నుంచి 25శాతం పన్నులు విధిస్తానని ప్రకటించాడు. తరువాత వెనక్కు తగ్గాడు. నిఘంటువులో దేవుడు, ప్రేమ, మతం తరువాత అందమైన పదం పన్నులు అని ట్రంప్ వర్ణించాడు. అమెరికా చరిత్రలో 1890 దశకంలో 25వ అధ్యక్షుడు విలియమ్ మెకన్లీ ఎడా పెడా పన్నులు విధించిన నేతగా నమోదయ్యాడు. ఇప్పుడు ట్రంప్ అదేబాటలో నడుస్తున్నట్టు వర్ణిస్తున్నారు.

సెనెట్‌లో ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ సెనెటర్ చార్లెస్ షుమర్ హెచ్చరించాడు. కార్ల విడి భాగాల దిగుమతులపై పన్ను విధించి ధరలు పెరిగేందుకు దోహదం చేయవద్దని అమెరికన్ ఆటోమోటివ్ పాలసీ మండలి అధ్యక్షుడు మాట్ బ్లంట్ కోరాడు. పరిణామాలు, పర్యవసానాలను ఎదుర్కొనేందుకు భారత్‌తో సహా వర్ధమాన దేశాలన్నీ సిద్ధమవ్వాలని కోటక్ మహీంద్ర బ్యాంక్ స్థాపకుడు ఉదయ్ కోటక్ కోరారు. తమకు నష్టం చేసే దేశాలన్నింటి మీద పన్నులు వేస్తానని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా వస్తువులను అన్యాయంగా భారత్ అడ్డుకుంటున్నదని ఆరోపించాడు.

ట్రంప్ పన్నులతో జరిగేదేమిటి అన్న చర్చ ఎన్నికలకు ముందే ప్రారంభమైంది. బస్తీమే సవాల్ అంటూ అన్ని దేశాల మీద తొడగొట్టిన కారణంగా మిగతా దేశాలన్నింటికీ కలిపి ఎంత నష్టం జరుగుతుందో ఒక్క అమెరికాకు అంత ఉంటుంది. ఏయేవస్తువుల మీద పన్నులు విధిస్తారు, చేసిన ప్రకటనలు, ఇచ్చిన ఆదేశాలకు ట్రంప్ కట్టుబడి ఉంటాడా అన్నది కూడా చూడాల్సి ఉంది. బెదిరించటం వెనక్కు తగ్గటం అతని చరిత్ర. తొలిసారి అధికారానికి వచ్చినపుడు అక్రమ వలసలను నివారించడంలో విఫలమైనందున మెక్సికో వస్తువులపై ఐదు నుంచి 25శాతం పన్నులు విధిస్తానని ప్రకటించాడు. తరువాత వెనక్కు తగ్గాడు. నిఘంటువులో దేవుడు, ప్రేమ, మతం తరువాత అందమైన పదం పన్నులు అని ట్రంప్ వర్ణించాడు. అమెరికా చరిత్రలో 1890 దశకంలో 25వ అధ్యక్షుడు విలియమ్ మెకన్లీ ఎడా పెడా పన్నులు విధించిన నేతగా నమోదయ్యాడు. ఇప్పుడు ట్రంప్ అదేబాటలో నడుస్తున్నట్టు వర్ణిస్తున్నారు.ఇప్పటికే పెద్ద ఎత్తున లోటుబడ్జెట్‌తో ఉండగా పన్నులు తగ్గించాలని ట్రంప్ తలపెట్టాడు, తద్వారా వచ్చిన నష్టాన్ని విదేశీ దిగుమతులపై పన్ను విధింపుతో పూడ్చాలని చూస్తున్నాడు. అయితే దానికి దేశకార్మికవర్గాన్ని ఫణంగా పెట్టాలని చూస్తున్నాడు. దిగుమతి పన్నులు వేల కోట్ల డాలర్లు బహుశా లక్షల కోట్లు కూడా తమ ఖజానాలోకి వచ్చిపడవచ్చని ప్రపంచ ఆర్థికవేదిక సమావేశాల్లో ట్రంప్ చెప్పాడు.

అమెరికా విధించే పన్నులు ఎలా ఉండబోతున్నాయి, సామాన్యుల మీద ఎంత భారం పడుతుందన్నది ఇప్పుడు పెద్ద చర్చగా ఉంది. టాక్స్ ఫౌండేషన్ సంస్థ చెబుతున్నదానిని బట్టి కెనడా, మెక్సికోల మీద పన్ను కారణంగా అమెరికా జీడీపీ 0.8శాతం దిగజారుతుంది, 1.3 ఎగుమతులు, 2.8శాతాల చొప్పున దిగుమతులు తగ్గుతాయి.లక్షా 84వేల ఉద్యోగాలు పోతాయి. ఎంత భారం పడుతుందనే లెక్కలు అన్నీ ఒకే విధంగా లేవు. పన్ను మొత్తం 272 బిలియన్ డాలర్లు ఉంటే కుటుంబానికి ఏటా 2,600 డాలర్లు అదనపు భారం అని కార్నే క్రాస్ బోర్డర్ సొల్యూషన్స్ పేర్కొన్నది. కెనడా, మెక్సికో దిగుమతుల మీద 25శాతం చొప్పున అమలు చేస్తే 232.5 బి.డాలర్లు, చైనా వస్తువులపై 43.2 మొత్తం 275.7బి. డాలర్లని దీని ప్రకారం 33 కోట్ల జనాభాలో తలకు 835 డాలర్ల చొప్పున నలుగురున్న ప్రతి కుటుంబం మీద 3,342 డాలర్లని మరో లెక్క. చైనా వస్తువులపై 60శాతం, మిగతా వాటిపై 20శాతం విధిస్తే ఏటా కుటుంబం మీద 2,600 డాలర్ల భారమని పీటర్సన్ ఇనిస్టిట్యూట్, మొత్తం మీద పదిశాతం విధిస్తే 2,045 డాలర్లని టాక్స్ ఫౌండేషన్, నేషనల్ రిటెయిల్ ఫెడరేషన్ అంచనా ప్రకారం 7,600 డాలర్లు ఉంటుంది. ఈ పన్నులతో కంపెనీలు, వినియోగదారుల నుంచి ప్రతిఘటన ఎదురు కావచ్చని కూడా చెబుతున్నారు. తొలిసారి అధికారానికి వచ్చినపుడు ట్రంప్ విధించిన పన్నులకు ప్రతిగా ఐరోపా యూనియన్, చైనా చర్యలు తీసుకున్నాయి.

వ్యవసాయ రంగంలో ట్రంప్ మద్దతుదార్లు, ఇతరులూ నష్టపోయారు. జూరిచ్ విశ్వవిద్యాలయం,మచాసుచెట్స్, హార్వర్డ్, ప్రపంచ బ్యాంకు చేసిన అధ్యయనాల ప్రకారం ట్రంప్ విధించిన పన్నులు అమెరికాలో ఉపాధిని పునరుద్ధరించలేదని, అలాగని ఉపాధిని తగ్గించలేదని కూడా తేలింది. అందువలన ఇప్పుడు ట్రంప్ చెబుతున్న మాటలు, చేతల ప్రభావం, పరిణామాలు, పర్యవసానాలు వెంటనే వెల్లడయ్యే అవకాశాలు లేవు.భారత్‌తో సహా వివిధ దేశాల్లో స్టాక్‌మార్కెట్లు, కరెన్సీ విలువల్లో ఒడిదుడుకులు మాత్రం కనిపిస్తున్నాయి.

'ప్రజల మనిషి'...వట్టికోట

అతనొక కమ్యూనిస్టు నేత, అభ్యుదయ రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు, పాత్రికేయుడు. ఒక్కమాటలో చెప్పాలంటే ఓ పోరుపతాక. 'ప్రజలమనిషి' నవల ద్వారా ప్రజల కోసం పనిచేసే నాయకులు ఎలా ఉండాలో దిశానిర్దేశం చేసిన నాయకుడు. ఆయనే ...వట్టికోట ఆళ్వారుస్వామి. గ్రంథాలయ ఉద్యమకారుడిగా, ప్రచురణకర్తగా తన జీవితంలో విశిష్టమైన పాత్ర పోషించారు "ఒక సందర్భంలో అసలు ఆళ్వార్లు పన్నెండు మందే, పదమూడో ఆళ్వారు మా వట్టికోట ఆళ్వారుస్వామి" అని మహాకవి దాశరథి కీర్తించిన ప్రజారచయిత, నిస్వార్థ సేవా పరాయణుడు వట్టికోట. నల్లగొండ జిల్లాలోని శాలిగౌరారం మండలం (నకిరేకల్ సమీపంలోని) మాధవరం గ్రామంలో 1915 నవంబర్1న నిరుపేద బ్రాహ్మణ కుటుంబంలో ఆళ్వారుస్వామి జన్మించాడు. చిన్నతనంలోనే తండ్రి చనిపోగా పరాయిండ్లలో వంటలు చేసిపెట్టి, పనులు చేస్తూ బతికాడు. అందువల్ల ప్రాథమిక దశలోనూ విద్యాభ్యాసానికి నోచుకోలేదు. పద్నాలుగేండ్ల వయసులో సూర్యాపేటలో



గ్రంథాలయం ద్వారా ఆయనకు పరిచయం మొదలైంది. ఈ గ్రంథాలయంలోనే అనేక పుస్తకాలు చదువుకున్నాడు. సొంతంగా తెలుగు మాత్రమేగాక ఇంగ్లీషు కూడా నేర్చుకున్నాడు. ఈ క్రమంలోనే నకిరేకల్, సూర్యాపేట ప్రాంతాల్లోని ఇండ్లలో వంటపనులు, విజయవాడలోని హోటల్ సర్వర్ వృత్తి వంటి అనేక జీవన ప్రయాణాలు చేశాడు. చివరికి 1936-37 ప్రాంతంలో హైదరాబాద్ చేరి గోల్కొండ పత్రికలో ప్రూఫ్ రీడర్ ఉద్యోగంలో చేరాడు. అప్పటినుండి 1961 ఫిబ్రవరిలో మరణించేవరకూ ఆయన జీవితమంతా సాహిత్య, సామాజిక కార్యక్రమాలకే అంకితం చేశాడు. స్టేట్ కాంగ్రెస్, ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ, అభ్యుదయ, తెలంగాణ రచయితల సంఘాల వంటి సామాజిక, రాజకీయ, సాహిత్య సంస్థలన్నింటిలో చురుకుయిన కార్యకర్తగా, నాయకుడిగా పేరుపొందాడు. ఆల్ హైదరాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, గుమస్తాల సంఘం, రిక్షా కార్మికుల సంఘం, రైల్వే ఉద్యోగుల ఆందోళన వంటి కార్మికోద్యమాలకు నాయకత్వం వహించాడు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విరమణ తర్వాత కమ్యూనిస్టు పార్టీకి దూరమైనా, 1959లో కేరళలో తొలిసారిగా ఏర్పడిన కమ్యూనిస్టు నంబూద్రిపాద్ ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం బర్తరఫ్ చేయగా, నిరసనగా మళ్లీ కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. ఆళ్వారుస్వామి, 1938లో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఏర్పడటానికి ముందటి తెలంగాణ గ్రామీణ ప్రజల జీవన పోరాటంతో 'ప్రజల మనిషి' నవల రూపొందించారు. ఆయన మొదట్లో రచించిన కథల కన్నా 'జైలు లోపల' కథలు భాష, శైలి, కథనం, కథన శిల్పంలో ముఖ్యమైనవి. ఆయన కథా రచనలో చేసిన సాధన, కథన శిల్పంలోని ప్రస్థానం తెలుగు సాహిత్యంలో కొన్ని ఉత్తమమైన, అపురూపమైన కథలను సృష్టించాయి. తెలుగు సాహిత్యానికి గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. తెలంగాణ మాండలికంలో, సహజ సుందరమైన శైలిలో వాస్తవిక జీవితాలకు కథనరూపమిచ్చిన సజీవ శిల్పాలుగా వట్టికోట ఆళ్వారుస్వామి కథలు నిలిచిపోతాయి. ప్రజల్లో చైతన్యం, ప్రశ్నించేతత్వం, సమాజం పట్ల కచ్చితమైన అవగాహన ఉండాలంటే పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయని చాటిచెప్పిన ఆళ్వారు గ్రామగ్రామాల్లో ప్రచారం నిర్వహించాడు. పుస్తకాలతోనే గ్రంథాలయ ఉద్యమాన్ని నడిపాడు. కథకునిగా, నవలాకారునిగా, ప్రజాఉద్యమ నాయకునిగా ఆళ్వారుస్వామి జీవితకాలమంతా చేసిన కృషి ఈనాటి రచయితలకీ, కవులకీ ఆదర్శప్రాయం. తెలంగాణ సాయుధ పోరాటకాలంలో ఆరేండ్లపాటు జైలు జీవితం అనుభవించిన రచయిత ఆళ్వారుస్వామి. జైలునుంచి విడుదలైన తర్వాత కూడా ప్రజల్ని చైతన్య పరిచే విధంగానే ముందుకు నడిచిన నాయకుడు. ఈనాటి సాహిత్యకారులకు ఆళ్వారుస్వామి జీవితం ఆదర్శం. జీవితచరమాంకం వరకు ప్రజలకోసం నిస్వార్థంగా పనిచేసిన ఆళ్వారుస్వామి1961 ఫిబ్రవరి 5న మరణించారు. ప్రతి కవి, రచయిత ఆళ్వారుస్వామిని స్ఫూర్తిగా తీసుకుని మూఢనమ్మకాల్లో కొట్టుకుపోతున్న నేటి సమాజాన్ని శాస్త్రీయ చుక్కధం వైపు పయనించే విధంగా పాటుపడాలి. ప్రతి జిల్లాలో ఆయన పేరు మీద కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించేలా పాలకులపై ఒత్తిడి తీసుకురావాలి. ఆయన వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి.

(నేడు వట్టికోట ఆళ్వారుస్వామి వర్ధంతి)

- కామిడి సతీష్ రెడ్డి, 9848445134

ప్రాణంతీస్తే పరువు నిలబడుతుందా?

టి.స్కైలాబ్ బాబు
9177549646

నేటి ఆధునిక యుగంలో ఆటవిక కులదురహంకార హత్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చదువుకున్న మూర్ఖులే కులం పట్టింపులకు లోనవుతున్నారు. 'మాది అగ్రకులం, మా పరువు పోయింది' అనే పేరుతో ఉన్మాదం తలకెక్కించుకొని ప్రాణ మిత్రుడిని సైతం పాతిపెడు తున్నారు. శాస్త్ర,సాంకేతిక రంగం ఆకాశమంతా ఎత్తుకు ఎదుగుతుంటే సాటిమనిషిని తక్కువ కులం పేరుతో హతమరుస్తున్న మధ్యయుగాల కాలం నాటి మానసికస్థితి నేటికీ కొనసాగు తుండటం ఆందోళనాకరం. ఇది మనదేశ వెనుకబాటుతనం.

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26న సూర్యాపేట జిల్లా, మండలం పిల్లలమర్రి వద్ద ఓ దళిత యువకుడు కిరాతక హత్యకు గురయ్యాడు. బావిలో శవమై తేలాడు. 'కులం తక్కువవాడితో నా చెల్లెలు కాపురాన్ని కొనసాగనివ్వమని' తన బావమరుదులే అతన్ని కడతేర్చారు. తుంగతుర్తి మండలం అన్నారం గ్రామానికి చెందిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి పిల్లలమర్రికి చెందిన కోట్ల భార్గవి గత మూడేండ్లుగా ప్రేమించుకున్నారు. 2024 ఆగస్టు 7న నకిరేకల్ ఓ దేవాలయంలో వివాహం చేసుకున్నారు. వారి పెండ్లి తర్వాత భార్గవి అరవైఎదేండ్

అవినీతి వ్యతిరేక పోరాటం పేరుతో

వంచించిన కేజ్రీవాల్ !

అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరి..ఆయనకు తానే ఏకలవ్య శిష్యుడిగా ప్రచారం చేసుకుని.. రాజకీయాల్లోకి వచ్చిన ఓ ఐఆర్ఎస్ అధికారి అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ పుట్టుకకు దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు ఆప్ సంచలనంగా మారింది. ఆప్ టోపీలు ధరించి హమ్ ఆమ్ ఆద్మీ హూం.. అనేవారు. అవినీతిపై పోరాటాలు చేశారు. సామాజిక సమస్యలపై నృత్య రూపకాలు ప్రదర్శిస్తూ ప్రజలను ఆకట్టుకునేవారు. సామాన్య ప్రజలకోసం ఇంతగా ఆలోచించిన పార్టీ లేదని, అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యమంత్రి అయిన కొత్తలో కేజీవ్రాల్ ప్రజా సమస్యలపై కేంద్రంపై పోరాడేందుకు నిరసన ప్రదర్శనలు నిర్వహించేవారు. దేశ వ్యాప్తంగా ఒకప్పుడు మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్ పార్టీ సృష్టించిన సంచలనమే ఆప్ కూడా సృష్టించింది. కేజీవ్రాల్‌తో చేతులు కలిపేందుకు ఎందరో మేధావులు అనేక రాష్ట్రాల్లో ముందుకు వచ్చారు. వారిలో లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ్ వంటి వారు ఉన్నారు. అలాంటి ఆప్ పూర్తిగా కనుమరుగు అయ్యే ప్రమాదం ఏర్పడిరది. ఈ క్రమంలో తాజాగా ఢల్లీ ఎన్నికల్లో గెలిస్తేనే.. కేజీవాల్‌కు రాజకీయ భవితవ్యం ఉన్నట్లు. లేకుంటే ఆయనకు రాజకీయ సమాధి తప్పదు. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడిరది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా..అంటే బిజెపి మాటల్లో శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను బాగా దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇప్పుడు ఢల్లీలో మాత్రం ఆయనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడు తోంది. ఆయన మంత్రులు అంతా అవినీతిలో పట్టుబడ్డారు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా..అవినీతి లేనిదే ఇవి నిలవవు. లిక్కర్ కేసులో బిఆర్ఎస్ అధినేత కవిత దూరిందం టేనే అవినీతి ఉందని స్పష్టం అయ్యింది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలు మొదలు పెట్టారు. అందుకే పదేళ్లుగా ఢల్లీ పీఠం పట్టుకుని గట్టిగా అతుక్కు పోయిన కేజ్రీవాల్‌కు ఈ ఎన్నికలు అంతు సులువు కాదు. ఆయన పక్కన ఉన్న ఎమ్మెల్యేలు అంతా పార్టీని వీడుతున్నారు. కేజ్రీవాల్నిజస్వరూప తెలిసిన వారు బయట పడుతున్నారు. అందుకే ఢల్లీలో 2013 నుంచీ ముఖ్య మంత్రిగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజీవ్రాల్ భవిష్యత్ ఏమిటి అన్న విషయం గతంలో ఏనాడు లేని విధంగా చర్చ జరుగుతోంది. ఎందుకంటే అవినీతి అన్న వ్యవహారం నుంచి కేజ్రీవాల్ వైదొలిగారు. బిజెపిని ఢీకొంటాడన్న భ్రమలు తొలగిపోయాయి. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజకయాంగా బీజేపీని ఒంటరిగా ఢీకొంటున్నారు. ఆ తరవాత అంతటి తెగువుతొ అరవింద్ కేజీవ్రాల్ రాజకీయంగా బిజెపికి ఎదురొడ్డి నిలిచాలిచారు.. 2019లో జరిగిన సార్వత్రక ఎన్నికల్లో ఢల్లీలో బీజేపీ మొత్తం
ఏడు లోక్‌సభ సీట్లు దక్కించుకున్నా, ఆరునెలల తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి పూర్తి మెజారిటీ తెచ్చిపెట్టిందటే అది కేజీవ్రాల్ పట్ల ప్రజలకున్న విశ్వాసంగా చూడాలి. తన పథకాల్లో ప్రజల్లో ఆదరణ లభించడంతో తనకు తిరుగులేదని భావించి ఒక దశలో ప్రధానమంత్రి పదవి కోసం కూడా కలలు కన్న కేజీవ్రాల్, ఆ దిశగా రాజకీయాలు నడిపారు. అదే కేజ్రీవాల్ ఇప్పుడు ఢల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అధునాతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలు, మహిళలు బస్సెక్కితే ఉచితంగా ప్రయాణించేందుకు గులాబీ రంగు టికెట్, మొహల్లా వైద్యశాలలు.. వీటన్నిటితో ఢల్లీ ప్రజలు కేజీవ్రాల్ వైపే మొగ్గు చూపారు. ఈ క్రమంలో పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించవచ్చని కేజ్రీవాల్‌కు అర్థం అయిపోయింది. అందుకే అవినీతి వ్యతిరేక ఉద్యమకాడిని వదిలేశారు. తానే అవినీతికి కేంద్రంగా మారారు. తన పార్టీవారు, మంత్రులు పలువురు ఇందులో కూరుకుపోయారు. చివరకు లిక్కర్ కేసులో కేజ్రీవాల్ జైలుకు వెళ్లి వచ్చారు. ఈ క్రమంలో 2020లో వచ్చిన ఫలితాలు ఇప్పుడు పునరావృత మవుతాయని చెప్పలేని పరిస్థితి ఢల్లీలో నెలకొంది. 2019లో మాదిరి 2024లో కూడా బీజేపీ మరోసారి మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు సాధించింది. దీన్ని బట్టి ఢల్లీ ప్రజలు జాతీయ స్థాయిలో నరేంద్రమోదీనే ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నారని రెండోసారి రుజువైంది. కాని అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కేజీవ్రాల్‌ను ముఖ్య మంత్రిగా ఎన్నుకుంటారని ఖచ్చితంగా చెప్పేందుకు తగిన కారణాలు కానరావడం లేదు. ఎందుకంటే అవినీతి వ్యవహారంతో కేజీవ్రాల్ ప్రతిభ మసకబారింది. ఆమ్ ఆద్మీ పార్టీ కూడా స్వయంగా తన ప్రతిష్ట దిగజారిపోయేలా చేసుకుంది. ఏ అవినీతి పునాదిగా ఆయన పార్టీ అవతరించిందో ఆ అవినీతే కాలనాగులా ఆయననే చుట్టుముట్టుకుంది. తనకంటూ విలాసవంతమైన భవంతిని నిర్మించుకోవడమే కాదు, ప్రభుత్వ పథకాల్లో కూడా వాటా కొట్టేయడం గురించి విజిలెన్స్ నివేదికల్లో బయటపడిరది. మొహల్లా క్లినిక్‌లలో నకిలీ పేషంట్లను సృష్టించారని, జరగని వైద్య పరీక్షలను జరిగినట్లు చూపించారని, నాణ్యత లేని మందులు సరఫరా చేశారని ఈ నివేదికలు వెల్లడిరచాయి. ఒకప్పుడు ఎలాంటి మచ్చాలేని ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతి పాఠాలు వంటబట్టించుకుంది. అణగారిన వర్గాల నుంచి అవతరించిన పార్టీలకు కూడా అవినీతి చెదలు పట్టడం రాజకీయంగా దురదృష్టం. తెలంగాణ సాధనలో కెసిఆర్ ఎంతగానో పోరాడినా అవినీతి ఇప్పుడు ఆయన పార్టీని కూడా మింగేసింది. జగన్ అవినీతి రాజకీయాలు కూడా ఎపిలో వైసిపిని ముంచాయి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఆశ్చర్యానికి గురిచేయదనే చెప్పాలి.

సుంకాలపై ధీటుగా స్పందించిన చైనా

డబ్ల్యుటిఒ నిబంధనలు ఉల్లంఘించడమేనని వ్యాఖ్య

బీజింగ్ : అమెరికా విధించిన టారిఫ్‌లపై చైనా ప్రభుత్వం ధీటుగా స్పందించింది. అమెరికా నుండి దిగుమతయ్యే బొగ్గు, ఎల్ఎన్‌జి ఉత్పత్తులపై 15శాతం, ముడి చమురు, ఇతర ఉత్పత్తులపై పది శాతం సుంకాలను విధిస్తున్నట్లు చైనా ప్రభుత్వం తెలిపింది. కెనడా, మెక్సికో, చైనా దేశాల వస్తువులపై దిగుమతి సుంకాలను విధిస్తూ వాణిజ్య యుద్ధానికి ట్రంప్ తెరలేపిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకపక్షంగా అధిక టారిఫ్‌లను విధించడం ప్రపంచ వాణిజ్య సంస్థ డబ్ల్యుటిఒ నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ చర్య అమెరికా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోగా చైనా, అమెరికాల మధ్య నెలకొన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తుందని తెలిపింది. చైనా దిగుమతులపై ట్రంప్ విధించిన 10శాతం సుంకాలు మంగళవారం నుండి అమల్లోకి రానున్నాయి. యాంటీ ట్రస్ట్ చట్టాలను ఉల్లంఘిస్తోందనే అనుమానంతో అమెరికా టెక్ సంస్థ గూగుల్‌పైనా దర్యాప్తు చేపట్టినట్లు చైనా స్టేట్ అడ్మినిస్ట్రేషన్ ఫర్ మార్కెట్ రెగ్యులేషన్ మంగళవారం పేర్కొంది. ట్రంప్ ఆదేశాలు అమల్లోకి వచ్చిన కొద్ది నిమిషాల తర్వాత చైనా ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.

అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

వెతికి పట్టుకుని మరీ దేశం దాటిస్తున్న ట్రంప్
మిలిటరీ విమానంలో పలువురు భారతీయుల తరలింపు

వాషింగ్టన్ :
అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠిన మైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానం బయలుదేరింది. అమెరికన్ అధికారి ఒకరు ఈ సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. పీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది.
డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా, భారతీయ అక్రమ వలసదారులను భారతదేశానికి తిప్పి పంపించారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో జరిగిన చర్చల సందర్భంగా ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేశంలోనైనా చట్టవిరుద్ధంగా నివసించడాన్ని భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.

పెరుగుతున్న క్యాన్సర్ మరణాలు..

పెరుగుతున్న క్యాన్సర్ మరణాలు..
ధూమపానం, గుట్కాలతో వస్తున్న వ్యధులు
వాటికి దూరంగా ఉండడమే మేలంటున్న వైద్యులు

హైదరాబాద్, నినాదం:

ఈ మధ్య క్యాన్సర్ మరణాలు పెరిగాయి. . పొగాకు, గుట్కా వంటి అలవాట్లతో పాటు, ఆహార పదార్థాల వల్ల కూడా క్యాన్సర్ వ్యాపిస్తోంది. క్యాన్సర్ ఆస్పత్రులు జనరల్ ఆస్పత్రుల కన్నా కిటకిటాడుతున్నాయి. ఇది సోకిన వారు బతికి బట్టకట్టిన దాఖలాలు ఉండడం లేదు. ఏ స్టేజీలో ఉన్న మరణం తప్పడం లేదు. మంగళవారం నాడు ప్రపంచ కాన్సర్ దినోత్సవం. ఈ సందర్భంగా ..స్మోకర్స్ కు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కలిగి ఉంటే మంచిది. ప్రధానంగా గుట్కా,ధూమపానం ప్రాణాలను హరించేస్తోంది. ఆరోగ్యవంత మైన జీవనాన్ని ఆస్వాదించాలంటే పొగాకు, గుట్కాలకు దూరంగా ఉండాలి. పొగ తాగడం వ్యసనంగా మారక ముందే ఫుల్ స్టాప్ పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. పొగాకు, ధూమపానం అలవాట్లను మాన్పించడంలో సమాజంలో ప్రత ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. పొగాకు ఉత్పత్తులను ముందుగా అమ్మకుండా నిషేధించాలి. వాటిని తయారు చేయకుండా ఆంక్షలు విధించాలి. యువత సైతంచెడు స్నేహం వల్లో, సాంగత్య ప్రభావం వల్లనో పొగాకు ను అలవాటు చేసుకుంటున్నారు.అందుకే కాలేజీల కు వెళ్లే విద్యార్థులపై తల్లి దండ్రులు ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరదా గా మొదలయ్యే అలవాటు వల్ల జీవితం అవాంఛనీయ ఘటనలకు దారి తీయటం వాంఛనీయం కాదు. యోగా చేయడం,ఏదైనా ఇతర పనుల పై దృష్టి పెట్టడం ద్వారా కూడా దమ్ము కొట్టాలి అన్న ఆలోచన ను క్రమ,క్రమంగా దూరం చేసుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. .అద్భుత ఫలితాన్ని సాధించవచ్చు అని చెప్పారు. పొగాకుతో క్యాన్సర్ ఎలా వస్తుంది అనే విషయం చెప్పటానికి,తెలుసుకోవటానికి వైద్యం చదవ వసరం లేదు. సిగరెట్, బీడీ తాగితే పొగాకు తో పెనవేసుకున్న రసాయనాలు శరీరం లోకి ప్రవేశించి కణాల డిఎన్ఏను నాశనం చేసే పనిలో పడతాయి. సిగరెట్ అలవాటు కు ముందు ,ఆ తర్వాత ఆరోగ్యం గురించి చెప్పొచ్చు. పొగతాగడం, గుట్కా తినం అంటే మృత్యువుకు 'దగ్గర' అయ్యే అవకాశాలే అధికంగా ఉన్నాయి. సిగరెట్ ,బీడీ కాల్చినపుడు వాటి నుంచే వెలువడే రసాయనాలు ఎంతటి ఉక్కు లాంటి కందరాల్ని ఐనా తుప్పు పట్టించే పనిలో ఉంటాయి. పటిష్ట మైన ఆరోగ్యం పునాదులను దారుణంగా దెబ్బ తీస్తాయి. కణాలుఅడ్డగోలుగా పెరిగేలా కారకం అవుతాయి తద్వారా కేన్సర్ కు దారి తీస్తాయి. ఆరోగ్యం గా ఉన్న కణాల డి ఎన్ ఏ ను దెబ్బ తీస్తాయి. అంటే శరీరం ఆకృతి ఇచ్చే కణాల పై ప్రభావం చూపుతాయి.

అంతరిక్షంలోనే చిక్కుకున్న సునీతా విలియమ్స్

భూమ్మీదకు తెచ్చే ప్రయత్నంలో మరింత ఆలస్యం

న్యూయార్క్ :
జీరో గ్రావిటీ వద్ద కొన్ని నెలలుగా తేలియాడుతుండటంతో నేలపై నడిచిన అనుభూతిని గుర్తు తెచ్చుకోలేకపోతున్నానని సునీతా విలియమ్స్ ఇటీవల చెప్పారు. ఆమె ఆరోగ్యం కూడా విషమించిందన్న వార్తలు వచ్చాయి. ఆమెను తిరిగి భూమి మీదకు రప్పించే ప్రయత్నాలపై అనుమానాలు వస్తున్నాయి. తమ మిషన్ ప్రకారం నెల రోజుల్లోపే అంతరిక్షం నుంచి తిరిగి రావాలి. కానీ, ఇంతకాలం ఇక్కడ ఉండటం కొంచెం షాకింగ్‌గా అనిపిస్తోందనీ అన్నారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ గతేడాది జూన్ 6న బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. వాస్తవానికి అదే నెల 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగు పయనం కావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతో ఇద్దరూ ఏడు నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లను సురక్షితంగా భూమ్మీదకు తీసుకురావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ సాయం కోరినట్లు 'స్పేస్ ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్ అన్నారు.

పవిత్ర తీరం... పారిశుద్ధ్యం అధ్వానం

* కంపు కొడుతున్న కాళేశ్వర జలం
* చెత్తశుద్ధిపై లోపించిన చిత్తశుద్ధి
* మూడు రోజుల్లో మహా కుంభాభిషేకం
* రెండు నెలల్లో సరస్వతీ పుష్కరాలు
* అసౌకర్యానికి భక్తుల అసహనం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/
మహాదేవపూర్ (నినాదం):

దక్షణకాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ ప్రసిద్ధి అధికారుల అలసత్యం మూలంగా అపవిత్రమవుతోంది. పండుగలు, పర్వదినాల సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చే భక్తులకు ఇక్కట్లు తప్పడం లేదు. నిత్యం వేలాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే త్రివేణి సంగమ తీరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులు ప్రతిసారీ విఫలమవున్నారు. దీంతో గోదావరి పవిత్ర తీరంలో పారిశుద్ధ్యం లోపించి అధ్వన్నంగా మారింది. గతంలో తొలి ఏకాదశి సందర్భంగా పుణ్య స్నానాల కోసం వచ్చిన భక్తులు అపరిశుభ్రతను చూసి అసహనం వ్యక్తం చేశారు. అయినా అధికారుల్లో మాత్రం మార్పు రాలేదు. మరో రెండు మూడు రోజుల్లో మహా కుంబాభిషేకం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నా.. పారిశుద్ధ్య నిర్వహణ చేయాలనే ఆలోచన చేయడం లేదు. దీంతో భక్తులు దుర్గంధం భరించలేక...కలుషిత నీటిలో పుణ్య స్నానాలు ఆచరించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ సైతం మహాకుంబాభిషేకం నిర్వహణపై ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించినా శుభ్రతపై దృష్టి సారించకపోవడం విడ్డూరం.

కంపుతో నిండిన గోదావరి నదీ తీరం...

నిత్యం భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే గోదావరినదీ తీరం వ్యర్థాలతో కంపు కొడుతోంది. ఎప్పటి కప్పుడు చెత్త తొలగించాల్సిన ఆలయ, గ్రామ పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. తెలంగాణ జిల్లాతో పాటు సరిహద్దు రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చి గోదావరినదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటారు. అయితే ముందుగా స్నానాలకు వచ్చిన భక్తులు ఇక్కడి దుర్గంధం, అపరిశుభ్రతను చూసి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

కాళేశ్వరంలో వాహన పార్కింగ్, పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ ద్వారా టెండర్లను ఆహ్వానించారు. ఆ టెండర్ల ద్వారా వచ్చిన సొమ్ముతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వెహికిల్ పార్కింగ్, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల పారిశుద్ధ్య పనులు తూతూ మంత్రంగా జరుగుతున్నాయి. వెహికల్ పార్కింగ్ సైతం అంతమాత్రంగానే కొనసాగుతూ ఉండటం గమనార్హం.

7 నుంచి 9వరకు మహా కుంభాభిషేకం...

త్రిలింగ క్షేత్రంగా పేరు గాంచిన కాళేశ్వర క్షేత్రంలో ఈ నెల 7 నుంచి 9వరకు మహా కుంభాభిషేకం నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కుంభాభిషేకం కార్యక్రమానికి రాష్ట్రాలు, జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశాలున్నాయి. భక్తులతో పాటు స్వామీజిలు, వీఐపీలు రానున్నారు. ఈ క్రమంలో ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. గోదావరి నది తీరంలో మాత్రం పారిశుద్ధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. దీంతో భక్తులకు ఇబ్బందులు పడుతున్నారు. మహా కుంబాభిషేకం ప్రారంభం కానున్న నేపథ్యంలో అపరిశుభ్రతపై మాత్రం అధికారులు దృష్టి సారించకపోవడం గమనార్హం.

గోదావరికి మూడు పుష్కరాలు...

ఎక్కడా లేని విధంగా కాళేశ్వర క్షేత్రంలోని గోదావరినదికి మూడు పుష్కరాలు వస్తుంటాయి. సాధారణంగా ప్రతి 12 ఏండ్లకోసారి మాత్రమే గోదావరినదికి పుష్కరాలు వస్తాయి. ఇక్కడ మాత్రం మూడు పుష్కరాలు వస్తాయి. త్రివేణి సంగమంగా పేరున్న ఈ గోదావరినదికి ప్రాణహిత, గోదావరి, సరస్వతీ పుష్కరాలు వస్తాయి. తెలంగాణ ప్రాంతం నుంచి గోదావరినది, మహారాష్ట్ర నుంచి ప్రాణహిత ప్రవహిస్తుండగా అంతర్వాహినీగా సరస్వతీ నది ప్రవహిస్తుంది. దీంతో కాళేశ్వరంలోని గోదావరినదికి మూడు పుష్కరాలు వస్తాయి.

మే మాసంలో సరస్వతీ పుష్కరాలు...

12 ఏండ్లకోసారి వచ్చే పుష్కరాల్లో ఒకటైన సరస్వతీ పుష్కరాలు మే మాసంలో రానున్నాయి. ఇప్పటికే ప్రాణహిత పుష్కరాలు పూర్తవగా మరో రెండు నెలల్లో సరస్వతీ పుష్కరాలు, అటు తర్వాత గోదావరి పుష్కరాలు రానున్నాయి. అయితే పుష్కరాలు రెండు మాసాల్లో ప్రారంభంకానున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే అధికారులు ఏర్పాట్లపై అప్రమత్తంగా ఉండాల్సి ఉండగా ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టినట్లు కనబడటం లేదు. కేవలం పుష్కరాలకు సంబంధించి అభివృద్ధి పనులపైనే దృష్టిపెడుతున్నారే తప్ప భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే గోదావరినది పరిశుభ్రతను మాత్రం పట్టించుకోవడం లేదు. చిన్న చిన్న పర్వదినాల సమయంలోనే ఇంత అపరిశుభ్రత నెలకొంటే ఇక మహా కుంబాభిషేకం, పుష్కరాల సమయంలో ఎలాంటి పరిస్థితులు ఏర్పడుతాయనే అభిప్రాయాలను భక్తులు వ్యక్తం చేస్తున్నారు.



ప్రజాపక్షం
బుధవారం, ఫిబ్రవరి 05

కొత్త చరిత్రకు నాంది

తెలంగాణ శాసనసభ చరిత్రలో మంగళవారం కొత్త అధ్యాయం ఆరంభమైంది. ఒకేసారి రెండు చరిత్రాత్మక నిర్ణయాలు సువర్ణాక్షరాలతో లిఖించబడినాయి. ఒకటి, కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన సమగ్ర కుటుంబ సర్వే(కులగణన) నివేదికను మంత్రివర్గం ఆమోదించిన తదుపరి శాసనసభ/మండలి ఆమోదించాయి. రెండు, ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో చట్టబద్ధ రిజర్వేషన్‌లలో ఎస్‌సిల కోటాను మాల, మాదిగల మధ్య వారి జనాభా నిష్పత్తిలో పంపిణీ చేసేందుకు ఉద్దేశించి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అఖ్తర్‌తో నియమించిన ఏక సభ్య కమిషన్ సమర్పించిన నివేదికకు స్వల్పమార్పుతో ఆమోదం. ప్రభుత్వ పరిభాషలో ఒసిలుగా పిలవబడే అగ్రవర్ణాల జనాభా (కుటుంబ సర్వే ప్రకారం 15.79శాతం), యేతర విభాగాలన్నిటికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ లాభం చేకూర్చేందుకు, వారి జనాభా దామాషాలో భాగస్వామ్యానికి ఈ రెండు నిర్ణయాలు బాటలు వేస్తాయి. వీటిని చిత్తశుద్ధితో అమలు జరిపే నిజాయితీ పాలకవర్గాల్లో ఉండాలి. జనాభాలో అల్పసంఖ్యాకులుగా ఉన్న అగ్రవర్ణాలు రాజకీయం సహా అన్ని రంగాల్లో చారిత్రకంగా ఆధిపత్యం వహిస్తున్నాయి. స్వాతంత్ర్యం నాటినుంచీ దేశాన్ని పాలిస్తున్న పార్టీలు దళితులకు, బడుగు బలహీన తరగతులకు బహుస్వల్పంగా ఉపశమన చర్యలు ప్రకటిస్తూ, జనాభాలో మెజారిటీగా ఉన్న బిసిలను ప్రలోభాలతో అణిచిపెడుతూనే ఉన్నాయి. జాతీయస్థాయిలో ఎన్ని బిసి కమిషన్‌లు వేసినా వాటి నివేదికలకు చెదలు పట్టింది తప్ప సవ్యంగా అమలుకు నోచుకోలేదు. రెండోవైపున, ఆ బిసిల్లో తమ హక్కులకోసం, సామాజిక న్యాయంకోసం చైతన్యం వృద్ధి చెందసాగింది. దాని పర్యవసానమే బి.సి.మండల్ కమిషన్ ఏర్పాటు. ఆ కమిషన్ బిసిలు జనాభాలో 50శాతంపైగా ఉన్నారని నిర్ధారణకు వచ్చికూడా, అన్ని రకాల రిజర్వేషన్‌లు కలిపి 50శాతం మించరాదని సుప్రీంకోర్టు లక్ష్మణరేఖ గీసినందున బిసిలకు 27 శాతం రిజర్వేషన్‌లు సిఫారసు చేసింది. ఇందిరాగాంధి ప్రభుత్వం దాదాపు 10సంవత్సరాలు ఆ నివేదికకు దుమ్ము పట్టించారంటే, పాలకపార్టీలపై అగ్రవర్ణాలకు ఆనాదున్న పట్టును అర్థం చేసుకోవచ్చు. ఈనాడు ఆ పట్టు పారిశ్రామిక, వాణిజ్య తరగతుల చేతుల్లోకి మారింది.

కేంద్రం సానుకూల నిర్ణయం చేయకపోయినా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ – రాష్ట్ర జనాభాలో 56.33 శాతంగా ఉన్న బిసిలకు 42శాతం సీట్లు కేటాయిస్తుందని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారు.

మన దేశంలో రాజకీయ అస్థిరత తలెత్తినపుడే ప్రజలకు మేలుచేసే సంస్కరణలు అమలులోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేసుకోవాలి. 1969లో కాంగ్రెస్‌లో చీలిక సందర్భంలో ఇందిరాగాంధి బ్యాంకుల జాతీయకరణ, రాజాభరణాల రద్దు వంటి చర్యలు తీసుకున్నారు. 1972 ఎన్నికల అనంతరం ఆమె ఆదేశంపై కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు మౌలికమైన భూగరిష్ట పరిమితి చట్టాలు తెచ్చాయి. అమలులో తూట్లు పొడిచారు – అది వేరు విషయం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నాటి ముఖ్యమంత్రి పి.వి.నరసింహారావు ఆ రాడికల్ బిల్లు పెట్టి చట్టం చేశారు. అయితే భూస్వామ్య శక్తులు 'జై ఆంధ్ర' పేరుతో కోస్తాంధ్రలో ఆందోళన లేవదీసి ఆయన పదవి ఊడగొట్టారు. అలాగే కేంద్రంలో కాంగ్రెస్ అధికారం కోల్పోయి బిజెపి, వామపక్షాల మద్దతుతో వి.పి.సింగ్ ప్రభుత్వం పనిచేస్తున్న కాలంలో ఆయన రాజకీయ ప్రయోజనం ఆశించి మండల్ కమిషన్ నివేదిక దుమ్ములిపి ఆ సిఫారసులు అమలులోకి తెచ్చారు. దాంతో బిజెపి ఆ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుని బిహార్ తదితర రాష్ట్రాల్లో మండల్ వాదులకు వ్యతిరేకంగా కమండల్(అయోధ్య) ఆందోళనను భుజాన వేసుకుంది. మండల్ కమిషన్ బిసిల్లో తెచ్చిన రాజకీయ చైతన్యం బిహార్, యుపి తదితర రాష్ట్రాల్లో బిసి పార్టీలను అధికారంలోకి తెచ్చింది.

వర్తమానంలోకి వస్తే దళితులు, బిసిలకు జనాభా దామాషాలో ప్రాతినిధ్యం, పథకాల అంశాన్ని గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధి ప్రచారంలోకి తెచ్చారు. ఇందుకుగాను దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగణనను ఆయన డిమాండ్ చేశారు. ఆ నేపథ్యంలోనే తెలంగాణా కాంగ్రెస్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్‌లు వాగ్దానం చేసింది. అందుకై సంవత్సరం క్రితం అసెంబ్లీలో తీర్మానం చేసి కులగణన సమగ్ర సర్వే నిర్వహించింది. ఆ జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్‌లు కల్పిస్తూ రాజ్యాంగ సవరణ చేయాలని కేంద్రాన్ని అసెంబ్లీ కోరింది. అందుకు బిఆర్ఎస్, బిజెపి తోడ్పాటును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్రం సానుకూల నిర్ణయం చేయకపోయినా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ – రాష్ట్ర జనాభాలో 56.33 శాతంగా ఉన్న బిసిలకు 42శాతం సీట్లు కేటాయిస్తుందని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారు. వచ్చే బడ్జెట్ కేటాయింపుల్లో జనాభా దామాషాలో పథకా లు, నిధులు కేటాయింపు మొదలు పెట్టాలి. ఏ ప్రభుత్వ నిజాయితీకైనా ఆచరణే కదా గీటురాయి.

ఎస్‌సిల కేటగిరీలో దేశంలో కొన్ని వందల కులాలున్నాయి. రిజర్వేషన్ ఫలాల్లో న్యాయం కోసం ఎస్‌సి వర్గీకరణ ఉద్యమం ఉమ్మడి రాష్ట్రంలో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పదేళ్ల క్రితం మొదలైంది. అది పటుడు ఇంతింతై అంతింతైనట్లు ఉధృతంగానే సాగింది. ఇరవైఏళ్ల క్రితమే రాష్ట్ర శాసనసభ వర్గీకరణకు అనుకూలంగా ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. కేంద్రం ఉషా మెహ్రా కమిటీ వేసింది. నివేదిక వచ్చినా ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క రకం అవరోధా లు. ఎట్టకేలకు సుప్రీంకోర్టు గత సంవత్సరం రాష్ట్రాలకు వర్గీకరణ వెసులుబాటు ఇచ్చింది. ఆంధ్ర–తెలంగాణ రాష్ట్రాలు వెంటనే హర్షం ప్రకటించి అమలు చేస్తామని ప్రకటించాయి. తెలంగాణలో ఈ అంశం అమలు దశకు చేరింది, అయితే దీనిపై గుర్తుగా ఉన్న మాలలు ఏదో ఒక కొర్రీ లేవనెత్తకపోరు. అయితే జస్టిస్ అఖ్తర్ ఎస్‌సి కులాలను సామాజిక, ఆర్థిక స్థితిగతులు ప్రాతిపదికగా వర్గీకరించినందున లిటిగేషన్‌కు అవకాశం ఉండకపోవచ్చు. ఇప్పుడిక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిపై ఒత్తిడి మొదలవుతుంది.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నట్లు ఈ రెండు ప్రధాన చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అమలులోకి రావటం ముఖ్యమంత్రిగా ఆయనకు ఎంతో సంతృప్తి నిచ్చే సందర్భం. ఆచరణలో ఎదురయ్యే ఆటుపోట్లను ఇంతే పట్టుదలతో ఆయన అధిగమించాలని కోరుకుందాం!

ప్రజల మనిషి, వైతాళికుడు
వట్టికోట ఆళ్వారుస్వామి

అతను ఒక ఉద్యమకర్త, సేవాశీలి, కమ్యునిష్ట నేత, ప్రచురణకర్త, పాత్రికేయు లు, నవలలకు ప్రాణం పోసిన మేధావి, ధిక్కార స్వరం, వైతాళికుడు, అభ్యుద య రచయిత ఆయనే. వట్టికోట ఆళ్వారుస్వామి 'ప్రజలమనిషి' నవల ద్వారా ప్రజల కోసం పనిచేసే నాయకులు ఎలా ఉండాలో దిశానిర్దేశం చేశారు. గ్రంథాలయోద్యమకారుడిగా, ప్రచురణకర్తగా విశిష్టమైన పాత్ర పోషించారు. ''ఒక సందర్భంలో అసలు ఆళ్వార్లు పన్నెండు మందే, పదమూడో ఆళ్వారు మా వట్టికోట ఆళ్వారు స్వామి'' అని మహాకవి దాశరథి కీర్తించిన స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజారచయిత, నిస్వార్థ సేవా పరాయణుడు వట్టికోట ఆళ్వారుస్వామి. నల్లగొండ జిల్లాలోని శాలిగౌరారం మండలం (నకిరేకల్ సమీపంలోని) మాధవరం గ్రామంలో 1915 నవంబర్ ఒకటిన, ఒక నిరుపేద బ్రాహ్మణ కుటుంబంలో ఆళ్వారుస్వామి జన్మించారు. చిన్నతనంలోనే తండ్రి చనిపోగా, పరాయి ఇండ్లలో వంటలు చేసిపెట్టి, పనులుచేసి బతికాడు. అందువల్ల ప్రాథమిక దశలో కూడా విద్యాభ్యాసానికి నోచుకోలేదు. పదమూడు, పధ్నాలుగేండ్ల వయసులో సూర్యాపేటలో గ్రంథాలయం ద్వారా ఆయనకు చదువు పరిచయం మొదలైంది. ఈ గ్రంథా లయంలోనే అనేక పుస్తకాలు చదువుకున్నారు. సొంతంగా తెలుగు, ఇంగ్లీషు కూడా నేర్చుకున్నారు. ఈ క్రమంలోనే నకిరేకల్, సూర్యాపేట, ప్రాంతాల్లోని ఇండ్లలో వంట పనులు, విజయవాడలో హోటల్ సర్వర్ వృత్తి, హైదరాబాద్‌లో రీడర్ పని వంటి అనేక జీవన ప్రయాణాలు చేశాడు. చివరికి, 1936–37 ప్రాంతంలో హైదరాబాద్ చేరి గోల్కొండ పత్రి క లో ప్రూఫ్ రీడర్ ఉద్యోగంలో చేరాడు. అప్పటి నుండి 1961 ఫిబ్రవరిలో మరణించేవరకూ ఆయన జీవితమంతా సాహిత్య, సామాజిక కార్యక్రమాలకే అంకితమయింది. కమ్యూనిస్టు కావడం వల్లనే జైలుకు వెళ్లాల్సి వచ్చింది. జైలు జీవితం నుంచి బయటికొచ్చాక కూడా అనేక ఉద్యమాల్లో పనిచేశారు. స్టేట్ కాంగ్రెస్, ఆర్య సమాజం, ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ, అభ్యుదయ రచయితల సంఘం, తెలంగాణ రచయితల సంఘం వంటి సామాజిక, రాజకీయ, సాహిత్య సంస్థలన్నింటిలో చురుకయిన కార్యకర్తగా, నాయకుడిగా పనిచేశాడు. ఆల్ హైదరాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, గుమస్తాల సంఘం, రిక్షా కార్మికుల సంఘం, రైల్వే ఉద్యోగుల ఆందోళన వంటి కార్మికోద్యమ సంస్థలకు ముందు వుండి నాయకత్వం వహిస్తూ , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విరమణ తర్వాత కమ్యూనిస్టు పార్టీకి దూరమైనా, 1959లో కేరళలో నంబూద్రిపాద్ మంత్రివర్గాన్ని కేంద్రప్రభుత్వం బర్తరఫ్ చేయగానే, అందుకు నిరసనగా మళ్లీ కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ఆళ్వారుస్వామి, 1938లో 'ప్రజల మనిషి' నవల రూపొందించారు. ఆళ్వారుస్వామి మొదట్లో రచించిన కథల కన్నా 'జైలు లోపల' కథలు భాష, శైలి, కథనం, కథన శిల్పంలో ముఖ్యమయినవి. కథకునిగా, నవలాకారునిగా, ప్రజా ఉద్యమ నాయకునిగా ఆళ్వారుస్వామి జీవితకాలమంతా చేసిన కృషి ఈనాటి రచయితలకీ, కవులకీ ఆదర్శ ప్రాయం. తెలంగాణ సాయుధ పోరాటకాలంలో ఆరు సంవత్సరాల పాటు జైలు జీవితం అనుభవించిన రచయిత ఆళ్వారుస్వామి. వారు 1961, ఫిబ్రవరి 5న మరణించారు.



కామిడి సతీష్ రెడ్డి,జయశంకర్ భూపాలపల్లి జిల్లా, 9848445134

శ్రామిక సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్!

ఫిబ్రవరి 5న నిరసనలకు పిలుపు!!

ఉజ్జిని రత్నాకరరావు
9490952646

బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలో చేపట్టిన తరువాత ప్రవేశపెట్టిన రూ.50,65,345 కోట్ల బడ్జెట్ దేశ సంపద సృష్టికర్తల్లో ప్రధాన భూమిక పోషిస్తున్న శ్రమజీవులకు, కార్మికులకు, రైతులకు రక్షణలు, సామాజిక భద్రత కల్పించే విధంగా లేదనే చెప్పాలి. గ్రామీణ ప్రజలకు మొండి చేయి చూపించి, మధ్య మరియు ఉన్నత వర్గాల వేతన జీవులకు ఆదాయం పన్ను రూ.12 లక్షల వరకు మినహాయించడం కొంత ఊరట కల్పించినప్పటికీ, దేశంలో 140 కోట్ల ప్రజల కొనుగోలు శక్తి పెరగకుండా, నేటికీ 40 శాతం రైతాంగం భూమిని నమ్ముకుని దేశప్రజలకు పంటలు పండించి ఆహారాన్ని అందించే వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు నిర్ణయించకపోవడం, రుణమాఫీ, ఫసల్ బీమా, ఎరువు ధరల క్రమబద్ధీకరణ లాంటి డిమాండ్లతో చేస్తున్న ఆందోళనలను గుర్తించక పోవడం, జిఎస్టి పేరుతో ట్యాక్స్ లు వసూలు చేస్తూ ..ఆదాయం పన్ను చెల్లిస్తున్న 4 కోట్ల మందికి కొంత ఊరట కలిగించి చేతులు దులుపుకుంది. ఆదాయం మినహాయింపు కారణంగా ప్రభుత్వ ఖజానాపై లక్ష కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందంటూ మొసలి కన్నీరు కార్చింది.. గ్రామీణ ప్రజలకు మొండి చెయ్యి చూపించింది. బడ్జెట్ రూపకల్పన సమాఖ్య స్ఫూర్తి, ఆర్థికవిధానానికి అనుగుణంగా ఉండాలి. కానీ బడ్జెట్ పూర్తిగా బిజెపి పాలిత రాష్ట్రాలకు అనుకూలం గా, ఎన్నికలు జరుగబోతున్న బీహార్ కు అధిక నిధులు కేటాయించటం బట్టి చూస్తే ఇది పూర్తిగా పక్షపాతంతో వివక్షతతో ఉన్నదనేది స్పష్టం. కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రతిబింబించే ఈ బడ్జెట్‌ను వ్యతిరేకించాలని, ప్రజల జీవనాధార సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని ప్రజా కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి.

తిరోగమన బడ్జెట్ : శ్రమజీవులకు, ప్రజల జీవితాలకు బతుకు తెరువుకు భారంగా ఉందని, కార్మికుల హక్కులను హరిస్తూ, గ్రామీణ రైతు కూలీలకు ఇస్తున్న రాయితీలను తగ్గిస్తూ, కార్పొరేట్ పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తున్న కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసనలు తెలపాలని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. బడా బాబుల బొజ్జలను మరింతగా నింపేలా, మధ్యతరగతి ఉద్యోగులను మభ్య పెట్టేలా ఈ బడ్జెట్ ఉందని, సరళీకృత ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేసేందుకు ఊతమిచ్చేలా బడ్జెట్ రూపకల్పన జరిగిందని. నిత్య జీవితాల సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, ఆహార సరుకుల ధరలు విపరీతంగా పెరుగుటతో పాటు, కష్టజీవుల జీవితాలను అతలాకుతలం చేసే విధంగా ఉన్నాయని, ఉపాధి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.. సూక్ష్మ చిన్న మధ్యతర పరిశ్రమల్లో ఉపాధి కల్పన, కార్మిక భద్రతకు సంబంధించిన అంశాలు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించకపోవడం తీవ్ర అన్యాయం జరిగింది.

బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం: తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో అనేక అంశాలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ పదేళ్ల తర్వాత కూడా పరిష్కరించే చర్యలు తీసుకోకపోవడం, పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలైన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐటిఐఆర్ పునరుద్ధరణ, ఐఐటి, ఐఐఎం, ఐ కార్, ఎన్ఐడి, ట్రిపుల్ ఐటీ వంటి ఉన్నత విద్యా సంస్థల్లో ఏది ఇవ్వకపోవడం తీవ్ర అన్యాయం జరిగింది. విభజన చట్టంలో తెలంగాణలో గిరిజన యూనివర్సిటీకి అనుమతి ఇచ్చినప్పటికీ పూర్తి స్థాయి నిధులు కేటాయించలేదు. విభజన చట్టంలోని కీలకంగా ఉన్న 9, 10 షెడ్యూల్ లోని అంశాలను నేటికీ పరిష్కరించకపోవడం, ఈ షెడ్యూల్‌కు సంబంధించిన 20 సంస్థల నిధుల పెంపకంపై పరిష్కరించకపోవడం, ఇచ్చిన హామీలపై కనీసం చర్చించక పోవటం, వాటిని అమలుపర్చేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దృష్టి పెట్టకపోవటమే కాకుండా నిండు పార్లమెంటులో తల్లినిబిడ్డను విడదీసినారని రాష్ట్రావిభజనపై మోడీ విషం వెళ్ళగక్కినారు. రెండు రాష్ట్రాల మధ్యఉన్న విభజనచట్టం లోని అంశాలు అమలుకు కేంద్రం పెద్దన్న పాత్ర వహించి పరిష్కరించటంలో ఏమాత్రం శ్రద్ధచూపలేదు..

తెలంగాణ ప్రాజెక్టులకు మొండిచెయ్యి

నరేంద్ర మోదీ విడిపోయిన రెండు రాష్ట్రాల పునర్నిర్మాణానికి

గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి, నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి చేయూతనివ్వడంలో పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారు. అందుకు తార్కాణం 2025–26 సంవత్సరము కేంద్ర బడ్జెట్లో నిధులు ఇవ్వక పోవడమే.. హైదరాబాదుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి చేపట్టనున్న ప్రాజెక్టులకు సాయం అవసరం అని నిధులు, అనుమతుల మంజూరు కోరుతూ ప్రభుత్వం పలు ప్రతిపాదనలు చేసి సుమారు రూ.1.63 లక్షల కోట్ల నిధులు కావాలని కోరితే.. ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. గోదావరి బేసిన్‌లోని మల్లన్న సాగర్ నుంచి 15 టిఎంసిలను హైదరాబాదుకు తరలించడానికి 'గోదావరి మూసి అనుసంధాన' ప్రాజెక్టుకు ప్రత్యేక గ్రాంట్ క్రింద రూ.7,440 కోట్లు, మెట్రో రైలు రెండో దశ కింద రూ.24,249 కోట్లతో 76.4కి.మీ పొడవుతో ఐదు కారిడార్ల నిర్మాణానికి నిధుల మంజూరును పట్టించుకోలేదు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతలకు కేంద్ర ప్రభుత్వ పథకాల కింద 60 శాతం నిధులు ఇవ్వాలని విన్నవించిన ఊసులేదు. మూసి రివర్ ఫ్రంట్‌కు రూ. 14,100 కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డుకు రూ. 34,367 కోట్లు, వరంగల్‌లో భూగర్భ మురుగు నీటి వ్యవస్థ అభివృద్ధికి రూ.4,170 కోట్లు, బందర్ పోర్ట్ నుంచి హైదరాబాద్ డ్రై పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి రూ.17వేల కోట్లు కోరిన పట్టించుకోలేదు. వరంగల్ ఎయిర్ పోర్టుకు నిధులు కేటాయిస్తే రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేది. చివరికి 15వ ఆర్థిక సంఘం రాష్ట్రానికి సిఫార్సు చేసిన రూ.2,233 కోట్లను కేటాయించాలని కోరినా పట్టించుకోలేదు. తెలంగాణాకు ఈ బడ్జెటులో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని చెప్పకనే తెలుస్తుంది..

అసంఘటిత కార్మికులను ఆదుకోని బడ్జెట్

దేశ సంపద ఉత్పత్తిలో శ్రమశక్తిని ధారపోస్తున్న అసంఘటిత రంగంలో పనిచేస్తున్న 50 కోట్ల కార్మిక వర్గానికి బడ్జెట్లో నిరాశ ఎదురయింది. వారికి సామాజిక భద్రత కల్పించే విధంగా ఈఎస్ఐ, పిఎఫ్ గ్రాట్యుటీ లాంటి పథకాలను వర్తింప చేస్తామని మోదీ పదేపదే చెబుతున్నప్పటికీ వారిని ఆదుకొనుటకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. కనీసం వారికి ఉద్యోగ భద్రత, కనీస వేతన విధానాన్ని అమలుపరిచే విధంగా చర్యలు లేవు. అయితే స్విగ్గి, జొమాటో, ఉబర్, ఓలా లాంటి ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్స్‌లో పనిచేస్తున్న గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పిస్తామని, వాళ్లకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ.5 లక్షల వరకు ఫ్రీ ట్రీట్మెంట్, హెల్త్ ఇన్సూరెన్స్ అందజేస్తామని, ఈ – శ్రం పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గిగ్ వర్కర్లకు అవకాశం కల్పిస్తాం, ఐడి కార్డులు అందజేస్తాం అని ప్రకటించటం..దీనివలన దేశంలో ఒక కోటి మందికి లబ్ధి చేకూరుతుందని పేర్కొంది.

గ్రామీణ అభివృద్ధికి అంతంతే : జాతీయంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న 15 కోట్ల మంది గ్రామీణ కార్మికులకు, గ్రామీణ అభివృద్ధి పనులకు గత బడ్జెట్‌లో రూ. 60వేల కోట్లు కేటాయించారు. ఆ తరువాత అదనపు నిధులు కేటాయించారు. వాస్తవ వ్యయం రూ. 89,153.71 కోట్లుగా ఉంది.. అయితే ఈ బడ్జెట్లో రూ. 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. వలసలు తగ్గించటం, గ్రామీణ ప్రాంతాల్లో తగినంత ఉపాధి అవకాశాలను సృష్టించడం ఈ స్కీమ్ లక్ష్యం అయినప్పటికీ నిధులను పెంచకపోవడంతో ఉపాధి అంతంత మాత్రమే. పేదరికం లేని భారతదేశ కోసం, పేదరికం లేని గ్రామాలను సృష్టించడంపై దృష్టి పెట్టిందని చెపుతూనే నిధులను తగ్గించడం ఎంతవరకు సబబు.

పెట్టుబడిదారులకు ప్రోత్సాహం, రాయితీలు:

ప్రధాని నరేంద్ర మోదీ మొదటి నుంచి స్వదేశీ విదేశీ పెట్టుబడిదారులకు గత పది సంవత్సరాలుగా అనేక రాయితీలు ఇస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. ఈ బడ్జెట్‌లో కూడా ఎఫ్‌డిఐ లను ప్రోత్సహించే విధంగా బీమారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టబడులను 74శాతం నుంచి 100 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. ఎల్ఐసి వంటి ప్రభుత్వరంగ సంస్థలను దెబ్బతీసి, దశల వారీగా ప్రైవేటీపరం చేసే కుట్రగా ఉంది. ప్రభుత్వ రంగ సంస్థలను, రోడ్లు, రవాణా, విమానయాన, రైల్వే, తదితర రంగాలలో ప్రైవేట్ భాగస్వాములను చేస్తూ ఆదాయాన్ని సమకూర్చుకోవాలని బడ్జెట్ చెప్పకనే చెబుతుంది.

ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసనలను జయప్రదం చేయండి! పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సంస్కరణ పేరుతో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు కోడ్‌లుగా మార్చటం, రైతాంగ వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరలు నిర్ణయం అమలు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ కింద పని దినాలు పెంపు అధిక నిధులు, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, ప్రైవేటీకరణ విధానాలను విడనాడాలని, ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరసనలను తెలియజేయాలని కార్మిక సంఘాల సంయుక్త సమావేశం పిలుపునిచ్చాయి.

బాలికలు, మహిళా క్రీడాకారిణుల పట్ల చిన్నచూపు తగదు

తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తున్న భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిష భారత అండర్19 టి20 ప్రపంచ కప్ క్రికెట్ జట్టులో ఆల్‌రౌండర్‌గా ఇటీవల స్కాట్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రతిభ తో 59 బంతుల్లో 110 పరుగులు చేయడమే కాకుండా మూడు వికెట్ల ను కూడా పడగొట్టి భారత్‌కు తిరుగులేని విజయం తీసుకురావడంతో పాటు తర్వాత మ్యాచ్‌ల్లో కూడా తన సత్తా చాటి భరతమాత చేతికి కప్ అందించడంలో ప్రధాన భూమిక పోషించి సగర్వ పుత్రికగా జట్టులో సుస్థిర స్థానంతో పాటు భారతీయుల, ముఖ్యంగా తెలుగు ప్రజల మన్ననలు పొందగలగడం హర్షదాయకం. అదే విధంగా వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవాంజీ అనేక ఛీత్కారాలు, హేళనలు, ఒడుదుడుకులను అధిగమిస్తూ సెప్టెంబర్ 2024లో నిర్వహించిన ప్యారిస్ పారాలింపిక్స్‌లో 400 మీ. పరుగు పందెంలో పాల్గొని కాంస్య పతకం గెలిచి సత్తా చాటడం, ఇటీవల భారత ప్రభుత్వం చేత పద్మశ్రీ పురస్కారం పొందడం చూసాం. ఈ విధంగా క్రీడారంగంలో రాణించిన బాలికలు, మహిళల సంఖ్య వేళ్లమీద లెక్కించే విధంగా ఉంటున్నది.

లింగ అసమానతల వివక్ష – జాతీయ బాలికల, మహిళా క్రీడల దినం

భరతమాత ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యల్లో సామాజిక, లింగ, ఆర్థిక, పెంపక అసమానత కూడా ఉండడం విచారకరం. ఆడ బిడ్డ పుట్టిన క్షణం నుంచి పెంపకం, విద్యాభ్యాసం, ఆదరణ, లైంగిక వేధింపుల సమస్యలు, అవకాశాల కల్పన, ప్రోత్సాహం, సామాజిక గుర్తింపుల్లో తల్లిదండ్రులు, పౌర సమాజ అసమానతల వివక్షలో నలిగి వంటింటికి, పిల్లల్ని కనే యంత్రంగా మాత్రమే వినియోగించబడుతున్నది. భారతదేశ వ్యాప్తంగా లింగ వివక్ష సర్వత్రా వ్యాపించింది. బాలికలను మహిళా లోకాన్ని క్రీడల వైపుకు ఆకర్షించడానికి ప్రతి ఏట 05 ఫిబ్రవరి రోజున జాతీయ బాలికల, మహిళా క్రీడల దినం (నేషనల్ గర్ల్ అండ్ ఉమెన్ స్పోర్ట్స్ డే) నిర్వహించడం 1987 నుంచి ప్రారంభం అయ్యింది. క్రీడల పట్ల ఆసక్తి చూపుతున్న

బాలికలు, మహిళలను ప్రోత్సహించడం, క్రీడా నైపుణ్యాలను సరైన శిక్షణల ద్వారా పెంపొందించడం, వారిలో దాగి ఉన్న అనంతమైన శక్తియుక్తులను బహిర్గత పరచడం లాంటి అంశాలను చర్చించడం, అవగాహన పర్చడం జరుగుతుంది. క్రీడలతో ఆత్మ గౌరవం, విశ్వాసం, స్థిరత్వం, క్రీడాస్ఫూర్తి, శారీరక మానసిక పటుత్వం, సంపూర్ణ ఆరోగ్యం, సమాజ గుర్తింపు, ఉద్యోగాలు, అవార్డులు లాంటివి ఒనగూరుతాయి.

భారత మహిళా క్రీడాకారిణిలు ఎదుర్కొంటున్న సమస్యలు

పాఠశాల దశలోనే బాలికలను క్రీడల పట్ల ఆకర్షించడం, వారు చూపుతున్న ఆసక్తిని బట్టి క్రీడల్లో కోచింగ్ ఇస్తూ, వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతూనే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ క్రీడాకారిణిల స్థాయికి తీసుకురావడం మనందరి కర్తవ్యం అని తెలుసుకోవాలి. క్రీడాకారిణిలు ఆట స్థలంలో నేర్చుకున్న క్రీడాస్ఫూర్తి తమ జీవిత కాలంలో కూడా నిలదొక్కుకోవడానికి, విజేతలుగా నిలవడానికి దోహదపడతాయని గమనించాలి. క్రీడారంగంలో చేరిన బాలికలు, మహిళల పట్ల సమాజంలో చిన్నచూపు, వివక్షపూరిత ప్రవర్తనకు గురికావడం, కుటుంబాల అభ్యంతరాలు, బాడీ షేమింగ్ దురాచారం, నిధుల కేటాయింపులో వివక్ష, కవరేజ్ చేయడంలో తేడాలు, స్పాన్సరర్స్ దొరక్క పోవడం, దాదాపు 65 శాతం వరకు లైంగిక వేధింపులు, బలవంతపు పెళ్లిళ్లు చేయడం, క్రీడాభివృద్ధి వసతుల లేమి లాంటి ప్రతిబంధకాల నడుమ స్త్రీ సమాజం క్రీడల్లో చూపాల్సినంతగా ప్రతిభను ప్రదర్శించడం లేదు.

**భారత క్రీడా క్షేత్రంల

సంపాదకీయం

స్ఫూర్తిదాయకం

నిబద్ధ రాజకీయ విధానం కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర 27వ మహాసభ విజయవంతం కావడం అభ్యుదయ శక్తులకు స్ఫూర్తిదాయకం. భరతమాత ముద్దుబిడ్డ, పీడిత ప్రజల ప్రియతమ నేత పుచ్చలపల్లి సుందరయ్య పుట్టిన నెల్లూరు గడ్డపై మూడు రోజులపాటు నిర్వహించిన ఈ మహాసభ పలువిధాలుగా ప్రత్యేకత సంతరించుకున్నది. అర్హతల కమిటీ విశ్లేషణ ప్రకారం మహాసభకు హాజరైన 472 మందిలో 73 శాతం మంది వివిధ ప్రజాపోరాటాల్లో పాల్గొని, అరెస్టులను ఎదుర్కొన్నవారు కావటం ఆ పార్టీ సమరశీలతకు అద్దం పడుతోంది. హాజరైనవారిలో 76 శాతం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బిసి తరగతుల నుంచి రావడం, 43 శాతం మంది 50 ఏళ్ల లోపు వారు కావడం సంతోషదాయకం. గత పదేళ్లకుపైగా కేంద్రంలో అధికారంలో వుంటూ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన, చేస్తున్న బిజెపిని ఎదుర్కోవాలని, ఎన్‌డిఎలో భాగస్వామిగా వుంటూ కార్పొరేట్లకు అనుకూలంగానూ, సామాన్య ప్రజలపై అదనపు భారాలు మోపుతున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని మహాసభ ప్రజలకు పిలుపునివ్వడం సముచితమైనది. రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్, దాని విభాగాలు ఒక పథకం ప్రకారం విస్తరిస్తున్నాయి. దేవాలయాలను రాజకీయ కేంద్రాలుగా మార్చాలని యత్నిస్తున్న మాట నిజమే! ఈ నేపథ్యంలో పెరుగుతున్న మతోన్మాద ప్రమాదాన్ని ప్రతిఘటించేందుకు, మత సామరస్య పరిరక్షణ కోసం కలిసి రావాలని లౌకిక, ప్రజాతంత్ర శక్తులకు విజ్ఞప్తి చేయడం సిపిఎం ఆచరణాత్మక దృక్పథానికి ఓ సూచిక.

కేంద్రం చెబుతున్న వికసిత్ భారత్ నమూనాలో స్వర్ణాంధ్ర విజన్ 2047 పేరిట ముఖ్యమంత్రి విడుదల చేసిన డాక్యుమెంటులో గతంలోని పిపిపి స్థానంలో ఇపుడు పి-4 అంటూ ప్రజల సంపదను, ఊరుమ్మడి ఆస్తులను సంపన్నులకు కట్టబెట్టే విధానమన్న మహాసభ విశ్లేషణ సరైనదే! అదాని గ్రూప్ కంపెనీలతో సెకి ద్వారా గత వైసిపి ప్రభుత్వం కుదుర్చుకున్న అవినీతి ఒప్పందాలపై అమెరికా కోర్టులో కేసు నమోదైనా, ప్రజలపై లక్షల కోట్లు భారంవేసే ఆ అవినీతి ఒప్పందాలను టిడిపి కూటమి ప్రభుత్వం రద్దు చేయ నిరాకరించడంతో ఈ విషయంలో మోడీ- జగన్- చంద్రబాబు-పవన్ ఒక్కటేనని రుజువవుతోందన్న ఆ పార్టీ నిర్ధారణను ఎవరూ కాదనలేరు. నూతన ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిని అమరావతిలో నిర్మించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నది నిర్వివాదాంశం. రాష్ట్రాభివృద్ధికి తోడ్పడే వివిధ పరిశ్రమలు, ప్రాజెక్టులను వికేంద్రీకరించాలని, తక్షణం పూర్తి చేయగలిగిన సాగునీటి ప్రాజెక్టులకు నిధులిచ్చి పూర్తి చేయాలని, టిడిపి కూటమి ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలన్న మహాసభ డిమాండ్లు న్యాయసమ్మతమైనవి.

తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమానికి గొప్ప పోరాట సాంప్రదాయమున్నది. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రత్యేకించి గతంలో కరోనా సమయంలోను, ఇటీవల వరద ముంపు, తుపాను సంభవించినపుడు సేవా, సహాయ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలను చూరగొన్నది. చారిత్రాత్మక రైతు పోరాటం, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటం, ప్రత్యేక హోదా, పోలవరం, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి, తదితర పోరాటాలను బలపర్చడంలో సిపిఎం ముందున్నది. కార్మిక హక్కుల కోసం నిలబడింది. ఉపాధ్యాయ, ఉద్యోగులకు అండగా ఉంటోంది. కులవివక్షకు వ్యతిరేకంగా, గిరిజన హక్కుల పరిరక్షణకు కృషి చేసింది. ఈ పోరాట వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకుపోయి క్షేత్ర స్థాయిలో బలమైన ఉద్యమాలను నిర్మించేందుకు పూనుకుంటుందని, ప్రజలకు అండగా ఉంటుందని ఈ మహాసభ హామీనివ్వడం సంతోషదాయకం. పార్టీ స్వతంత్ర ప్రజా పునాది బలపడేందుకు నిర్మాణ చర్యలు తీసుకుంటుందనీ, ప్రజల ఆలోచనా ధోరణిని పెడదారి పట్టిస్తున్న మతోన్మాదం, కార్పొరేట్ విష సంస్కృతికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ ప్రజా సాంస్కృతికోద్యమాన్ని నిర్మించడానికి కృషి చేయాలనడం మంచి విషయం. లౌకికవాద పరిరక్షణ, ప్రజాస్వామ్య హక్కులు, మత సామరస్యం, రాష్ట్రానికి నిధులు, ఫెడరల్ హక్కుల కోసం అన్ని పార్టీల వెనకనున్న ప్రజానీకం ఐక్యంగా నిలబడాలని ఈ మహాసభ చేసిన విజ్ఞప్తికి అందరూ సానుకూలంగా స్పందిస్తారని ఆశిద్దాం!

మహనీయుల మాట

కళ
ప్రజా చైతన్యం
కోసమే.
- గరికపాటి రాజారావు,
ప్రజానాట్య మండలి
వ్యవస్థాపకుడు,
తెలుగు సినీ దర్శకుడు.
జననం : 5.2.1915
మరణం : 8.9.1963

వాణిజ్య పోరుకు తెర తీసిన ట్రంప్

అంశమ్ విశ్లేషణ

అమెరికా విధించే పన్నులు ఎలా ఉండబోతున్నాయి? సామాన్యుల మీద ఎంత భారం పడుతుందన్నది ఇప్పుడు పెద్ద చర్చగా ఉంది. టాక్స్ ఫౌండేషన్ సంస్థ చెబుతున్నదానిని బట్టి కెనడా, మెక్సికోల మీద పన్ను కారణంగా అమెరికా జిడిపి 0.8 శాతం దిగజారుతుంది. 1.3 ఎగుమతులు, 2.8 శాతాల చొప్పున దిగుమతులు తగ్గుతాయి. లక్షా 84 వేల ఉద్యోగాలు పోతాయి. ఎంత భారం పడుతుందనే లెక్కలు అన్నీ ఒకే విధంగా లేవు. పన్ను మొత్తం 272 బిలియన్ డాలర్లు ఉంటే కుటుంబానికి ఏటా 2,600 డాలర్లు అదనపు భారం అని కార్పే క్రాస్ బోర్డర్ సొల్యూషన్స్ పేర్కొన్నది. చైనా వస్తువులపై 60 శాతం, మిగతా వాటిపై 20 శాతం విధిస్తే ఏటా కుటుంబం మీద 2,600 డాలర్ల భారమని పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్, మొత్తం మీద పది శాతం విధిస్తే 2,045 డాలర్లని టాక్స్ ఫౌండేషన్, 7,600 డాలర్లు ఉంటుందని నేషనల్ రిటెయిల్ ఫెడరేషన్ అంచనా. ఈ పన్నులతో కంపెనీలు, వినియోగదారుల నుంచి ప్రతిఘటన ఎదురు కావచ్చని కూడా చెబుతున్నారు.

ఎం. కోటేశ్వరరావు

డోనాల్డ్ ట్రంప్ ఎన్నికల ముందు నుంచీ ప్రకటించినట్లుగానే ప్రపంచ వాణిజ్య పోరుకు తెర తీశాడు. తన పన్నులను వ్యతిరేకించే విదేశమైనా లేక అమెరికాలో ఉన్న కంపెనీ అయినా సరే వారంతా చైనా అదుపులో ఉన్నట్లే అన్నాడు. ఇది రాసిన సమయంలో చెప్పిన మాటలకు, పాఠకులకు చేరే సమయానికి మార్పులు, విస్తరణ జరిగే రీతిలో ట్రంప్ వేగం కనిపిస్తోంది. కెనడా, మెక్సికోల మీద విధించిన పన్నుల అమలు కొంత కాలం వాయిదా వేస్తామనంటతో పాటు 'ఐరోపా మీద త్వరలో విధిస్తా, వారు అమెరికా పట్ల భయంకరంగా వ్యవహరించారు, లాభాలకు ఒక అవకాశంగా తీసుకున్నారు, చైనా మీద ప్రకటించిన మొత్తాన్ని పెంచుతా' అన్నాడు. స్వంత జనాలు, కంపెనీలతో పాటు ప్రపంచ వృద్ధికి నష్టం. అమెరికా పలుకుబడికీ దెబ్బ అన్న అనేక మంది ఆర్థికవేత్తల హెచ్చరికలను ఖాతరు చేయటం లేదు. కెనడా, మెక్సికోలపై 25 శాతం, చైనా వస్తు దిగుమతుల మీద పది శాతం పన్ను విధిస్తూ ఫిబ్రవరి ఒకటవ తేదీన ఉత్తర్వులు జారీ చేశాడు. ఇప్పటి వరకు వెల్లడైన వైఖరులను చూస్తే అదిరించి బెదిరించి దారికి తెచ్చుకోవాలన్న ఎత్తుగడ కనిపిస్తోంది. పన్నులను వ్యతిరేకిస్తున్న వారు ఎవరైనా కుహనా వార్తల వాల్‌స్ట్రీట్ జర్నల్, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే (హెడ్జ్ ఫండ్స్) వారు లేదా సంస్థలు చైనా అదుపుల్లో ఉన్నట్లే అన్నాడు. తన నిర్ణయాలకు అద్భుత స్పందన వస్తున్నదని చెప్పుకున్నాడు. ఇతర దేశాలకు రాయితీల రూపంలో అమెరికా లక్షల కోట్ల డాలర్లు నష్టపోతున్నదన్నాడు. జనాలకు ఆర్థికంగా కొంత నొప్పి కలగవచ్చుగానీ అమెరికా ప్రయోజనాలకు ఆ మాత్రం భరించక తప్పదన్నాడు. దక్షిణాఫ్రికా భూములను గుంజుకుంటున్నదని, కొన్ని సామాజిక తరగతుల పట్ల చెడుగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, ఆ దేశానికి రానున్న రోజుల్లో నిధులు నిలిపివేస్తామని, గతంలో ఇచ్చిన వాటి మీద దర్యాప్తు చేస్తామని చెప్పాడు.

ఖండనలతో పాటు యావత్ ప్రపంచం అప్రమత్తమై ఎలా ఎదుర్కోవాలా అన్న శోధనలో పడింది. అక్రమంగా దిగుమతి అవుతున్న ఫెంటానిల్ నిరోధానికి జాతీయ అత్యవసర పరిస్థితిని ట్రంప్ ప్రకటించాడు. కృత్రిమ సింథటిక్, నల్లమందుతో తయారు చేసే నొప్పి నివారణ, మత్తు మందును ఫెంటానిల్ అని పిలుస్తున్నారు. దీన్ని ఔషధంగా వినియోగించటానికి అనుమతి ఉంది. మాదక ద్రవ్యంగా కూడా వినియోగిస్తున్నారు. అక్రమంగా దిగుమతి అవుతున్న ఫెంటానిల్ అమెరికాలో లక్షల మంది ప్రాణాలు తీసిందని అధ్యక్ష భవన మీడియా కార్యదర్శి కారోలిన్ లీవిట్ ఆరోపించారు. డోనాల్డ్ ట్రంప్ అంటే అమెరికా, అమెరికా అంటే ట్రంప్ అన్నట్లుగా పరిస్థితి తయారు కావటంతో కొంత మంది ఇప్పుడు 'ట్రంపెరికా' అని పిలుస్తున్నారు. తాము చర్చలను తప్ప ఘర్షణను కోరుకోలేదని, కానీ ప్రతికూల చర్యలకు పూనుకోక తప్పటంలేదని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షియిన్‌బామ్ ఎక్స్ ద్వారా ప్రకటించారు. మెక్సికో ప్రయోజనాల రక్షణకు అవసరమైన చర్యలన్నింటినీ తీసుకోవాలని తమ ఆర్థిక మంత్రిని కోరినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల ముఠాలతో మెక్సికో ప్రభుత్వం కుమ్మక్కు అయినందునే తాము పన్నులు విధించాల్సి వస్తోందంటూ అధ్యక్ష భవనం చెప్పిన సాకును ఆమె ఖండించారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే ఏఏ వస్తువులను లక్ష్యంగా చేసుకోవాలో ఇంకా వెల్లడించలేదు. స్వతంత్ర మెక్సికో చరిత్రలో జరిగిన అతి పెద్ద దాడులలో ఇదొకటని, అమెరికా-కెనడా-మెక్సికో కుదుర్చుకున్న ఒప్పందానికి ఇది విరుద్ధమని పాలక పార్టీ నేత రికార్డో, ఆర్థిక మంత్రి ఎబ్రార్డ్ ప్రకటించాడు. తాము నష్టపడతామని, వారికీ అదే జరుగుతుందన్నారు. ప్రస్తుతం అమెరికాకు ఎగుమతుల్లో చైనాతో మెక్సికో పోటీ పడుతోంది. మూడో వంతు మెక్సికో జిడిపి అమెరికాకు ఎగుమతులపై ఆధారపడి ఉంది. ఎగుమతి, దిగుమతుల్లో మెక్సికో వాణిజ్య మిగుల్లో ఉంది. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే పంది మాంసం, జున్ను, వ్యవసాయ ఉత్పత్తులు, ఉక్కు, అల్యూమినియం వస్తువుల మీద ఐదు నుంచి 20 శాతం వరకు పన్నులు విధించాలని ఆలోచిస్తున్నది. బీరు, వైన్, పండ్లు, పండ్ల రసాలతో సహా అమెరికా నుంచి వచ్చే వస్తువులపై 25 శాతం పన్ను విధించనున్నట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడేవ్ ప్రకటించాడు. తొమ్మిది వేల కిలోమీటర్ల దూరం ఉన్న సరిహద్దులో ఇరు దేశాల వాణిజ్య లావాదేవీలు రోజుకు రెండున్నర బిలియన్ల డాలర్ల మేర జరుగుతున్నాయి. పన్నుల విధింపు తమ మీద ఆర్థిక యుద్ధం ప్రకటించటం, రెండు దేశాల మధ్య ఉన్న చారిత్రక బంధాన్ని ఉల్లంఘించటమే అంటూ దీన్ని తాము, కెనడియన్లతో కలసి ప్రతిఘటిస్తామని బ్రిటీష్ కొలంబియా ప్రధాని డేవిడ్ ఇబ్బె ప్రకటించాడు. డాలర్‌కు డాలర్ అన్న పద్ధతిలో దెబ్బ తీస్తామని కెనడాలోని ఒంటారియో రాష్ట్ర నేతలు చెప్పారు. తమ మీద అడ్డగోలుగా పన్ను విధిస్తే గట్టిగా ప్రతిస్పందిస్తామని ఐరోపా యూనియన్ ప్రతినిధి వ్యాఖ్యానించాడు.

ట్రంప్ చర్యను ఖండిస్తూ చర్చలకు ద్వారాలను తెరిచే ఉంచామని చైనా వాణిజ్య, ఆర్థిక మంత్రిత్వ శాఖలు ప్రకటించాయి. ప్రపంచ వాణిజ్య సంస్థలో పన్నుల విధింపును సవాలు చేస్తామని ప్రకటించాయి. ఫెంటానిల్ అమెరికా సమస్య. దాని మీద ఏ చర్య తీసుకున్నా తాము మద్దతు ఇస్తామని చైనా స్పష్టం చేసింది. తాము ఇప్పటికే అమెరికాకు సహకరిస్తున్నామని, గణనీయమైన ఫలితాలు కూడా వచ్చాయన్నారు. ట్రంప్ పన్నులు చైనా ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బ కాదని వాణిజ్య రంగ నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ ఆర్థిక రంగం మీద అమెరికా పన్నులు ఎలాంటి ప్రభావితం కలిగిస్తాయో అన్న ఆందోళన చెందుతున్నట్లు జపాన్ ఆర్థిక మంత్రి కాటో చెప్పాడు. తమ మీద ప్రభావం ఎలా ఉంటుందో చూసి తగిన చర్యలు తీసుకుంటామన్నాడు. మెక్సికోలో ఉత్పత్తి కేంద్రాలున్న దక్షిణ కొరియా కంపెనీల మీద ఎలాంటి ప్రభావం పడుతుందో సన్నిహితంగా గమనించాలని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ శాంగ్ మోక్ ప్రభుత్వ సంస్థలను ఆదేశించాడు. కొన్ని కంపెనీలు అమెరికాలో ఉత్పత్తి జరపాలని ఆలోచిస్తున్నాయి. పిజ్జా, కార్ల ధరలు పెరుగుతాయి సిద్ధంగా ఉండండి అంటూ అమెరికా సెనెట్‌లో ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీ సెనెటర్ చార్లెస్ షుమర్ హెచ్చరించాడు. కార్ల విడి భాగాల దిగుమతులపై పన్ను విధించి ధరలు పెరిగేందుకు దోహదం చేయవద్దని అమెరికన్ ఆటోమోటివ్ పాలసీ మండలి అధ్యక్షుడు మాట్ బ్లంట్ కోరాడు. పరిణామాలు, పర్యవసానాలను ఎదుర్కొనేందుకు భారత్‌తో సహా వర్ధమాన దేశాలన్నీ సిద్ధం కావాలని కోటక్ మహీంద్ర బ్యాంక్ స్థాపకుడు ఉదయ్ కోటక్ కోరారు. తమకు నష్టం చేసే దేశాలన్నింటి మీద పన్నులు వేస్తానని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా వస్తువులను అన్యాయంగా భారత్ అడ్డుకుంటున్నదని ఆరోపించాడు.

ట్రంప్ పన్నులతో జరిగేదేమిటి అన్న చర్చ ఎన్నికలకు ముందే ప్రారంభమైంది. బస్తీ మే సవాల్ అంటూ అన్ని దేశాల మీద తొడగొట్టిన కారణంగా మిగతా దేశాలన్నింటికీ కలిపి ఎంత నష్టం జరుగుతుందో ఒక్క అమెరికాకు అంత ఉంటుంది. ఏ ఏ వస్తువుల మీద పన్నులు విధిస్తారు, చేసిన ప్రకటనలు, ఇచ్చిన ఆదేశాలకు ట్రంప్ కట్టుబడి ఉంటాడా అన్నది కూడా చూడాల్సి ఉంది. బెదిరించటం వెనక్కు తగ్గటం అతని చరిత్ర. తొలిసారి అధికారానికి వచ్చినపుడు అక్రమ వలసలను నివారించటంలో విఫలమైనందున మెక్సికో వస్తువులపై ఐదు నుంచి 25 శాతం పన్నులు విధిస్తానని ప్రకటించాడు. తరువాత వెనక్కు తగ్గాడు. నిఘంటువులో దేవుడు, ప్రేమ, మతం తరువాత అందమైన పదం పన్నులు అని ట్రంప్ వర్ణించాడు. అమెరికా చరిత్రలో 1890 దశకంలో 25వ అధ్యక్షుడు విలియమ్ మెకన్లీ ఎడా పెడా పన్నులు విధించిన నేతగా నమోదయ్యాడు. ఇప్పుడు ట్రంప్ అదే బాటలో నడుస్తున్నట్లు వర్ణిస్తున్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున లోటు బడ్జెట్‌తో ఉండగా పన్నులు తగ్గించాలని ట్రంప్ తలపెట్టాడు. తద్వారా వచ్చిన నష్టాన్ని విదేశీ దిగుమతులపై పన్ను విధింపుతో పూడ్చాలని చూస్తున్నాడు. అయితే దానికి దేశ కార్మిక వర్గాన్ని ఫణంగా పెట్టాలని చూస్తున్నాడు. దిగుమతి పన్నులు వేల కోట్ల డాలర్లు బహుశా లక్షల కోట్లు కూడా తమ ఖజానాలోకి వచ్చిపడవచ్చని ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో ట్రంప్ చెప్పాడు.

అమెరికా విధించే పన్నులు ఎలా ఉండబోతున్నాయి? సామాన్యుల మీద ఎంత భారం పడుతుందన్నది ఇప్పుడు పెద్ద చర్చగా ఉంది. టాక్స్ ఫౌండేషన్ సంస్థ చెబుతున్నదానిని బట్టి కెనడా, మెక్సికోల మీద పన్ను కారణంగా అమెరికా జిడిపి 0.8 శాతం దిగజారుతుంది. 1.3 ఎగుమతులు, 2.8 శాతాల చొప్పున దిగుమతులు తగ్గుతాయి. లక్షా 84 వేల ఉద్యోగాలు పోతాయి. ఎంత భారం పడుతుందనే లెక్కలు అన్నీ ఒకే విధంగా లేవు. పన్ను మొత్తం 272 బిలియన్ డాలర్లు ఉంటే కుటుంబానికి ఏటా 2,600 డాలర్లు అదనపు భారం అని కార్పే క్రాస్ బోర్డర్ సొల్యూషన్స్ పేర్కొన్నది. కెనడా, మెక్సికో దిగుమతుల మీద 25 శాతం చొప్పున అమలు చేస్తే 232.5 బి.డాలర్లు, చైనా వస్తువులపై 43.2 మొత్తం 275.7 బి.డాలర్లని దీని ప్రకారం 33 కోట్ల జనాభాలో తలకు 835 డాలర్ల చొప్పున నలుగురున్న ప్రతి కుటుంబం మీద 3,342 డాలర్లని మరో లెక్క. చైనా వస్తువులపై 60 శాతం, మిగతా వాటిపై 20 శాతం విధిస్తే ఏటా కుటుంబం మీద 2,600 డాలర్ల భారమని పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్, మొత్తం మీద పది శాతం విధిస్తే 2,045 డాలర్లని టాక్స్ ఫౌండేషన్, 7,600 డాలర్లు ఉంటుందని నేషనల్ రిటెయిల్ ఫెడరేషన్ అంచనా. ఈ పన్నులతో కంపెనీలు, వినియోగదారుల నుంచి ప్రతిఘటన ఎదురు కావచ్చని కూడా చెబుతున్నారు. తొలిసారి అధికారానికి వచ్చినపుడు ట్రంప్ విధించిన పన్నులకు ప్రతిగా ఐరోపా యూనియన్, చైనా చర్యలు తీసుకున్నాయి. వ్యవసాయ రంగంలో ట్రంప్ మద్దతుదార్లు, ఇతరులూ నష్టపోయారు. జూరిచ్ విశ్వవిద్యాలయం, మసాచుసెట్స్, హార్వర్డ్, ప్రపంచ బ్యాంకు చేసిన అధ్యయనాల ప్రకారం ట్రంప్ విధించిన పన్నులు అమెరికాలో ఉపాధిని పునరుద్ధరించలేదని అలాగని ఉపాధిని తగ్గించలేదని కూడా తేలింది. అందువలన ఇప్పుడు ట్రంప్ చెబుతున్న మాటలు, చేతల ప్రభావం, పరిణామాలు, పర్యవసానాలు వెంటనే వెల్లడయ్యే అవకాశాలు లేవు. భారత్‌తో సహా వివిధ దేశాలలో స్టాక్ మార్కెట్లు, కరెన్సీ విలువల్లో ఒడుదుడుకులు మాత్రం కనిపిస్తున్నాయి.

ఎడిట్ పేజీ



బి. వెంకట్

పేదరికాన్ని కాదు...పేదల్ని నిర్మూలించే బడ్జెట్



నిర్మలా సీతారామన్ తెలుగింటి కోడలు. ఆమె గురజాడ మాటల్ని ఉటంకిస్తూ ప్రసంగాన్ని ప్రారంభించారు. తిండి కలిగితే కండ కలదోయ్..కండ కలవాడే మనిషోయ్ అన్నాడు గురజాడ. తిండేది? కండేది? ఈ బడ్జెట్ ఆకలి చావులను పెంచే బడ్జెట్. నిరుద్యోగాన్ని పెంచే బడ్జెట్. కొనుగోలు శక్తిని తగ్గించే బడ్జెట్. అసమానతలను పెంచే బడ్జెట్. వలసలను పెంచే బడ్జెట్. కార్పొరేట్లు తయారు చేస్తే ఆర్.ఎస్.ఎస్ డైరెక్షన్‌లో పార్లమెంట్‌లో చదివిన బడ్జెట్ ఇది.

నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంబానీ, అదానీ, కార్పొరేట్ల కోసమే అన్నట్టుగా ఉంది. గతంతో పోల్చుకుంటే మన బడ్జెట్ సైజు ఐదు శాతం పెరిగింది. ప్రతి పద్దుకూ ఐదు శాతం కేటాయింపులు పెరిగితే.. పోయినసారి కేటాయింపులతో సమానంగా ఉంటుంది. ఉత్పత్తి వర్గాలైన గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయ కార్మికులు, పట్టణ ప్రాంతాల్లోని అసంఘటిత కార్మికులు, కార్మికులు, సామాజికంగా దళితులు, గిరిజనులు, మైనార్టీలు, ఓబీసీలు, మహిళలకు కేటాయింపు ఎలా ఉందనేది చూడాలి. వారిని అడ్రెస్ చేయకుండా ఎన్ని కేటాయింపులు చేసినా నిరుపయోగం. ఎంత గొప్ప పదాలు ఉపయోగించినా ప్రయోజనం లేదు.

ఉపాధి హామీకి గత బడ్జెట్‌లో రూ.86 వేల కోట్లు ఇచ్చారు. సవరించిన దాంట్లో 86 వేల కోట్లే. ఇప్పుడు కూడా 86 వేల కోట్ల రూపాయలే. ఐదు శాతం పెంచాలంటే సుమారు రూ.90 వేల కోట్లు ఇవ్వాలి. ఉపాధి హామీ చట్టానికి కనీసం రూ.2.5 లక్షల కోట్లు కేటాయిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయి. కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఉపాధి హామీ అంటే ఏమిటి? మోడీ దృష్టిలో ఉపాధి అంటే అంబానీ, అదానీ, కార్పొరేట్లకు ఉపాధి కల్పించడం.

పేదరికాన్ని నిర్మూలించాలంటే ఆహార భద్రతకు ఎక్కువ నిధులు కేటాయించాలి. 24 కోట్ల రేషన్ కార్డుల్లో 84 కోట్ల మంది ఆహార భద్రత మీద ఆధారపడి జీవిస్తున్నారు. గతంలో రూ.2.70 లక్షల కోట్లు ఇచ్చారు. మోడీ ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తూ తగ్గిస్తూ పోయినేడాది రూ.2.03 లక్షల కోట్లకు కుదించింది. సవరించిన అంచనాల్లో రూ.1.97 లక్షల కోట్లకు కుదించారు. ఇక అంతకంటే ఎక్కువ కేటాయించ లేనని మోడీ సర్కార్ చెప్పేసింది. ఇప్పుడు రూ.2.04 లక్షల కోట్లు ఇచ్చేస్తున్నాం అని ప్రకటించింది. పేదరికం లేని భారతాన్ని ఎలా సృష్టిస్తారు?

బి. వెంకట్

దేశంలో 65 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతంలో ఉన్నారు. పోయిన సంవత్సరం గ్రామాలకు రూ.2.60 లక్షల కోట్లు కేటాయించింది. ఖర్చు పెట్టింది 1.90 లక్షల కోట్ల రూపాయలే. అంటే, రూ.75 వేల కోట్లను గ్రామాల అభివృద్ధికి ఇక ఖర్చు పెట్టలేమని పార్లమెంట్ సాక్షిగా మోడీ సర్కారు తెగించి చెప్పింది. వ్యాధులకు ప్రధాన కారణం తాగు నీరు శుభ్రంగా లేకపోవడం, సరైన ఆహారం అందకపోవడమేనని ఐక్యరాజ్యసమితి ఘోషిస్తున్నది. పోయిన సంవత్సరం జల్ జీవన్ (రక్షిత తాగునీటి జలాల కోసం)కు రూ.70 వేల కోట్లు కేటాయించి...దాన్ని రూ.22 వేల కోట్లకు సవరించారు. 70 శాతం నిధులనే జల్ జీవన్‌కు కేటాయించిన దాంట్లో కత్తిరించి పడేసింది. ఇది అహంభావంతో కూడుకున్నది కాదా? అర్బన్ ప్రాంతానికి సంబంధించి రూ.30 వేల కోట్లు ఇచ్చారు. ఖర్చు పెట్టింది రూ.13,672 కోట్లు మాత్రమే. 60 శాతానికిపైగా నిధులు ఖర్చు పెట్టలేదు. కాగితాల్లో ఇపుడు ఇళ్ల కట్టుకునేందుకు రూ.60 వేలు ఇస్తామంటున్నారు? ఏమనాలి ఈ ప్రభుత్వాన్ని? ఇళ్ల ఇవ్వలేని ప్రభుత్వం అనొద్దా? పోయిన సంవత్సరం ఆరోగ్య రంగానికి రూ.89 వేల కోట్లు కేటాయించి రూ.88 వేల కోట్లే ఖర్చు పెట్టారు. విద్యా రంగానికి రూ.1.25 లక్షల కోట్లు కేటాయించి ఖర్చు పెట్టింది రూ.1.14 లక్షల కోట్లే. అంటే సవరించిన దాంట్లో 8 శాతం తగ్గించింది. సాంఘిక సంక్షేమం పట్ల మరింత దుర్మార్గంగా వ్యవహరించింది.

ఈనాటికీ అంటరానితనం విలయ తాండవం చేస్తున్నది. కులాంతర వివాహాలు చేసుకుంటే కులం పేరుతో చంపేస్తున్నారు. ఈ పరిస్థితిని ఎదిరించే శక్తి రావాలంటే సామాజిక న్యాయం కీలకం. పోయినసారి రూ.52 వేల కోట్లు కేటాయించి..సవరణల్లో రూ.46 వేల కోట్లకు తగ్గించారు. అంటే 18 శాతం తగ్గించారు. కేటాయింపుల్లో పేపర్ల మీద బాగా చూపి గ్రామీణ ప్రాంతాలకు, సంక్షేమ రంగాలకు, సామాన్య ప్రజానీకానికి సంబంధించిన నిధుల్లో కేంద్రం నిర్దాక్షిణ్యంగా కోత పెడుతున్నదనేది ముమ్మాటికీ నిజం. రక్షణ శాఖకు పెంచింది. కార్పొరేట్లకు పన్నుల రాయితీ ఎక్కువగా ఇచ్చింది. కార్పొరేట్లకు సవరించిన అంశాల్లో పెంచుకుంటూ పోతున్నది. సామాజిక అంశాలకేమో తగ్గిస్తూ పోతున్నది. ప్రధానమంత్రి పేరుతో ఎస్సీ పిల్లల స్కాలర్ షిప్పుకు పోయినసారి రూ.6,050 కోట్లు కేటాయిస్తే సరిపోవని చెప్పాం. రూ.4,500 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. సవరించిన దాంట్లో 22 శాతం కోత పెట్టారు. ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఇది అన్యాయం చేయడం కాదా? ఆ పిల్లలు ఉన్నత చదువులు చదవొద్దనే కుట్ర దాని వెనుక ఉన్నట్టేగా? ఇది ఆధిపత్య కులాల బడ్జెట్ అని ఎందుకు అనకూడదు? ఇప్పుడు రూ.7 వేల కోట్లు ఇస్తామని గొప్పలు చెప్పకుంటున్నారు. ఎస్టీ పిల్లలకు ఇచ్చింది రూ.4,300 కోట్లు. సరిపోవని వాదించినా ఖర్చు పెట్టింది రూ.3,630 కోట్లే. సవరణ పేరుతో మోడీ సర్కారు కోత కోస్తున్నదనే విషయం స్పష్టమవుతున్నది. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో 8 కోట్ల మంది మూడేళ్ల లోపు చిన్నారులున్నారు. కోటిమంది వరకు గర్భిణీలు న్నారు. తల్లికి పౌష్టికాహారం అందిస్తే పిల్లలు ఆరోగ్యంగా పుడతారనే ఉద్దేశంతోనే అంగన్‌వాడీ కేంద్రాలను పెట్టారు. పోషణ్-1, పోషణ్-2 రెండింటికీ బడ్జెట్‌లో కోశారు. గత బడ్జెట్‌లో వైబ్రెంట్ ఇండియా అనే పథకాన్ని పెట్టారు. రూ.1,000 కోట్లు కేటాయించి రూ.209 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. వైబ్రెంట్ ఇండియా అంటే ఇదేనా?

కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తానికి దుర్మార్గంగా అన్యాయం చేసింది. రాష్ట్ర విభజన సమయంలో కొన్ని హామీలు ఇచ్చారు. అమరావతి కోసం లోన్లు తెచ్చుకోవాలని చెప్పారు. పోలవరంలో కాంట్రాక్టర్లకు ఆగిపోయిన బిల్లులను గుర్తిస్తున్నారు తప్ప నిర్వాసితుల గురించి పట్టించుకోవడం లేదు. భూములు, ఉపాధి కోల్పోయిన గిరిజనుల గురించి మాట్లాడటం లేదు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఇవ్వాల్సిన దానికి నిధులేవి? వెనుకబడ్డ ప్రాంతాలకు నిధులు కేటాయిస్తామన్నారు. వాటికీ బడ్జెట్‌లో నిధులు చూపలేదు. నిర్మలా సీతారామన్ తెలుగింటి కోడలు. ఆమె గురజాడ మాటల్ని ఉటంకిస్తూ ప్రసంగాన్ని ప్రారంభించారు. తిండి కలిగితే కండ కలదోయ్..కండ కలవాడే మనిషోయ్ అన్నాడు గురజాడ. తిండేది? కండేది? ఈ బడ్జెట్ ఆకలి చావులను పెంచే బడ్జెట్. నిరుద్యోగాన్ని పెంచే బడ్జెట్. కొనుగోలు శక్తిని తగ్గించే బడ్జెట్. అసమ

ప్రయత్నం మీరే చేయాలి.
గురువులు కేవలం మార్గం మాత్రమే సూచిస్తారు.
– బౌద్ధ ధర్మం

సాక్షి
బుధవారం, 5 ఫిబ్రవరి 2025

ఆసక్తి రేపుతున్న అగ్నిపరీక్ష

దేశ రాజధాని ప్రాంతం ఎన్నికల సమరానికి సిద్ధమైంది. నేడు జరగనున్న ఢిల్లీ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఉత్కంఠ ఇంత చలిలోనూ వేడి పుట్టిస్తోంది. ఆప్, బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య త్రిముఖ పోటీలో 70 స్థానాల్లోని 699 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 1.56 కోట్ల మంది ఓటర్లు తేల్చనున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ సమరమిది. సోమవారం సాయంత్రం గడువు ముగిసేవరకు హోరాహోరీగా సాగిన ప్రచారంలో పార్టీల పరస్పర నిందారోపణలు పతాక స్థాయికి చేరాయి. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ప్రస్తుత ముఖ్యమంత్రి ఆతిశి తమ పాలన నమూనాను ఆదర్శంగా చూపితే, ఆ పాలనంతా అవినీతిమయమంటూ, అగ్రేసర కమలనాథులు మోదీ, అమిత్ షా, జేపీ నడ్డాలు శాంతి భద్రతల సమస్యను సైతం లేవనెత్తారు. గత రెండు ఢిల్లీ ఎన్నికల్లో కనీసం ఖాతా అయినా తెరవలేకపోయిన కాంగ్రెస్ పక్షాన రాహుల్, ప్రియాంకలు మిగతా రెండు పార్టీలపై విమర్శలు గుప్పించారు. అధికారిక నివాసాలకు ఆప్ ప్రజాధన దుర్వినియోగం, యమునా నది నీటి నాణ్యత, ఓటర్ల జాబితాలో అవకతవకల ఆరోపణలు పతాకశీర్షికలకు ఎక్కితే, ప్రతి పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో వాగ్దానం చేసిన ఉచిత కానుకలు ప్రజాకర్షణకు పోటీలు పడ్డాయి. నేటి ఓటింగ్, శనివారం నాటి కౌంటింగ్‌లతో కానీ రానున్న రోజులకు కానున్న ఢిల్లీ సుల్తాన్ ఎవరో తేలనుంది.

ఏకోన్ముఖంగా సాగిన గడచిన 2015, 2020 నాటి ఎన్నికలకు భిన్నంగా ఈసారి ఉత్కంఠభరిత పోరాటం సాగనుంది. ముచ్చటగా మూడోసారి ఆప్ విజయం నల్లేరుపై బండి నడక కాదని కేజ్రీవాల్‌కూ తెలుసు. అయితే, ప్రస్తుతం ఎక్సైజ్ పాలసీతో అనుచిత లబ్ధి కేసులో బెయిల్‌పై ఉన్న కేజ్రీవాల్ ఇప్పటికీ కాషాయ పార్టీకి బలమైన ప్రత్యర్థే. చిత్రమేమిటంటే... ఓటర్లను కుదిపేస్తాయనుకున్న అనేక అంశాలు క్షేత్రస్థాయిలో ఏమంత ప్రభావం చూపడం లేదట. కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా పలువురు 'ఆప్' అగ్ర నేతల్ని జైలుకు పంపిన ఎక్సైజ్ కుంభకోణం కానీ, ప్రజాధన దుర్వినియోగంతో కేజ్రీవాల్ ఆర్భాటంగా 'శీష్ మహల్' కట్టుకున్నారన్న ఆరోపణలు కానీ ఓటరుల్ని పెద్దగా ఆకర్షించడం లేదని వార్త. కూటి కోసం, కూలీ కోసం దేశ రాజధానికి వచ్చి కష్టాలు పడుతున్న బడుగు వర్గాలు కాస్తంత ఊపిరి పీల్చుకొనేందుకు ఎంతో కొంత చేయడంలో ఆప్ సఫలమైంది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉచిత మంచినీరు, ఉచిత ఆస్పత్రి – వైద్యం లాంటి ప్రభుత్వ సౌకర్యాలు అన్నీ అందరికీ సక్రమంగా అందకున్నా, ఎంతో కొంత లబ్ధి చేకూరడంతో ఆ వర్గాల్లో పార్టీ కొంత బలంగా ఉందని ఓ విశ్లేషణ.

అదే సమయంలో 'ఇండియా' కూటమిలోని ఆప్, కాంగ్రెస్‌లు ఢిల్లీలో పరస్పరం అస్త్రాలు సంధించుకోవడం చిత్రమైన స్థితి. 2024 హరియాణా ఎన్నికల్లో తమ మధ్య పోరు చివరకు బీజేపీకి లాభించిన చేదు నిజం నుంచి ఈ భాగస్వామ్య పక్షాలు పాఠం నేర్చుకున్నట్టు లేదు. గతంలో ఏకధాటిగా 15 ఏళ్ళు ఢిల్లీని ఏలిన కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది. పోగొట్టుకున్న ఇమేజ్‌ను కూడగట్టుకొనేందుకు హస్తం పార్టీ తంటాలు పడుతోంది కానీ, పరిస్థితి 'అప్ప ఆరాటమే కానీ... బావ బతికే మార్గం లేదు' అన్నట్టుంది. గమ్మత్తేమిటంటే, దశాబ్దిన్నర క్రితం కాంగ్రెస్‌పై కోపంతో మార్పు కోరిన మధ్యతరగతి జనాభా సైతం ప్రస్తుతం ఆప్ ఉచిత హామీలు, అంతంత మాత్రపు అభివృద్ధితో కినిసినప్పటికీ మళ్ళీ మార్పు కావాలనీ, మళ్ళీ కాంగ్రెస్ రావాలనీ కోరుకోవట్లేదు. వెరసి, పోటీ అంతా బలమైన ఆప్‌కీ, బీజేపీకీ మధ్యనే! హరియాణాలోని బీజేపీ సర్కార్ ఢిల్లీకి వచ్చే యమునా జలాల్ని విషతుల్యం చేస్తోందన్న కేజ్రీవాల్ బాధ్యతారహిత ఆరోపణ ఎన్నికల సంఘం (ఈసీ) తాఖీదుకు దారి తీసినా, వివరణతో ఆయన దాన్ని అధిగమించారు. బీజేపీని ఆత్మరక్షణ ధోరణిలో పడేసి, ఆరోపణలకు జవాబివ్వడంలోనే ఆ పార్టీకి పుణ్యకాలం గడిచిపోయేలా చేశారు.

స్థానిక ఢిల్లీ పీఠంపై ఆప్ 11 ఏళ్ళు గడపడంతో ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత సహజం. అదే సమయంలో కేంద్రంలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టినప్పటికీ, 27 ఏళ్ళుగా ఢిల్లీ అసెంబ్లీపై జెండా ఎగరేయలేకపోయిన బీజేపీ ఈసారి చరిత్ర తిరగరాయాలని బలంగా సంకల్పించింది. దిగువ శ్రేణి జనం ఆప్‌కు అండగా నిలబడితే, ఆదాయపు నిచ్చెనలో పైకి పోయినకొద్దీ అవకాశాలను అందుకుంటున్న ప్రజానీకం మాత్రం మోదీ మార్కు బీజేపీ అభివృద్ధి మాటల వైపు మొగ్గుతున్నారు. ఈ సంకుల సమరంలో బీజేపీ సైతం ఓటర్ల కోసం ఉచితాల బాట తొక్కక తప్పలేదు. పనిలోపనిగా ఇంతకాలంగా భారం మోస్తున్న మధ్య తరగతి వర్గానికి తాజా కేంద్ర బడ్జెట్‌లో ఆదాయపు పన్ను నుంచి భారీ ఊరట అందించింది. ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌లో ఢిల్లీకి ప్రత్యేకించే ఏదీ చేయరాదంటూ నెల క్రితం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) హూంకరించినా, జరిగింది వేరు. పన్ను మినహాయింపు 'ఢిల్లీకి మోదీ సర్కార్ కానుక' అంటూ పత్రికల్లో మొదటి పేజీలో బీజేపీ భారీ ప్రకటనలు గుప్పించినా ఈసీ కిమ్మనలేదు. గత పదేళ్ళలో అధికారాలతో బలోపేతుడైన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కానీ, ఓటర్ల జాబితాల్లో గోల్‌మాల్ ఆరోపణలు సహా అనేక అంశాల్లో ఇప్పుడు ఈసీ కానీ నిష్పక్షపాతంగా ఉన్నట్టు నమ్మించలేకపోయారు. ఈ నెలలోనే రిటైర్ కానున్న సీఈసీపై ఆప్ ఆరోపణల నేపథ్యంలో ఈసీ వివరణనిచ్చుకోవాల్సి వచ్చిన దుస్థితి. ఆరోపణలు, అనుమానాల నేపథ్యంలో 'ఢిల్లీలో కేజ్రీవాల్... కేంద్రంలో మోదీ' అన్న మాట మారిపోయే అవకాశమూ లేక పోలేదు. అందువల్లే, ఈసారి ఢిల్లీ ఎన్నికలు ఆప్‌కు అగ్నిపరీక్షయ్యాయి. ఈ ఏటి బిహార్ ఎన్నికలపై, వచ్చే ఏటి బెంగాల్ ఎన్నికలపైనా ఈ ఫలితాల ప్రభావం తథ్యం గనక ఆసక్తి రేపుతున్నాయి.

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర ఋతువు
మాఘ మాసం, **తిథి:** శు.అష్టమి రా.3.10 వరకు, తదుపరి నవమి, **నక్షత్రం:** భరణి రా.11.19 వరకు, తదుపరి కృత్తిక, **వర్జ్యం:** ఉ.9.55 నుండి 11.23 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.11.54 నుండి 12.42 వరకు, **అమృతఘడియలు:** సా.6.50 నుండి 8.20 వరకు

సూర్యోదయం : 6.36
సూర్యాస్తమయం: 5.53
రాహుకాలం : ప.12.00 నుండి 1.30 వరకు
యమగండం : ఉ.7.30 నుండి 9.00 వరకు

ఖర్చు పెట్టించేందుకు ఇది చాలదు!

విశ్లేషణ

అనింద్యో చక్రవర్తి

భారతదేశ మధ్య తరగతి బహుశా గడచిన మూడు దశాబ్దాల్లో ఇలాంటి బడ్జెట్ చూడలేదు. ఆదాయ పన్నులో ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తుందని మోదీ సర్కారుపై అందరూ ఆశలు పెట్టుకున్నారు. కానీ ఇంత భారీ ఊరట లభిస్తుందని మాత్రం ఊహించలేదు.

నగరాల్లో నెలకు కనీసం లక్ష రూపాయల ఆదాయం ఉన్నవారిని మాత్రమే మధ్య తరగతిగా పరిగణించాలని నేను గతంలో వాదించాను. అయితే, ఇలాంటి వాళ్లు దేశం మొత్తమ్మీద నాలుగైదు శాతం మాత్రమే ఉంటారు. ఇంత మొత్తం ఆర్జిస్తున్నవాళ్లు కూడా పన్నులు కట్టే పని లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు.

ఎందుకీ ఉపశమనం?

ఫలితంగా ఈ స్థాయి ఆదాయమున్న వారి జేబుల్లోకి ప్రతి నెల ఆరు వేల రూపాయలు అదనంగా వచ్చి చేరుతుంది. ఈ డబ్బును ఇంటికి కావాల్సిన వస్తువుల కొనుగోలుకు వాడుకోవచ్చు. లేదంటే దాచుకుని చిరకాలంగా ఆశపడుతున్న స్మార్ట్‌ఫోన్ నైనా సొంతం చేసుకోవచ్చు.

మీ ఆదాయం నెలకు రెండు లక్షల రూపాయలనుకుంటే, మారిన పన్ను రేట్ల కారణంగా మీకు నెల నెలా రూ. 9,000 అదనంగా ఆదా అవుతుంది. దీన్ని రోజువారీ ఖర్చుల కోసం వాడుకోవచ్చు. ఫ్యాన్సీ రెస్టారెంట్‌కు వెళ్లి భోంచేయొచ్చు. ఏడాదిలో రూ. 1.10 లక్షలు మిగులుతుంది. ఈ డబ్బుతో 55 అంగుళాల టీవీ, అత్యాధునిక వాషింగ్ మెషీన్ కొనుక్కోవచ్చు.

ఇంకోలా చెప్పాలంటే, పన్నుల మినహాయింపు పొందిన మధ్య తరగతి విరగబడి కొనుగోళ్లు చేస్తుందనీ, తద్వారా ఆర్థిక వ్యవస్థకు ఊతమొస్తుందనీ మోదీ ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇదే జరిగితే దేశంలో, ముఖ్యంగా నగర మధ్యతరగతి వినియోగం తగ్గుతోందన్న ఫిర్యాదులకు ఫుల్‌స్టాప్ పడుతుంది.

2022-23లో దేశంలో దాదాపు 7 కోట్ల మంది ఏడాదికి రూ.15 లక్షల కంటే ఎక్కువ ఆదాయం సంపాదించారని దాఖలైన ఆదాయ పన్ను రిటర్న్స్ చెబుతున్నాయి. వీరిలో దాదాపు రెండు కోట్ల మంది పన్నులు చెల్లించారు. ప్రస్తుతం వేతనాల్లో పెంపును పరిగణనలోకి తీసుకున్నా, పన్ను రేట్లలో వచ్చిన మార్పుల కారణంగా సుమారు 1.5 కోట్ల మంది పన్ను పరిధిలోంచి జారిపోతారు. అంటే, పన్ను చెల్లింపుదారుల సంఖ్య సుమారు 1.4-1.6 కోట్లకు పడిపోనుంది. వీరిలో ఏడాదికి రూ.15 లక్షల కంటే ఎక్కువ ఆదాయం సంపాదించే వారూ ఉంటారు. ఇది మొత్తం మన శ్రామిక శక్తిలో కేవలం 4 శాతం మాత్రమే.

ప్రభుత్వ అంచనా వేరే!

పరిస్థితి ఇలా ఉంటే, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పన్ను రాబడుల లెక్కలు ఇంకోలా ఉన్నాయి. 2025 బడ్జెట్ అంచనాల ప్రకారం, ఆదాయపు పన్ను రూపంలో వచ్చే మొత్తం రూ.1.8 లక్షల కోట్లు ఎక్కువ కానుంది. ఇంకోలా చెప్పాలంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వచ్చిన దానికంటే రానున్న సంవత్సరం వచ్చే మొత్తం 14 శాతం ఎక్కువ. గతేడాది ప్రభుత్వ అంచనాలతో పోలిస్తే ఇది 21 శాతం ఎక్కువ. దీన్నిబట్టి చూస్తే ఆర్థిక మంత్రి చెప్పినట్లుగా పన్ను రేట్లలో మార్పుల వల్ల ప్రభుత్వానికి ఒక లక్ష కోట్ల రూపాయల నష్టం జరగడం లేదు. పాత రేట్లు, శ్లాబ్స్ కొనసాగి ఉంటే ప్రభుత్వం 22 శాతం వరకూ ఎక్కువ ఆదాయపు పన్నులు వసూలు చేసి ఉండేది.

ఆదాయ పన్ను రాబడి పెరిగేందుకు ఒకే ఒక్క మార్గం... వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రజల వ్యక్తిగత ఆదాయం బాగా పెరగడం! ఇలా జరిగే సూచనలైతే లేవు. నిజానికి కృత్రిమ మేధ, వేర్వేరు ఆటోమేషన్ పద్ధతుల ప్రాచుర్యం పెరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగాల సంఖ్య తగ్గేందుకే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫలితంగా జీతాలు కూడా స్తంభించిపోతాయి. తగ్గినా ఆశ్చర్యపోనవసరం లేదు.

ఇప్పుడు ఏడాదికి రూ.12 లక్షల ఆదాయం ఆర్జిస్తున్న వ్యక్తి గురించి ఆలోచిద్దాం. ఆదాయపు పన్ను కొత్త విధానాన్ని ఎంచుకుంటే ఇతడికి రూ.70 వేల వరకూ మిగులుతుంది. ఇంత మొత్తాన్ని వస్తు, సేవల కోసం ఖర్చు పెట్టగలడు. ఒకవేళ ఆదాయం పది శాతం తగ్గితే? అప్పుడు పన్ను మినహాయింపులు అక్కరకు రావు. వాస్తవికంగా ఖర్చు పెట్టడం ఇప్పటికంటే మరింత తక్కువైపోతుంది.

ఇంకో పెద్ద ప్రమాదం ఉంది. ప్రభుత్వం ఖర్చు చేయడం తగ్గించుకుంటోంది కాబట్టి ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారనుంది. గత ఏడాది కంటే ఈసారి ప్రభుత్వం పెట్టిన ఖర్చు 6.1 శాతం మాత్రమే ఎక్కువ. వచ్చే ఆర్థిక సంవత్సరం ఇంకో 5 శాతమే అదనంగా ఖర్చు పెట్టాలని యోచిస్తోంది. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని చూస్తే ఈ పెంపుదల కేవలం 1.5 శాతమే అవుతుంది.

పెట్టుబడులు తగ్గించుకుంటున్న ప్రభుత్వం

రోడ్లు, హైవేలు, ఇతర మౌలిక వసతుల కోసం ప్రభుత్వం గతంలో ఖర్చు పెట్టినదానికి ఇది పూర్తి భిన్నం. ఆ ఖర్చులో పెరుగుదల జీడీపీ పెంపునకు దారితీసింది. ఈసారి మూలధన వ్యయం గత ఏడాది కంటే కేవలం ఒకే ఒక్క శాతం ఎక్కువ ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది. ద్రవ్యోల్బణాన్ని పరిగణిస్తే అసలు మొత్తం ఇంకా తక్కువగా ఉంటుంది కాబట్టి... ఈ ఏడాది మౌలిక వసతులపై పెట్టే ఖర్చు తగ్గినా ఆశ్చర్యపోనవసరం లేదు.

అంటే, మౌలిక వసతుల రంగానికి అనుబంధమైన స్టీల్, సిమెంట్, తారు, జేసీబీల్లాంటి భారీ యంత్రాలు, బ్యాంకులు కూడా

- పన్ను మినహాయింపు పొందిన మధ్యతరగతి విరగబడి కొనుగోళ్లు చేస్తుందనీ, తద్వారా ఆర్థిక వ్యవస్థకు ఊతమొస్తుందనీ మోదీ ప్రభుత్వం అంచనా వేస్తోంది.
- మధ్య తరగతి ప్రజల జేబుల్లో కొంత డబ్బు మిగిల్చితే, కొన్ని రకాల వస్తు సేవలకు తాత్కాలిక డిమాండ్ ఏర్పడవచ్చు. కానీ, ఆర్థిక వ్యవస్థ విస్తృత స్థాయిలో ఎదగకపోతే ఆ డిమాండ్ ఎక్కువ కాలం కొనసాగదు.
- ప్రభుత్వం నిజానికి మౌలిక వసతులపై పెట్టుబడులను తగ్గించుకుంటోంది కాబట్టి ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారనుంది. ఇది మధ్యతరగతి ఆదాయాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

డిమాండ్‌లో తగ్గుదల నమోదు చేయవచ్చు. ఇదే జరిగితే ఆ యా రంగాల్లో వేతనాల బిల్లులు తగ్గించుకునే ప్రయత్నం అంటే... వేతనాల్లో కోతలు లేదా ఉద్యోగాల కుదింపు జరుగుతుంది. ఇది మధ్య తరగతి వారి ఆదాయాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

ప్రభుత్వం ఈ ఏడాది కార్పొరేట్ కంపెనీల ద్వారా ఎక్కువ ఆదాయపు పన్ను ఆశించడం లేదని అంచనా కట్టింది. జీడీపీ విషయం లోనూ ఇంతే. వృద్ధి నామమాత్రమేనని ప్రభుత్వం భావిస్తోంది.

పెట్టుబడులు పెరగకపోతే?

ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం తాను లక్ష్యించుకున్న కార్పొరేట్ పన్నులు కూడా పూర్తిగా వసూలు చేయలేకపోయింది. మొత్తం 10.2 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీల ద్వారా వస్తుందని ఆశిస్తే వసూలైంది రూ.9.8 లక్షల కోట్లు మాత్రమే. అదే సమయంలో ఆదాయపు పన్ను రాబడులను మాత్రం రూ.11.9 లక్షల కోట్ల నుంచి రూ.12.6 లక్షల కోట్లకు సవరించింది. అంటే ప్రభుత్వం కార్పొరేట్ పన్నుల కంటే 28 శాతం ఎక్కువ ఆదాయపు పన్ను రూపంలో వసూలు చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం కూడా కార్పొరేట్ పన్నుల కంటే ఆదాయపు పన్నులు 33 శాతం ఎక్కువ వసూలు చేస్తామని చెబుతోంది. ఇది ఆర్థిక వ్యవస్థ బాగు పడుతోందనేందుకు ఏమాత్రం సూచిక కాదు.

ప్రభుత్వం లేదా ప్రైవేట్ రంగం నుంచి ఎక్కువ పెట్టుబడులేకుండా... కేవలం ఆదాయపు పన్ను రాయితీలతోనే వినియోగం పెరిగిపోతుందని ఆశించడంలో ఉన్న సమస్య ఇది. మధ్య తరగతి ప్రజల జేబుల్లో కొంత డబ్బు మిగిల్చితే, కొన్ని రకాల వస్తు సేవలకు తాత్కాలిక డిమాండ్ ఏర్పడవచ్చు. కానీ, ఆర్థిక వ్యవస్థ విస్తృత స్థాయిలో ఎదగకపోతే ఆ డిమాండ్ ఎక్కువ కాలం కొనసాగదు.

ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌పై మరింత పెట్టుబడి పెట్టేందుకు కంపెనీలు సిద్ధంగా కనిపించడం లేదు. వీరి ప్రాజెక్టుల్లో అధికం ప్రభుత్వ మౌలిక వసతుల కల్పనకు సంబంధించినవే. అవే తగ్గిపోతే, కార్పొరేట్ కంపెనీలు కూడా తమ పెట్టుబడులను కుదించుకుంటాయి. దీంతో పరిస్థితి మొదటికి వస్తుంది. ఆదాయపు పన్ను రిబేట్లు ఆర్థిక వ్యవస్థకు ఏమాత్రం సాయం చేయనివిగా మిగిలిపోతాయి!

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్, ఆర్థికాంశాల విశ్లేషకులు
('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

సోషల్ మీడియా

ఏం రాబట్టగలరు?

ఒక పక్క భారత అక్రమ వలసదారుల మొదటి బ్యాచ్‌ను సైనిక విమానంలో వెనక్కి పంపుతూనే, మరో పక్క మోదీని వచ్చేవారంలో వైట్ హౌజ్‌కు ఆహ్వానించడం స్పష్టమైన సంకేతం పంపుతోంది– ట్రంప్ కఠినంగా ఉంటారు. ఆయన ఇండియా నుంచి కొన్ని రాయితీలు ఆశిస్తున్నారు, మరి మోదీ స్వదేశానికి ఏం తెస్తారు?

– బ్రహ్మ చెల్లానీ, వ్యూహాత్మక అంశాల నిపుణుడు

భయం ఉండొద్దు!



సక్సెస్‌లో ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే, ఆలోచనలు స్వేచ్ఛగా పంచుకోగలిగి, ప్రయోగాలను ప్రోత్సహించడం. వైఫల్య భయం వెన్నాడకుండా రిస్కు తీసుకోగలిగినప్పుడే కొత్త కల్పనలు పుడతాయి.

– హర్ష్ మారీవాలా, వ్యాపారవేత్త

నీళ్ల మాఫియా

ఢిల్లీకి నీటిని నరఫరా చేయడం కోసం హరియాణలో అక్రమంగా బోరు బావులు వేస్తూ, వ్యవసాయ ప్రదేశాల్లో భూగర్భ నీటిమట్టాలను క్షీణింపజేస్తున్న వాటర్ మాఫియాను హరియాణా ప్రభుత్వం నియంత్రించాలి.

– స్మితా ప్రకాశ్, జర్నలిస్ట్

వచ్చినా బతకొచ్చు!

క్యాన్సర్ అనేది అంతం కాదు. పోరాటం ఆపొద్దు. జీవితాన్ని సంపూర్ణంగా జీవించండి. (ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినం.)

– గౌతమి తాడిమళ్ల, నటి, క్యాన్సర్ సర్వైవర్

సానుకూల కోణం

ప్రతికూల భావనల ఉద్దేశం మిమ్మల్ని దురవస్థకు లోను చేయడం కాదు. తప్పలను నివారించడం కోసం. కోపం అనేది దేనితో పోరాడాలో చూపుతుంది. వ్యాకులత దేనికి సిద్ధమవ్వాలో సూచిస్తుంది. పశ్చాత్తాపం ఎవరిని పట్టించుకోవాలో వెల్లడిస్తుంది. దుఃఖం అనేది ఎవరు ప్రియమైనవాళ్లో చెబుతుంది. బాధ అనేది కాపాడుకోవాల్సిన విలువలకు గైడ్‌గా ఉంటుంది.

– ఆడమ్ గ్రాంట్, ఆర్గనైజేషనల్ సైకాలజిస్ట్

మరి పురుషులకు?

మహిళలు, బాలికల సంక్షేమం కోసం 2025-26 బడ్జెట్‌లో రూ.4.49 లక్షల కోట్లు కేటాయించారు. ఇది 2024-25 బడ్జెట్‌లో కేటాయించిన రూ.3.27 లక్షల కోట్లతో పోల్చితే 37.25 శాతం ఎక్కువ. కానీ భారత ప్రభుత్వం పురుషుల సమస్యల కోసం ఏమీ వెచ్చించడం లేదు.

– దీపికా నారాయణ్ భరద్వాజ్, పురుష హక్కుల కార్యకర్త

నిజమైన ప్రమాదం

నల్లమందు పెంపకం అనేది దేశానికి ప్రమాదం. దాన్ని నిర్వీర్యం చేయాల్సిందే. కానీ నార్కోటిక్స్‌లో నిజమైన సమస్య ఉన్నది సింథటిక్ డ్రగ్స్‌తో! ఇవి పొలాల్లో పెరగవు, ల్యాబుల్లో తయారవుతాయి.

– సేవియో రోడ్రిగ్స్, మీడియా పర్సనాలిటీ

ఇన్ బాక్స్

తొలితరం జానపథికుడు

జానపద సాహిత్యం కోసం అనంతమైన కృషి చేసినవారు తంగిరాల వెంకట సుబ్బారావు. ఆ సాహిత్యాన్ని సేకరించి, విశ్లేషించి, వేలాది పుటల గ్రంథాలను వెలుగులోనికి తీసుకొచ్చారు. 'తెలుగు వీరగాథా కవిత్వం'పై పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టా అందుకొన్నారు. తెలుగులోని వీరగాథా వైశిష్ట్యాన్ని లోకానికి చాటడంలో తంగిరాల సఫలీకృతులైనారు. ఈ సిద్ధాంత గ్రంథంలో వీరగాథల పుట్టుపూర్వోత్తరాలు, వీరగాథా విభజన, శక్తి కథాచక్రం, పలనాటి వీర కథా చక్రం, కాటమరాజు కథాచక్రం, బొబ్బిలి వరుస కథలు, పదాలు, జంగం కథలు, లఘు వీర గాథలు, వీర గాథానుకరణాలు, వీరగాథలో రసం, భాష, ఛందస్సు, వీరగాథల వైశిష్ట్యం వంటి పరిశోధనా విషయాలను కూలంకషంగా చర్చించి వివరించారు.

తంగిరాల వెంకట సుబ్బారావు

తంగిరాల 'రేనాటి సూర్యచంద్రులు' అనే పెద్ద పుస్తకాన్ని ప్రచురించారు. ఇందులో భారతదేశంలో మొదటి స్వాతంత్ర్య పోరాట వీరుడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వీరగాథల్ని సవివరంగా పరిశీలించి తెలుగు వారికి అందించారు. అలాగే రేనాటి సూర్య చంద్రులు రెండవ సంపుటాన్ని ప్రచురించి అందులో రాయలసీమ దాన కర్ణుడు బుడ్డా వెంగళరెడ్డి సాహిత్యాన్ని విడమరచి చెప్పారు.

'చైతన్య కవిత' అనే పత్రికను స్థాపించి ఎన్నో ఏళ్ళు దానికి సంపాదకుడిగా పని చేశారు. 'శ్రీకృష్ణ కర్ణామృతం' గ్రంథానికి కూడా సంపాదకత్వం వహించారు. రంగనాథ రామాయణం, సుమతి శతకాలను తంగిరాలతో కలిసి కొంతమంది ఆంగ్లంలోకి అనువదించారు. 'అంకమ్మ కథలు' పేరుతో శక్తి కథాచక్రాన్ని ప్రచురించారు. వందలాది పరిశోధనా వ్యాసాలను రచించారు.

తంగిరాల చేసిన సేవలకు గాను 2025 జన వరి 4న ఆయనకు 'అజో విభో కందాళం ఫౌండేషన్ జీవిత సాఫల్య పురస్కారం' పొందారు. ఇది జరిగిన ఇరవై ఒకటో రోజే (జనవరి 25) ఆయన తుదిశ్వాస విడిచారు. తెలుగులో జానపద సాహిత్యం ఉన్ననిన్నాళ్లూ ఆచార్య తంగిరాల జీవించే ఉంటారు.

– ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి | ఏపీ తెలుగు అకాడమీ మాజీ సంచాలకుడు

ఏఐ... పిల్లలూ... తల్లిదండ్రులూ!

ఏఐ ప్రాధాన్యం రోజు రోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో పిల్లల ప్రపంచం తీవ్ర ప్రభావానికి లోనవుతున్నది. దీన్ని దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు బిడ్డల పెంపకంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనేది అత్యంత ముఖ్యమైన అంశం అయ్యింది.

2025 నుంచి 2039 మధ్య జన్మించే పిల్లలు బీటా తరం కిందకు వస్తారు. మొన్న జనవరి 1వ తేదీ అర్ధరాత్రి 12.03 నిమిషాలకు మిజోరంలోని ఐజ్వాల్ ఆసుపత్రిలో జన్మించిన అబ్బాయిని భారతదేశంలో మొదటి తరానికి చెందే తొలి 'బీటా చిన్నారి'గా గుర్తించారు. అసలు ఆల్ఫా, బీటా... అంటూ ఈ వర్గీకరణ అంతా ఏమిటి అనుకుంటున్నారా?

పిల్లలు ఏ తరంలో జన్మించారు అన్న అంశం వాళ్ల సామాజిక వ్యవహార శైలిని నిర్దేశిస్తుంది. అప్పుడు ఉండే సాంకేతికత, సామాజిక మాధ్యమాల ప్రభావం వంటి అంశాలు వాళ్ల వ్యక్తిత్వాన్ని, అనుభవాలను ప్రభావితం చేస్తాయి. అంతేకాదు. రాజకీయంగా వాళ్ల ఐడియాలజీని, వినియోగ దారునిగా వాళ్ల మనస్తత్వాన్ని నిర్దేశిస్తాయి.

ఇప్పుడు పుట్టుకొస్తున్న బీటా బేబీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో నిండిపోయిన సాంకేతిక ప్రపంచంలో జీవిస్తారు. అంటే వాళ్ల రోజువారీ జీవితం చిన్న రోబోల మధ్య సాగుతుంది. అవి చెప్పినట్టే వాళ్లు నడుచుకుంటారు. ఒక రకంగా చెప్పాలంటే అవి వీళ్లకు ట్యూటర్లు అన్న మాట. దాంతో పాటు వాటికవే నడిచే డ్రైవర్ లేని కార్లను చూస్తారు. 2035 నాటికి మొత్తం జనాభాలో 16 శాతం మంది బీటా తరానికి చెందిన వాళ్లే ఉంటారని అంచనా.

తరాల విభజన

1901 నుంచి 1927 మధ్య పుట్టినవాళ్లను 'గ్రేటెస్ట్ జనరేషన్' లేదా 'జీఐ జనరేషన్'గా పిలుస్తారు. తర్వాతది సైలెంట్ జనరేషన్. 1946 నుంచి 1964 మధ్య పుట్టినవాళ్లను 'బేబీ బూమర్స్' అంటారు. 1965-1980 మధ్య జన్మించిన వాళ్లను 'జనరేషన్ ఎక్స్'గానూ, 1981 నుంచి 1996 వరకూ పుట్టినవాళ్లను 'జనరేషన్ వై' గానూ (వాళ్లను మిలీనియల్ జనరేషన్ అని కూడా అంటారు), 1997 నుంచి 2010 వరకూ పుట్టిన వాళ్లను 'జెన్ జడ్' గానూ వ్యవహరిస్తారు. 2010 నుంచి మొన్న 2024 వరకూ పుట్టినవాళ్లు 'జనరేషన్ ఆల్ఫా'. ఇప్పుడొచ్చే తరం 'బీటా జనరేషన్'.

బీటా తరంలో పుట్టిన పిల్లలు ఆల్ఫా తరం కంటే చురుగ్గా, తెలివిగా, టెక్ సావీగా ఉంటారు. ఉదాహరణకి 'వీల్స్ ఆన్ ద బస్' ఆట ఆడాలంటే 'అలెక్సా'ను పిలుస్తారు. లెక్కల్లో హెచ్చివేతలు అంటే మల్టిప్లికేషన్ వంటివి తెలియకపోతే 'బ్లాక్ బాక్స్'ను ఆశ్రయిస్తారు. ఈ పరిస్థితుల్లో పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

ముందుగా మార్కెట్‌లోకి కొత్తగా వస్తున్న యాప్స్, ప్లాట్ ఫారమ్స్ గురించి తెలుసుకోవాలి. ట్రెండ్స్‌ను అనుసరించాలి. అప్పుడు పిల్లలకు ఏవి ఉపయోగపడతాయి? ఏవి ఉపయోగపడవు అనేది తెలుసుకోగలుగుతారు. పిల్లలు ఎక్కువ టెక్నాలజీ మధ్య ఉంటారు గనుక సైబర్ మోసాల బారిన పడే ప్రమాదం ఉంది. తల్లిదండ్రులు

సూర్య
విజయవాడ
బుధవారం
5 ఫిబ్రవరి 2025

సంపాదకీయం

editpage@suryaa.com

మరోసారి అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నిక కావడం అమెరికాలో పార్ట్ టైం జాబ్ చేసే భారతీయ విద్యార్థుల పాలిట ఓ శాపంలా పరిణమించింది అనే మాట అక్షర సత్యం.ఎందుకంటే ట్రంప్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే దాదాపు 18 వేల మందికి పైగా పార్ట్ టైం జాబ్ చేస్తున్న వారిని గుర్తించి ' ఐస్ ' టీం అదుపులోకి తీసుకోవడంతో వేలాదిమంది భారతీయ విద్యార్థులు అమె రికాలో పార్ట్ టైం జాబ్స్ ను వదలుకుంటున్నారు అంటే పరిస్థితి ఎంతటి దయనీయస్థితికి నెట్టి వేయబడిందో మనం ఇట్టే ఊహిం చవచ్చు. ఇంతకాలం అంతంత మాత్రమే ఆర్థిక స్థోమత వున్న భార తీయులు అమెరికాకు చదువు కోవడానికి వెళ్ళి అక్కడ తమ చదువు లకు కావలసిన ఫీజుల కోసమని పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తూ ఆ వచ్చిన మొత్తంతో ఫీజులు కడుతూ ఎలాగోలా తమ జీవితాలను నెట్టుకొచ్చేవారు.అయితే మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందనా అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన నిబంధనలు వారందరికీ ఓ పిడుగుపాటులా మారాయి అనే మాట సత్య దూరం కాదు.అందులో భాగంగా యూనివర్సిటీల్లో చదువుకునే విద్యార్థులు పార్ట్ టైం జాబ్ చేస్తూ పట్టుబడితే ఏకంగా వీసా రద్దు చేస్తామని హెచ్చరించడంతో వారంతా దిక్కుతోచని పరిస్థితుల్లో పడిపోయారు. ఓక విధంగా వారంతా హతుశులు అయ్యారు,తీవ్ర ఆవేదన, ఆందో ళనకు గురి అయ్యారు అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. ఇంతకాలం అమెరికాలో ఉన్నత విద్య చదువుకోవడం అనేది మన విద్యార్థుల కలగా ఉండేది.అంతేకాదు తమ పిల్లలను అప్పు చేసైనా అమెరికా పంపాలని ఎంతో మంది తల్లిదండ్రులు ఆరాటపడు తుంటారు .ఇక సంపన్న కుటుంబాల వారు అయితే సరేసరి, వారంతా తమ పిల్లలను అమెరికాలో చదివించడాన్ని ఓ ప్రతిష్టాత్మ కమైన వ్యవహారంగా,ఓ గొప్పతనంగా,ప్రిస్టేజ్ గా భావిస్తూ వుంటారు. కానీ

అగ్రరాజ్యాన చదువులు, ఉద్యోగాలు మనకి శాపాలేనా?

అక్కడికి వెళ్లిన తరువాత మన భారతీయ విద్యార్థులు పడే నానా అగచాట్లు మాములుగా ఉండవు, అవి వర్ణణా తీతం. యూనివర్సిటీ లో ఫీజులు చెల్లించేందుకు తమ వద్ద వున్న డబ్బు చాలక చిన్నా చితక పార్ట్ టైం ఉ ద్యోగాలు అంటే గ్యాస్ స్టేషన్లలో,సూపర్ మార్కెట్లు, రెస్టారెంట్లు తదితర చోట్ల పని చేస్తూ సగటున గంటకు (10 డాలర్ల మేర) సంపాదిస్తూ ఎలాగోలా తమ జీవిత నౌకను ముందుకు దొర్లిస్తూ తమ పబ్బం గడుపుకుంటూ వుంటారు.దీన్నిబట్టి మనకు తెలిసి వచ్చే వాస్తవం ఏమంటే ' దూరపు కొండలు నునుపు ' అనే నీతి సామెత ప్రకారం అమెరికాలో చదువులు, ఉద్యోగాలు దూరం నుం చి చూసే వారికి అందంగానూ,గొప్ప గానూ కనిపిస్తూ ఉంటాయి.కానీ వాటి వెనుక మన భారతీయ విద్యార్థులు,యువకులు పడే కష్టానష్టాలు,సాధక బాధకాలు అన్నీ ఇన్నీ కావు.ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా రావడంతో వాస్తవాలు ఒక్కొక్కటిగా బయటకు వెలుగులోకి వస్తున్నాయి.మొదటిసారి ఏమైనా ఇంతకాలం అమెరికాలో చదవడం,ఉద్యోగం చేయడమంటే ఓక గొప్ప స్టేటస్ గా,హెూదా గా,ఘనకార్యంగా భావించే విద్యార్థుల తల్లిదండ్రులు అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ రాకతో ఇప్పుడు వాళ్లంతా తమ పిల్లలను అమెరికా పంపించే విషయంలో ఒక్కసారి ఆత్మావలోకనం చేసుకునే పరిస్థితి ప్రస్తుతం వారికి ఉత్పన్నం అవుతున్నది అనే మాట జగమెరిగిన సత్యం.అన్నింటికి మించి మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఎంఎస్) చేస్తున్న ఓ విద్యార్థికి వారానికి అమెరికాలో 20 గంటల పాటు పనిచేసేందుకు అవకాశం ఉంటుంది.ఈ లెక్కన నెలకు దాదాపు రూ 70 వేలవరకు సంపాదిస్తారు.ఈ సంపాదనతోనే వారు ఇంటి అద్దె,కళాశాల ఫీజు,భోజనం,రవాణా ఖర్చులకు సరిపెట్టుకోవాలి. అంతేకాదు అమెరికాలో ప్రస్తుతం ఓక సింగిల్ బెడ్ రూమ్ అద్దెకు తీసుకోవాలంటే 1,700 డాలర్లు అంటే దాదాపు రూ 1.46 లక్షలు చెల్లించాలి,ఇక మైయింటెనెన్స్ ఖర్చులు అదనం అంటే ఓక విద్యార్థి నెలంతా పార్ట్ టైం జాబ్ చేసిన ఇంటి అద్దె,ఇతర ఖర్చులు నెగ్గుకు రావడం అత్యంత కష్టం,దుర్లభం కూడా.ఏమైనా ఇక నుంచి అలాంటి జాబ్ లు సైతం చేయడం కుదరదు కాక కుదరదు అని ప్రస్తుత ట్రంప్ ప్రభుత్వం ఖరాకండిగా,తేల్చి చెప్పడంతో ఇప్పుడు అమెరికాలో చదువుకుంటున్న దాదాపు 3 లక్షల మంది భారతీయ విద్యార్థులకు ఈ చేదు వార్త ఓ ఆశనిపాతంలా పరిణమించింది.ఓక విధంగా వారంతా ఇప్పుడు తీవ్ర నిరాశ,నిష్పృహలకు లోనవుతున్నారు అనే మాట సత్య దూరం కాదు.వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని మన దేశ,రాష్ట్ర పాలకులు మన దేశంలోని చదువుకున్న లక్షలాది,వేలాది మంది యువకులకు వారి విద్య అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయంలో ఓక బృహత్తర ప్రణాళికతో ముందు కెళ్ళి వారందరికీ ఉద్యోగ భద్రతను కల్పిస్తే వారందరూ కూడా అమెరికా వెళ్ళి లేనిపోని కష్టాలు కొనితెచ్చుకునే దుస్థితి వారికి తప్పుతుంది.ఇకనైనా ప్రతి ఒక్క భారతీయ విద్యార్థులు,యువకులు అమెరికా చదువులు,ఉద్యోగాలకు స్వస్తి పలికే చర్యలకు నడుం బిగించి,వారంతా ఉన్నంతలో మన భారతదేశంలోనే ఉద్యోగాలు వెతుక్కొని మరీ దర్జాగా బ్రతికేందుకు ఓక గొప్ప ప్రయత్నం గావిస్తే ఎంతో బాగుంటుంది,అంతేకాదు తద్వారా వారంతా మన భారతదేశ కీర్తి, ప్రతిష్టలను మరింతగా పెంచినవారవుతారు, ఇనుమడించినవారవుతారు .జైహింద్! మేరా భారత్

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

దేశమంటే మనుషులోయ్...! అనేలా బడ్జెట్

■ సున్నా శాతం పేదరికం వైపు అడుగులు ■ 12 లక్షల వరకు మినహాయింపు కల్పించటం ఊరట
■ అభివృద్ధి భారతాన్ని నిర్మించుకోవాల్సిన ఆవశ్యకత ■ కృత్రిమ మేధ విస్తరణ తో కూడిన విద్య: అవశ్యం
■ ప్రపంచ ఆహార కేంద్రంగా భారత్ మరింత ఎదగాలి

అరుణ్ కుమార్
9394749536

ఆలోచనల్లో లక్ష్యాల దార్శనికత ను జోడించి, అంకెల్లో 50 లక్షల కోట్లకు పైగా చూపిస్తూ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మనదేశం గురించి గురజాడ వారి మాటలతో "దేశమంటే మట్టి కాదోయ్ /దేశమంటే మనుషులోయ్ అంటూ 2047 వంద ఏళ్ళ స్వాతంత్ర్య భారత్ ముఖచిత్రాన్ని ఆశావాదపు దృక్పథంతో ఆవిష్కరించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 వార్షిక బడ్జెట్ సాక్షిగా..! పేదలు,యువత, రైతులు,మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతను చూపిస్తూ వారి ప్రసంగం కొనసాగింది.ప్రపంచం నేడు మా ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల గురించి చర్చిస్తుందంటూనే, 2025-26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టారు.మధ్యతరగతి కుటుంబాలకు వార్షిక ఆదాయపు పన్ను 12 లక్షల వరకు మినహాయింపు కల్పించటం ఊరట కలిగించే విషయం.సుస్థిరాభివృద్ధిని కొనసాగించేందుకు నిర్మాణాత్మక సంస్కరణలు తప్పవంటూ,సున్నా శాతం పేదరికం వుండేలా అభివృద్ధి భారతాన్ని నిర్మించుకోవాలంటూ మన బాధ్యతను గుర్తు చేశారు.

కృత్రిమ మేధ విస్తరణ తో చాలా తక్కువ కాలంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో విప్లవాత్మక మార్పులు వస్తాయి.దానికనుగుణంగా మన విద్యా విధానంలో, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంలో మనం ముందుండాలి. అందుకే అందరికీ క్వాలిటీ విద్య లో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్ బ్యాండ్ సేవలు, డిజిటల్ శిక్షణ,ఈ-బుక్సు,విద్యా రంగంలో ఏ.ఐ. వినియోగం వంటివి స్వాగతించాల్సిన అంశాలుగా చెప్పుకోవచ్చు.పదేళ్ళలో ఐఐటీ ల్లో విద్యార్థుల సంఖ్య పెంపు, ఐదేళ్ళలో అదనంగా 75వేల మెడికల్ సీట్లు, అంగన్వాడీ కేంద్రాలకు కొత్త హంగులు, ఐఐటి మరియు ఐఐఎస్సి ల్లో పరిశోధకులకు ఫెలోషిప్ లు,5 ఐఐటీ ల ఏర్పాటు,50వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ తదితర కార్యక్రమాల ప్రతిపాదనలు ఆశావాదపు అపకాశాలుగానే కనిపిస్తున్నాయి.ప్రపంచ ఆహార కేంద్రంగా భారత్ వుండాలనే సంకల్పంతో వ్యవసాయానికి బడ్జెట్‌లో ప్రముఖ పాత్ర అందించారు. ఆహార భద్రత కోసం జీన్ బ్యాంకు ఏర్పాటు,పీఎం ధన్ ధాన్య్ కృషి యోజన పథకంతో 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి,₹ 3లక్షల నుంచి ₹ 5 లక్షలకు కిసాన్ కార్డుల పెంపు,పప్పు ధాన్యాల కోసం 6 సంవత్సరాల ప్రణాళిక,పత్తి ఉత్పాదకతను పెంచటం, గ్రామాలన్నింటికీ మంచి నీరు తదితర పథకాలతో రైతులకు లాభసాటి వ్యవసాయానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను బడ్జెట్లో ప్రతిపాదించింది.

ఎలక్ట్రానిక్ వాహనాలు, మొబైల్ ఫోన్ల వినియోగం పెరిగేలా ధరలు తగ్గించారు.క్యాన్సర్ మందులు,లిథియం బ్యాటరీల ధరల తగ్గుదలతో పాటు,ఉడాన్ పథకం ద్వారా 120 రూట్లలో విమాన ప్రయాణ సౌకర్యం,గిగ్ వర్కర్లకు ఆరోగ్య భీమా,గుర్తింపు కార్డులు, విద్యుత్ రంగంలో సంస్కరణలు, ఎస్సీ మరియు ఎస్టీ మహిళల కోసం కొత్త పథకం,పర్యాటక ప్రాంతాల అభివృద్ధి,అన్ని జిల్లా ఆసుపత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్ లు వంటి ఎన్నో వివిధ రంగాల కార్యక్రమాలతో ఆర్థిక మంత్రి గారి బడ్జెట్ అందరినీ ఆకర్షించే ప్రయత్నం చేసింది.

ముఖ్యంగా బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బడ్జెట్ కేటాయింపులో మిత్రధర్మం మరియు రాజకీయ కోణం స్పష్టంగా కనిపిస్తోంది.సులభతర వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూనే, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశారు.భారీ పెట్టుబడుల లక్ష్యంతో మూడో ఆర్థిక వ్యవస్థగా మరియు గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్ గా వుంటూ వికసిత భారత్ గా మన సుదీర్ఘ ప్రయాణం ఎందాక వెళ్తుందో కాలమే నిర్ణయించాలి.స్క్రిప్ట్ బాగానే వుంది.మరి సినిమా ఎలా వుంటుందో మన భవిష్యత్తు చెప్పాలి.ఏదేమైనా...విశ్వ గురువుగా విశ్వ శాంతి కోసం మనదేశం పురోగమనంలోనే కొనసాగాలని ఆశిస్తూ...
జై భారత్. జైహింద్.

డోనాల్డ్ ట్రంప్ అనాలోచిత చర్యలు

■ జన్మతః పౌరసత్వం పై కలకలం సృష్టిస్తున్న నిర్ణయం ■ ఇతర దేశాల ఉత్పత్తుల పై అదనపు సుంకాలు ఆందోళనకరం ■ అమెరికా రాజ్యాంగం మార్చటం అంత సులభమైన పని కాదన్నది ఓ అభిప్రాయం
■ చదువు కోసం వచ్చిన వారు చదువుకోవాలి... ఆర్థిక వెసులు బాటు కూడదనటం కాదు సమంజసం
■ అగ్రరాజ్యం ఆర్థిక వ్యవస్థ పతనావస్థపై దృష్టి సారించని అహంభావి ట్రంప్

కనుమ ఎల్లారెడ్డి
93915 23027

ఇటీవల 47 వ అధ్యక్షుడిగా అమెరికా పగ్గాలు చేపట్టిన ట్రంప్ పలు చర్యలు తీసుకుంటున్నారు. అందులో చాలా వరకు వివాదాస్పదమైనవిగా ఉన్నాయి. దేశాల పై సుంకాలు విధించటం ప్రక్కన పెడితే, జన్మతః పౌరసత్వం కలకలం సృష్టించింది. ఫిబ్రవరి 20,2025 లోపు పిల్లలకే అమెరికా పౌరసత్వం వస్తుంది అని ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. దీనిపై దుమారం చెలరేగడం తో డెమోక్రటిక్ పాలిత రాష్టాలు కోర్ట్ కు ఎక్కాయి. ట్రంప్ ఉత్తర్వు తాత్కాలికంగా నిలుపు చేస్తున్నాం అని ప్రకటించాయి. అమెరికా రాజ్యాంగంలో ఉన్న 14 వ అధికరణం అమెరికా లో పుట్టిన పిల్లలకు పౌరసత్వం కల్పిస్తోంది. ట్రంప్ కు విశేషమైన అధికారాలు ఉండొచ్చు. అయితే అమెరికా రాజ్యాంగం మార్చటం అంత సులభమైన పని కాదు. అయినా ట్రంప్ మొండిగా ముందుకు వెళుతున్నారు. అమెరికా, అమెరికా వాసులకే అని స్పష్టమైన ఆర్డర్ జారీ చేశారు. బాగానే ఉంది. పూర్వం నుంచి విదేశాల నుంచి వచ్చి అమెరికాలో స్థిరపడిన విదేశీయులు ఎందరో అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారు. ఉదాహరణకు భారత మూలాలు ఉన్న సునీతా విలియమ్స్ అమెరికా పతా కాన్ని రెప రెప లాడించారు, వివేక్ రామస్వామి మొదలయిన వారు. అంతేందుకు ఉపాధ్యక్షుడు భార్య ఉష, మరియు ట్రంప్ భార్య, అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసిన డెమోక్రటిక్ నేత కమల హ్యారీస్ విదేశీయులే వారికి అమెరికా పౌరసత్వం ఉంది. అలా ఎంతో మంది అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారు. వీరి పౌరసత్వం మాటేమిటి? దూకుడు నిర్ణయాలలో ఇవి కూడా ఉండాలి. అలా ఏమి ఉండదు. అందరికీ ఒకే నిర్ణయం ఉండాలి. అమెరికా గడ్డ మీద అమెరికా వాసులే ఉండాలి అనే నిర్ణయం ఎందుకు తీసుకోకూడదు.? వాళ్ళు ఎప్పటి నుంచో అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారనే కదా! మీకు ఉన్న అధికారంతో వారి పౌరసత్వం కూడా రద్దు చేయవచ్చు కదా! దీనికి నిబంధనలు అడ్డు వస్తాయి. విమర్శలు చెలరేగుతాయి. అందుకే వారి జోలికి వెళ్లకుండా తన అధికారం తో ఇప్పటి నుంచి విదేశీయులు ఎవరికీ అమెరికాలో జన్మించినా పౌరసత్వం ఇవ్వకూడదు అనే ఆర్డర్ జారీ చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధం అని పలువురు

అభిప్రాయ పడ్డారు. ట్రంప్ కన్నా ముందు ఉద్దండు లైన వారు అమెరికా పీఠం ఎక్కారు. వారు కదపని పౌరసత్వాన్ని ట్రంప్ కదప టం తో మేధావులు పెదవి విరుస్తున్నారు.. ఇది అమలులో రావటం కష్టంగా ఉంటుంది. అంత లోపు మరో అధ్యక్షుడు వచ్చి యధా తదం అంటారు.అప్పుడు మళ్ళీ విదేశీయుల పిల్లలు అమెరికాలో పుడితే అమెరికా పౌరసత్వం వస్తుంది అని ప్రకటన చేస్తే, ట్రంప్ నిర్ణయం అభాసు పాలు అవుతుంది. ట్రంప్ ఇటువంటి నిర్ణయాలు కాదు తీసుకోవాల్సింది అమెరికా అగ్రభాగంగా ఉండాలి, పౌరులు ఎవరైనా భద్రత ఉండాలి, సుస్థిర ప్రగతి, దేశాలతో చక్కని దౌత్య విధానాలు, అందరికీ అంగీకారమైన చర్యలు తీసుకోవాలి. విశ్వం శాంతిగా ఉండాలి అంటే అమెరికా విదేశీ విధానం అందరూ హర్షించే విధంగా ఉండాలి. పలు సంస్కరణలు తీసుకు రావాలి కాని పౌరసత్వం వంటివి కాదు. ముందు ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలిని శాశ్వత సభ్యుల సంఖ్య పెంచాలి. యుద్ధం అనే మాట ఎక్కడా వినపడకూడదు. శాంతికి బాటలు వేయాలి. దుర్బేధ్యంగా అమెరికా రక్షణ వ్యవస్థ ఉండాలి. విదేశీ, స్వదేశీ ఉద్యోగులకు స్వర్గధామంగా ఉండాలి. నేరం చేసింది ఎవరైనా శిక్షలు కఠినంగా ఉండాలి. అమెరికా లో ఎక్కడా అవాంఛ నీయ చర్యలు జరగకుండా చూడాలి. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో విషయాలు వస్తాయి. వీటన్నీటి మీద పాలన దృష్టి పెట్టి, పారదర్శక పరి పాలన అందించాలి. అనాలోచిత విషయాలు విడనాడాలి.స్వదేశి, విదేశీ పౌరులను ఒక్కటిగానే చూడాలి. వివక్ష ఎక్కడా ఉండ కూడదు. అమెరికా అంటే దేశాలన్నీ తల తిప్పే విధంగా ఉండాలి. కనుక ఎటువంటి అనాలోచిత , వివాదస్పద నిర్ణయాలు తీసుకోకుండా పరిపాలన మెరుగ్గా సాగించాలి. ప్రస్తుతం అమెరికా లో ఉద్యోగాలు కొంత తగ్గినా, ప్రతిభ ఉన్న వారికి వెతుక్కుంటూ వస్తున్నాయి. కొందరికి రావడం లేదు. ఉద్యోగాలు రాని వారి పరిస్థితి ఆందోళనగా ఉంది. వారు ఎక్కడా అంటే వివిధ మాల్స్, రెస్టారెంట్ లలో పని చేయకూడదు అని ట్రంప్ ఓ కండిషన్ పెట్టారు. ఇది వరకు ఏ అధ్యక్షుడు ఇటువంటి చర్యలు చేపట్టలేదు. ఏ దేశం వారైనా ఎక్కడైనా చట్టభద్దంగా పని చేసుకునే వెసులు బాటు కల్పించాలి. ఇప్పటికే అనేక వినతులు భారత ప్రధానికి వెళ్లాయి. అ పరిస్థితి చర్చించ టానికి మరికొన్ని దౌత్య విషయాలలో రెండు దేశాల పటిష్ట సంబంధాల కొసం భారత ప్రధాని అమెరికా రాబోతున్నారు. మోదీ పర్యటనలో నైనా అమెరికాలో విద్యనభ్యసిస్తున్న పౌరులకు మేలు కలుగ వచ్చు. తద్వారా పరిస్థితులలో మార్పులు రావొచ్చు. ఒకింత భారత్ కు మేలు జరగవచ్చు అనే ఆశాభావం కనిపిస్తోంది. మోదీ కూడా ట్రంప్ ను భారత్ కు ఆహ్వానించ వచ్చు. రెండు దేశాలు కలసి ముందడుగు వేస్తే ఇక తిరుగు ఉండదు. ప్రపంచ చిత్రపటం లోనే కొత్త శకానికి నాంది అవుతుంది. ప్రగతి పథంలో రెండు దేశాలు పయనిస్తాయని ఆశీద్దాం.

ఢిల్లీలో మళ్లీ చంద్రబాబే కింగ్ మేకర్

■ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బాబు పాటించిన మిత్రధర్మం ■ తెలుగు వారు ఉన్నచోటంతా బిజేపికి అనుకూల ప్రచారం ■ ఏపి సిఎం మాటలకు అనేక చోట్ల ఓట్లు రాలే అవకాశం ■ ఢిల్లీ అసెంబ్లీ పీఠం కషాయ పరం అయ్యే చాన్స్ ■ హస్తినలో స్పష్టంగా కనిపించిన బాబు మార్క్ రాజకీయం

శ్రీష్టి శేషగిరి
9290652632

పాతికేళ్ల క్రితం ఎన్డీఏ ప్రభుత్వాన్ని నిలబెట్టి కింగ్ మేకర్ గా చంద్ర బాబు నాయుడు తన దైన ముద్ర వేశారు. మళ్లీ అదే నేడూ జరగబోతుందా? అంటే? కచ్చితంగా అంటున్నాయి గణాంకాలు. చంద్రబాబు క్రేజ్ ముందు కంటే ఎక్కువగా ఉన్నందున ఈ సారి మళ్లీ డిల్లీలో తన చరిష్మా తొ చక్రం తిప్పబో తున్నారు.

నువ్వానేనా అనే అనే చందంగా ఢిల్లీలో అసెంబ్లీ ఎలక్షన్లు జరగబోతున్నాయి. ఎన్నికల్లో గెలవడానికి ఆప్తీ తీవ్ర ప్రయత్నం చేస్తుంది. ఎందుకంటే తాను ఏమిటో నిరూపించుకోవాలని.ఆప్ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తెగ తపన పడుతున్నాడు. తన పదవిని త్యాగం చేసి జైలుకు వెళ్లి వచ్చి మరి ఈ ఎన్నికల బరిలో నిలబడ్డాడు. తన పై విశ్వాసాన్ని ప్రజలకు ఈ ఎన్నికల ద్వారా నిరూపించేందుకు తీవ్ర కృషి చేస్తున్నారు. ఈ ఎన్నికలు క్రేజీ వాల్ కిచావు రేవు అనంత తీవ్ర ఫలితాలు ఇవ్వబోతున్నాయి. ఇక ఢిల్లీలో ఎప్పటినుంచో పట్టు కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్న బిజెపి ఈసారి కూడా ఎంతో బలంగా కృషి చేస్తుంది. ఢిల్లీపై కేంద్ర పార్టీ పట్టు దొరికితే ఇక బిజెపికి పట్టపగలు ఉండవు. బిజెపికి అన్ని రాష్ట్రాల్లో గెలుపు ఒక ఎత్తు . రాజధానిలో గెలుపు మరో ఎత్తు. ఎన్నికల్లో. గెలుపు కోసం బిజెపి చాలా తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నదని చెప్పాలి. ఎన్నికల్లో గనక బిజెపి గెలిచినట్లయితే ఇక ఆమ్ ఆద్మీ పార్టీ దాదాపు పని అయ్యిపోతుందనే చెప్పాలి. ఒక విధంగా ప్రజల విశ్వాసం ఢిల్లీ ఓటర్లు తీర్పు క్రేజీవాల్ రాజకీయ భవిష్యత్తుని నిర్దేశించేదిగా ఉంటాయి ఎన్నికలు. అలాగే బీజేపీపై ప్రజలకున్న విశ్వాసాన్ని మోడీపై అభిమానం ఎన్నికల్లో చాటే విధంగా ఉండబోతున్నాయి. మరోపక్క కాంగ్రెస్ కూడా

నువ్వా నేనా అన్నట్టు తీవ్రమైన పోటీ ఇస్తుంది. ఖర్గే, రాహుల్ గాంధీ చాలా తీవ్ర కృషి చేస్తూ ఢిల్లీలో పగ్గాల కోసం తమ వంతు కృషి చేస్తున్నారు. పాతికేళ్ళ క్రితం అధిక ఏళ్ళు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి గా ఢిల్లీలో. దివంగత షీలా దీక్షిత్ చక్రం తిప్పారు . తరువాత కేజ్రీవాల్ ఆ స్థానాన్ని ఆక్రమించాడు.అందుకే ఈసారి ఎలాగైనా ఢిల్లీపై హస్తం ముద్ర వేయాలని తమ హస్త గతం చేసుకోవాలని బలమైన కాంక్ష తో రగులుతోంది కాంగ్రెస్. డిల్లి లో వాయు కాలుష్యము ప్రధాన సమ్యస. ఈ సమస్యకు సరైన పరిష్కారం కోసం గతంలో ఆప్ అనేక రకాల మార్గాలను ప్రవేశ పెట్టింది. అయినా కుడా అవి సత్ఫలితాలు ఇవ్వలేదు. ఈ వా వాయుకలుస్యం తీవ్రత చాలా ఎక్కువ అయ్యింది. అని నిపుణుల కమిటీ హెచ్చరించింది. ఈ సమస్యని కేంద్రం లో అధికార పార్టీ అయిన బీజేపీ కనుక గెలిస్తే పూర్తిగా నిర్మూలించే అవకాశాల ఉన్నాయనీ ప్రజల విశ్వాసం.

మూడో సారి ప్రధానిగా. గెలిచిన మోది కి ఈ డిల్లీ పై పట్టు కోసం అహర్నిశలు శ్రమించి సాయ శక్తులను కూడదీస్తున్నారు. అమిత్ షా జేపీ నడ్డ వంటి సీనియర్ నేతలను ప్రచారంలో నిలిపి గెలుపు కోసం పోరాడుతున్నారు. అందులో భాగంగా కూటమి తరపున తెదేపా అధినేత. ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు ను కూడా ప్రచార అస్త్రంగా వాడుకున్నారు. ఇక్కడే చంద్ర బాబు బలమెంతో చరిష్మా ఎంతో తెలుస్తుంది. ఒక వేళ కనుక గెలిస్తే ఇక చంద్ర బాబు ఘనత అని ఏపీ ప్రజలు భావించ వచ్చు.

చంద్ర బాబు గతంలో ఎన్డీఏ హయాంలో ఢిల్లీలో తన దైన శైలిలో చక్రం తిప్పారు. వాజపేయి ప్రభుత్వాన్ని గెలిపించడంలో ఎంతో గొప్ప కృషి చేశారు. అందుకే ఈసారి మోడీ కూడా చంద్రబాబు ను తన గెలుపు కోసం అదే విధంగా ఉపయోగించుకుంటున్నారు. కూటమి అధికారంలోకి రావడానికి మోడీ కూడా తన వంతు కృషి చేశారు. అటు మోదీని గెలిపించేందుకు బాబుకుడా. తీవ్ర స్థాయిలో కృషి చేశారు . కనుక దానికి ప్రతిఫలంగా బాబు కూడా అంతే సహాయం తన వంతుగా చేస్తున్నారు. అదే కనుక జరిగితే. దేశ రాజకీయ చరిత్రలో ఒక తెలుగు ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడుకు చరగని ముద్ర పడిపోతుంది

అవినీతి పునాదులపై భావి భారతం

అవినీతి అనేది దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని సమాజాలను ప్రభావితం చేసి వాటి అభివృద్ధిని క్షీణింపజేస్తున్నది. ఇది దేశ అభివృద్ధికి పట్టిన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలాగా తయారయ్యింది. అవినీతి అనేది విశ్వాసం, సమగ్రత మరియు పురోగతిని దెబ్బతీస్తుంది. ఇది అసమానతని, అన్యాయాన్ని, సామాజిక అశాంతిని, కేవలం వ్యక్తిగత లాభాన్ని, అధికారం మరియు వనరుల దుర్వినియోగాన్ని ప్రోత్సహించి, దేశ ప్రగతిని నిలువరిస్తుంది.

దేశ ప్రగతి సాధనలో ప్రధాన పాత్ర పోషిస్తూ ప్రజా సేవా రంగాలుగా గుర్తింపును పొందిన విద్య, వైద్య మరియు రాజకీయ రంగాలు నేడు అవినీతి పునాదులపై తమ ఉనికిని చాటుకుంటున్నాయి.రేపటి భావి భారత భవిష్యత్తు ఈ అవినీతి పునాదుల మీదే నిర్మితం కాబోతుందా... అనే సందేహం కలుగుతుంది, ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే. సమాజంలోని ప్రతి ఒక్కరి జీవితంతో అవినీతి విడదీయలేనంతగా పెనవేసుకుపోయి తన ప్రభావాన్ని చూపెడుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

ప్రజలను ముందుండి మంచి భవిష్యత్తు వైపు నడిపించవలసిన నాయకులు, ప్రజలను మరియు చట్టాలను పరిరక్షించవలసిన ప్రభుత్వ ఉన్నతాధికారులు, " వైద్యో నారాయణో హరిః " అని కొనియాడబడే వైద్యులు, వేల కోట్లకు అధిపతులైన పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, ముఖ్యంగా సామాజినికి విలువలు నేర్పవలసిన విద్యాల యాలు అవినీతి కోర్రల్లో చిక్కుకోవడం భావి భారతమంతా అవినీతిమయం కాబోతుందనే సంకేతానికి దారితీస్తుంది. పెద్ద పెద్ద డిగ్రీలు చదువుకోని సామాన్యులలో కంటే, విశ్వవిద్యాలయాల్లో పెద్ద పెద్ద చదువులు చదువుకుని పెద్ద స్థాయి ఉద్యోగాల్లో ఉన్నవారిలోనే ఈ అవినీతి మూలాలు ఉండటం అందరిని ఆశ్చర్యపరిచే విషయం. ప్రస్తుతం అన్ని వృత్తులు లాగానే అవినీతి కూడా కొంతమందికి పూర్తిస్థాయి జీవనోపాధి వృత్తిగా మారుపోతుందంటేనే అర్థం చేసుకోవచ్చు సమాజంలో అవినీతి ఏ స్థాయిలో ఉందో. అవినీతి అణిచివేతకు ప్రభుత్వాలు అనేక చట్టాలను రూపొందించినప్పటికీ వాటిని అమలు పరచడంలో పారదర్శకత లేకపోవడం వల్ల అవినీతి సమాజంలో రోజురోజుకు ఉగ్రరూపం దాలుస్తుంది. దేశ ప్రగతికి అడ్డంకిగా మారుతున్న ఈ అవినీతి కలుపు మొక్కను సమాజం నుంచి నిర్మూలించాలంటే ప్రజలు , సమాజంలోని వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు పరస్పర సహకారంతో చిత్తశుద్ధితో కలిసి పని చేయాలి. నైతిక విలువలను విస్మరిస్తే, దేనినైనా చాలా సులభంగా సాధించవచ్చు మరియు చాలా వేగంగా అభివృద్ధి చెందవచ్చు. కానీ, ఏదో ఒక రోజు అవినీతిగా సంపాదించిన సంపద కంటే కొన్ని రెట్లు విలువైన పరువు ప్రతిష్టలు నడిరోడ్డులో నిట్ట నిలువుగా కూలి, కుటుంబ సభ్యుల ముందు, స్నేహితుల ముందు,సమాజం ముందు దోషులుగా నిలబడవలసిని పరిస్థితి వస్తుంది. అందుకే, అక్రమార్జనతో ... తస్మాత్ జాగ్రత్త.

.ననుబోలు రాజశేఖర్,
9885739808

కేజ్రీవాల్ భవితవ్యానికి పరీక్ష!

- పెంటపాటి పుల్లారావు, పొలిటికల్ ఎనలిస్ట్

ఢిల్లీ కేవలం 7 మంది ఎంపీ నియోజకవర్గాలతో కూడిన చిన్న రాష్ట్రం. ఢిల్లీలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజాకర్షణ కలిగిన గొప్ప నాయకుడు లేడు. అయినప్పటికీ, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జాతీయ ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. కేజ్రీవాల్ తన పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ తరపున ఒక్క ఎమ్మెల్యే లేదా ఎంపీ కూడా లేకుండానే కాంగ్రెస్‌ను ఢిల్లీ నుంచి తరిమికొట్టారు. 2014 నుంచి బీజేపీ ఢిల్లీలోని మొత్తం 7 ఎంపీ స్థానాలను గెలుచుకున్నప్పటికీ, కేజ్రీవాల్ ఢిల్లీలో బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకున్నారు. కేజ్రీవాల్ నిస్సందేహంగా జాతీయ రాజకీయాల్లో ప్రభావం చూపగల రాజకీయ నాయకుడు. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీను పక్కన పెడితే కేజ్రీవాల్ భారతదేశంలో అత్యంత ప్రభావవంతమైన రాజకీయ నాయకుడు.

ఎన్నికలు ఎల్లప్పుడూ అనూహ్య పరిణామాలను కలిగిస్తూ ఉంటాయి. కేజ్రీవాల్ గెలిస్తే ఆయన మళ్ళీ జాతీయ స్థాయిలో ప్రముఖుడిగా మారతాడు. ఇండియా అలయన్స్‌లోని చాలామంది సభ్యులు కేజ్రీవాల్ విజయాన్ని సంతోషంగా స్వాగతిస్తారు. తద్వారా కాంగ్రెస్ పెద్దరికాన్ని తగ్గించవచ్చు. రాహుల్ గాంధీ స్థానంలో మమతా బెనర్జీని ఇండియా కూటమి నాయకురాలిగా కేజ్రీవాల్ ప్రతిపాదించే అవకాశం లేకపోలేదు. కానీ, కేజ్రీవాల్ ఓడిపోతే ఆయన భవిష్యత్తు చాలా అంధకారంగా మారుతుంది. కేజ్రీవాల్‌కు మరిన్ని సమస్యలు ఎదురవుతాయి. 12 సంవత్సరాలుగా కేజ్రీవాల్ దూకుడుగా ఉన్నారు. 2020– 2025 మధ్య కేజ్రీవాల్ ఢిల్లీ లిక్కర్ స్కామ్ వంటి తీవ్రమైన అవినీతి ఆరోపణలను ఎదుర్కోవలసి వచ్చింది. జైలుకు వెళ్లడం ద్వారా ఆయన సందిగ్ధంలో పడ్డాడు. ఆయన ఎదుర్కొన్న పరిణామాలు కేజ్రీవాల్ ఇమేజ్‌ను దెబ్బతీశాయి. కేజ్రీవాల్ ఓడిపోతే ఆయన తన అహంకారం, వైఫల్యాలకు తనను తాను నిందించుకోవాల్సి ఉంటుంది.

కేజ్రీవాల్ పార్టీ ఆప్.. భారతీయ ఎన్నికల సంఘం నుంచి 'జాతీయ పార్టీ' హోదాను కూడా పొందింది. దీంతో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులు బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల్లాగ భారతదేశంలో ఎక్కడైనా ఒకే గుర్తుపై పోటీ చేయవచ్చు. పంజాబ్, ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ భారత రాజకీయాల్లో ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. రెండు వేర్వేరు రాష్ట్రాలను పాలించిన ఏకైక ప్రాంతీయ పార్టీ ఆప్ మాత్రమే. కేజ్రీవాల్ భవిష్యత్తును ఇయ్యాల 5వ తేదీ ఫిబ్రవరి, 2025న ఢిల్లీ ఓటర్లు నిర్ణయించనున్నారు. కేజ్రీవాల్ పార్టీ మరోసారి గెలిస్తే.. బీజేపీ, కాంగ్రెస్ రెండింటిలో భారీ పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఒకవేళ కేజ్రీవాల్ ఓడిపోతే ఆయన రాజకీయ మనుగడ కష్టం అవుతుంది. అంతేకాకుండా, మరోవైపు ఆప్ సారథ్యంలోని పంజాబ్ ప్రభుత్వం ఫిరాయింపులను, పతనాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంది.

మోదీ ఢిల్లీని ఎందుకు కోరుకుంటున్నారు?

జూన్ 2024న జరిగిన పార్లమెంటు ఎన్నికలు కేంద్రంలో అధికారం చేపట్టడానికి కావాల్సిన పూర్తి స్థాయి విజయాన్ని బీజేపీకి అందించలేదు. అప్పటి నుంచి బీజేపీ తన ప్రతిష్టను తిరిగి పొందడానికి, వివిధ రాష్ట్రాల ఎన్నికలలో గెలవడానికి ప్రయత్నిస్తోంది. ఈక్రమంలో బీజేపీ మహారాష్ట్ర, హర్యానాలను గెలుచుకుంది. ఆ రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి తన ప్రతిష్టను పెంచుకుంది. ఇప్పుడు ఢిల్లీని గెలిస్తే.. బిహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లలో జరగబోయే ఎన్నికలను బీజేపీ సమర్థవంతంగా ఎదుర్కోగలదు. ప్రజలు తన ఆకర్షణ తగ్గిందని భావిస్తున్నారని ప్రధాని మోదీకి తెలుసు. దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల ఎన్నికలలో బీజేపీ గెలవడం ద్వారా నరేంద్ర మోదీ ఇమేజ్ మళ్లీ పెరుగుతుంది. మరో పెద్ద రహస్యం కూడా దీనిలో ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ 2025 ఫిబ్రవరిలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలుస్తున్నారు. ఒకవేళ బీజేపీ ఢిల్లీలో గెలిస్తే, ఆయన ప్రజాదరణ తిరిగి పొందడంతోపాటు ఢిల్లీ విజయం మోదీ ఇమేజ్‌ను పెంచుతుంది. అలాకాకుండా బీజేపీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతే, మోదీ ప్రజాదరణ పొందలేదని ట్రంప్ భావించవచ్చు. మోదీ కలలు సాకారం అవుతాయో లేదో చూడాలి.

ఇండియా కూటమిపై కేజ్రీవాల్ ప్రభావం

ఢిల్లీలో బీజేపీని తాను మాత్రమే ఓడించగలనని, కాంగ్రెస్‌కు అవకాశం లేదని చెబుతున్నందున చాలామంది ఇండియా కూటమి భాగస్వాములు కేజ్రీవాల్‌కు మద్దతు ఇచ్చారు. అఖిలేష్ యాదవ్, మమతా బెనర్జీ, ఉద్ధవ్ థాకరే, శరద్ పవార్ తదితరులు అరవింద్ కేజ్రీవాల్‌కు ఇప్పటికే మద్దతు ప్రకటించారు. కేజ్రీవాల్ మరోసారి ఢిల్లీలో గెలిస్తే..ఇండియా కూటమి నాయకత్వం నుంచి కాంగ్రెస్ వైదొలగాలని ఆయన డిమాండ్ చేస్తారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర, హర్యానాలో ఓటమిపాలైన తర్వాత, కాంగ్రెస్ ఇండియా కూటమి నాయకత్వం నుంచి వైదొలగాలని మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. కేజ్రీవాల్ గెలిస్తే కాంగ్రెస్ తల పంచాల్సి ఉంటుంది. రాజకీయపరంగా ఇది రాహుల్ గాంధీకి పెద్ద ఓటమి అవుతుంది. కేజ్రీవాల్ ఓడిపోతే మాత్రం ఆయన ప్రభావం ఇండియా కూటమిలో తక్కువ అవుతుంది.

కేజ్రీవాల్, రాహుల్‌కు ఇదో పరీక్ష

కేజ్రీవాల్ ఇప్పటికీ పంజాబ్ ప్రభుత్వాన్ని నియంత్రిస్తున్నారు. కానీ, ఆయన వ్యక్తిగత ప్రతిష్ట దిగజారిపోతుంది. కేజ్రీవాల్‌కు మద్దతు ఇచ్చిన పార్టీలు కూడా రాజకీయ పరిస్థితిని తిరిగి అంచనా వేస్తాయి. కేజ్రీవాల్ ఓడిపోతేనే కాంగ్రెస్ సురక్షితంగా ఉంటుంది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి మరో అవకాశం కూడా ఉంది. ఢిల్లీలో హంగ్ ఏర్పడి కేజ్రీవాల్ కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే, కాంగ్రెస్ ఇండియా కూటమిలో కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి పొందుతుంది. రాజకీయాల్లో బద్ధ శత్రువులు కూడా కొన్ని నిమిషాల్లోనే మంచి స్నేహితులుగా మారిపోతారు. 100 సంవత్సరాల క్రితం గొప్ప రచయిత జార్జ్ బెర్నార్డ్ షా ఇలా అన్నాడు 'రాజకీయాలు వింతైన స్నేహితులను తయారుచేస్తాయి'. తెలుగు రాష్ట్రాల్లో కూడా బద్ధ శత్రువులు అకస్మాత్తుగా ప్రాణస్నేహితులుగా ఎలా మారతారో మనం చూశాం.

ఢిల్లీలో 'ఉచిత యుద్ధం'

ఢిల్లీ ఎన్నికలు సందర్భంగా 'ఫ్రీబీస్ వార్' జరుగుతోంది. కేజ్రీవాల్ ఇచ్చిన ఉచితాల వల్లే ఆయన ఎన్నికల్లో గెలుస్తున్నారని బీజేపీ నమ్ముతోంది. కాబట్టి, భారీ ఉచితాల ఆఫర్లలో బీజేపీ కేజ్రీవాల్‌ను అధిగమించింది. ఎన్నికల్లో గెలవడానికి 'ఫ్రీబీస్' సరిపోతాయా లేదా అని ఢిల్లీ ఎన్నికలు నిర్ణయిస్తాయి. కేజ్రీవాల్ అందించే దానికంటే బీజేపీ ఎక్కువ ఇస్తుందని ప్రధాని మోదీ చెప్పారు. అయినా బీజేపీ ఓటమిపాలైతే ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్‌ను విశ్వసించాలని నిర్ణయించుకున్నారని అర్థం. కాగా, 2013 నుంచి ఢిల్లీ ఓటర్లు పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని, రాష్ట్ర ఎన్నికలకు సంబంధించి కేజ్రీవాల్‌ను సమర్థించారు. ఫిబ్రవరి 8, 2025న ఢిల్లీ ఎన్నికల ఫలితాలు వెలువడినప్పుడు, ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్‌తో కొనసాగుతారా లేదా వారు మార్పు కోరుకుంటున్నారా, కేజ్రీవాల్‌తో విసుగు చెందారా అనేది మనకు తెలుస్తుంది.

ఆప్ ఒక గొప్ప ప్రయోగం

కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) భారత ప్రజాస్వామ్యంలో ఒక గొప్ప ప్రయోగం. కేజ్రీవాల్ భారత దేశ ఎన్నికలలో గొప్ప మార్పును తీసుకువచ్చారు. చాలామంది సాధారణ ప్రజలు ఎమ్మెల్యేలు, మంత్రులు అయ్యారు. భారతదేశానికి కొత్త రాజకీయాలు అవసరం. కానీ, కేజ్రీవాల్ ఓడిపోతే, ఆయన పేలవమైన పాలన, అవినీతి ద్వారా తన సొంత కలను పాడు చేసుకున్నాడని అర్థం. భారతదేశ రాజకీయాలు వంశ పారంపర్య , డబ్బు, అవినీతితో కొనసాగుతున్నాయి. దేశ రాజకీయాల్లో ధనవంతులకు మాత్రమే కీలక స్థానం ఉంటుంది. గొప్ప గ్రీకు తత్వవేత్త హెరాక్లిటస్ 2500 సంవత్సరాల క్రితమే 'మార్పు మాత్రమే ఖచ్చితం' అని అన్నారు. కానీ, గొప్ప ఫ్రెంచ్ రచయిత జీన్ బాప్టిస్ట్ కర్ 200 సంవత్సరాల క్రితం ఇలా రాశాడు.. ఎక్కువ విషయాలు మార్పు చెందితే, అవి అలాగే కొనసాగుతాయి. ఎవరు సరైన వారో చూద్దాం.

'ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం' సందర్భంగా మంగళవారం తిరువనంతపురంలో క్యాన్సర్ అవగాహన ప్రచారాన్ని ప్రారంభించిన కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, సినీ నటి మంజు వారియర్

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మధ్య విభేదాలు తలెత్తాయనే ఊహాగానాల్లో వాస్తవం లేదు. మహారాష్ట్రలో మూడు పార్టీల మహాయుతి ప్రభుత్వం కొనసాగుతోంది. ప్రతి పార్టీకి డిమాండ్లు ఉంటాయి. మహా సర్కారులో ఎటువంటి సమస్య లేదు.

- రామ్‌దాస్ అథవాలే, ఆర్‌పీఐ (ఎ) అధ్యక్షుడు

మహారాష్ట్రలో ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ సంబంధిత కార్యాలయాల్లో మరాఠీ తప్పనిసరి చేయడం ఆహ్వానించదగిన పరిణామం. తమిళనాడు, తెలంగాణ ఇతర రాష్ట్రాల ప్రజలు వారి ప్రాంతీయ భాషల్లో మాట్లాడతారు. మనం ఏ రాష్ట్రానికి వెళ్లినా, ఆ ప్రాంత భాషను నేర్చుకోవడానికి ప్రయత్నించాలి.

- చగన్ భుజ్‌బల్, ఎన్సీపీ నేత

ఉత్తరాఖండ్ తర్వాత గుజరాత్ ప్రభుత్వం యూనిఫామ్ సివిల్ కోడ్‌ను ప్రవేశపెట్టడం ప్రశంసనీయం. దేశంలో యూసీసీ ఉండాలి. కానీ, ఇందులో చిన్నపాటి లోపాలు, లొసుగులు ఉన్నాయి. యూసీసీ నిబంధనలు రూపొందించే ముందు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి.

- శత్రుఘ్న సిన్హా, టీఎంసీ ఎంపీ

ఓపెన్ పేజీకి వ్యాసాలు, లెటర్లు పంపాల్సిన మెయిల్ ఐడీ
openpage@v6velugu.com

రచయితలు స్వీయ రచన అని 'వెలుగు' కు మాత్రమే పంపుతున్నామని హామీపత్రం జతచేస్తేనే వ్యాసం పరిశీలిస్తాం.
రచన 700 పదాలకు మించరాదు.

తెలంగాణ ఆశించిన కేటాయింపులేవి?

2025 - 26 కేంద్ర బడ్జెట్‌పై ప్రశంసలతోపాటు కొన్ని విమర్శలు కూడా వచ్చాయి. అందులో ప్రధానంగా పేర్కొనదగినది 'బడ్జెట్‌లో రాష్ట్రాలకు కేటాయించిన వాటాలో కేంద్ర ప్రభుత్వం పక్షపాత దృష్టితో వ్యవహరించింది' అని.. ఈ విమర్శ కొత్తది కాదు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాలలో అధికారంలో ఉన్న కాంగ్రెసేతర ప్రభుత్వాలకు అన్యాయం చేసింది. అదే విధానాన్ని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తోంది. బడ్జెట్‌లో రాష్ట్రాలకు అందించే ఆర్థిక సహాయంలో వివక్ష చూపుతోంది.



తెలంగాణ వాటా పెంచాలి

కేంద్ర పన్నుల్లో తెలంగాణ రాష్ట్రానికి వాటాగా వచ్చే ఆదాయ శాతం పెరగలేదు. పంపకాల తీరును గమనిస్తే తెలంగాణ రాష్ట్రం2.1 శాతంగా 15వ స్థానంలో ఉంది. అత్యధికంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి 17.33 శాతంగా, బిహార్ రాష్ట్రానికి 10 శాతంగా నిధులు లభించనున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వాటా పెంచాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అనేక పర్యాయాలు కోరినా ఫలితం దక్కలేదు. ఈ నిధులు పెరగని కారణంగా తెలంగాణ ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు పెరిగాయి.

కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మద్దతుతో అధికారంలో కొనసాగుతోంది. ఈ కారణంగానే ఈసారి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో బిహార్ రాష్ట్రానికి మిగతా రాష్ట్రాల కంటే ఎక్కువ నిధులను కేటాయించింది. ఇందుకు మరో కారణం ఈ సంవత్సరం బీహార్ రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరగనుండడం. ఇందులో తప్పుపట్టవలసిన విషయం ఏమీ లేదు. అయితే కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్లో రెండు తెలుగు రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపు విషయంలో అన్యాయమే చేసింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం వలన కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన నిధులు కేటాయించలేదని స్పష్టంగా తెలుస్తోంది.

తెలంగాణ విన్నపాలను పట్టించుకోలేదు

రాష్ట్ర విభజన అనంతరం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటోంది. ఇందుకు కారణం తెలంగాణ రాష్ట్రం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు పరచడం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన మంత్రివర్గ సహచరులు సుమారు 12 సార్లు ఢిల్లీ పర్యటన జరిపి తాము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రాజెక్టులకు కేంద్ర ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలను కోరారు. కానీ, ఫలితం దక్కలేదు.

ట్రైబల్ వర్సిటీకి నిధులు ఎన్ని?

రాష్ట్ర విభజన సమయంలో ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రం ప్రభుత్వం ప్రకటించింది. 10 సంవత్సరాల తర్వాత ప్రస్తుత విద్యా సంవత్సరంలో 2024-25 ఈ విశ్వ విద్యాలయంలో రెండు బీఏ కోర్సులు ప్రారంభించింది. తాత్కాలిక భవనంలో తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ విశ్వవిద్యాలయానికి అరకొరగానే నిధులు కేటాయింపు జరిగాయి. గత సంవత్సరం బడ్జెట్‌లో మాదిరిగానే ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా గిరిజన విశ్వవిద్యాలయానికి ఎన్ని నిధులు కేటాయిస్తారనే అంశంపైనా స్పష్టత లేదు. దేశంలోని కేంద్రీయ విశ్వ విద్యాలయాలకు కేటాయించిన బడ్జెట్ నుంచి గిరిజన విశ్వవిద్యాలయానికి కేటాయింపులు ఉంటాయని ప్రకటించారు.

'ఉపాధి హామీ'కి నిధులు పెంచలేదు

తెలంగాణ రాష్ట్రంలో చిన్న, సన్నకారు రైతులకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఎంతగానో ఆర్థికంగా తోడ్పడింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులను పెంచలేదు. గత సంవత్సరం కేటాయించిన రూ. 86 వేల కోట్లనే ఈసారి ప్రతిపాదించింది. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వార్షిక పని దినాలను 10 కోట్ల నుంచి 12 కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకానికి నిధులు పెంచకపోవడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పడనుంది.

మెట్రో రెండో దశ ప్రస్తావన లేదు

దేశవ్యాప్తంగా మెట్రో రైలు ప్రాజెక్టులకు అభివృద్ధి కోసం బడ్జెట్‌లో రూ.31 కోట్లు ప్రతిపాదించారు. గమనార్హమైన అంశమేమిటంటే హైదరాబాద్ నగరంలో ప్రారంభించాలని తలపెట్టిన మెట్రో రెండోదశ ప్రాజెక్టు నిధులను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరింది. కానీ, కేంద్ర బడ్జెట్‌లో ఎక్కడా ఈ ప్రస్తావన లేదు. ఫలితంగా రూ. 24 వేల కోట్ల అంచనా వ్యయంతో ఐదు మార్గాల్లో అభివృద్ధి చేయదలచిన మెట్రో రైలు ప్రాజెక్ట్ అంశం గందరగోళంలో పడింది.

కిసాన్ క్రెడిట్ కార్డులకు రుణం పెంపు

రైతులకు అందుబాటులో ఉన్న కిసాన్ క్రెడిట్ రుణాన్ని గణనీయంగా పెంచాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదన వలన తెలంగాణ రాష్ట్ర రైతులకు కూడా లాభం చేకూరనుంది. తెలంగాణ రాష్ట్రంలో 25,01,925 మంది రైతులు కిసాన్ క్రెడిట్ కార్డులను కలిగి ఉన్నారు. ఈ కారణంగా వారికి రూ. 29,792 కోట్ల రుణాలు లభిస్తాయి. మరో మంచి అంశం ఏమిటంటే వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్ట్ విమానాశ్రయానికి మంచి రోజులు వచ్చినట్లు అనిపిస్తోంది. ఆదేవిధంగా కొత్తగూడెంలోని గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌కు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) బృందం వచ్చి ఫీజుబిలిటీ పరీక్షలను నిర్వహించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ రెండు విమానాశ్రయాల ఏర్పాటుకు అడుగులు పడే అవకాశం ఉంది. మొత్తంమీద కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు బడ్జెట్‌లో ఆశించిన స్థాయిలో కేటాయింపులు జరగలేదని చెప్పాలి. పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయింపులు చేస్తే బాగుండేది.



- డా. పి. మోహన్ రావు, ప్రొఫెసర్ (రిటైర్డ్)

భాష లేకపోతే స్వాతంత్ర్యం లేదు!

భూమిపై ప్రతి నెల రెండు భాషలు అదృశ్యమవుతున్నాయి. ప్రపంచంలోని సుమారు 6,700 భాషల్లో శతాబ్దాంతానికి సగం భాషలు మాత్రమే మిగులుతాయని అంచనా. ప్రపంచ జనాభాలో 40శాతం మందికి పరభాషలోనే విద్య లభిస్తోంది. కోట్లాది మంది తెలుగు మాట్లాడుతున్నారు. యునెస్కో వారి నిర్వచనం ప్రకారం దుర్బల, ప్రమాదంలో ఉన్న భాషల జాబితాలో తెలుగు లేదు. కానీ 'ఎథ్నోలాగ్' నిర్వచనం ప్రకారం బాలలకు పరభాష మాత్రమే వారసత్వంగా లభిస్తున్నట్లయితే ఆ భాష ప్రమాదంలో ఉన్నట్టే. 'మీరు', 'మేము' కలిసిన 'మనం' వంటి భావనలు. 'వారు', 'వీరు' 'మీరు' వంటి లింగ వివక్ష లేని సర్వనామాలు ఎన్ని భాషల్లో ఉన్నాయి? పద్యం, బుర్రకథ, హరికథ వంటి కళారూపాలు తెలుగువారి ఆస్తులు. ఒక భాషకే ప్రత్యేకమైన విజ్ఞానం. కాగా, కళలతో పాటు భాషను కోల్పోయిన జాతి తన ఉనికితోపాటు స్వాతంత్ర్యం కూడా కోల్పోతుంది.

పాలనా వ్యవహారాలు తెలుగులో కొనసాగించాలి

ఏదైనా సంక్లిష్ట పత్రం ముసాయిదా ఆంగ్లంలో రాసినప్పుడు దాన్ని 45 మార్లు సవరిస్తే, నేరుగా తెలుగులో రాసినప్పుడు తుదిరూపు కోసం 12 మార్లు మాత్రమే సవరించాల్సిన అవసరం పడుతుంది. ఆంగ్లంలో రాస్తుండటం వల్ల కనీసం 1–2 పని గంటలు వృథా అవుతాయని అంచనా. లెక్కగడితే ఈ సమయం విలువ ఏటా రూ.50 కోట్లు దాటుతుంది. సమాచార హక్కు చట్ట లక్ష్యం ప్రజాసంస్థల పనితీరులో పారదర్శకత పెంచడం. అందుకు ఖచ్చితంగా పాలన వ్యవహారాలు తెలుగు భాషలో సాగించాలి. సమాచార హక్కు చట్టం సెక్షన్4(4) సమాచారమంతా స్థానిక అధికార భాషలోనే ఇవ్వాలని నిర్దేశిస్తోంది. సమాచారం కోసం తెలుగులో దరఖాస్తు చేయడమే కాదు, అవసరమైన సమాచారం కూడా తెలుగులో కోరే అధికారం చట్టం కల్పిస్తోంది. సమాచార కమిషను పలు సందర్భాలలో ఆంగ్లంలోని సమాచారాన్ని అధికార భాషలోకి అనువదించి ఇవ్వాలని ఆదేశించింది.

ఒక భాష మరణిస్తే జరిగే నష్టమేమిటో తెలుసుకోవాలంటే 'హవాయి' భాష విషాదాన్ని గమనించాలి. క్రీ.శ.1800 వరకు హవాయి సర్వ స్వతంత్ర దేశం. అనంతరం విదేశీ వ్యాపారుల రాకపోకలు మొదలయ్యాయి. ముందు 'హవాయి' భాషలోనే మాట్లాడినా తరవాత ఇంగ్లీష్ అధిపత్యం మొదలైంది. 1850లో రాజు 'నాలుగో కామెహామెహా' విదేశీయులతో పోటీ పడాలన్నా, మేధావులుగా తయారవాలన్నా ప్రజలు ఇంగ్లీష్‌లోనే చదవాలి' అని ప్రకటించాడు. పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధన ఆరంభమైంది. 1870 కల్లా అధికశాతం పాఠశాలలు ఇంగ్లీష్లోనే బోధన చేసేవి. 1893 కల్లా విదేశీ వ్యాపారులు రాజును పదవీచ్యుతుణ్ణి చేశారు. వెంటనే ఇంగ్లీష్ అధికార భాషగా ప్రకటించారు. మరో పదేళ్లకు 'హవాయి' అమెరికాలో విలీనం అయిపోయింది. తరం మారింది. 1940 కల్లా 'ఇంగ్లీష్' మాత్రమే వచ్చిన నూతన తరం తయారైంది. అయితే వారి ఇంగ్లీష్ యాస ఇతర అమెరికన్ల ఇంగ్లీష్ సమాన స్థాయిలో లేకపోవడంతో 'హవాయి' ప్రజలు తక్కువ జీతాలతో, అవమానాలకు గురయ్యారు. క్రీ.శ.2000కు ఓ చిన్న దీవి 'నిహావు'కు మాత్రమే హవాయి భాష పరిమితమైంది.

భాషను ప్రేమించే జాతి ప్రపంచాన్ని జయిస్తుంది

తమ భాషను ప్రాణంగా ప్రేమించే జాతి ప్రపంచాన్ని జయిస్తుందనేది వాస్తవం. ఇప్పుడు ప్రపంచంపై ఆధిపత్యం చలాయిస్తున్న 'ఇంగ్లీష్' భాషను రక్షించుకోవడానికి ఇంగ్లీష్ ప్రజలు 400 సంవత్సరాలపాటు పోరాటం చేశారు. నార్మన్లు 1066లో ఇంగ్లాండ్‌ను జయించిన తరవాత అక్కడ 'ఫ్రెంచి' అధికార భాష అయింది. సామాన్యులు ఇంగ్లీష్‌లో మాట్లాడినా పరిపాలన, న్యాయ వ్యవహారాలు ఫ్రెంచి, లాటిన్ భాషల్లో జరిగేవి. 300 సంవత్సరాల పోరాటం తరవాత 1356లో కోర్టు వ్యవహారాలన్ని ఇంగ్లీష్‌లో జరపాలని, లాటిన్‌లో రికార్డు చేయాలని 'ప్లీడింగ్ చట్టం' ద్వారా ఆదేశించారు. వ్యాపారులు ఇంగ్లీష్ భాషను ఉపయోగించడం ఆరంభించారు. 1489కి ఇంగ్లీష్ పూర్తి స్థాయి అధికార భాషగా చలామణిలోకి వచ్చింది. 1489 తరవాత ఇంగ్లీష్ ప్రపంచాధిపత్యానికి తెర లేచిందనే విషయం తెలిసిందే. విద్యారంగంలో ఆంగ్ల మాధ్యమంలో బోధన కోసం ఉద్యోగావకాశాలను కారణంగా చూపిస్తారు. కానీ, పాలనా వ్యవహారాలు ఆంగ్లంలో కొనసాగడానికి ఏ సాకు చెప్పలేరు. ప్రజల పట్ల, తెలుగు భాష పట్ల చులకన భావం సరికాదు. ఇప్పుడు తెలుగులో రాయగల, అనువదించగల, మాట్లాడగల సాంకేతిక సాధనాలు, కృత్రిమ మేధస్సుతో మన ప్రశ్నలకు తెలుగులో జవాబు రాసిపెట్టే 'చాట్ జీపీటీ' వంటి ఆధునిక సాధనాలు అందుబాటులోకి వచ్చాయి. ఆండ్రాయిడ్ ఫోన్లో మైక్రోసాఫ్ట్ ట్రాన్స్‌లేటర్, భాషిణి, ఏ భాషలోని ఎన్ని పేజీల పత్రాలనైనా క్షణాల్లో తెలుగులోకి అనువదించగల సాఫ్ట్‌వేర్లు ఎన్నో అందుబాటులో ఉన్నాయి. తెలుగులో మాట్లాడినా టైపు చేయగల సామర్థ్యం ఈ సాధనాలకు ఉంది. తెలుగులో టైపు చేసే ఉద్యోగులు లేరనే దబాయింపు కూడా సరికాదు.

ప్రజల భాషలో..

ఏ ప్రజలు చెల్లించిన పన్నులతో పరిపాలన సాగుతుందో ఆ ప్రజలకు అర్థంకాని భాషలో సమాచారం ఇవ్వడం.. సమాచారం ఇవ్వకపోవడంతో సమానమని నిపుణుల అభిప్రాయం. పరిపాలన వ్యవహారాలు ప్రజల భాషలో జరగనప్పుడు గోప్యత పెరిగి, అవినీతికి అస్కారం పెరగుతుంది. అది ఆదర్శవంతమైన ప్రజాస్వామ్యం కాదు. ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలో ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇకపై తెలుగులో ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రకటించడం ఆదర్శ పాలనకు ఒక ముందడుగు.

- శ్రీనివాస్ మాధవ్, సమాచార హక్కు పరిశోధకుడు

వార్త

పరిపూర్ణమైన మనసుతో కలిసి పని చేయాలన్నదే జీవితం సూచించే అంశం. మనస్సు ఏకాగ్రతతో పని చేసినప్పుడే ఏకైక లక్ష్యం సిద్ధిస్తుంది.

న-విలియం జేమ్స్

విద్య ఎవరి పరం?

నిధులు, విధుల కోసం కొట్లాడిన తెలంగాణకు ఇప్పుడు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ విసి నియామకాలు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి సంబంధించి విడుదల చేసిన మార్గదర్శకాలను వ్యతిరేకించే పరిస్థితి ఎదురైంది. కొత్తమార్గదర్శకాలను బట్టి నిధులు ఇవ్వడంలో మీనమేషాలు లెక్కించే యుజిసి ఉన్నత విద్య నియామకాలపై ఆంక్షలు పెట్టడం సమంజసంగా లేదనే అభిప్రాయాన్ని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తంలు వ్యక్తం చేస్తున్నారు. యుజిసి ముసాయిదా ప్రకారం వర్సిటీల స్వతంత్రత దెబ్బతింటుందని విద్యావేత్తలు భావిస్తున్నారు. సమాఖ్య స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరించడం యుజిసికి తగదని చెప్పారు. ఈ మార్గదర్శకాల ముసాయిదాపై కేరళ, తమిళనాడు రాష్ట్రాలు కూడా వ్యతిరేకిస్తున్నాయి. యుజిసి ప్రతిపాదిత ముసాయిదాను అమల్లోకి వస్తే వర్సిటీల వైస్ ఛాన్సలర్ నియామకాల్లో రాష్ట్రాలకు ఫ్లాంటి నియంత్రణ అధికారం ఉండదు. కేంద్రం ఎవరినైనా నియమించవచ్చు. గ్రాడ్యుయేషన్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, నేష నల్ ఎలిజిబిలిటీ టెస్ట్‌లో అర్హత సాధించిన సబ్జెక్టుతో ప్రొఫెసర్ పోస్టులకు అర్హత పొందే అవకాశం ఇస్తే వారి బోధన సరైన స్థాయికి ఉండదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యుజిసి తీరు ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నందున అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాసేందుకు సమాయత్తమవుతున్నారు. యుజిసి కొత్త విద్యా విధానం 2020 కొత్త మార్గదర్శకాలను అమలు ఆధారంగా ఉన్నత విద్యాసంస్థలకు గ్రేడింగ్‌ని అందజేస్తాయి. ఇది సమాఖ్య స్ఫూర్తికి పూర్తి వ్యతిరేకం కాబట్టి అనేక రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. విద్యపై రాష్ట్ర ప్రభుత్వమే 85 శాతం వ్యయపరుస్తోంది. అలాంటప్పుడు రాష్ట్ర విశ్వ విద్యాలయాలను కేంద్ర ప్రభుత్వం నియంత్రణలో ఉంచాలనుకోవడం సరైన పద్ధతి కాదు. ఈ మార్గదర్శకాలు రాష్ట్ర విద్యావ్యవస్థకు విరుద్ధంగా ఉన్నాయన్న విషయం ఈపాటికేవన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్నాయి. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష గ్రామీణ, ఆంగ్లేతర మాధ్యమ విద్యార్థులకు సీట్లనివ్వ నిరాకరిస్తే అది పెద్ద సంక్షోభానికి దారితీస్తుంది. విద్యార్థుల పాలిట నాలుగు సంవత్సరాల డిగ్రీ ఒక భారం మాత్రమే. బహుళ ప్రవేశ, నిష్క్రమణ వ్యవస్థలు విద్యార్థుల భవిష్యత్తును నష్టం చేయగలవు. ఉపాధ్యాయులకు లెక్కకు మించిన క్రమశిక్షణా చర్యలు వారిలో నైపుణ్యాన్ని తగ్గించగలవు. వైస్ ఛాన్సలర్లుగా బయట నిపుణులను నియామకం చేస్తే వ్యవస్థ వినాశనానికి దారితీస్తుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు విశ్వవిద్యాలయ క్యాంపస్‌లలో ప్రవేశించి వారి ధోరణిలో వారు ప్రసంగించడం, రాజకీయ ప్రస్తావనలు వలనవిద్యా సంస్థలను కలుషితం చేయవచ్చు. ఇలాంటి ప్రతిపాదనలు విశ్వవిద్యాలయాల విద్యా నైపుణ్యాన్ని నాశనం చేస్తాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు బోధనేతర సంఘాలు కొత్త మార్గదర్శకాలతో నష్టపోతాయి. యుజిసి కొత్త మార్గదర్శకాలలో చెప్పుకోదగిన ప్రతికూలతలున్నాయి. ఇంతవరకు నడచిన విద్య విధానాలలో కేవలం అకడమిక్ అర్హతలున్న వారినే వైస్ ఛాన్సలర్‌గా ఎంపిక చేసేవారు. కొత్త ప్రతిపాదనలను బట్టి చూస్తే ఎంతో అత్యంత ప్రధానమైన ఈ పదవికి విద్యావేత్తలు కానక్కర్లేదు. విద్యార్థతలు లేనివారిని కూడా నియమించుకోగల అవకాశంఉంది. యూనివర్సిటీల ఛాన్సలర్‌లుగా గవర్నర్లను నియమించరాదని జస్టిస్ మదన్ మోహన్ పూంచి కమిటీ నిర్దేశించింది. కానీ దానికి భిన్నంగా విసిల నియామక కమిటీ ఛైర్పర్సన్ నియామకానికి గవర్నర్‌కు అధికారమిచ్చారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాదినేతకు గవర్నర్‌కు సఖ్యత లేక తమిళనాడులో చాలా యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చివరికి వారి వివాదం సుప్రీం కోర్టు వరకు వెళ్లింది. ఇలాంటి పరిస్థితే గతంలో తెలంగాణలో కూడా ఉండేది. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలిపోతుంది. కేంద్ర ప్రభుత్వజోక్యం ఎక్కువయ్యే పరిస్థితి ఉంటుంది. ఇక కాంట్రాక్టు టీచర్ల విషయానికొస్తే ఇంతవరకు ఉన్న పది శాతం నియామక నిబంధనకు నీళ్ళొదిలేశారు. ఇలాంటి నిబంధనలతో యుజిసి ముసాయిదాను యూనివర్సిటీ, కాలేజీ టీచర్ల సంఘాల సమాఖ్య పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఎన్నో నిబంధనలు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నందున యుజిసి ప్రతిపాదనలను ఉపసంహరించుకోవడం మేలు. కాలేజీ టీచర్ల నియామకాలు, ప్రమోషన్‌లకు నిర్దేశించిన విధానాలు, విద్యా ప్రమాణాలు నిర్వహణ కోసం చేపట్టాల్సిన చర్యలపై ఫిబ్రవరి 5 లోగా అభిప్రాయాలు తెలపాలని కోరుతున్న యుజిసి ప్రతిపాద నలపై ఉన్నత విద్యావేత్తలు పెదవి విరుస్తున్నారు. ఆ నిర్ణయాలు ఏవీ ఉన్నత విద్యా ప్రమాణాలు పెంచేవి కావని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొత్త ముసాయి దాను బట్టి ఉన్నత విద్యా నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం నుంచి తప్పించా లన్నదే యుజిసి ఆలోచనగా కనపడు తోంది. అకడమిక్ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఆధారంగా టీచర్లు పనితీరు లెక్కించే విధానం ఉండేది. అలాగే ప్రమోషన్లు కూడా. తాజా నిబంధనల్లో ప్రతిభ ఆధారిత ప్రమోషన్ల విధానం ఆహ్వానించదగినదే! కాగా అందు కోసం రూపొందించిన సంక్లిష్టమైన విషయాలపై విద్యా వేత్తలు, మేధావుల సంఘాలతో చర్చించి నిర్ణయించడం మేలు! ఈ నిబంధనలు కొత్తగా ఉద్యోగాల్లోకి చేరే వారికి సమంజసం కాదని టీచర్ల సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

క్లీన్ ఎనర్జీ దిశగా భారత్ అడుగులు

శిలాజఇంధనాల కంటేచాలా సురక్షితమైనది కావడం అణుశక్తి మరో ముఖ్యమైన ప్రయోజనం. ప్రపంచవ్యాప్తంగా సంభవించే ప్రతి ఐదుమరణాలలో ఒకటి వీటిఉద్గారాల కారణంగా సంభావిస్తాయంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఒక్క 2018లోనే, శిలాజ ఇంధనాలు ప్రపంచవ్యాప్తంగా 8.7మిలియన్ల మంది ప్రాణాలను హరించాయి. 70 సంవత్సరాలలో, కేవలం 1979 నాటి త్రీమైల్ ఐలాండ్ ప్రమాదం, 1986 చెర్నోబిల్ విపత్తు 2011లో సంభవించిన ఫుకుషిమా అణు విపత్తు మాత్రమే ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. ఏదేమైనప్పటికీ అణుశక్తి సామర్థ్యంగల తొమ్మిది దేశాలలో ఒకటైన భారత్, విశ్వశాంతిని కాంక్షించే దేశంగా వసుదైక కుటుంబం అన్న భావనకు నిదర్శనంగా నిలవాలి.

యేచన్ చంద్ర శేఖర్

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థల పారిశ్రామికీకరణ ప్రధానంగా బొగ్గు, సహజ వాయువు, పెట్రోలియం వంటి శిలాజ ఇంధనాల ద్వారా సాధ్యమైంది. ఇటీవలి సంవత్సరాలలో మాత్రమే ప్రపంచ దేశాలు సౌర పవన శక్తి వంటి ప్రత్యామ్నాయ, పునరుత్పాదక వనరులకు తెరలేపాయి. 1950లలో వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించిన అణు విద్యుత్ కేంద్రాలు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు శిలాజ ఇంధనాల కంటే చాలా తక్కువ కాలుష్య కారకాలను వెదజల్లే ప్రత్యామ్నాయ విద్యుదుత్పత్తి అవకాశాన్ని అందించాయి. 1970లలో తలెత్తిన ఇంధన సంక్షోభం ఆకాశాన్నంటిన చమురు ధరల నేపథ్యంలో మరిన్నిదేశాలు అణువిద్యుత్ కార్యక్రమాలను ప్రారంభించాలని నిర్ణయించుకోవడంతో ప్రపంచవ్యాప్తంగా 1970 నుండి 1985 మధ్యకాలంలో చాలా రియాక్టర్లు నిర్మించబడ్డాయి. నేడు, అణుశక్తి ప్రపంచ ఇంధన డిమాండ్‌లో దాదాపు 10 శాతం తీరుస్తోంది. 32 దేశాలలో ప్రస్తుతం 439 అణువిద్యుత్ కేంద్రాలు పనిచేస్తుండగా దాదాపు 55 కొత్త రియాక్టర్లు నిర్మాణంలో ఉన్నాయి. 2020లో, 13దేశాలు తమ మొత్తం విద్యుదుత్పత్తిలో కనీసం 25 శాతం అణుశక్తి ద్వారా సాధించాయి. అణుశక్తి ఉత్పాదనలో ఇప్పటివరకు అమెరికా, చైనా,ఫ్రాన్స్ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అమెరికా60శాతంశిలాజ ఇంధనాల ద్వారా 40 శాతం పునరుత్పాదక అణుశక్తిద్వారా విద్యుదుత్పత్తి చేస్తోంది. చమురు దిగుమతులను విచ్ఛిన్నం చేయాలనే అంతిమ లక్ష్యంతో ఫ్రాన్స్1970లలో తన అణు విద్యుత్ పరిశ్రమను విస్తరించనారంభించింది. ఈ చర్యభారీ పరిమాణంలో ఉద్గారాలను తగ్గించడంతో పాటు పటిష్టమైన ఆర్థిక వ్యవస్థకు దోహదం చేసింది. ప్రస్తుతం ఫ్రాన్స్ 56 ఆపరేటింగ్ రియాక్టర్లతో మొత్తం విద్యుదుత్పత్తిలో 70శాతం అణుశక్తిపై ఆధారపడుతోంది. భారత ప్రభుత్వం కూడా 2030 నాటికి మొత్తం దేశీయ విద్యుదుత్పత్తిలో 50 శాతం అణుశక్తి వంటి కార్బన్‌ఉద్గారాలను విడుదల చేయనివనరుల నుండి ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగడంతో పాటు 2040నాటికి 11,000 మెగావాట్ల కొత్త అణు విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని కూడా జోడించాలని ఆశిస్తోంది. అణుశక్తి తక్కువ గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను ఉత్పత్తిచేస్తుంది కాబట్టి దీనిని స్వచ్ఛమైన శక్తి (క్లీన్ ఎనర్జీ) వనరుగా పరిగణిస్తారు. 2024-25 ఆర్థికసర్వేలో, భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థికసలహాదారు భారతదేశం తక్కువ కార్బన్ ఆర్థిక వ్యవస్థకు మారడంలో అణుశక్తి ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావించడం, ఇది ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద తక్కువ కార్బన్ విద్యుత్ వనరు కావడంతో 2047 నాటికి కనీసం 100 గిగావాట్ల అణుశక్తిని అభివృద్ధిచేయాలని భారత ప్రభుత్వం సంకల్పించింది. ఫిబ్రవరి 1న పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్‌లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రూ.20,000 కోట్లతో అణుశక్తి మిషన్ ఏర్పాటును ప్రతిపాదించారు. ఈ మిషన్ 2033 నాటికి కనీసం ఐదు స్వదేశీ చిన్న మాడ్యులర్ రియాక్టర్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో పరిశోధన, అభివృద్ధిపై దృష్టి సారిస్తోంది. చిన్న అణు విచ్ఛిత్తి రియాక్టర్లను కర్మాగారాల్లో అభివృద్ధి చేసి, తరువాత ఇతర ప్రదేశాల్లో స్థాపించవచ్చు. ఇవి సాధారణంగా సాంప్రదాయ అణు రియాక్టర్ల కంటే తక్కువ సామర్థ్యం కలిగి ఉంటాయి. ప్రస్తుతం, భారతదేశంలో శిలాజేతర ఇంధన వనరులనుండి చేపడుతున్న మొత్తం శక్తి ఉత్పత్తిలో అణుశక్తి వాటా కేవలం 2.49శాతం మాత్రమే. దేశంలో అణుశక్తి ఉత్పాదన నెమ్మదిగా ఉన్నప్పటికీ, బడ్జెట్ కేటాయింపుతో, వేగం పుంజుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు. భారతదేశంలో అణు విద్యుత్ కేంద్రాలను నిర్వహిస్తున్న న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసిఐఎల్), మొదటిసారిగా భారత్ చిన్న రియాక్టర్లను

ఏర్పాటు చేయడానికి ప్రైవేట్ కంపెనీల నుండి పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా దేశ అణువిద్యుత్ రంగాన్ని వికేంద్రీకరించడానికి అధికారిక చర్యలు చేపట్టింది. ఆరు సంవత్సరాల తర్వాత, గత సంవత్సరం, గుజరాత్‌లోని ఒక అణు విద్యుత్ కేంద్రంలో 700 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్లను ప్రారంభించిన ఎన్పీసిఐఎల్ ఇప్పుడు సంవత్సరానికి ఒక అణు రియాక్టర్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. టాటా పవర్ ఈ రంగంలోకి ప్రవేశించాలని యోచిస్తున్న ప్రైవేట్ కంపెనీలలో మొదటిది కాగారిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్ టి, అదానీ గ్రూప్, వేదాంత కూడా అణుశక్తిలో పెట్టుబడులకు యోచిస్తున్నట్లు సమాచారం. ఈ రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం వలన సాంకేతికపురోగతి, కార్యాచరణ సామర్థ్యం పెంపు, ఉత్పాదక ఖర్చుల తగ్గింపు, భద్రతా ప్రమాణాలను మెరుగు, అధిక మూలధన అవకాశం, భారీ అణుప్రాజెక్టుల ఆర్థిక సవాళ్ల పరిష్కారం, పోటీతత్వం, ఉత్తమ పద్ధతుల అమలు, అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞాన లభ్యత, ఉపాధి అవకాశాలు లాంటివి సానుకూల అంశాలు. కాగా, ఖర్చులను తగ్గించే విధానాల కారణంగా భద్రతా ప్రమాణాల రాజీవలన ప్రమాదాలకు ఆస్కారం, సున్నితమైన అణు సాంకేతిక పరిజ్ఞానాల నిర్వహణలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించడం, ప్రైవేట్ భాగస్వామ్యం వలన కీలకమైన జాతీయ మౌలిక సదుపాయాలపై విదేశీ యాజమాన్యం, నియంత్రణ,పరిమితనియంత్రణ, లాభదాయకతపై దృష్టి కారణంగా పర్యావరణ పరిరక్షణ, కార్మికుల భద్రత అణుశక్తి దీర్ఘకాలిక స్థిరత్వంపై రాజీ పడే అవకాశం లాంటివి ప్రతికూలాంశాలు. దాదాపు సున్నా కార్బన్ డయాక్సైడ్ లేదా ఇతర గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను ఉత్పత్తి చేయని కారణంగా అణుశక్తిని తరచుగా క్లీన్ ఎనర్జీ టెక్నాలజీ అని పిలుస్తారు. ఇతర పద్ధతుల ద్వారా శక్తి ఉత్పత్తి కోసం శిలాజ ఇంధనాలను కాల్చడం ద్వారా వెలువడే కాలుష్య కారకాలను అణుశక్తి ఉత్పత్తితో నిరోధించవచ్చు. ఇది యురేనియం అణువులను విభజించి విచ్ఛిత్తి ప్రక్రియ ద్వారా శక్తిని ఉత్పత్తి చేస్తుంది. విచ్ఛిత్తి ద్వారా విడుదలయ్యే వేడిని ఆవిరిని సృష్టించడానికి ఉపయోగిస్తారు. ఇది శిలాజ ఇంధనాల ద్వారా విడుదలయ్యే హానికారకమైన ఉప ఉత్పత్తులు లేకుండా విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి టర్బైన్‌ను తిరిగేలా చేస్తుంది. బొగ్గు, చమురు లేదా గ్యాస్ విద్యుత్ ప్లాంట్ల మాదిరిగా అణు విద్యుత్ ప్లాంట్లు విద్యుత్ ఉత్పాదన సమయంలో కార్బన్ డై ఆక్సైడ్ ను ఉత్పత్తి చేయవు. ప్రపంచంలోని కార్బన్ రహిత విద్యుత్తులో మూడింట ఒక వంతు విద్యుత్తు అణు రియాక్టర్ల ద్వారా ఉత్పత్తి కావడమే కాకుండా వాతావరణ మార్పు లక్ష్యాలను చేరుకోవడంలో కూడా కీలక భూమికనిర్వహిస్తాయి.ఉద్గారాలను తగ్గించడంలో ఫ్రాన్స్ సాధించిన విజయాన్ని అణుశక్తి ప్రధాన అనుకూలాంశానికి స్పష్టమైన ఉదాహరణగా పేర్కొనవచ్చు. అణుశక్తి శుభ్రంగా ఉండి గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను విడుదల చేయకుండా కాలుష్యరహిత శక్తిని అందిస్తుంది. చాలామంది భావిస్తున్నట్లుగా కాకుండా, అణు కర్మాగారాలలోని శీతలీకరణ టవర్లు నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేయడంతో వాతావరణంలోకి ఎటువంటి కాలుష్యకారక లేదా రేడియోధార్మిక పదార్థాలు విడుదల కావు. ప్రస్తుతం విశ్వవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అన్ని శక్తి ప్రత్యామ్నాయాలతో పోలిస్తే, అణుశక్తి నిజానికి అత్యంత పరిశుభ్రమైన వనరులలో ఒకటి. అణుశక్తిని గ్రీన్‌సోర్స్ ఆఫ్ ఎనర్జీగా వర్గీకరించడం ద్వారా యూరోపియన్ కమిషన్ ఇటీవల అణుశక్తిపై స్పష్టమైన వైఖరిని తీసుకుంది. అణు రియాక్టర్ల నుండి వచ్చే అత్యంత రేడియోధార్మిక విషపూరిత ఉప ఉత్పత్తులు పదివేల సంవత్సరాల పాటు రేడియోధార్మికతను కలిగి ఉంటాయి.అయినప్పటికీ, వాతావరణ మార్పు కంటే కూడా దీనిని చాలా సులభంగా పరిష్కరించగల పర్యావరణ సమస్యగా పరిగణిస్తారు.దీనికి ప్రధాన కారణం ఏమిటంటే,అణుశక్తిఉత్పత్తి ద్వారా ఉత్పత్తి అయ్యే అణువ్యర్థాలలో 90శాతం వరకు పునర్వినియోగించవచ్చు. శిలాజఇంధనాల కంటేచాలా సురకితమైనది కావడం అణుశక్తి మరో ముఖ్యమైన ప్రయోజనం. ప్రపంచవ్యాప్తంగా సంభవించే ప్రతి ఐదుమరణాలలో ఒకటి వీటిఉద్గారాల కారణంగా సంభావిస్తాయంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఒక్క 2018లోనే, శిలాజ ఇంధనాలు ప్రపంచవ్యాప్తంగా 8.7మిలియన్ల మంది ప్రాణాలను హరించాయి. 70 సంవత్సరాలలో, కేవలం 1979 నాటి త్రీమైల్ ఐలాండ్ ప్రమాదం, 1986 చెర్నోబిల్ విపత్తు 2011లో సంభవించిన ఫుకుషిమా అణు విపత్తు మాత్రమే ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. ఏదేమైనప్పటికీ అణుశక్తి సామర్థ్యం గల తొమ్మిది దేశాలలో ఒకటైన భారత్, విశ్వ శాంతినికాంక్షి ంచే దేశంగా వసుదైక కుటుంబం అన్న భావనకు నిదర్శనంగా నిలవాలి. ●

రూపాయి పతనాన్ని ఆపలేరా..!

మేకిరి దామోదర్

అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత్ రూపాయి మారకపు విలువ భారీగా పతనం అవుతోంది. గతంలో ఎన్నడు లేని విధంగా రూపాయి విలువ ఆల్‌టైం కనిష్టానికి పడిపోయి, రూ.87.29 క్షీణించి పాతాళానికి పడిపోయింది. ఇంతేకాదు రూపాయి పతనం ఇంకా ఉందనే ఆందోళన వ్యక్తం అవుతుంది. ఈ ప్రభావం ఇప్పటికే వివిధ రంగాలపై కనిపిస్తుంది. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు ఖర్చులు నిమిత్తం గతంలో కంటే అధికమొత్తంలో చెల్లించాల్సివస్తుంది, తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు మండిపోతున్నాయి. స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్లమేర మదుపర్ల సంపద ఆవిరి అయిపోతుంది. దిగుమతులు ఖరీదైపోతున్నాయి. ఈపరిస్థితి ఎంత కాలం ఉంటుందనే విషయాన్ని ఆర్థిక నిపుణులు అంచనా వేయలేకపోతున్నారు. అమెరికా అధ్యక్షుడు బాధ్యతలు తీసుకున్న వెంటనే ట్రంప్ ప్రకటిస్తున్న నిర్ణయాలు, విధానాల వల్ల డాలర్ ఇంకా బలపడి వర్ధమాన దేశాల కరెన్సీలు బలహీనపడే పరిస్థితి ఉందని చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర పెరుగుతుంది. దీనివల్ల దిగుమతులు భారం అధికమై దేశానికి ఆర్థికలోటు తీవ్రమోతుంది. రూపాయి విలువ క్షీ ణించడానికి మరో కారణం ఆర్థిక పరిస్థితుల్లో ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి ఉద్యోగాల్లో కోత, సరుకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురు అవుతున్నాయి. ఇవన్నీ రూపాయి విలువపడిపోవడానికి దోహదపడుతున్నాయి. అమెరికా డాలర్ విలువ రూపాయితో పోల్చితే ఈ సంవత్సరానికి90కి వరకు చేరిన ఆశ్చర్యపడాల్సింది లేదని నిపుణులు పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడమే దీనికి పరిష్కారం అని నిపుణులు సూచిస్తున్నారు. రూపాయి బలపడినప్పుడేఇబ్బందులు తగ్గుతాయని, ధరల్లో స్థిరత్వం సాధించవచ్చని వివరిస్తున్నారు. అంతర్జాతీయ ద్రవ్యమార్కెట్లో రూపాయివిలువ భారత కరెన్సీ చరిత్రలోనే అత్యంత కనిష్ట దశకు పతనమవుతోంది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే 87.29 కనిష్ట స్థాయికి దిగజారింది. 2015 66.15/ 2016,67.93/ 2017 63.87/2018,69.77/ 2019,71.38/2020,73.07/ 2021,74.34/ 2022,82.74/ 2023,83.21/2024, 84.70/ డిసెంబర్ 3 దాక. ఆధారం లోక్‌సభలో కేంద్రం వెల్లడించిన వివరాలు. తాజాగా 3,జనవరి, 2025న, రూ. 87.29పాతాళానికి దిగజారింది.ఎగుమతుల కన్నా దిగుమతులు ఎక్కువగా ఉండడం, కరెంటు ఖాతా లోటు, ముడిచమురు ధరలు పెరుగుదల తదితర అంతర్జాతీయ, దేశీయంగా ఆర్థిక క్రమశిక్షణ లేమి. దుబారా పెరిగిపోవడం ఎగుమతులు పెంచి దిగుమతులు తగ్గించుకోవడంలో పాలన విధానంలో చిత్తశుద్ధి లేకపోవడం లాంటి తదితర విధానాల మూలంగా రూపాయి పతనానికి దారితీస్తుంది. మన దేశ జనాభాలో 60శాతం,35ఏళ్ల లోపువారే. ఈ యువశక్తిని జనాభాలో సగభాగమైన మహిళా శక్తిని నిపుణ వనరులుగా తీర్చిదిద్ది ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించబడాలి.అలా దేశ ఉత్పాదక శక్తి పెంచుకోవడం వల్ల ప్రగతికిదారులు పడతాయి. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారబోతుందన్న సర్కారీ ప్రచారంతోడు జీడీపీ మెరుపులకు సమాంతరంగా జనం బతుకుల్లో వెలుగులు నింపాలి.అంటే ఉపాధి సహిత అభివృద్ధి జరగాలి. మన దేశం వ్యవసాయ ఆధారిత జనాభా 60శాతంకు పైగా ఉంటారు. అందువల్ల వ్యవసాయం,పారిశ్రామిక రంగాల్లో సంపన్న దేశాలతో పోటీపడి అభివృద్ధిని సాధించాలి. అతిప్రధానంగా దిగుమతులపై దృష్టిసారించి, ఆయా దిగుమతుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించి ఎగుమతులు చేసే స్థాయికి చేరుకునే విధానాలు రూపొందించాలి.మన దేశంలో అవినీతి,నిర్లక్ష్యం సమూలంగా నిర్మూలించబడాలి. దేశ సంపద గుప్పెడు మంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చేస్తూ, సమంగా పంచబడినప్పుడే సమ్మిళిత ప్రగతి సాధ్యపడుతుంది. అలాంటి చిత్తశుద్ధితో కూడిన విధానాలు అమలు చేయాలి. ప్రజాస్వామ్య దేశంలో బహుళ పార్టీల పాలన విధానంలో అధికార దాహంతో దేశ ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఓటు బ్యాంకు పథకాలకు చరమగీతం పాడాలి. ●

ప్రజావాక్కు

ఈసారి కూడా నిరాశే!

కేంద్ర ప్రభుత్వం గత శనివారం పార్లమెంటులో 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ప్రైవేటు రంగం పి.యస్.యుసంస్థల్లో దశాబ్దాలుగాపనిచేసి పదవీ విరమణపొందిన ఉద్యోగులకు వర్తించేఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్1995 (ఇ.పి.యస్95) పథకం కింద వచ్చే పెన్షన్ 7500కు పెంచేప్రకటన ఆర్థికశాఖమంత్రి నిర్మలా సీతారామన్‌ప్రకటిస్తారని దేశవ్యాప్తంగా పెన్షన్ దారులు అంతా ఎంతో ఆశతో ఎదురుచూసారు. వేతనజీవులకు మాత్రమే కొంతఊరట కల్పించి పెన్షన్ దారుల విషయంలో ఏ విధమైన ప్రకటన లేకుండా చేతులు దులుపుకుంది. ఈసారి కూడా బడ్జెట్‌లో మినిమమ్ పెన్షన్ పెంపు ప్రకటన రాక పోవటంతో పెన్షన్‌దారులు అంతా చాలా నిరాశ చెందుతున్నారు.ఈ మధ్యకాలంలో కొన్ని రాష్ట్రాల్లో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఏ చదువు,ఉద్యోగం చేయని వారికి నెలకు నాలుగు వేల రూపాయలు వృద్ధాప్య పింఛన్లు ఇస్తున్నాయి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

చేతివృత్తులకు ఆర్థిక సహాయం

మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన పథకాలలో పీఎం విశ్వకర్మ కూడాఒకటి.చిరువ్యాపారులకు ఇది కల్పవృక్షంలాగా ఉంటుంది.ఈబడ్జెట్‌లో కూడా దీనికి అధిక నిధులు కేటాయించడం చిన్నవ్యాపారులకుబాసటగా ఉంటున్నది. దేశంలో ఈ పథకంకింద ఇప్పటికే 6.8మిలియన్ల మంది విధి వ్యాపారులు ఈపథకం కింద లబ్ధిపొదుతున్నారు. పట్టణ ప్రాంతాలలో ఉన్న ఇన్ ఫార్మల్ రంగం వారు చేతి వృత్తులు చేపట్టే వారికి ఆర్థిక సహాయం చేయ డం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఇక అంత మాత్రమే కాదు వీరికి జీవిత బీమా కూడా వర్తింప చేస్తే ఈ పథకం ఒక గేమ్ చేంజర్ అవుతుంది.

- భారత అవినాష్, జనగామ

భారత రత్నగోల

బ్యాంకుల్లో కానీ పేరున్న మంచిసంస్థల్లోకానీ పెద్ద హోదాలో పనిచేస్తున్న వారు తమ పలుకుబడిని, పరపతిని ఉపయోగించి తమ వారునులకి ఉద్యోగం ఇప్పించుకోవట మనేది గతంలోబాగా జరుగుతుండేది.అవార్డుల విషయం లోనూ ఇప్పుడు అలానేజరుగుతోంది.దేశానికి ఎంతగొప్ప సేవ చేసినవారికి ఇచ్చే భారతరత్న అవార్డును ఇవ్వాలంటూ కొందరు చాలా ప్రయత్నం చేస్తున్నారు.

-మిథునం, హైదరాబాద్

పరిష్కారం కాని కేసుల పరిస్థితి ఏమిటి?

తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన న్యాయ విచారణ కమిషన్‌విచారణ వలన ఏమైనా ప్రయోజనం ఆశించవచ్చా? ఇప్పటికే కల్తీ నెయ్యిపై జరిగిన దర్యాప్తు పరిస్థితి తెలియదు.అలాగే గతంలో పింక్‌డైమండ్ పోయిందని, దానిపై పలుఆరోపణలు చోటుచేసుకోవడం, పరువునష్టం దావా న్యాయస్థానం విచారణలో కొనసాగుతోంది?ఇవేకాకుండా టిటిడి నమోదు చేయించిన పలు కేసులు సంవత్సరాల తరబడి పరిష్కారానికి నోచుకోవడం లేదు! మరి ఇలాంటి విచారణలు ఎవరిని మభ్య పెట్టడానికి? తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తులు, విచారణల స్థితి గతులతో ఓ శ్వేత పత్రం విడుదల చేయాలి. అలాగే వాటిని ఎప్పటిలోగా పరిష్కరిస్తారో కూడా ప్రజలకు చెప్పాలి! భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా పాలక మండలి పూర్తి పారదర్శకంగా పని చేస్తేనే విలువ, గౌరవం పెరుగుతుంది!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

ప్రభుత్వ బడులను మెరుగుపరచాలి

ఇటీవల జరిగిన సర్వేలో పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ బడుల్లో కన్నాచాలా తక్కువ కనిపించింది. ప్రభుత్వపాఠశాలల్లో ఒకటవ తరగతి ప్రవేశ

VOICE OF TELANGANA
INTERCONTINENTAL
PUBLICATIONS PVT. LTD

విజయక్రాంతి
www.vijayakranthinews.com

వలస కష్టాలు మొదలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన నాటినుంచే ఎన్నికల ప్రచారం సందర్భంగా తాను ఇచ్చిన వాగ్దానాలన్నిటినీ ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ దూకుడుగా ముందుకు వెళ్తున్నారు. అధికారం చేపట్టి నెల రోజులుకూడా కాకముందే అమెరికా చరిత్రలోనే అతిపెద్ద అక్రమవలసదారుల బహిష్కరణ ఆపరేషన్ చేపట్టారు. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తించి ఆయా దేశాలకు సైనిక విమానాల్లో పంపిస్తున్నారు. తాజాగా మంగళవారం భారత్‌కు చెందిన అక్రమవలసదారులతో కూడిన ఓ మిలిటరీ విమానం బయలుదేరింది. టెక్సాస్‌నుంచి అమృత్‌సర్‌కు బయలుదేరిన ఈ విమానంలో 205 మంది భారతీయులు ఉన్నట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. రాబోయే రోజుల్లో మరిన్ని విమానాలు ఇలా అక్రమంగా ఉంటున్న భారతీయులను స్వదేశానికి తరలించనున్నట్లు తెలుస్తోంది. అక్రమ వలసదారులపై అమెరికా విధానాలపై భారత్ విదేశాంగ శాఖ కూడా గతంలోనే స్పందించింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, వీసా గడువు ముగిసినా లేదా సరైన పత్రాలు లేకుండా భారతీయులు అమెరికా సహా ఎక్కడ ఉన్నా వెనక్కి తీసుకు వచ్చేందుకు వీలు కల్పిస్తామని ఇప్పటికే స్పష్టం చేసింది. అమెరికాలో సరయిన పత్రాలు లేకుండా భారతీయులు దాదాపు 7.25 లక్షల మంది ఉన్నట్లు సమాచారం. వీరిలో 18వేల మందిని ప్రస్తుతానికి భారత్‌కు తరలించేందుకు అమెరికా ప్రభుత్వం జాబితా సిద్ధం చేసింది. అయితే ఇది ఏడాది క్రితం రూపొందించిన జాబితా. ఇప్పుడు ఈ సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చు. భారత్‌కు చెందిన వారినే కాకుండా గ్వాటెమాల, పెరూ, హోండురాస్ లాంటి పలు దేశాలకు చెందిన వేలాదిమందిని ఇప్పటికే తరలించింది. అయితే ఒక్కో వలసదారుడ్ని తరలించేందుకు అమెరికాకు భారీగా ఖర్చవుతున్నట్లు సమాచారం. గత వారం గ్వాటెమాలకు తరలించిన ఒక్కో వ్యక్తిపై సుమారు 4,765 డాలర్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. మామూలు చార్టర్ విమానాల్లో కాకుండా సైనిక విమానాల్లో తరలించడమే దీనికి ప్రధాన కారణం. అయితే ఇలా అక్రమంగా వలస వచ్చిన వారిని ట్రంప్ నేరస్థులు, టెర్రరిస్టులుగా పరిగణిస్తున్నారు. అందుకే కఠిన చర్యలు తీసుకొంటున్నారు.

అయితే ఇలా అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించిన భారతీయులంతా నేరగాళ్లేనా? అంటే కాదనే చెప్పాలి. ఇంజినీర్లు, డాక్టర్లు, నర్సులు.. ఇలా రకరకాల వృత్తులకు చెందిన వారున్నారు. మొదట కెనడా లాంటి అమెరికా సరిహద్దు దేశాల్లో అడుగు పెట్టి , అటునుంచి అమెరికాలోకి ప్రవేశించిన వారే ఎక్కువ మంది. ఇందుకోసం ఆస్తులు తెగనమ్మి, ఏజంట్లకు లక్షల కొద్దీ సొమ్ము చెల్లించిన వారే. ఇక మరికొంత మంది విజిటింగ్ వీసాలు, టూరిస్టు వీసాలపై వెళ్లి అక్కడే ఉండిపోతున్నారు. తగిన పత్రాలు లేక పోవడంతో వీరిలో ఎవరికీ గుర్తింపు ఉండదు. ఫలితంగా సరైన ఉద్యోగాలు ఉండవు. రెస్టారెంట్లు, పెట్రోలు బంకులు, ధనవంతుల ఇళ్లలో పనివాళ్లు ఇలా రకరకాల రోజువారీ ఉద్యోగాలు చేస్తుంటారు. ఇవేవీ కూడా అమెరికన్లు చేయడానికి ఇష్టపడని పనులే. దీంతో అక్కడి 'ప్రవాసీలు' కూడా ఇలాంటి వారికి సాయం చేస్తుంటారు. ప్రస్తుతానికయితే వీరందరినీ తిప్పి పంపడంవల్ల అమెరికా ఆర్థిక, సామాజిక వ్యవస్థలపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చు కానీ రాబోయే రోజుల్లో ఓ పెద్ద సమస్యే కావచ్చు. ఎందుకంటే ఒక్కసారిగా లక్షల మంది వెళ్లిపోతే అమెరికన్ల దైనందిన జీవితంలో పెనుమార్పులే రావచ్చు. ఇక అమెరికా యూనివర్సిటీల్లో చదివే భారతీయులు కూడా తమను ఎక్కడ తిప్పి పంపిస్తారోనన్న భయంతో అదనపు ఆదాయం కోసం నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న పార్ట్ టైమ్ ఉద్యోగాలు వదిలేసుకుంటున్నట్లు సమాచారం. ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 12 నుంచి అమెరికాలో మూడురోజులు పాటు పర్యటించనున్న తరుణంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. మిత్రుడు ట్రంప్‌తో మోదీ జరిపే చర్చల్లో ఈ సమస్యకు ఏదయినా పరిష్కారం లభిస్తుందేమో చూడాలి. అలాకాని పక్షంలో లక్షలాది మంది భారతీయుల అమెరికా కల చెదిరినట్లే.

పదమూడో ఆళ్వార్

వట్టికోట ఆళ్వారుస్వామి వర్ధంతి నేడు

అసలు ఆళ్వార్లు పన్నెండుమందే;
పదమూడో ఆళ్వార్ మా
వట్టికోట ఆళ్వార్‌స్వామి!
నిర్మల హృదయానికి
నిజంగా అతడు ఆళ్వార్;
దేవునిపై భక్తి లేకున్నా
జీవులపై భక్తి ఉన్నవాడు;
తాను తినకుండా
ఇతరులకు అన్నం పెట్టగలవాడు.
జైలుగోడల మధ్య
కేళీ విలాసంగా ఉండగలవాడు.
శరీరంలో ప్రతి అణువూ
అరోగ్య స్నానం చేసే రీతిని
నిష్కల్మషంగా నవ్వగలవాడు.
అతని కలం వజ్రాయుధం,
అతనిది న్యాయపథం;
అతణ్ణి మృత్యువు ప్రేమించింది
మృత్యువువంటి
రాకాసి శూర్పణఖకు
అతడంటే ఇష్టం కలిగింది.
రాముడి తెలివితేటలు లేని
అమాయకుడు ఆళ్వార్!
మృత్యువుకు బలియైపోయాడు,
మమ్మల్ని వదిలేసిపోయాడు.
అయినా ఎంతదూరం
పోతాడతడు?
మన హృదయాల
మల్లెపందిళ్ల కింద
దోహదక్రియ జరుపుతుంటాడు.
నీడలా వీడక మన వెంట వుండి
వేడివేడి అలోచనల
పాయసం అందిస్తాడు.
ఎక్కడ దుఃఖం వున్నా, బుద్ధుడిలా
ఏగి, తోచిన సాయం చేస్తాడు.
అతడు ప్రజల మనిషి;
అతడంటే దుష్టులకు కసి
అబద్ధాసురుని పాలిటి
తల్వార్ ఆళ్వార్;
ఆనందరమణికే షల్వార్ ఆళ్వార్.
అతను పోయినప్పటి నుంచీ
అమృత హృదయం విచ్చి
నవ్వగలవాడు లేకుండా
పోయాడు లోకంలో.
ఆళ్వార్ లేని లోకంలో
అంధకారం అధిపత్యం
చలాయిస్తుంది.
అతడంటే చీకట్లకు భయం,
వెలుతురులకు జయం.
స్వార్థం రాచరికం నెరపే లోకంలో
నిస్స్వార్థి అతడొక్కడంటే
అతిశయోక్తి అలంకారం
అడ్డురాదు.
ఆశ్రయింపు లెరుగనివాడు
విశ్రాంతి తెలియని వాడు
స్వసుఖం కోరనివాడు
వారం వారం మారనివాడు
రంగులద్దుకో లేనివాడు
మనిషి మనస్సులో మంచినేగాని
చెడు అనే మాలిన్యాన్ని వెతక
తలపెట్టనివాడు.
మిత్రునికోసం కంఠం
ఇవ్వగలవాడు
మంచికి పర్యాయపదం ఆళ్వార్.
అతనిదే సార్థకమైన జీవితం
అతనికి అగ్నిధార అంకితం.

– దాశరథి కృష్ణమాచార్య
'అగ్నిధార'కు అంకితం సందర్భంగా..

ముత్యాల పలుకు

మీరు చేసే ప్రతి పనిలో ప్రేమను ఏకైక ఉద్దేశ్యంగా ఉంచుకోండి. మీ ప్రతి చర్యా ప్రేమనుంచి ఉద్భవించాలి. కోరిక, కోపం, ద్వేషం వంటి వాటిని పూర్తిగా మానుకోవాలి. ప్రేమ అన్ని పనులకూ మూల సూత్రంగా మారాలి. అప్పుడు ప్రపంచంలోని చాలా చెడులు మాయమవుతాయి.

– శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి

మన సామెతలు

- ముసలితనానికి కుసుమ గుడాలు.
- భూమిల బంగారం నడిసినట్టు.
- పైన పటారం లోన లొటారం.
- పరిగేరిన వడ్లు కరువుకడ్డం రావు.
- నల్లులవల్ల మంచానికి దెబ్బలు.

మూడు దశాబ్దాల పోరాటానికి ఫలితం

యర్రోళ్ల జ్ఞానేంద్ర ప్రసాద్

ఎస్సీ వర్గీకరణలో మరో అడుగు ముందుకు పడింది. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ నివేదిక, సిఫార్సులను వెంటనే కేబినేట్ సబ్ కమిటీ, మంత్రిమండలి ఆమోదించడం పట్ల మాదిగ, మాదిగ ఉపకులాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఎస్సీలను 3 గ్రూపులుగా విభజిస్తూ కమిషన్ సిఫార్సు చేసింది. గ్రూపు–1లో అత్యంత వెనకబడిన కులాలను, గ్రూపు–2లో మాదిగ, మాదిగ ఉపకులాలను, గ్రూపు–3లో మాలలు, మాల ఉపకులాలను చేర్చారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే బీజం

స్వాతంత్ర్యానంతరం సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో దళితులు, గిరిజనులను ఎస్సీ, ఎస్టీలుగా గుర్తించి రాజ్యాంగ నిర్మాతలు రిజర్వేషన్లు కల్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 61 కులాలు, ఉపకులాలతో షెడ్యూల్డు క్యాస్ట్‌ను గుర్తించారు. ఎస్సీల్లో మాదిగలు 49.2శాతం, మాలలు 41.6 శాతం ఉన్నారు. విద్య, ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం కోసం ఏర్పాటు చేసిన రిజర్వేషన్లలో మాలలు ఎక్కువ లబ్ధి పొందుతున్నారనే వాదనతో మాదిగలు వర్గీకరణ డిమాండ్ లేవనెత్తారు. ఎస్సీలకు కేటాయించిన 15 శాతం రిజర్వేషన్ ఫలాలను దామాషా ప్రకారం పంచిపెట్టాలని 1972 నుంచి వాదిస్తున్నారు.

ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావంతో..

1994లో మంద కృష్ణమాదిగ నేతృత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావంతో వర్గీకరణ ఉద్యమం ఉద్ధృతమైంది. ఎస్సీ కుల్లాలోని అసమానత కులపరమైంది కాదు, ప్రాంతపరమైనదంటూ పీవీ రావు అధ్వర్యంలో మాలమహానాడు కౌంటర్ ఉద్యమం మొదలు పెట్టింది. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో మాదిగలు ఉండటం, ఉద్యమ నేపథ్యం ఉన్న మంద కృష్ణమాదిగ నేతృత్వంలో జరుగుతున్న పోరాటం అనతికాలంలోనే తారస్థాయికి చేరింది. విషయాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి అవగాహన కల్పించడంలో సఫలమయ్యారు. అన్ని పార్టీల నాయకులను కలిసి తమ ఆకాంక్షను వివరించి సానుకూల నిర్ణయం తీసుకోవడానికి కృషి చేశారు. ఫలితంగా వర్గీకరణను సమర్థిస్తూ శాసనసభలో తీర్మానం జరిగింది. ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను అధ్యయనం చేసేందుకు 1996లో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం జస్టిస్ రామచంద్రరాజు అధ్యక్షతన జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఎస్సీ కులాల్లోని సామాజిక అసమానతను పరిశీలించి వర్గీకరణకు అనుకూలంగా నివేదికను సమర్పించింది. విద్య, ఉద్యోగాల్లో మాలలకంటే మాదిగలు చాలా వెనకబడి ఉన్నారని, ఎస్సీలకు దక్కిన ఉద్యోగాల్లో 80 శాతం మాలలు, దాని ఉపకులాలవారు ఉంటే, 20శాతం మాత్రమే మాదిగలు, మాదిగ ఉపకులాల ప్రజలు ఉన్నారని కమిషన్ తేల్చింది. అంతేకాకుండా రాజకీయంగా కూడా మాలలే అత్యధిక లబ్ధి పొందుతున్నారని, ఆనాటి అసెంబ్లీలో 39 మంది ఎమ్మెల్యేలకుగాను 30 మంది మాలలు ఉన్నారని మంద కృష్ణమాదిగ బలమైన వాదన లేవనెత్తారు. దీంతో జనాభా ప్రాతిపదికన ఎస్సీ కులాలను ఏ, బీ, సీ, డీ గ్రూపులుగా వర్గీకరిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ముందునుంచీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ వస్తున్న మాలమహానాడు జీవోను సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించింది. ఎస్సీ వర్గీకరణ జీవో రాష్ట్ర ప్రభుత్వ పరిధికి మించిన అంశమని, రాజ్యాంగ విరుద్ధమని 1997లో హైకోర్టు తీర్పునిచ్చింది. దీంతో వర్గీకరణ అమలుకు ఆదిలోనే హంసపాదు పడింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు వేసింది. జీవో జారీకి ముందు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను సంప్రదించలేదన్న అభ్యంతరం వ్యక్తం చేయగా రాష్ట్ర ప్రభుత్వం కేసు ఉపసహరించుకొని ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించింది. కమిషన్ సలహా మేరకు మరోసారి 2000 సంవత్సరంలో ఎస్సీలను వర్గీకరిస్తూ చేసిన చట్టం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. 2000 సంవత్సరం నుంచి 2004 నవంబర్‌వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్య, ఉద్యోగాల్లో ఎస్సీ వర్గీకరణ అమలైంది. ఈ కాలంలో దాదాపుగా 22వేల ఉద్యోగాలు మాదిగలకు దక్కాయని, ఇలాగే కొనసాగితే సమన్యాయం దక్కేదని మంద కృష్ణమాదిగ అభిప్రాయం. అంతేకాకుండా 45 అసెంబ్లీ స్థానాల్లో సగం సీట్లు మాదిగ ఎమ్మెల్యేలు గెలిచారు. ఎవరు అవునన్నా, కాదన్నా ఇది ఎమ్మార్పీస్ ఉద్యమం సాధించిన విజయమే.



సుప్రీం తీర్పుతో మొదటికి...

ఎస్సీ కులాల జాబితా మార్పు, చేర్పులు, వర్గీకరణ వంటి అంశాలు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి రావని, రాజ్యాంగ సవరణ అవసరమంటూ సుప్రీంకోర్టు అభ్యంతరం తెలుపుతూ 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మరోసారి వర్గీకరణ చట్టాన్ని కొట్టివేసింది. దీంతో వర్గీకరణ రణం మళ్లీ మొదటికి వచ్చింది. మాలలు మాత్రమే కాంగ్రెస్ సానుభూతిపరులుగా భావించి వర్గీకరణ అంశాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం పక్కకు పెట్టింది. కానీ అతిపెద్ద సామాజిక వర్గమైన మాదిగల ఒత్తిళ్లకు తలొగ్గక తప్పలేదు. రాజ్యాంగ సవరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి అనివార్యమైంది. దీంతో కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సాధ్యాసాధ్యాలు, న్యాయపరమైన అంశాలను అధ్యయనం చేయడానికి ఉషామెహ్రా కమిషన్‌ను ఏర్పాటు చేసింది. శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేస్తే వర్గీకరణను పార్లమెంటు ఆమోదించవచ్చునని, దానికోసం రాజ్యాంగ సవరణ చేయాలని కిషన్ సిఫార్సు చేసింది. కానీ కమిషన్ నివేదికను కాంగ్రెస్‌ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. దీన్ని గమనించిన బీజేపీ 2014 ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ 2019లో రెండోసారి అధికారం చేపట్టినప్పటికీ ఎస్సీ వర్గీకరణ విషయాన్ని పట్టించుకోలేదు. కేంద్రమంత్రిగా ఉన్నప్పటినుంచి వెంకయ్యనాయుడు ద్వారా మంద కృష్ణమాదిగ తమ వాదనను చాలా సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకుపోయారు. సానుకూలంగా స్పందించడమే తప్ప పరిష్కారం మాత్రం దక్కలేదు.

మోదీ చొరవతో..

ఎస్సీ వర్గీకరణ ఉమ్మడి రాష్ట్రంలో చేయాలని పోరాటం చేసినప్పటికీ తెలంగాణ ఉద్యమంలోనూ మంద కృష్ణమాదిగ క్రియాశీల పాత్ర పోషించారు. కానీ సామాజిక తెలంగాణ డిమాండ్ వస్తుందనే భయంతో అగ్రవర్ణాలు పక్కకు నెట్టినప్పటికీ ఉద్యమాన్ని ఆపలేదు. ప్రత్యేక రాష్ట్రంలో వర్గీకరణకు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపడంవరకే పరిమితమైంది. కిందిస్థాయిలో ఎన్ని పోరాటాలు చేసినా పోరాటంగానే మిగులుతుంది తప్ప ఫలితం రావడం లేదని గమనించిన మంద కృష్ణమాదిగ ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటేనే సాధ్యమని బీజేపీతో కలిసి నడిచారు. పలుమార్లు ప్రధాని నరేంద్ర మోదీకి తమ ఆకాంక్షను వినిపించారు. ఎస్సీ కులాల్లోని అసమానతలను, వర్గీకరణ ఆవశ్యకతను గుర్తించి ఓ కమిటీని నియమించి, సుప్రీంకోర్టులో కేసు గెలిచేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేసింది. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడం 30 ఏళ్ల పోరాటానికి మోదీతో ఫలితం దక్కినట్టైంది. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత మొదటిసారిగా తామే అమలు చేస్తామంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అందుకు అనుగుణంగానే ఏకసభ్య కమిషన్, మంత్రి వర్గ ఉపసంఘం కూడా ఏర్పాటు చేశారు. నివేదికను మంత్రివర్గం ఆమోదంతో వర్గీకరణకు మార్గం సుగమం అయింది.

ఎన్నో ఏళ్లుగా విద్య, ఉద్యోగాల్లో ఏకపక్షంగా లబ్ధి పొందుతున్నందువల్ల వ్యత్యాసం భారీగానే ఉంది. ఇన్నేళ్లకు అనుకూలంగా తీర్పు వచ్చినందున తక్షణమే విద్య, ఉద్యోగాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి అసమానతలు తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. కేంద్ర, ప్రభుత్వ సంస్థల్లో విద్యా ప్రవేశాలు, ఉద్యోగ నియామకాల్లో జనాభా ప్రాతిపదికన పంపకాలు జరిగి సమాసత్వం రావాలని ఆకాంక్షిద్దాం.

వ్యాసకర్త సెల్: 9618068673



భారత్–చైనా సరిహద్దు పరిస్థితిపై ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలను రాహుల్ తప్పుగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ నేత తప్పుడు ఆరోపణలు చేశారు. జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై ఆయన బాధ్యతా రహిత రాజకీయాలకు పాల్పడడం విచారకరం. ఆయన చరిత్రపై అవగాహనను పెంచుకోవాలి.

– రాజ్‌నాథ్ సింగ్, రక్షణ మంత్రి

కుంభమేళా నిర్వహణలో యోగి ప్రభుత్వం అద్భుతంగా పని చేస్తోంది. అంతా సజావుగానే జరుగుతోంది. అయితే అంతమంది వస్తుండడంతో నిర్వహణ కాస్త కష్టతరమే. కాబట్టి తొక్కిసలాట ఘటనను పెద్దగా పట్టించుకోవలసిన అవసరం లేదు.మేమూ పుణ్య స్నానాల కోసం అక్కడికి వెళ్లాం. అదంతా ప్రతిపక్షాలు ప్రదర్శిస్తున్న అతిశయోక్తి మాత్రమే.

– హేమామాలిని, సినీ నటి, బీజేపీ ఎంపీ

కార్యసాధనకు సన్నద్ధత

మంత్రశక్తిః శ్రేయసీ
ప్రజ్ఞాశాస్త్ర చక్షుర్ని రాజా
అల్పేనాపి ప్రయత్నేన
మంత్రమాధాతుం శక్తః
– కౌటిలీయం (9–1)

"ప్రభావ మంత్రశక్తులలో ప్రభావం గొప్పదన్న" వారి వాదనను ఖండిస్తూ ఆచార్య చాణక్య, "మంత్రశక్తియే ఉత్తమమైంది" అంటారు. ప్రభావం అంటే కోశం, సైనికబల సమృద్ధి. మంత్రశక్తి అంటే ఆలోచించి సరైన నిర్ణయాలు తీసుకునే శక్తి లేదా నైపుణ్యం. ప్రజ్ఞ అంటే బుద్ధిబలం. శాస్త్రం అంటే విజ్ఞానం. ప్రజ్ఞా విజ్ఞానాలు రెండూ.. రెండు కళ్లుగా కలిగిన నాయకుడు కొద్ది ప్రయత్నంతోనూ ఉత్సాహం, ప్రభావం కలిగిన వారిపై విజయం సాధించగలుగుతాడు. ఉత్సాహవంతునికన్నా ప్రభావం కలిగినవాడు, ఈ ఇరువురి కన్నా మంత్రశక్తి కలిగిన వాడు గొప్పవాడని చాణక్యుల అభిప్రాయం.

విజయ సాధనకు అంగబలం, అర్థబలం అవసరమనేది కొంతవరకు యదార్థమే అయినా అన్ని సమయాలలో అది సత్ఫలితాలను ఇవ్వలేదు. సరైన విధానంలో ఆలోచించి, సరైన నిర్ణయాలు తీసుకోవడం వాటిని సమర్థవంతంగా అమలుచేయడం వల్ల విజయాన్ని సాధించడం సులువవుతుంది. దానినే 'మంత్రశక్తి'గా భావించవచ్చు. అయితే, ప్రజ్ఞా పాటవాలు, విజ్ఞానం, ప్రభావం, మంత్రశక్తి ఇవన్నీ విజయసాధనకు ఉపకరణాలే కాని, ఇవన్నీ జన్మతః రావాలని కొందరి అభిప్రాయం. అది నిజమా? అంటే కాదని విజయసాధకుల జీవితాలను పరిశీలిస్తే తెలుస్తుంది. నిరంతర అభ్యాసమే వారిని ఉన్నత శిఖరాలపైకి చేరుస్తుంది. ఎరిక్సన్ లాంటి మానసిక శాస్త్రజ్ఞులు, లెనిటన్ లాంటి న్యూరాలజిస్టులు తమ రంగాలలో ప్రపంచస్థాయి నైపుణ్యాలను సాధించి ఉన్నత స్థానాన్ని పొందాలంటే దాదాపు 10,000 గంటల అభ్యాసం అవసరమని అంటారు. రోజుకు 7 గంటల చొప్పున సంవత్సరంలో కనీసం 360 రోజులు, ఇలా నాలుగేళ్లు కష్టపడితేనే పరిణతి సాధ్యమవుతుంది. అంతటి నిష్ణను సాధించడం సాధ్యమే. ఏకాగ్రతతో వయోలిన్ నేర్చుకునేందుకు ఉత్సాహం చూపిన కొందరు విద్యార్థులను చాలాకాలం పరీక్షించిన మానసిక శాస్త్రజ్ఞుల బృందం, వారి పరిణతిని మూడు విభాగాలుగా గుర్తించింది. అత్యుత్తమ పరిణతిని సాధించిన విద్యార్థులు 10,000 గంటలకుపైగా అభ్యాసం చేస్తే ఉత్తమ పరిణతిని సాధించిన విద్యార్థులు 8,000 గంటల అభ్యాసం చేసారట. దాదాపుగా 5,000 గంటల అభ్యాసం చేసిన వారి పరిణతి సాధారణ స్థాయిలో నిలిచిపోయి పాఠశాలలో ఉపాధ్యాయులుగా చేరారట. పరిణతి సాధించేందుకు ఇంత సమయం అవసరమా అంటే, విలువలను, తారతమ్య నిరూపణ పద్ధతిని గ్రహించగలిగిన మానసిక స్థితిని పొంది, అనవసరమైన విషయాలను మనసులోంచి తొలగించుకొని, సంబంధిత విషయాలన్నింటినీ ఒక్క దగ్గర సమకూర్చుకొని, ప్రభావవంతమైన పాండిత్యాన్ని లేదా ప్రతిభా నైపుణ్యాలను సంతరించుకునేందుకు మెదడుకు అంత సమయం అవసరమవుతుందని మానసిక శాస్త్రవేత్తల అభిప్రాయం. అంతటి కఠోర పరిశ్రమ చేస్తేనే, ఉన్నత స్థానాన్ని చేరుకుంటారని శాస్త్రజ్ఞులు చెపుతున్నారు. నిజానికి అభ్యాసం అనేది ఒక రంగంలో పరిణతి సాధించాక చేసేది కాదు, పరిణతి సాధించే విధంగా వ్యక్తిని తీర్చిదిద్దేదే అభ్యాసం.

సంస్థ సుస్థిరాభివృద్ధి ముఖ్యం

విజయ సాధనలో ప్రతిభా వ్యుత్పత్తులతోపాటుగా సన్నద్ధత కూడా అవసరమే. అయితే వాటి భాగస్వామ్యం సన్నద్ధత కన్నా చిన్నదని యాజమాన్య నిర్వాహకుల అభిప్రాయం. ప్రతిభా వ్యుత్పత్తులు ఎదురైన సమస్యలను అధిగమించేందుకు ఉపకరిస్తాయి. సన్నద్ధత ఎదురయ్యే సమస్యలను ముందుగానే గ్రహించి అవసరమైన ముందస్తు చర్యలను చేపడుతుంది. దానితో సమయం ఆదా అవడమే కాక ఒత్తిడి తగ్గుతుంది. నిరంతర అభ్యాసం వల్ల సన్నద్ధత అలవడుతుంది. సన్నద్ధత సృజనాత్మకతకు మార్గం చూపుతుంది. సృజనాత్మకత అంటే కొత్త ప్రయోగాలు చేయడం, ఉన్న వాటిని ఆధునీకరించడం, పాత కొత్తలను జత చేయడం లేదా మార్చడం కావచ్చు. ఇలా సృజనాత్మకతకు అనేక పార్శ్వాలు ఉంటాయి. నాయకుడు తన బృందంలోని సభ్యులలో ఎవరికి ఏ విషయంలో ఆసక్తి ఉందో పసిగట్టి, అతడి ప్రతిభను ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు ఆవిష్కృతమవుతాయి. ఐన్‌స్టీన్ పాలిటెక్నిక్ ప్రవేశపరీక్షలో ఉత్తీర్ణుడు కాలేకపోయాడు. కాని, గణితం, భౌతికశాస్త్రాలలో అతడు చూపిన అత్యున్నత ప్రతిభను గుర్తించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రవేశ పరీక్ష లేకుండానే అతనికి ప్రవేశాన్ని కల్పించాడు. ఫలితంగా, ఐన్‌స్టీన్ సృజనాత్మకతను ప్రపంచం ఆస్వాదించగలిగింది.

ఆలోచించి సరైన నిర్ణయాలు తీసుకునే శక్తి సృజనాత్మకతను సంతరించుకోవడం ద్వారా వస్తుంది. నిశిత పరిశీలన వల్ల ఇది సాధ్యమవుతుంది. సృజనాత్మకత ప్రయోగశీలతను స్వాగతిస్తుంది. దానివల్ల అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. దానికి చొరవ కలిగిన, నిజాయితీతో కూడిన నాయకత్వం లభిస్తే సమర్థవంతమైన, సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందుతాయి. వాటిని అమలు చేస్తూ నిర్దిష్ట కాలవ్యవధిలో, తక్కువ వనరులతో ఉత్పత్తిని సాధించి, వినియోగదారులకు అందచేయడం వల్ల సంస్థ ఆర్థిక స్థితిగతులు ఉన్నతిని సాధిస్తాయి. సుస్థిర అభివృద్ధిని సాధించిన సంస్థ ఉనికి సుప్రతిష్ఠితమవుతుంది. సంస్థ ఉనికియే ఉద్యోగుల ఉనికికి కారణమవుతుంది. దేశ ప్రగతికి మూలమవుతుంది. వ్యక్తిలో నిశిత పరిశీలన, సృజనాత్మకత, ప్రయోగశీలత, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునే సమర్థత, చొరవ, నిజాయితీ, నిరంతర అభ్యాసం వెలుగుచూస్తే సమర్థత కలిగిన నాయకునిగా రూపుదిద్దుకుంటాడు. అతని నాయకత్వం ఉత్తమ ఫలితాలను అందిస్తుంది.

– పాలకుర్తి రామమూర్తి

ఆకాశమే హద్దుగా!

ఇటీవల స్కాట్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భద్రాచలంకు చెందిన అద్భుత క్రీడాకారిణి గొంగడి త్రిష 'భారత అండర్–19 టి20' ప్రపంచకప్ క్రికెట్ జట్టులో ఆల్‌రౌండర్‌గా అసాధారణ ప్రతిభ ప్రదర్శించారు. 59 బంతుల్లో 110 పరుగులు చేయడమేకాక మూడు వికెట్లనూ పడగొట్టి భారత్‌కు తిరుగులేని విజయం తెచ్చారు. తర్వాత మ్యాచ్‌లలోనూ తన సత్తా చాటారు. దేశానికి కప్ అందించడంలో ప్రధాన భూమిక పోషించడం హర్షదాయకం. అదే విధంగా, వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవాంజీ 2024 సెప్టెంబర్‌లో జరిగిన 'ప్యారిస్ పారాలింపిక్స్'లో 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం గెలిచారు. ఇటీవల భారత ప్రభుత్వంతో పద్మశ్రీ పురస్కారాన్ని పొందారు. క్రీడారంగంలో రాణించిన బాలికలు, మహిళల సంఖ్య నిజానికి వేళ్లపై లెక్కించే స్థాయిలోనే ఉంటుండడం బాధాకరం.

మన దేశవ్యాప్తంగా లింగ వివక్ష ఇప్పటికింకా కొనసాగుతున్నది. బాలికలను, మహిళలను క్రీడలవైపు ఆకర్షించడానికి ఏటా ఫిబ్రవరి 5న 'జాతీయ బాలికల, మహిళా క్రీడల దినం' (నేషనల్ గర్ల్ అండ్ వుమెన్ స్పోర్ట్స్ డే) నిర్వహించుకుంటాం. దీనిని 1987 నుంచి జరుపుకుంటున్నారు. క్రీడలపట్ల ఆసక్తిగల బాలికలు, మహిళలను ప్రోత్సహించడం, సరైన శిక్షణతో నైపుణ్యాలను పెంపొందించడం వంటి కార్యక్రమాలే లక్ష్యంగా ప్రత్యేక దినోత్సవాన్ని జరుపుకుంటాం.

క్రీడలతో బాలిక లు, మహిళలకు ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, స్థిరత్వం, క్రీడాస్ఫూర్తి, శారీరక మానసిక పటుత్వం, సంపూర్ణ ఆరోగ్యం, సమాజ గుర్తింపు, ఉద్యోగాలు, అవార్డులు వంటివి ఒనగూడ

సంపాదకీయం

ఆ గొంతుక ఆయనదే!

ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో జాతుల మధ్య హింసకు ఆ రాష్ట్ర సీఎం బీరేన్ సింగ్ ప్రేరేపించారంటూ లీకైన ఆడియో క్లిప్‌పై హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ట్రూత్ ల్యాబ్స్ ఇచ్చిన ఫోరెన్సిక్ నివేదిక సంచలనం రేపుతోంది. మొయితీలను తుపాకులు దోచుకోనివ్వండి అంటూ ఆదేశాలిస్తూ ఆడియోలో ఉన్న గొంతుక మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌దేనని ట్రూత్ ల్యాబ్ నివేదిక పేర్కొంది. రాష్ట్రంలో మొయితీలు, కుకీల మధ్య హింసాకాండ ప్రారంభమై 21 నెలలు అయింది. అధికారిక అంచనాల ప్రకారమే ఇంతవరకు దాదాపు 300మంది మరణించారు. పరిపాలనలో విఫలమైన ఆయనను మార్చడానికి మోదీ-అమిత్ షా ద్వయం ససేమిరా అంటోంది. మహిళల మీద అత్యాచారం చేసి వారిని నగ్నంగా ఊరేగించడం వంటి హేయమైన చర్యలు చోటుచేసుకుంటున్నా సీఎం బీరేన్ సింగ్ పరిస్థితిని అదుపు చేయలేకపోయారనడం కన్నా దగ్గరుండి ప్రోత్సహించారనడానికి ఇటువంటి ఆడియో క్లిప్పింగ్‌లు ప్రత్యక్ష ఆధారాలు. హింసను ప్రేరేపించేలా ఆయన మాట్లాడారన్న విమర్శలు ఉన్నాయి. ఈ హింసాకాండలో ఆయన పాత్రకు సంబంధించి కొన్ని ఆడియో క్లిప్స్ ఇప్పటికే బయటకు వచ్చాయి. ఆడియోలో ఉన్న గొంతుక సీఎందేనన్న ట్రూత్‌ల్యాబ్ నివేదికతో బీరేన్ సింగ్ గొంతుకలో పచ్చివెలక్కాయపడినట్టైంది. ఇప్పుడు సీఎం ఏంచెపుతారో వేచిచూడాలి. మణిపూర్ హింసకు సంబంధించి "ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయుధాలను లూటీ చేసేందుకు మొయితీలకు అవకాశమివ్వండి" అంటూ ఆదేశించే ఆడియో క్లిప్ కొద్ది రోజుల క్రితం వైరల్ అయింది. ఈ క్లిప్‌లోని ఆడియోతో బీరేన్ సింగ్ గొంతు 93% వరకు సరిపోలుతోందని హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రైవేటు ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ అయిన ట్రూత్ ల్యాబ్స్ నివేదిక ఇచ్చింది. ఆడియోలో గొంతుక, సీఎం గొంతుక ఒక్కటే అనేందుకు ఎక్కువ అవకాశం ఉందని తెలిపిన ఆ నివేదికను సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టుకు సమర్పించారు. జ్యుడిషియల్ కమిషన్‌కు సమర్పించిన క్లిప్‌లలో బీరెన్‌సింగ్‌కు చెందినదిగా చెపుతున్న గొంతు ప్రామాణికతను ధృవీకరించటంపై ఈ ప్రైవేటు ల్యాబ్ పరిశీలించింది. సీఎం అధికారిక ప్రాంతాల నుంచే ఈ ఆడియో రికార్డు చేసినట్టు ఆడియోను బయటపెట్టిన వారు వాంగ్మూలం ఇచ్చారు. ఈ ఆడియోకు సంబంధించి ఒక కాపీని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గతేడాది మే 3న మణిపూర్ హింసాకాండపై ఏర్పాటు చేసిన జ్యుడిషియల్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ జస్టిస్ అజరు లంబాకు కూడా అందజేశారు. ఆడియో టేప్ విషయంలో కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని కోరుతూ కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ (కేఓహెచ్‌యూఆర్) సుప్రీంకోర్టు మెట్లు ఎక్కింది. గత ఏడాది నవంబరు 8న అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఆడియో టేప్‌లోని గొంతు ప్రామాణికతను పరిశీలించి, కోర్టుకు నివేదిక సమర్పించాలని పిటిషనర్‌ను ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పిటిషనర్ తరపున న్యాయవాది అయిన ప్రశాంత్ భూషన్ ట్రూత్ ల్యాబ్ సేవలను కోరారు. ఈ ఆడియో టేప్‌ను పరిశీలించి ల్యాబ్ ఇచ్చిన ఫోరెన్సిక్ నివేదిక ప్రతిని జత చేస్తూ ప్రశాంత్ భూషణ్ గతనెల 22న సుప్రీంకోర్టులో సప్లిమెంటరీ అఫిడవిట్‌ను దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానం సోమవారం ఈ కేసు విచారణ చేపట్టింది. కేంద్రం, మణిపూర్ సర్కారు తరపున వాదనలను వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఎప్పటిలాగానే ఈ నివేదికపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆడియోటేప్‌ను ప్రభుత్వానికి చెందిన కేంద్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్(సీఎఫ్ఎస్ఎల్) పరిశీలన జరగాలని, మూడు వారాల గడువు కావాలని కోరారు. దీంతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం విచారణను మార్చి 24కు వాయిదా వేసింది. సమగ్ర నివేదికను సీల్డ్ కవర్‌లో అందజేయాలని సీఎఫ్ఎస్ఎల్‌ని ధర్మాసనం ఆదేశించింది.

మణిపూర్‌లోని ఇంఫాల్ లోయలో నివసించే మెజారిటీ ప్రజలు, చుట్టుపక్కల కొండల నుంచి కుకి-జో గిరిజన సమాజానికి మధ్య 2023 మే3న జాతి హింస చెలరేగింది. ఈ హింసలో గత ఏడాది మే 3వ తేదీ నాటికి ప్రభుత్వ గణాంకాల ప్రకారం 221 మంది మరణించారు. దాదాపు 60వేల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఆ సంఖ్య ఇప్పటికి భారీగానే పెరిగింది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ అసమర్థత, బాధ్యతను పూర్తిగా విస్మరించిన ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఉదాసీనతవల్లే మణిపూర్ గత 21 నెలలుగా అగ్నిగుండంగా మారిందనడంలో ఎటువంటి అనుమానంలేదు. మణిపూర్‌లో పరిస్థితిని చక్కదిద్దడానికి మోదీ సర్కారు ఇంతవరకు చేసింది శూన్యం. ఇదంతా ఏదో పరాయి దేశంలోనో, మనకు సంబంధం లేని వ్యవహారంగానో మాత్రమే మోదీ సర్కారు భావించడం అత్యంత విచారకరం. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కంటితుడుపు చర్యగా ఒక్క సారి మణిపూర్ వెళ్లివచ్చారు. కానీ ఘర్షణ పడ్తున్న మొయితీ, కుకీల ప్రతినిధులతోగానీ, హింసతో అల్లాడుతున్న సామాన్య ప్రజలతోగానీ ఆయన మాటకూడా మాట్లాడలేదు. బాధితులను కనీసం పరామర్శించిన దాఖలాలు కూడాలేవు. అతిథి గృహంలో కూర్చుని కొంతమంది ఉన్నతాధికారులను పిలిపించి పరిస్థితిని సమీక్షించాననిపించుకుని దిల్లీ వెళ్లిపోయారు. ప్రధానమంత్రి మోదీ ప్రపంచ దేశాలూ తిరుగుతున్నారు కానీ సంవత్సరం తొమ్మిది మాసాలుగా హింసతో అట్టుడుకుతున్నా రాష్ట్రాన్ని సందర్శించాలన్న ఆలోచనే మోదీకి రాలేదు సరికదా హింసపై కనీసం నోరు మెదపలేకపోతున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నిలిపివేయిస్తానని ప్రగల్భాలు పలుకుతున్న మోదీ సొంత దేశం మణిపూర్‌లో రగులుతున్న కాష్టాన్ని ఆర్పివేయడానికి చర్యలు తీసుకునేందుకు ఎందుకో సాహసించలేకపోతున్నారు. మణిపూర్ మండిపోతుంటే ఇంత ఘోరంగా నిష్క్రియాపరత్వం ప్రదర్శించడం మోదీకి, అమిత్ షాకే చెల్లింది. హింస చెలరేగిన వెంటనే పరిస్థితిని కట్టడి చేయాలని అమిత్ షాకే కాక రాష్ట్రపతికి కూడా గవర్నర్ మొరపెట్టుకున్నారు. రాష్ట్ర గవర్నరుగా అనసూయ ఉన్నప్పుడు ఆమె దిల్లీ వెళ్లి అక్కడి పరిస్థితిని అమిత్ షాకు వివరించారు. రాష్ట్రపతిని కలుసుకుని పరిస్థితిని వివరిస్తూ కంటతడి కూడా పెట్టుకున్నారు. అయినా ఎన్డీయే ప్రభుత్వ నేతల మనసు కరగలేదు. డబుల్ ఇంజన్ సర్కారు ఉంటే ఏ రాష్ట్రమైనా త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని, శాంతి భద్రతలు సుస్థిరంగా ఉంటాయని ఊదరగొడ్తున్న మోదీ ప్రభుత్వం మణిపూర్‌ను ఎందుకు పట్టించుకోవడంలేదో వారికే తెలియాలి. రాష్ట్రంలో శాంతి భద్రతలు పరిరక్షించడానికీ, రాజకీయ పరిష్కారం కనుగొనడానికి మోదీ ప్రభుత్వం చేసిందేమీ లేదు. ఇక్కడ నెలకొన్న విధ్వంసం గతంలో కనీ, వీని ఎరగనిదని, ఈ చిచ్చును చల్లార్చడానికి రాజకీయ, పరిపాలనా పరమైన పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు ముక్తకంఠంతో డిమాండ్‌చేస్తున్నా మోదీ ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌ను తొలగించాలని ఎంతోమంది చెప్తున్నా కాషాయపార్టీ నిమ్మకునీరెత్తినట్టు ఉండడం అత్యంత విచారకరం. హింసను రెచ్చగొట్టారన్న ఆడియోలలో గొంతుక బీరేన్ సింగ్‌దేనని నివేదికలు వచ్చిన నేపథ్యంలోనైనా మోదీ సర్కార్ చర్యలు తీసుకుంటుందని ఆశించడం అత్యాశే అవుతుంది.

మేడి పండు అమెరికా!

బొల్లిముంత సాంబశివరావు

ఆకాశాన్నంటే భవనాలు, బహుళజాతి సంస్థలు, మంచి ఉద్యోగాలు, భారీ వేతనాలు, అద్భుతమైన జీవితంగా అమెరికా గురించి మధ్య తరగతి జీవుల ఊహలు. అక్కడి వరిస్థితులు ఈ ఊహలకు భిన్నంగా ఉన్నాయి. అక్కడి పేదరికం, సంపద కేంద్రీకరణ, అప్పులు, ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉద్యోగుల తొలగింపు ఆ దేశ వాస్తవ పరిస్థితులకు అద్దం పడుతోంది దాని మేడి పండు స్వభావం. భూతల స్వర్గంగా ప్రచారం చేస్తున్న అమెరికా ఆర్థిక వ్యవస్థ ఇతర దేశాలపై ఆధారపడి కొనసాగుతున్నది. ప్రపంచంలో ఏ దేశంలో లేని సంపద అసమానతలు అమెరికాలో ఉన్నాయి. ఇది 1920 నుంచి ఎన్నడూ లేనంత స్థాయిలో ఉంది. గత 30 సంవత్సరాల్లో అగ్రశ్రేణి 1 శాతం ప్రజల సంపదలో 21 ట్రిలియన్ల (1 ట్రిలియన్ లక్ష కోట్లు) డాలర్లు పెరిగితే, దిగువ నగం మంది ప్రజలు 9 వందల బిలియన్ల డాలర్ల సంపదను కోల్పోయారు. ఐరోపా కన్నా అమెరికాలో ధనిక, పేదల మధ్య అంతరం వేగంగా పెరిగిందని ఇంపీరియల్ కాలేజీ బిజినెస్ స్కూల్లో ఫైనాన్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ అధ్యయన ప్రధాన రచయితలలో ఒకరైన డాక్టర్ క్లారా మార్వినెజ్-టోలెనాడో

తెలియజేశారు. 1980 నుంచి సంపద అంతరం కొనసాగుతుంది. అమెరికాలోని అగ్రశ్రేణి 1శాతం వారి సంపద ఐరోపా కంటే ఎక్కువ పెరిగింది.

2019 లెక్కల ప్రకారం, అమెరికాలో 10.5 శాతం మంది పేదలు ఉన్నారు. ది జర్నల్ ఆఫ్ ది అమెరికన్ మెడికల్ అసోషియేషన్ ప్రచురించిన 2023 అధ్యయనం ప్రకారం అమెరికాలో పేదరికంతో సంవత్సరానికి దాదాపు 3 లక్షల మంది మరణిస్తున్నారు. పేదరికంలో ఉన్న పిల్లలు యుక్త వయస్సులో తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అమెరికా ఆహార ధాన్యాలను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నా, ఆ దేశంలో ప్రజలు తీవ్ర ఆహార సమస్యను ఎదుర్కొంటున్నారు. 2023లో దాదాపు 13.5శాతం కుటుంబాలు ఆహార అభద్రతలో ఉన్నాయి. 2019లో జరిగిన అధ్యయనంలో గ్రాడ్యుయేట్ లోపు విద్యార్థులలో 40శాతం మంది ఆహార అభద్రతలో ఉన్నారు. కోవిడ్-19 సమయంలో అమెరికా కుటుంబాలకు ఆహార అభద్రత రెట్టింపు అయ్యింది. ఇది చిన్న పిల్లలు ఉన్న కుటుంబాల్లో అధికంగా ఉంది. 2020 నవంబరులో సేకరించిన హౌస్ హోల్డ్ సర్వే డేటా ప్రకారం 2.6 కోట్ల మంది వయోజనులు (అంటే వయోజన జనాభాలో 12శాతం) వారం రోజులు ఆహార కొరతను ఎదుర్కొన్నారు.

అమెరికాలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. 2023లో నిరుద్యోగ రేటు 3.9శాతం ఉంటే, 2024లో 4.1 శాతానికి పెరిగింది. లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. 2001 నుంచి 2019 వరకు ప్రతి సంవత్సరం 2 కోట్లకు పైగా ఉద్యోగులను తొలగించారు. 2020 మార్చి, ఏప్రిల్ నెలల్లో కోవిడ్ కారణంగా రికార్డు స్థాయిలో తొలగింపులు జరిగాయి. ప్రస్తుతం అమెరికాలో నిరుద్యోగ భృతి ప్రయోజనం పొందుతున్నవారు 18లక్షల, 70 వేలమంది. 2024 డిసెంబరులో కొత్తగా నిరుద్యోగ భృతి కోరుతూ 2లక్షల, 20 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. అమెరికా వ్యవసాయ నివేదిక ప్రకారం, 2022తో పోలిస్తే నిత్యావసర వస్తువుల ధరలు 11శాతం పైగా పెరిగాయి. గుడ్డు ధర 4.8శాతం, బీఫ్ 3శాతం కంటే ఎక్కువ పెరిగింది. వాటర్ గైడ్స్ చేపట్టిన సర్వేలో నిత్యావసరాలకోసం అవుతున్న ఖర్చులు తమ జీవితాలను తారుమారు చేస్తున్నట్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాల తొలగింపు, కొత్త ఉద్యోగాలు రాకపోవటంతో చేతిలో చిల్లిగవ్వ ఉండటంలేదని, ఆర్థిక పత్తిడితో మానసిక పత్తిడికి గురౌతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యువకుల్లో ఈ పత్తిడి తీవ్ర స్థాయిలో ఉంది.

దేశ అప్పులు: అమెరికా ఆర్థిక వ్యవస్థ ఎంత డొల్లతనమో దాని అప్పులే తెలియ చేస్తున్నాయి. తాజా లెక్కల (27-9-24 వరకు) ప్రకారం అమెరికా చేసిన అప్పులు 36 ట్రిలియన్ (36 లక్షల కోట్ల డాలర్లు) డాలర్లు. భారత కరెన్సీలో 3,035 లక్షల కోట్ల రూపాయలు. 2024లోనే 2లక్షల డాలర్ల అప్పు చేసింది. ఈ అప్పుల ఫలితంగా అమెరికాలోని ప్రతి పౌరుని పైనా 91 లక్షల రూపాయల అప్పు ఉంది. కొన్ని దశాబ్దాలుగా అమెరికా అప్పులు పెరుగుతూనే ఉన్నాయి. 2000 సంవత్సరం నాటికి 5.7 ట్రిలియన్ డాలర్ల అప్పు ఉండగా 2024 36 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రపంచంలోని అనేక దేశాల ఆర్థిక వ్యవస్థల మొత్తం విలువ కన్నా అమెరికా అప్పులే ఎక్కువ.

సెల్: 9885983526

ఆప్, బీజేపీ మధ్య సైద్ధాంతిక పోరాటం!

బీ.కె. కాంగో

ఇటీవల ఆప్ అధినేత కేజ్రీవాల్ తమకు, బీజేపీకి మధ్య సైద్ధాంతిక పోరాటం ఉందని అన్నారు. పోరాటం జరుగుతుందని చెప్పారేగానీ, అది ఎలా జరుగుతుందో, ఏమిటో చెప్పలేదు. పన్నుల ద్వారా వచ్చే డబ్బును తాము, బీజేపీ ఎలా ఖర్చు చేస్తాయో తెలిపారు. ఆప్ సామాన్య ప్రజలకు ఖర్చు చేస్తుందని, బీజేపీ సంపన్నులకు ఖర్చు చేస్తుందని తెలిపారు. అయితే అసలు సమస్యను చెప్పడంలో కేజ్రీవాల్ విఫలమయ్యారు.

ఆర్ఎస్ఎస్ అధినేత భగవత్ 2023లో స్వాతంత్ర్యాన్ని పొందామని అన్నారు. రామమందిరం నిర్మించినప్పుడే స్వాతంత్ర్యం పొందారట. వాస్తవమైన సైద్ధాంతిక పోరాటం జాతీయతావాదం (స్వాతంత్ర్య పోరాటం)పై బీజేపీ చేపట్టలేదు. బీజేపీ నాయకురాలు కంగనా రనౌత్ ఒక దశలో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా పదవిని చేపట్టిన 2014లోనే వాస్తవమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఇలా బీజేపీ నాయకులు ఎవరికి ఇష్టంవచ్చినట్లు వారు మాట్లాడుతున్నారు. స్వాతంత్ర్య పోరాటమే ఎరుగని వీరు స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నట్లు అబద్ధాలాడటంలో పైచేయి సాధించారు. ఇండియా అనే భావన సమ్మిళిత జాతీయవాదం. పురోగామిశక్తులు నిర్వచించినట్లుగా ఇండియా బ్రిటీష్ పాలకులతో మహత్తరపోరాటం జరిపిన అనంతరం 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యాన్ని సాధించింది. బ్రిటీష్ వారు తాము అనుసరించే విభజించు పాలించు విధానంతో ఆర్ఎస్ఎస్, హిందూ మహాసభలను ప్రోత్సహించారు. అంతిమంగా స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దేశాన్ని పాకిస్థాన్, ఇండియాగా విభజించారు. పాకిస్థాన్ ముస్లిం దేశంగా ఏర్పడింది.

భారతదేశ ప్రజలు స్వాతంత్ర్య పోరాటం జరిపి బానిస సంకెళ్లనుంచి విముక్తిని సాధించారు. అయితే ఏ మతం, కులం, రంగు, భాషను స్వాతంత్ర్యానికి నిర్వచనంగా తీసుకోలేదు. అందువల్లనే ఇండియా రాజ్యాంగం, ఈ దేశం మతం, కులం, రంగు, వర్గంతో నిమిత్తం లేకుండా ప్రజలందరిదీ అని ప్రకటించింది. ఏ ఒక్క నాయకుడు లేదా పార్టీ మూలంగా స్వాతంత్ర్యం పొందలేదు. దేశప్రజలు పురోగామిశక్తులు, నాయకులు జరిపిన పోరాటమే స్వాతంత్ర్యం సిద్ధించడానికి కారణం. స్వాతంత్ర్య పోరాటాన్ని ఆర్ఎస్ఎస్, హిందు మహాసభ, ముస్లిం లీగ్ వ్యతిరేకించాయి. విభజన అనంతరం వీరు స్వల్ప సంఖ్యాకులే అయ్యారు. స్వాతంత్ర్యానికి మహాత్మాగాంధీ నడుంకట్టి పోరాడారు. ఈ నేపథ్యంలో ఆయనను హత్యగావించేందుకు ప్రణాళిక రూపొందించు

కున్నారు. హిందు ఛాందసవాదుల్లో ఒకరైన నాథూరామ్ గాడ్సే గాంధీ మహాత్ముడిని హతమార్చాడు. ఆర్ఎస్ఎస్ ఆ సంస్థ నియమించిన దుండగులు మహాత్ముడిని పొట్టనబెట్టు కున్నారు. మితవాదశక్తులు ఇండియాపై పోరాటం చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం నూతనతరం స్వేచ్ఛా భారత దేశంలో జన్మించారు. వీరు స్వాతంత్ర్య పోరాటాన్ని ఏమాత్రం ఎరుగరు. తమకు గుర్తింపు కావాలని కోరుకునే రాజకీయాల కాలంలో ఈ తరం పెరిగింది. భయం, ద్వేషం, తప్పుడు అభిప్రాయాలు, ఛాందసవాద పునరుద్ధరణను లేదా మితవాద శక్తులకు మద్దతుతెలిపే పెట్టుబడిదారీ విధానం సంక్షోభంలో ఉంది. ఈ పరిస్థితిని చాలా చాకచక్యంగా ఆర్ఎస్ఎస్, మితవాదశక్తులు కలిసి దేశ అధికారాన్ని చేజిక్కించుకున్నాయి.

అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తర్వాత వారు అనుసరించిన ఇదే విధానాలను అనుసరించకుండా నిరోధించడానికి రాజ్యాంగాన్ని, దాని విలువలను దిగజార్చేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. అన్ని ప్రభుత్వ సంస్థలలో జోక్యం చేసుకునేందుకు, మీడియాను లోబరుచుకునేందుకు ప్రజాస్వామ్యం గొంతు నులిమేందుకు అన్ని విధాలుగా ప్రయత్నించి చాలావరకు సాధించారు. పైగా ప్రతిపక్షాలను జాతీయ వ్యతిరేకులుగా తూలనాడుతున్నారు. మరోవైపు ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపి విమర్శించడాన్ని జాతి వ్యతిరేకులుగా పరిగణిస్తు న్నారు. ప్రగతిశీల, మానవీయ, ప్రజాస్వామ్య శక్తులను అర్బన్ నక్సల్స్ అని ఆరోపణలు చేస్తున్నారు. పెట్టుబడిదారీ, ఉన్నతవర్గాలను ప్రాచీన ఉన్నత వర్గాలను, కులాలను, మత గ్రూపులను రక్షించేందుకు దేశతిరోగమన యంత్రాంగాన్ని వినియోగించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో "బీజేపీని ఓడించండి, రాజ్యాంగాన్ని కాపాడండి" అన్న నినాదం ప్రముఖంగా ప్రజలలో విస్తరించింది. అయితే పార్లమెంటరీ ఎన్నికల సందర్భంగా "అబ్‌కి బార్ చార్ సౌ పార్" బీజేపీ నినాదంగా మరింత ముందుకు వచ్చింది. బీజేపీ ఏనాడూ 400 సీట్లను గెలుచుకోలేదు. గెలుచుకోవడం కూడా సాధ్యం కాకపోవచ్చు. 400 సీట్లు గెలుచుకుని రాజ్యాంగాన్ని మార్పు చేస్తామని కర్నాటక బీజేపీ నాయకుడు అనంతకుమార్ హెగ్డే స్పష్టంగా చెప్పారు. అంతిమంగా ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సీట్లను కూడా గెలవలేకపోయారు. ఫలితంగా బీజేపీ ఆటలు సాగలేదు. తమ నినాదం విఫలమైనందున ఇప్పుడు రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నామని, రాజ్యాంగ ప్రధాన నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను ప్రశంసిస్తున్నామని చెబుతున్నారు. అయితే ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ చేసిన ప్రకటన ఆర్ఎస్ఎస్ అసలు స్వరూపాన్ని బైటపెట్టింది. కేంద్ర హోం శాఖమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యానాలు అంబేద్కర్‌ను అవమానించాయి. వాస్తవమైన జాతీయవాదం కోసం నిజంగానే సైద్ధాంతిక పోరాటం మొదలైంది. ఇండియా, స్వాతంత్ర్య పోరాటం కలిసి పురోగమన జాతీయవాదం. మతం, కులం, రంగు, భాషతో నిమిత్తంలేని సామాన్య భారతీయులు తాము ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించుకున్నప్పుడు గొప్ప దేశంగా ఆవిర్భవిస్తుంది. స్వాతంత్ర్యం సిద్ధించిన సమయం అర్ధరాత్రి మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ తన ప్రసంగంలో "భవిష్యత్తుతో సమాగమం" అని అన్నారు. ఆర్ఎస్ఎస్ దానికి సంబంధించిన సంస్థ ఈ ప్రసంగాన్ని వ్యతిరేకించాయి. మహాత్మాగాంధీని హత్యగావించిన తర్వాత ఆర్ఎస్ఎస్‌పైన నిషేధం విధించారు. అయితే నిషేధాన్ని తొలగింపచేసుకునేందుకు

వాస్తవమైన జాతీయవాదం కోసం నిజంగానే సైద్ధాంతిక పోరాటం మొదలైంది. ఇండియా, స్వాతంత్ర్య పోరాటం కలిసి పురోగమన జాతీయవాదం. మతం, కులం, రంగు, భాషతో నిమిత్తంలేని సామాన్య భారతీయులు తాము ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించుకున్నప్పుడు గొప్ప దేశంగా ఆవిర్భవిస్తుంది.

తాము రాజ్యాంగాన్ని గౌరవిస్తామని ఒక హామీ పత్రాన్ని రాసిచ్చారు. అయితే ఏ రోజూ దాన్ని పాటించలేదు. రాజ్యాంగ విలువలను గౌరవించలేదు. ఆర్ఎస్ఎస్ కార్యాలయాలపైన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయలేదు. ఇప్పుడు దేశ అధికారాన్ని సాధించుకున్న తర్వాత మత అజెండాతో తమ ప్రణాళికల అమలుకు పూనుకున్నారు. ఛాందసవాదులు వారికి సహాయపడుతున్నారు. ప్రపంచ రంగంపై మితవాదశక్తులు ఇప్పుడు ప్రముఖంగా పనిచేస్తు న్నాయి. వీటిని అర్థంచేసుకునేందుకు తర్కవాదం అవసరం. పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభ ప్రభావం, ఛాందసవాద శక్తులు ఐకమత్య, రాజ్యాంగ వ్యతిరేకత నేడు ప్రధానంగా కనిపిస్తున్నాయి. సోవియట్ యూనియన్‌లో సోషలిస్టు సమాజం అంతరించిన తరువాత ఆ దేశంలో అనేక రాష్ట్రాలు కూడా విడిపోయాయి. ఆ రాష్ట్రాలు స్వతంత్రంగా వ్యవహరిస్తూ సోషలిస్టు విధానాలను అనుసరించకపోవడంతో తిరోగామిశక్తులు అధికారాన్ని చేపట్టడానికి వీలుకలిగింది. ప్రజాస్వామ్య వ్యతిరేక అణచివేత రాజ్యాధికారం, మితవాద, ఛాందసవాద శక్తులు అత్యంత తీవ్రంగా పనిచేస్తున్నాయి. ఇవి ప్రజావ్యతిరేకంగా ఉన్నాయి. ప్రజలను గందరగోళపరచేందుకు అతివాద జాతీయతను, మతోన్మాదాన్ని అనుసరిస్తున్నాయి. 20వ శతాబ్దిలో పెట్టుబడిదారీ అణచివేత శక్తులకు 21వ శతాబ్దంలో ఆధిపత్యం చెలాయించే తిరోగామి శక్తులకు మధ్య తేడా ఉంది. దీన్ని ఫాసిస్టుశక్తిగా భావించవచ్చు. ఫాసిస్టుశక్తుల పోకడలను ఓడించేందుకుగాను ప్రజాస్వామ్య, సెక్యులర్, సోషలిస్టు ఇండియా రాజ్యాంగ కీలక విలువలు, విశాల ఐక్యత ఏర్పడేందుకు సహాయపడవలసి ఉంటుంది.

సాయుధ పోరాట సేనానులు - 7

ఆర్వీ రామారావ్

ఆరుట్ల రామచంద్రా రెడ్డి తెలంగాణా సాయుధ పోరాటంలో ఓ బెబ్బులి. ఆయన ఒక అగ్ని శిఖ. తెలంగాణా ప్రజల జీవితాలను బుగ్గి చేసిన నిజాం పాలనను, భూస్వామ్య దోపిడీని అరికట్టడానికి జరిగిన సాయుధ పోరాటంలో రామచంద్రారెడ్డి దూకారు. ఆయన అన్న ఆరుట్ల లక్ష్మీ నరసింహా రెడ్డి, భార్య కమలా దేవి కూడా సాయుధ పోరాటంలో బందూకు పట్టిన వారే. సన్నిహితులు ఆయనను ఎ.ఆర్. అని పిలిచేవారు. నిజాం హయాంలో తెలుగు మాధ్యమంలో బోధించే పాఠశాలలు లేవు కనక రామచంద్రా రెడ్డి ఉర్దూ మాధ్యమంలోనే చదువుకున్నారు. ఆ తరవాత భువనగిరిలో విద్యాభ్యాసం చేశారు. చదువుకునేందుకు భువనగిరి వెళ్లడం ఆయన తల్లిదండ్రులకు ఎంత మాత్రం ఇష్టంలేదు. ఆ తరవాత హైదరాబాద్‌లోని గోషామహల్ పాఠ శాలలో చదువుకున్నారు. ఆ తరవాత నాంపల్లి ఉన్నత పాఠశాలలో 1930లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆ రోజుల్లో అందరిలాగే గాంధీజీ సత్యాగ్రహం, జాతీయ ఉద్యమంతోరామచంద్రా రెడ్డి ప్రభావితుడయ్యాడు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌కు బ్రిటిష్ ప్రభుత్వం మరణ శిక్ష విధించడం అనేక మందికి లాగే ఎ.ఆర్.ను కూడా కలత పెట్టింది. ఆ సమయంలో స్వదేశీ లీగ్ ఏర్పాటైంది. ఆ సమయంలో ఎ.ఆర్. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి.ఎ. చదువుతున్నారు. గాంధీజీ సిద్ధాంతాల వల్ల ప్రేరణ

పొంది ఎ.ఆర్. కూడా ఖద్దర్ ధరించడం ప్రారంభించారు. ఆయనకు మొదటలో పెళ్లి చేసుకోకూడదని ఉండేది. ఇంట్లో పెద్దల ఒత్తిడి వల్ల పెళ్లికి అంగీకరించారు. ఆలేరు మండలంలోని మంతపురి గ్రామానికి చెందిన రుక్మిణితో పెళ్లి ఖరారు అయింది. ఆమె ఏ.ఆర్.కు మేనమామ కూతురే. ఆధునిక భావాలు ఉన్నందువల్ల తాను పెళ్లి చేసుకోవడానికి ఎ.ఆర్. కొన్ని షరతులు విధించారు. వరకట్నం ఇవ్వకూడదు, ఆడపిల్ల, మగపెళ్లివారు పెళ్లిలో ఖద్దరు వస్త్రాలే వేసుకోవాలి, పెళ్లి చేసుకోబోయే అమ్మాయిని చదువుకోనివ్వాలి. పెద్దలు ఈ షరతులకు అంగీకరించక తప్పలేదు. పెళ్లి సమయంలోనే రుక్మిణి అనే పేరును కమలా దేవిగా మార్చేశారు. కమలా దేవి చటోపాధ్యాయ మీద అభిమానం కొద్దీ తన భార్యకు కమలా దేవి అన్న పేరు పెట్టారు. ఎక్కువ మంది చదువుకోవాలని, ముఖ్యంగా ఆడపిల్లలు కూడా చదువుకోవాలన్నది ఎ.ఆర్. అభిమతం. అప్పటికి ఆమె పెద్దబాలశిక్ష మాత్రమే చదివారు. ఆమెను ఎ.ఆర్. హైదరాబాద్ కు తీసుకొచ్చారు. కానీ అప్పటికి హైదరాబాద్‌లో బాలికల వసతి గృహాలు లేవు. ఎ.ఆర్.ఒత్తిడివల్లే బాలికల వసతి గృహం ఏర్పాటైంది. ఆమె మెట్రిక్యులేషన్ దాకా చదువుకున్నారు. అదే సమయంలో ఆంధ్రమహాసభ ఏర్పడింది. జోగీపేటలో ఆ మహాసభకు రావి నారాయణ రెడ్డి పాతిక మంది యువకులను వెంటబెట్టుకుని జోగీపేట దాకా సైకిళ్ల మీద వెళ్లారు. వారిలో ఎ.ఆర్.కూడా ఉన్నారు. ఆయన ఆంధ్రమహాసభ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనడం మొదలు పెట్టారు. దేవరకొండ,